దీన్హి అసీస బిప్ర బహు భాఁతీ। చలే న ప్రీతి రీతి కహి జాతీ ॥
రాము సప్రేమ సంగ సబ భాఈ। ఆయసు పాఇ ఫిరే పహుఁచాఈ ॥ 5 ॥

ఒక శుభముహూర్తమున వధూవరుల-ఉద్వాహదీక్షాకంకణములు విడువబడెను. ఆసమయమున మంగళకరములైన ఆనందోత్సవములు కొనసాగెను. ఉత్సాహభరితములైన ఈ నిత్యనూతన వినోద కార్యక్రమములను గాంచి, దేవతలు ఈర్ష్యపడుచునే ప్రశంసల జల్లులు కురిపించిరి. తాము అయోధ్యలో జన్మించుటకు ఆ విధాతను వారు తహతహపాటుతో అర్థించిరి. విశ్వామిత్రుడు తన ఆశ్రమమునకు వెళ్లుటకై ప్రతిదినము తొందరపడుచునేయుండెను. కాని శ్రీరాముని వినమ్రప్రార్థనలకు వశుడై నిలబడి పోవుచుండెను. దినదినమునకు ఇనుమడించుచున్న రాజుగారిభక్తివిశ్వాసములకు ఆయన ముగ్ధుడగుచుండెను. ఎట్టకేలకు ఒకనాడు విశ్వామిత్రుని అభ్యర్థనను ఆలకించి, రాజు భక్తి పరవశుడై కుమారులను ముందు నిలిపి యిట్లు పలికెను. "ఓ మునిప్రవరా! ఈ సంపదయంతయు మీదే. నేను, నా భార్యా పుత్రులు మీ సేవకులమే. ఈ బాలురను అనుగ్రహింపుడు. మాకప్పుడప్పుడు మీ దర్శనభాగ్యము కలిగించుచుండుడు" అనంతరము దశరథుడు భార్యాపుత్రులతోగూడి విశ్వామిత్రునకు పాదాభివందనముల నాచరించెను. స్నేహవశమున ఆయన నోట మాటపెగలలేదు. అప్పటి వారి పరస్పర ప్రేమాదరములు వర్ణనాతీతములు. విశ్వామిత్రుడు పెక్కువిధముల వారినాశీర్వదించి, తన ఆశ్రమమునకు వెడలిపోయెను. శ్రీరాముడును, ఆయనసోదరులును కొంతదూరము విశ్వామిత్రుని అనుగమించిరి. ఆయన యాజ్ఞతో వెనుకకు మఱలిరి. (చౌ॥ 1-5)

దో- రామ రూపు భూపతి భగతి, బ్యాహు ఉఛాహు అనందు।
జాత సరాహత మనహిఁ మన, ముదిత గాధికులచందు ॥ 360 ॥

గాధివంశచంద్రుడైన విశ్వామిత్రుడు ప్రసన్నచిత్తుడై, శ్రీరాముని అలౌకికరూపమును, దశరథునిభక్తి విశ్వాసములను, నలుగురు సోదరులవివాహమహోత్సవములను, ప్రజల ఆనందోత్సాహములను మనస్సులో కొనియాడుచు వెళ్లెను. (దో॥ 360)

చౌ- బామదేవ రఘుకుల గుర గ్యానీ। బహురి గాధిసుత కథా బఖానీ ॥
సుని ముని సుజసు మనహిఁ మన రాఊ। బరనత ఆపన పున్య ప్రభాఊ ॥ 1 ॥
బహురే లోగ రజాయసు భయఊ। సుతన్హ సమేత నృపతి గృహఁ గయఊ ॥
జహఁ తహఁ రామ బ్యాహు సబు గావా। సుజసు పునీత లోక తిహుఁ ఛావా ॥ 2 ॥
ఆఏ బ్యాహి రాము ఘర జబ తేఁ। బసఇ అనంద అవధ సబ తబ తేఁ ॥
ప్రభు బిబాహఁ జస భయఉ ఉఛాహూ। సకహిఁ న బరని గిరా అహినాహూ ॥ 3 ॥
కబికుల జీవను పావన జానీ। రామ సీయ జసు మంగల ఖానీ ॥
తెహి తే మైఁ కఛు కహా బఖానీ। కరన పునీత హేతు నిజ బానీ ॥ 4 ॥

వామదేవుడు, వసిష్ఠుడు మఱల విశ్వామిత్రునికథలను వర్ణించిచెప్పసాగిరి. మునిమహాత్మ్యములను విని, దశరథుడు తనభాగ్యమును కొనియాడుకొనెను. రాజాజ్ఞతో ప్రజలు తమ ఇండ్లకు చేరిరి. రాజు తనకుమారులతోపాటు అంతఃపురము లోనికేగెను. ప్రజలు ప్రతిప్రదేశమునందును శ్రీరాముని వివాహ గాథను గానము చేయుచుండిరి. ఆయన నిర్మలయశస్సు ముల్లోకములలోను వ్యాపించెను. శ్రీరాముడు సీతాదేవిని పెండ్లియాడి అయోధ్యలో అడుగిడినప్పటినుండియు అచట అన్నివిధముల ఆనందము వెల్లివిరియుచుండెను. సీతారాముల పాణిగ్రహణమహోత్సవవైభవములను వాగ్దేవిగాని, ఆదిశేషుడుగాని, మఱెవ్వరుగాని సమగ్రముగా వర్ణింపజాలరు. కల్యాణపరంపరకు నెలవైన శ్రీసీతారాములకీర్తి కవులజీవితములను ధన్యము గావించునని విశ్వసించి, నా వాణిని పవిత్రమొనర్చుకొనుటకై నేను ఆ గాథలను యథాశక్తి వర్ణించితిని. (చౌ॥ 1-4)

ఛం-నిజ గిరా పావని కరన కారన రామ జసు తులసీఁ కహ్యో ।
రఘుబీర చరిత అపార బారిధి పారు కబి కౌనేఁ లహ్యో ॥
ఉపబీత బ్యాహ ఉఛాహ మంగల సుని జె సాదర గావహీఁ ।
బైదేహి రామ ప్రసాద తే జన సర్బదా సుఖు పావహీఁ ॥

తన వాణిని పునీతమొనర్చుకొనుటకు తులసీదాసు శ్రీరామచంద్రుని కథను వర్ణించెను. కాని ఆ కథ ఒకఅపారమహావారిధి. దానిని ఎంతటిమహాకవియు దాటలేడు. శ్రీరాముని పవిత్రయజ్ఞోపవీతధారణమును, మంగళప్రదకల్యాణమహోత్సవమును భక్తి శ్రద్ధలతో వినెడివారు, గానము చేసెడివారు శ్రీజానకీరామచంద్రుల అనుగ్రహమునకు పాత్రులై, సుఖ సంపదలలో ఓలలాడుదురు. (ఛం॥)

సో- సియ రఘుబీర బిబాహు, జే సప్రేమ గావహిఁ సునహిఁ ।
తిన్హ కహుఁ సదా ఉఛాహు, మంగలాయతన రామ జసు ॥ 361 ॥

శ్రీ సీతారాములకల్యాణగాథను భక్తిశ్రద్ధలతో గానముచేయువారి, వినువారి, జీవితములు ఎల్లప్పుడును ఉత్సాహభరితములై ధన్యములగును. శ్రీరామచంద్రుని యశోవైభవగానములు శుభ సుఖనిధానములు. (సో॥ 361)

మాసపారాయణము - పన్నెండవ విరామము

ఇతి శ్రీమద్రామచరితమానసే సకలకలికలుషవిధ్వంసనే

ప్రథమః సోపానః సమాప్తః

కలియుగపాపములను నశింపజేయు శ్రీరామచరితమానసమునందలి బాలకాండము

అను ప్రథమ సోపానము సమాప్తము

(బాలకాండము సమాప్తము)

Kevaṭa Ke Bhāgya



ati ānaṁda umagi anurāgā, carana saroja pakhārana lāgā.

శ్రీ గణేశాయ నమః
శ్రీజానకీవల్లభో విజయతే

శ్రీరామచరితమానసము

ద్వితీయ సోపానము

అయోధ్యాకాండము

భగవన్నుతి

శ్లో॥ యస్యాంకే చ విభాతి భూధరసుతా దేవాపగా మస్తకే
భాలే బాలవిధుర్గలే చ గరలం యస్యోరసి వ్యాలరాట్ ।
సోఽయం భూతివిభూషణః సురవరః సర్వాధిపః సర్వదా
శర్వః సర్వగతః శివః శశినిభః శ్రీశంకరః పాతు మామ్ ॥ 1 ॥

సర్వేశ్వరుడైన శంకరుని వామాంకమున గిరిరాజసుత పార్వతియు, జటాజూటమున గంగా దేవియు, ఫాలమున నెలవంకయు, గళమున గరళము, మెడలో నాగరాజు విలసిల్లుచుందురు. అతడు భస్మవిభూషితుడు. దేవతలలో శ్రేష్ఠుడు. లయకారకుడు. భక్తులపాపములను రూపుమాపువాడు, సర్వవ్యాపకుడు. కల్యాణ ప్రదుడు. చంద్రుని వలె శ్వేత కాంతులతో విరాజిల్లు చుండువాడు. అట్టి పరమేశ్వరుడు సర్వదా నన్ను రక్షించుచుండుగాక. (1)

శ్లో॥ ప్రసన్నతాం యా న గతాభిషేకతస్తథా న మమ్లే వనవాసదుఃఖతః ।
ముఖాంబుజశ్రీ రఘునందనస్య మే సదాస్తు సా మంజులమంగళప్రదా ॥ 2 ॥

రఘువంశమునకు ఆనందప్రదుడైన శ్రీరామచంద్రునియొక్క ముఖకమలశోభ రాజ్యాభిషేక వార్తను విని, పెలుగనూలేదు, అట్లే వనవాసక్లేశములకు తఱుగనూలేదు. సర్వకాలసర్వావస్థలయందును ఒకేరీతిగావిలసిల్లు ఆయనముఖకాంతులు సర్వదా నాకు శుభములను కూర్చుగాక. (2)

శ్లో॥ నీలాంబుజశ్యామలకోమలాంగం సీతాసమారోపితవామభాగమ్ ।
పాణౌ మహాసాయకచారుచాపం నమామి రామం రఘువంశనాథమ్ ॥ 3 ॥

నీలాంబుజమువలె శ్యామలము, అతికోమలమునైన శరీరముగలవాడును, వామాంకమున సీతాదేవితో శోభిల్లుచుండువాడును, అమోఘములైన ధనుర్బాణములను చేతబట్టిన వాడును అగు రఘువంశ ప్రభువైన శ్రీరామచంద్రునకు నేను నమస్కరించుచున్నాను. (3)

దో- శ్రీగురు చరన సరోజ రజ, నిజ మను ముకురు సుధారి ।
బరనఉఁ రఘుబర బిమల జసు, జో దాయకు ఫల చారి ॥

శ్రీ గురుపాదకమలరేణువులచే నామనోదర్పణమును పవిత్రమొనర్చుకొని, ధర్మార్థ కామమోక్షఫలప్రదాయిని యగు శ్రీరామచంద్రునినిర్మలకీర్తిని వర్ణించుచున్నాను. (దోహా)

యువరాజ పట్టాభిషేక సంకల్పము

చౌ- జబ తేఁ రాము బ్యాహి ఘర ఆఏ । నిత నవ మంగల మోద బధాఏ ॥
భువన చారిదస భూధర భారీ । సుకృత మేఘ బరషహిఁ సుఖ బారీ ॥ 1 ॥
రిధి సిధి సంపతి నదీఁ సుహాఈ । ఉమగి అవధ అంబుధి కహుఁ ఆఈ ॥
మనిగన పుర నర నారి సుజాతీ । సుచి అమోల సుందర సబ భాఁతీ ॥ 2 ॥
కహి న జాఇ కఛు నగర బిభూతీ । జను ఎతనిఅ బిరంచి కరతూతీ ॥
సబ బిధి సబ పుర లోగ సుఖారీ । రామచంద ముఖ చందు నిహారీ ॥ 3 ॥
ముదిత మాతు సబ సఖీఁ సహేలీ । ఫలిత బిలోకి మనోరథ బేలీ ॥
రామ రూపు గున సీలు సుభాఊ । ప్రముదిత హోఇ దేఖి సుని రాఊ ॥ 4 ॥

శ్రీరామచంద్రుడు వివాహితుడై ఇంటికి చేరినప్పటినుండియు అయోధ్యలో మంగళకరములైన ఆనందోత్సవములు నిత్యనూతనముగా జరుగుచునేయుండెను. పదునాలుగు భువనములనెడిపర్వతములపై పుణ్యములనెడుమేఘములు సుఖసంపదలనెడి జలములను వర్షించుచుండెను. నదీనదములు వేగముగా సాగరమును జేరునట్లు బుద్ధి సిద్ధులు సంపదలు అయోధ్యను జేరెను. కులీనులైనపురజనులు పవిత్రములైన అనర్ఘరత్నములవలె ప్రకాశించిరి. ఆ నగరవైభవము వర్ణనాతీతము. బ్రహ్మదేవునిసృష్టివైశిష్ట్యమునకు అది పరాకాష్ఠ. అయోధ్యావాసులు శ్రీరామచంద్రునిముఖసౌందర్యశోభలకు ముగ్ధులైరి. రాణులు, వారి సఖులు తమమనోరథలతలు పుష్పఫలములతో వృద్ధిచెందుచుండుట గాంచి ఆనందించిరి. దశరథమహారాజు శ్రీరామచంద్రునిరూపగుణసౌశీల్యస్వభావములను తాను జూచియు, ఇతరుల నుండి వినియు సంతుష్టాంతరంగుడాయెను. (చౌపాఈ ॥ 1-4)

దో- సబ కేఁ ఉర అభిలాషు అస, కహహిఁ మనాఇ మహేసు ।
ఆప అఛత జుబరాజ పద, రామహి దేఉ నరేసు ॥ 1 ॥

"మహారాజు తన జీవితకాలములోనే శ్రీరాముని యువరాజుగా చేయవలెను" అనెడి ఒక అభిలాష అందఱి హృదయములలో ఉండెను. తమ ఈ ఏకైకమనోరథమును తీర్చుమని వారు పరమశివుని ప్రార్థించుచుండిరి. (దో॥ 1)

చౌ- ఏక సమయ సబ సహిత సమాజా । రాజసభాఀ రఘురాజు బిరాజా ॥
సకల సుకృత మూరతి నరనాహూ । రామ సుజసు సుని అతిహి ఉఛాహూ ॥ 1 ॥
నృప సబ రహహిఀ కృపా అభిలాషేఀ । లోకప కరహిఀ ప్రీతి రుఖ రాఖేఀ ॥
త్రిభువన తీని కాల జగ మాహీఀ । భూరిభాగ దసరథ సమ నాహీఀ ॥ 2 ॥
మంగలమూల రాము సుత జాసూ । జో కఛు కహిఅ థోర సబు తాసూ ॥
రాయఀ సుభాయఀ ముకురు కర లీన్హా । బదను బిలోకి ముకుటు సమ కీన్హా ॥ 3 ॥
శ్రవన సమీప భఏ సిత కేసా । మనహుఀ జరఠపను అస ఉపదేసా ॥
నృప జుబరాజు రామ కహుఀ దేహూ । జీవన జనమ లాహు కిన లేహూ ॥ 4 ॥

ఒకనాడు దశరథమహారాజు తనసభాసదులతో సభయందు విరాజిల్లుచుండెను. సుకృతసద్గుణరాశియగు మహారాజు శ్రీరామచంద్రునిసత్కీర్తిని విని, మిక్కిలి సంబరపడు చుండెను. రాజులందఱు ఆయనఅనుగ్రహమును కోరుకొనుచుండిరి. ఇంద్రాదిదిక్పాలురు ఎల్లరును ఆయనమనోభావములను గ్రహించి, తదనుగుణముగా ఆయన స్నేహమును అభిలషించుచుండిరి. ముల్లోకములలోను త్రికాలములయందును దశరథునివంటి భాగ్యశాలి ఎవ్వరునులేరు. ఆనందప్రదుడైన దశరథరామునిగూర్చి ఎంత చెప్పినను తక్కువయే. ఒక నాడు రాజు అద్దములో తనముఖమును చూచుకొని, కిరీటమునుసరిచేసికొనుచుండెను. చెవుల దగ్గరనున్న తలవెంట్రుకలు తెల్లబడి, ఆయునముసలితనమును గుర్తు చేయుచుండెను. "రాజా! రాముని యువరాజుగా చేసి, నీజన్మను సార్థకమొనర్చుకొనుము." అని అవి సందేశమునిచ్చుచున్నట్లుండెను. (చౌ॥ 1-4)

దో- యహ బిచారు ఉర ఆని నృప, సుదిను సుఅవసరు పాఇ ।
ప్రేమ పులకి తన ముదిత మన, గురహి సునాయఉ జాఇ ॥ 2 ॥

ఈ ఆలోచనను తనమనస్సున నిలుపుకొని, ఒక శుభదినమున శుభసమయమునందు ప్రేమతో పులకితగాత్రుడై, తనకోర్కెను గురువైన వసిష్ఠునకు నివేదించెను. (దో॥ 2)

చౌ- కహఇ భుఆలు సునిఅ మునినాయక । భఏ రామ సబ బిధి సబ లాయక ॥
సేవక సచివ సకల పురబాసీ । జే హమారె అరి మిత్ర ఉదాసీ ॥ 1 ॥
సబహి రాము ప్రియ జెహి బిధి మోహీ । ప్రభు అసీస జను తను ధరి సోహీ ॥
బిప్ర సహిత పరివార గోసాఈఀ । కరహిఀ ఛోహు సబ రౌరిహి నాఈఀ ॥ 2 ॥

జే గుర చరన రేను సిర ధరహీం । తే జను సకల బిభవ బస కరహీం ॥
మొహి సమ యహు అనుభయఉ న దూజేం । సబు పాయఉం రజ పావని పూజేం ॥ 3 ॥
అబ అభిలాషు ఏకు మన మోరేం । పూజిహి నాథ అనుగ్రహ తోరేం ॥
ముని ప్రసన్న లఖి సహజ సనేహూ । కహేఉ నరేస రజాయసు దేహూ ॥ 4 ॥

దశరథుడు ఇట్లు పలికెను. "మునీశ్వరా! రాముడు ఇప్పుడు అన్ని విధముల యోగ్యుడు. అతడు నాకు మిక్కిలి ప్రియతముడు.అట్లే మంత్రులు, పురజనులు, సేవకులు, మిత్రులు, శత్రువులు, ఉదాసీనులు మొదలగువారందరికిని ప్రియతముడు. మీ ఆశీర్వాదమే రామునిరూపుదాల్చి, శోభిల్లుచున్నది. ప్రభూ! బ్రాహ్మణులందఱును మీవలెనే అతనిపై ప్రేమ జూపుచున్నారు. గురుపాదధూళిని శిరమున ధరించువారికి సమస్తైశ్వర్యములును ప్రాప్తించును. ఈ సత్యము నాకు అనుభవసిద్ధము- మీచరణపవిత్రధూళిని తలదాల్చి నేను అన్నింటిని పొందగలిగితిని. నా మనస్సులో ఒకకోరిక గలదు. ప్రభూ! అదియును మీ అనుగ్రహమువలననే పూర్తియగును." రాజుగారిపుత్రవాత్సల్యమునకును, గురుభక్తికిని రామునిపైగల ప్రేమానురాగములకును ప్రసన్నుడై ముని ఇట్లు పలికెను. "రాజా! నీ అభిలాషను దెలుపుము"- (చౌ॥ 1-4)

దో- రాజన రాఉర నాము జసు, సబ అభిమత దాతార ।
ఫల అనుగామీ మహిప మని,మన అభిలాషు తుమ్హార ॥ 3 ॥

" ఓ రాజశిరోమణీ! మీ పేరుప్రతిష్ఠలే సకలమనోరథసాధకములు. మీ అభిలాషలు మనస్సు నుండి బయటికి ప్రకటింపబడకముందే వాటిని ఫలములు అనుగమించుచున్నవి. (దో॥ 3)

చౌ- సబ బిధి గురు ప్రసన్న జియఁ జానీ । బోలేఉ రాఉ రహఁసి మృదు బానీ ॥
నాథ రాము కరిఅహిఁ జుబరాజూ । కహిఅ కృపా కరి కరిఅ సమాజూ ॥ 1 ॥
మోహి అఛత యహు హోఇ ఉఛాహూ । లహహిఁ లోగ సబ లోచన లాహూ ॥
ప్రభు ప్రసాద సివ సబఇ నిబాహీఁ । యహ లాలసా ఏక మన మాహీఁ ॥ 2 ॥
పుని న సోచ తను రహఉ కి జాఊ । జెహిఁ న హోఇ పాఛేఁ పఛితాఊ ॥
సుని ముని దసరథ బచన సుహాఏ । మంగల మోద మూల మన భాఏ ॥ 3 ॥
సును నృప జాసు బిముఖ పఛితాహీఁ । జాసు భజన బిను జరని న జాహీఁ ॥
భయఉ తుమ్హార తనయ సోఇ స్వామీ । రాము పునీత ప్రేమ అనుగామీ ॥ 4 ॥

రాజు తనపై గురువునకుగల ప్రసన్నభావమును గ్రహించి, మృదుమధురముగా ఇట్లనెను. "ప్రభూ! శ్రీరామచంద్రుని యువరాజుగా చేయవలయును. అవసరమైన ఏర్పాట్లు చేయుటకు అనుజ్ఞ ఇయ్యండి. నా జీవితకాలముననే ఈ ఆనందోత్సవము జరుగవలెను. శివుని అనుగ్రహముచే నా కోరికలన్నియు నెరవేరినవి. ఈ ఒక్కకోరిక నా మనస్సులోనే మిగిలి పోయినది. ఇది తీరినచో ఈ శరీరము ఉన్నను పోయినను నాకు చింతలేదు. దీనిని పూర్తిచేయనిచో నేను పశ్చాత్తాపపడవలసి వచ్చును. మంగళకరములైన ఆనందదాయకములైన దశరథునివచనములను విని, వసిష్ఠుడు మిక్కిలి సంతసించి, ఇట్లనెను. "రాజా! వినుము. శ్రీరామునకు

విముఖులైనవారు పశ్చాత్తాపపడెదరు. అతనిని సేవింపనివారి మనస్తాపము చల్లారదు. అట్టి సకలలోకమహేశ్వరుడైన శ్రీరాముడు మీ పవిత్ర ప్రేమానురాగములకు అనుగామియై మీ కుమారునిగా జన్మించినాడు. (చౌ॥ 1-4)

దో- బేగి బిలంబు న కరిఅ నృప, సాజిఅ సబుఇ సమాజు ।
సుదిన సుమంగలు తబహిఁ జబ, రాము హోహిఁ జుబరాజు ॥ **4** ॥

"రాజా! ఆలసింపవద్దు. వెంటనే ఏర్పాట్లు జరిపింపుడు. శ్రీరాముడు యువరాజైనదినమే మంగళకరము. అదే సుదినము"- (దో॥ 4)

చౌ- ముదిత మహీపతి మందిర ఆఏ । సేవక సచివ సుమంత్రు బోలాఏ ॥
కహి జయజీవ సీస తిన్హ నాఏ । భూప సుమంగల బచన సునాఏ ॥ **1** ॥
జౌం పాంచహి మత లాగై నీకా । కరహు హరషి హియఁ రామహి టీకా ॥ **2** ॥
మంత్రీ ముదిత సునత ప్రియ బానీ । అభిమత బిరవఁ పరేఉ జను పానీ ॥
బినతీ సచివ కరహిఁ కర జోరీ । జిఅహు జగతపతి బరిస కరోరీ ॥ **3** ॥
జగ మంగల భల కాజు బిచారా । బేగిఅ నాథ న లాఇఅ బారా ॥
నృపహి మోదు సుని సచివ సుభాషా । బఢత బౌండ జను లహీ సుసాఖా ॥ **4** ॥

రాజు ప్రసన్నచిత్తుడై తనప్రాసాదమునకు వచ్చి, సేవకుల ద్వారా సుమంత్రుడు మొదలగు మంత్రులను పిలిపించెను. వారందఱును 'మహారాజునకు జయమగుగాక' అని పలుకుచు వచ్చి, నమస్కరించిరి. రాజు ఆమంత్రులకు ఈ శుభవార్తను దెల్పుచు ఇట్లు పల్కెను." ముఖ్యులైన మీకు సమ్మతమైనచో ఆనందముగా శ్రీరాముని యువరాజుగా చేయుడు." ఈ ప్రియ వచనములను వినగానే మనోరథములనెడి మొక్కలకు వర్షపుజల్లులు పడినట్లు వారు సంతోష పడిరి. వారు చేతులు జోడించి, "ఓ జగత్ప్రభూ! మీరు కలకాలము జీవింతురుగాక" అని వినమ్రముగా పలికిరి. "మీరు లోకకల్యాణదాయకమైన ఉత్తమ కార్యమును తలపెట్టితిరి. ప్రభూ! ఆలసింపక త్వరపడుడు" అనిరి. మంత్రుల మధురవచనములను విని, పెఱుగుచున్న తీగకు చెట్టుకొమ్మపట్టు దొరికినట్లు రాజు మిక్కిలి సంతసించెను. (చౌ॥ 1-4)

దో- కహేఉ భూప మునిరాజ కర, జోఇ జోఇ ఆయసు హోఇ ।
రామ రాజ అభిషేక హిత, బేగి కరహు సోఇ సోఇ ॥ **5** ॥

దశరథుడు మంత్రులను ఆదేశించెను. "శ్రీరామునియువరాజపట్టాభిషేకమునకై మునిశ్రేష్ఠుడైన వసిష్ఠుడు ఇచ్చెడిఆజ్ఞలను అన్నింటిని మీరు వెంటనే ఆచరింపుడు. (దో॥ 5)

చౌ- హరషి మునీస కహేఉ మృదు బానీ । ఆనహు సకల సుతీరథ పానీ ॥
ఔషధ మూల ఫూల ఫల పానా । కహే నామ గని మంగల నానా ॥ **1** ॥
చామర చరమ బసన బహు భాంతీ । రోమ పాట పట అగనిత జాతీ ॥
మనిగన మంగల బస్తు అనేకా । జో జగ జోగు భూప అభిషేకా ॥ **2** ॥

బేద బిదిత కహి సకల బిధానా । కహెఉ రచహు పుర బిబిధ బితానా ॥
సఫల రసాల పూగఫల కేరా । రోపహు బీథిన్హ పుర చహుఁ ఫేరా ॥ 3 ॥
రచహు మంజు మని చౌకేఁ చారూ । కహహు బనావన బేగి బజారూ ॥
పూజహు గనపతి గుర కులదేవా । సబ బిధి కరహు భూమిసుర సేవా ॥ 4 ॥

అతిహర్షముతో వసిష్ఠుడు "సమస్త తీర్థములనుండి జలములను తీసికొని రండు" అని ఆదేశించెను. పిమ్మట ఆముని పేరుపేరున అందరికిని ఓషధులను, వేర్లను, పూవులను, పండ్లను, పర్ణములను, తాంబూలములను తీసికొని రావలసినదిగా ఆజ్ఞాపించెను. చామరములు, అజినములు, అనేకవిధములగు వస్త్రములు, ఉన్ని వస్త్రములు, పట్టు బట్టలు, మణులు మున్నగు మంగళ ద్రవ్యములను, ఇంకను రాజ్యాభిషేకమునకు అవసరమగు ఇతర వస్తువులను తెమ్మని ఆదేశించెను. వేదోక్తవిధులను అన్నింటిని దెలిపెను. "నగరమును నానావిధములైన మంగళ తోరణములతో వితానములతో అలంకరింపుడు. ఫల శోభితములైన మామిడి, అరటి, పోక వృక్షములతో వీధులను అలంకరింపుడు. ప్రాంగణములను, అంగళ్లను మనోహరములగు మణులతో అలంకరింపుడు. శ్రీ గణేశుని, గురువులను, కులదేవతలను పూజింపుడు. బ్రాహ్మణులను సేవింపుడు" అని ఆజ్ఞలనిచ్చెను. (చౌ॥ 1-4)

దో- ధ్వజ పతాక తోరన కలస, సజహు తురగ రథ నాగ ।
సిర ధరి మునిబర బచన సబు, నిజ నిజ కాజహిఁ లాగ ॥ 6 ॥

ధ్వజపతాకములను, తోరణములను, కలశములను, గుఱ్ఱములను, రథములను, ఏనుగులను అలంకరింపుడు"- మునీశ్వరుని ఆజ్ఞలను శిరసావహించి, అందఱును తమ తమ విధులలో నిమగ్నులైరి. (దో॥ 6)

చౌ- జో మునీస జెహి ఆయసు దీన్హా । సో తెహిఁ కాజు ప్రథమ జను కీన్హా । ।
బిప్ర సాధు సుర పూజత రాజా । కరత రామ హిత మంగల కాజా ॥ 1 ॥
సునత రామ అభిషేక సుహావా । బాజ గహాగహ అవధ బధావా ॥
రామ సీయ తన సగున జనాఏ । ఫరకహిఁ మంగల అంగ సుహాఏ ॥ 2 ॥
పులకి సప్రేమ పరసపర కహహీఁ । భరత ఆగమను సూచక అహహీఁ ॥
భఏ బహుత దిన అతి అవసేరీ । సగున ప్రతీతి భేఁట ప్రియ కేరీ ॥ 3 ॥
భరత సరిస ప్రియ కో జగ మాహీఁ । ఇహఇ సగున ఫలు దూసర నాహీఁ ॥
రామహి బంధు సోచ దిన రాతీ । అండన్హి కమఠ హ్రదఉ జెహి భాఁతీ ॥ 4 ॥

వసిష్ఠమహర్షిఆజ్ఞలు 'వచ్చియురాకముందే' వారు తమతమ కార్యములను అతి శీఘ్రముగా నెఱవేర్చుచుండిరి. రాజు దేవతలను, సాధువులను, బ్రాహ్మణులను పూజించు చుండెను. శ్రీరామునిక్షేమముకొఱకై వలసినశుభకార్యములను అన్నింటిని పూర్తి చేయించు చుండెను. శ్రీరామచంద్రునియువరాజపట్టాభిషేకవార్త వినగానే అయోధ్యలో జయజయ ధ్వానములు మిన్నంటెను. సీతారాములతనువులపై శుభశకునములు పొడసూపెను. మంగళకరములైన వారిఅంగములు అన్నియును అదరెను. వారు తమలో "ఈ శుభశకునములన్నియును భరతుని ఆగమనమును సూచించుచున్నవి. అతడు తన మేనమామ ఇంటికి వెళ్లి చాలాకాలమాయెను. అతనిని చూచుటకు

మనస్సు ఉవ్విళ్ళూరుచున్నది. ఇట్టి శకునములు ప్రియతముడైన భరతునిరాకను తెలుపుచున్నవి. ఈ జగత్తులో మనకు భరతునికంటె ప్రియమైనవాడు ఎవరు? కావున ఈ శకునములకు అర్థమిదియే." అని భావించిరి. తాబేలు తన గ్రుడ్లను తటమునందుంచి, తాను నీటిలో ఉండి గ్రుడ్లనుగూర్చి చింతన చేయుచు, వాటిని రక్షించుచుండును. అట్లే శ్రీరాముడు రాత్రింబవళ్లు భరతుని గూర్చియే చింతన చేయుచుండెను. (చౌ॥ 1-4)

దో- ఏహి అవసర మంగలు పరమ, సుని రహఁసెఉ రనివాసు ।
సోభత లఖి బిధు బఢత జను, బారిధి బీచి బిలాసు ॥ 7 ॥

ఆ సమయమున ఈ సమాచారమును విని, రాణివాసపు స్త్రీలు చంద్రునివృద్ధిని జూచి సముద్ర తరంగములు పొంగినట్లు అత్యంతానందమును పొందిరి. (దో॥ 7)

చౌ- ప్రథమ జాఇ జిన్హ బచన సునాఏ । భూషన బసన భూరి తిన్హ పాఏ ॥
ప్రేమ పులకి తన మన అనురాగీం । మంగల కలస సజన సబ లాగీం ॥ 1 ॥
చౌకేం చారు సుమిత్రాఁ పూరీ । మనిమయ బిబిధ భాఁతి అతి రూరీ ॥
ఆనంద మగన రామ మహతారీ । దిఏ దాన బహు బిప్ర హఁకారీ ॥ 2 ॥
పూజీం గ్రామదేబి సుర నాగా । కహెఉ బహోరి దేన బలిభాగా ॥
జెహి బిధి హోఇ రామ కల్యానూ । దేహు దయా కరి సో బరదానూ ॥ 3 ॥
గావహిం మంగల కోకిలబయనీం । బిధుబదనీం మృగసావకనయనీం ॥ 4 ॥

మొదట రాణివాసమునకు వచ్చి, ఈ వార్తను అందజేసినవారికి రాణులు వస్త్రాభరణములను ఘనముగా బహూకరించిరి. రాణులు ప్రేమాతిరేకమున పులకితగాత్రలైరి. వారు మంగళకలశములను అలంకరింపసాగిరి. లక్ష్మణుని తల్లియైన సుమిత్రాదేవి మణులతో మిలమిలలాడుచున్న అనేకరంగవల్లులతో ప్రాంగణములను అతిరమణీయముగా అలంకరింపజేసెను. శ్రీరాముని తల్లియగు కౌసల్యాదేవి ఆనందపరవశయై, బ్రాహ్మణులకు అనేక దానములను ఇచ్చెను. ఆమె గ్రామదేవతలను, ఇతరదేవతలను, నాగులను భక్తితో పూజించి, శ్రీరామునకు శుభములు కల్గుటకై వరములనిమ్మని ప్రార్థించెను. పెక్కుమ్రొక్కుబడులను చెల్లించెను. చంద్రముఖులు, హరిణలోచనలైనస్త్రీలు కోకిలకంఠస్వరములతో గీతములను మధురముగా ఆలపించిరి. (చౌ॥ 1-4)

దో- రామ రాజ అభిషేకు సుని, హియఁ హరషే నర నారి ।
లగే సుమంగల సజన సబ, బిధి అనుకూల బిచారి ॥ 8 ॥

పురజనులందరును శ్రీరామునియువరాజపట్టాభిషేకవార్తను విని "విధాత మనపక్షమున ఉన్నా"డని తలంచి, అత్యంతానందముతో శుభకార్యములను చేయసాగిరి. (దో॥ 8)

చౌ- తబ నరనాహఁ బసిష్ఠు బోలాఏ । రామధామ సిఖ దేన పఠాఏ ॥
గుర ఆగమను సునత రఘునాథా । ద్వార ఆఇ పద నాయఉ మాథా ॥ 1 ॥

సాదర అరఘు దేఇ ఘర ఆనే। సోరహ భాఁతి పూజి సనమానే॥
గహే చరన సియ సహిత బహోరీ। బోలే రాము కమల కర జోరీ॥ 2 ॥
సేవక సదన స్వామి ఆగమనూ। మంగల మూల అమంగల దమనూ॥
తదపి ఉచిత జను బోలి సప్రీతీ। పఠఇఅ కాజ నాథ అసి నీతీ॥ 3 ॥
ప్రభుతా తజి ప్రభు కీన్హ సనేహూ। భయఉ పునీత ఆజు యహు గేహూ॥
ఆయసు హోఇ సో కరౌఁ గోసాఈఁ। సేవకు లహఇ స్వామి సేవకాఈఁ॥ 4 ॥

అపుడు దశరథుడు వసిష్ఠులవారిని పిలిపించి, తగిన ఉపదేశమును ఇచ్చుటకు ఆయనను శ్రీరాముని భవనమునకు పంపెను. గురువుగారిరాకను విని, శ్రీరాముడు ఎదురేగి ఆయన పాదములకు నమస్కరించెను. సాదరముగా అర్ఘ్యపాద్యములనిచ్చి, లోనికి గొనివచ్చి, షోడశోపచారములతో గురుపూజలొనర్చి గౌరవించెను. సీతాదేవితోగూడి పాదాభివందనమొనర్చి, అంజలిఘటించి, శ్రీరాముడు పలికెను. "సేవకుని ఇంటికి ప్రభువు విచ్చేయుటవలన సకల శుభములును చేకూరును. వారిరాక అశుభములను పారద్రోలును. ఐనను ప్రభూ! లోకాచారమునను సరించి, సేవకుని మీ యొద్దకు రమ్మని ఆదేశింపవలసి యుండెను. ప్రభూ! మీ గురుతర కార్యక్రమములను ప్రక్కనబెట్టి, మీరు స్వయముగా ఇచటికి విచ్చేసి, మీ వాత్సల్యములను ప్రసరింపజేయుటచే ఈ గృహము పునీతమైనది. స్వామీ! మీ ఆజ్ఞలను నేను తలదాల్తును. స్వామిపరిచర్యలలోనే సేవకునకు మేలు చేకూరును". (చౌ॥ 1-4)

దో- సుని సనేహ సానే బచన, ముని రఘుబరహి ప్రసంస।
రామ కస న తుమ్హ కహహు అస, హంస బంస అవతంస॥ 9 ॥

ప్రేమపూర్ణములైన ఈ వచనములను విని, వసిష్ఠుడు శ్రీరామచంద్రుని మిక్కిలి ప్రశంసించుచు పలికెను. "రామా! సూర్యవంశభూషణుడవైననీవుతప్ప ఇట్టివాక్యములను ఇతరులెవ్వరు పల్కుదురు"? (దో॥ 9)

చౌ- బరని రామ గున సీలు సుభాఊ। బోలే ప్రేమ పులకి మునిరాఊ॥
భూప సజేఉ అభిషేక సమాజూ। చాహత దేన తుమ్హహి జుబరాజూ॥ 1 ॥
రామ కరహు సబ సంజమ ఆజూ। జౌఁ బిధి కుసల నిబాహై కాజూ॥
గురు సిఖ దేఇ రాయ పహిఁ గయఊ। రామ హృదయఁ అస బిసమఉ భయఊ॥ 2 ॥
జనమే ఏక సంగ సబ భాఈ। భోజన సయన కేలి లరికాఈ॥
కరనబేధ ఉపబీత బిఆహా। సంగ సంగ సబ భఏ ఉఛాహా॥ 3 ॥
బిమల బంస యహు అనుచిత ఏకూ। బంధు బిహాఇ బడేహి అభిషేకూ॥
ప్రభు సప్రేమ పఛితాని సుహాఈ। హరఉ భగత మన కై కుటిలాఈ॥ 4 ॥

వసిష్ఠ మహర్షి శ్రీరామచంద్రునిగుణ శీల స్వభావములను వర్ణించి, పులకిత గాత్రుడై ఇట్లు పలికెను. "రామా యువరాజపట్టాభిషేకమునకు ఏర్పాట్లు జరుగుచున్నవి. మహారాజు నిన్ను యువరాజుగాచేయదలచినాడు. కావున రామా! నేడు నీవు ఉపవాసము, హోమములు మొదలగు విధ్యుక్తములైన సంయమనతపోనిష్ఠలను పాటింపుము.

దానివలన విధాత ఈ కార్యమును సఫలమొనర్చును. ఇట్లుపదేశించి, గురువు వసిష్ఠుడు మహారాజుకడకేగెను. ఈ మాటలకు శ్రీరాముడాశ్చర్యచకితుడాయెను. "నేను, నాసోదరులును ఒకేసమయమున జన్మించితిమి. బాల్యమున కలిసి తింటిమి, నిద్రించితిమి, ఆడుకొంటిమి. కర్ణవేధము, ఉపనయనము, వివాహము మున్నగు సంస్కారములన్నియును అందరికిని ఒకే సమయమున జరిగినవి. సోదరులందరిని వీడి, పెద్దవానికి ఒక్కనికే యువరాజపట్టాభిషేకము చేయుట నిర్మలమైన ఈ సూర్య వంశమున అనుచితకార్యము అనెడివిచికిత్సకు లోనయ్యెను. తులసీదాసు పలుకుచున్నాడు. శ్రీరామచంద్రునినిర్మలప్రేమపూర్ణములైనమనోభావములు భక్తులమనస్సులలోనికుటిలత్వమును దూరముచేయుగాక. (చౌ॥ 1-4)

దో- తెహి అవసర ఆఏ లఖన, మగన ప్రేమ అనంద ।
సనమానే ప్రియ బచన కహి, రఘుకుల కైరవ చంద ॥ 10 ॥

అదేసమయమున ప్రేమానందమగ్నుడైన లక్ష్మణుడచటికి వచ్చెను. రఘుకుల కుముదమును వికసింపజేయుచంద్రుడైన శ్రీరాముడు అతనిని ప్రియవచనములతో ఆదరించెను. (దో॥ 10)

చౌ- బాజహిం బాజనె బిబిధ బిధానా । పుర ప్రమోదు నహిం జాఇ బఖానా ॥
భరత ఆగమను సకల మనావహిం । ఆవహుఁ బేగి నయన ఫలు పావహిం ॥ 1 ॥
హాట బాట ఘర గలీం అథాఈం । కహహిం పరసపర లోగ లోగాఈం ॥
కాలి లగన భలి కేతిక బారా । పూజిహి బిధి అభిలాషు హమారా ॥ 2 ॥
కనక సింఘాసన సీయ సమేతా । బైఠహిం రాము హోఇ చిత చేతా ॥
సకల కహహిం కబ హోఇహి కాలీ । బిఘన మనావహిం దేవ కుచాలీ ॥ 3 ॥
తిన్హహి సోహాఇ న అవధ బధావా । చోరహి చందిని రాతి న భావా ॥
సారద బోలి బినయ సుర కరహీం । బారహిం బార పాయ లై పరహీం ॥ 4 ॥

వివిధవాద్యగోష్ఠులు జరుగుచుండెను. అయోధ్యానగరప్రజలహర్షాతిరేకస్థితి వర్ణనాతీతము. అందఱును భరతునిఆగమనమును కాంక్షించుచుఉండిరి. " భరతుడు శీఘ్రముగా వచ్చి, ఈ యుత్సవమును కనువిందుగా జూచి, సంతసించును". అని యనుకొనుచుండిరి. అంగళ్లలో, వీధులలో, ఇండ్లలో, సందులలో, కూడళ్లలో స్త్రీలు, పురుషులు తమలోతాము ఇట్లు మాట్లాడుకొనుచుండిరి. "దేవుడు మాకొర్కెను నెఱవేర్చునట్టి ఆ సుముహూర్తము రేపు ఎప్పుడు వచ్చును? అప్పుడు స్వర్ణసింహాసనముపై సీతాసమేతుడై శ్రీరామచంద్రుడు విరాజిల్లును. మామనోరథములు ఈడేరును". ఇక్కడ అందఱును 'వేడుకలు ఎప్పుడు జరుగును?' అని పలుకుచుండిరి. అక్కడ (స్వర్గమున) కుత్సితులైన దేవతలు విఘ్నములు కలుగవచ్చునని భావించుచుండిరి. చోరులు వెన్నెలరాత్రులకు ఇష్టపడనట్లు దేవతలు అయోధ్యలోని ఆనందోత్సాహములను జూచి, విచారపడుచుండిరి. దేవతలు సరస్వతీ దేవిని ఆవాహనమొనర్చి, ఆమెకు మాటిమాటికిని పాదాభివందనమొనర్చుచు, వినయముతో ఇట్లు విన్నవించుకొనిరి.

(చౌ॥ 1-4)

దేవతల పన్నాగము - మంథర దుర్బోధ

దో- బిపతి హమారి బిలోకి బడి, మాతు కరిఅ సోఇ ఆజు ।
రాము జాహిఁ బన రాజు తజి, హోఇ సకల సురకాజు ॥ 11 ॥

"అమ్మా! మా ఆపదను జూచి, శ్రీరామచంద్రుడు రాజ్యమును వీడి, అడవులకు వెళ్లునట్లు చేయుము. దానివలన దేవతలకార్యము సిద్ధించును. (దో॥ 11)

చౌ- సుని సుర బినయ ఠాఢి పఛితాతీ । భఇఉఁ సరోజ బిపిన హిమరాతీ ॥
దేఖి దేవ పుని కహహిఁ నిహోరీ । మాతు తోహి నహిఁ థోరిఉ ఖోరీ ॥ 1 ॥
బిసమయ హరష రహిత రఘురాఊ । తుమ్హ జానహు సబ రామ ప్రభాఊ ॥
జీవ కరమ బస సుఖ దుఖ భాగీ । జాఇఅ అవధ దేవ హిత లాగీ ॥ 2 ॥
బార బార గహి చరన సఁకోచీ । చలీ బిచారి బిబుధ మతి పోచీ ॥
ఊఁచ నివాసు నీచి కరతూతీ । దేఖి న సకహిఁ పరాఇ బిభూతీ ॥ 3 ॥
ఆగిల కాజు బిచారి బహోరీ । కరిహహిఁ చాహ కుసల కబి మోరీ ॥
హరషి హృదయఁ దసరథ పుర ఆఈ । జను గ్రహ దసా దుసహ దుఖదాఈ ॥ 4 ॥

దేవతలప్రార్థనలను విని, సరస్వతీదేవి మౌనమువహించి, "నేను కమలవనమునకు తుషారపాతమును కలిగించు హేమంతరాత్రినైతిని." అని తనలోతాను విచారపడెను. విచార గ్రస్తయైన సరస్వతీదేవిని జూచి, దేవతలు మఱల వినయముతో ప్రార్థించిరి." తల్లీ! ఇందులో మీకు ఏ దోషమూ అంటదు. ఏలనన శ్రీరఘునాథుడు హర్షవిషాదరహితుడు. మీరు రామచంద్రునిప్రభావమును ఎఱుగుదురు. కర్మవశులైనజీవులు సుఖదుఃఖములకు లోనగుదురు. కాని శ్రీరఘునాథుడు జీవుడుకాడు. కావున దేవతలమేలుగోరి మీరు అయోధ్యకుజనుడు". వారు పదేపదే ఆమెపాదములను పట్టుకొని, వేడుకొనిరి. ఆమె సంకోచమునకులోనై ఇట్లు తలపోసెను. "దేవతలు మిగులలఘుబుద్ధులు. వీరి నివాసము గొప్పది. కాని వీరి కృత్యములు అల్పములైనవి. ఇతరులఉన్నతిని జూచి వీరు ఓర్చుకొనలేరు." కాని మఱల యోచనచేసి, వాగ్దేవి ఇట్లు అనుకొనెను. "శ్రీరాముడు అడవికి వెళ్లుటవలన రాక్షస సంహారము జరుగును. కుశలురైన కవులు నన్నాహ్వానించెదరు. నేను అందఱి నాల్కలపైజేరి, శ్రీరాముని చరిత్రమును తెలిపెదను. నా ప్రతిష్ఠ ఇనుమడించును." సరస్వతీదేవి ఈ విధముగా భావించి, హర్షముతో అయోధ్యకుజనెను. దుస్సహమైన దుఃఖమునుగూర్చునట్టి ఏదో ఒక గ్రహమువచ్చినట్లాయెను. (చౌ॥ 1-4)

దో- నాము మంథరా మందమతి, చేరీ కైకఇ కేరి ।
అజస పెటారీ తాహి కరి, గఈ గిరా మతి ఫేరి ॥ 12 ॥

భరతుని తల్లియైన కైకేయికడ 'మంథర' అను ఒకమందబుద్ధి దాసిగానుండెను. సరస్వతీదేవి దాని బుద్ధిని వక్రీకరించి, దానిని అపకీర్తిపాలుజేయసంకల్పించెను. (దో॥ 12)

చౌ- దీఖ మంథరా నగరు బనావా । మంజుల మంగల బాజ బధావా ॥
పూఛెసి లోగన్హ కాహ ఉఛాహూ । రామ తిలకు సుని భా ఉర దాహూ ॥ 1 ॥

కరఇ బిచారు కుబుద్ధి కుజాతీ । హోఇ అకాజు కవని బిధి రాతీ ॥
దేఖి లాగి మధు కుటిల కిరాతీ । జిమి గవఁ తకఇ లేఉఁ కెహి భాఁతీ ॥ 2 ॥
భరత మాతు పహిఁ గఇ బిలఖానీ । కా అనమని హసి కహ హఁసి రానీ ॥
ఊతరు దేఇ న లేఇ ఉసాసూ । నారి చరిత కరి ఢారఇ ఆఁసూ ॥ 3 ॥
హఁసి కహ రాని గాలు బడ తోరేఁ । దీన్హ లఖన సిఖ అస మన మోరేఁ ॥
తబహుఁ న బోల చేరి బడి పాపిని । ఛాడఇ స్వాస కారి జను సాఁపిని ॥ 4 ॥

మంథర సుందరమైన నగరాలంకారములను జూచి, మంగళకరవాద్యగోష్ఠులను విని, "విశేషమేమిటి?" అని జనులను అడిగెను. శ్రీరామచంద్రుని 'యువరాజపట్టాభిషేక సమాచారము'నుగూర్చి వినగానే ఆమె హృదయము అసూయతో నిండిపోయెను. ఆ దుర్బుద్ధి మంథర నిమ్నజాతికి చెందిన దాసి. తెల్లవారకముందే ఆ సన్నాహములను వమ్ముచేయుట ఎట్లు? అని యోచింపసాగెను. ఒక కుటిలురాలైన భిల్లజాతి స్త్రీ చెట్టుకొమ్మకువ్రేలాడు తేనెపట్టును దక్కించు కొనుటకై ఆరాట పడునట్లు మంథర వగచెను. ఆమె వెక్కి వెక్కి యేడ్చుచు, భరతునితల్లియైన కైకేయికడకు వచ్చెను. "నీ విచారమునకు కారణమేమి?" అని రాణి అడుగగా ఆమె ఏమియు పలుకక ఒక పెద్దనిట్టూర్పు వదలెను. స్త్రీలకు సహజమైనరీతిలో ఆమె కన్నీటిని బొటబొటగార్చెను. కైకేయి నవ్వుచు అనెను. "నీవు వదరుబోతువు. లక్ష్మణుడు నీకేదో గుణపాఠము చెప్పినాడని నా నమ్మకము." ఐనను ఆ దుష్టురాలు ఏమియు పలుకలేదు. ఒక ఆడుత్రాచు బుసకొట్టుచున్నట్లు దీర్ఘ నిఃశ్వాసములను మాత్రము విడుచుచుండెను. (చౌ॥ 1-4)

దో- సభయ రాని కహ కహసి కిన, కుసల రాము మహిపాలు ।
లఖను భరతు రిపుదమను సుని, భా కుబరీ ఉర సాలు ॥ 13 ॥

అప్పుడు రాణి భయపడి పలికెను. "ఓసీ! నీవు మాట్లాడవేమి? శ్రీరాముడు, రాజుగారు, లక్ష్మణ భరత శత్రుఘ్నులు కుశలమే గదా!" ఈ మాటలు వినగానే ఆ గూనిదాసిహృదయము పరితపించెను. (దో॥ 13)

చౌ- కత సిఖ దేఇ హమహి కోఉ మాఈ । గాలు కరబ కెహి కర బలు పాఈ ॥
రామహి ఛాడి కుసల కెహి ఆజూ । జేహి జనేసు దేఇ జుబరాజూ ॥ 1 ॥
భయఉ కౌసిలహి బిధి అతి దాహిన । దేఖత గరబ రహత ఉర నాహిన ॥
దేఖహు కస న జాఇ సబ సోభా । జో అవలోకి మోర మను ఛోభా ॥ 2 ॥
పూతు బిదేస న సోచు తుమ్హారేఁ । జానతి హహు బస నాహు హమారేఁ ॥
నీద బహుత ప్రియ సేజ తురాఈ । లఖహు న భూప కపట చతురాఈ ॥ 3 ॥
సుని ప్రియ బచన మలిన మను జానీ । ఝుకీ రాని అబ రహు అరగానీ ॥
పుని అస కబహుఁ కహసి ఘరఫోరీ । తబ ధరి జీభ కఢావఉఁ తోరీ ॥ 4 ॥

ఆ దాసి పలికెను. "అమ్మా! ఎవరెందుకు నాకు గుణపాఠము నేర్పాలి? నేను ఎవరికి ఎందుకు బెదరవలెను? యువరాజపదవిని పొందుచున్నరాముడుతప్ప నేడు ఎవరు సంతోషముతోనున్నారు? దేవుడిప్పుడు, కౌసల్యకు చాల అనుకూలుడు? ఆమె గర్వమునకు అవధియే లేకున్నది. నీవే నగరశోభను స్వయముగా ఏల తిలకింపవు? దానిని జూచి నా మనస్సు మిక్కిలి క్షోభపడుచున్నది. నీకుమారుడు దేశాంతరమున నున్నాడు. నీకావిషయమై ఏ మాత్రము

ధ్యాసయే లేదు. నీభర్త నీవశములోనేయున్నట్లు భ్రమపడుచున్నావు. మెత్తనిపఱుపుమీద పండుకొని నిద్రించుటయే నీకు మంచిదిగా తోచును. నీభర్త ఎంతటి కపటియో, చతురుడో నీ వెరుగవు." మంథర యొక్క ఇచ్చకపుమాటలు విని, ఆమెమనస్సులోని కల్మషమును గ్రహించి, కైకేయి ఆమెను మందలించుచు ఇట్లనెను. "చాలించు. నీ అధికప్రసంగము. కుటుంబమున తగవులు పెట్టుటలో నీకు నీవే సాటి. మఱల ఇట్లు మాట్లాడినచో నీ నాల్కను చీలికలు చేసెదను. (చౌ॥ 1-4)

దో- కానే ఖోరే కూబరే, కుటిల కుచాలీ జాని ।
తియ బిసేషి పుని చేరి కహి, భరతమాతు ముసుకాని ॥ 14 ॥

'ఒంటి కంటివాడు, కుంటివాడు, గూనివాడు' వీరు దుష్టులు. అందునా దాసీలైతే ఇంకా దుష్టురాండ్రు." ఇట్లు చెప్పి, భరతునితల్లి నవ్వెను. (దో॥ 14)

చౌ- ప్రియబాదిని సిఖ దీన్హిఉఁ తోహీ । సపనెహుఁ తో పర కోపు న మోహీ ॥
సుదిను సుమంగల దాయకు సోఈ । తోర కహా ఫుర జెహి దిన హోఈ ॥ 1 ॥
జేఠ స్వామి సేవక లఘు భాఈ । యహ దినకర కుల రీతి సుహాఈ ॥
రామ తిలకు జౌఁ సాఁచెహుఁ కాలీ । దేఉఁ మాగు మన భావత ఆలీ ॥ 2 ॥
కౌసల్యా సమ సబ మహతారీ । రామహి సహజ సుభాయఁ పిఆరీ ॥
మో పర కరహిఁ సనేహు బిసేషీ । మైఁ కరి ప్రీతి పరీఛా దేఖీ ॥ 3 ॥
జౌఁ బిధి జనము దేఇ కరి ఛోహూ । హోహుఁ రామ సియ పూత పుతోహూ ॥
ప్రాన తేఁ అధిక రాము ప్రియ మోరేఁ । తిన్హ కేఁ తిలక ఛోభు కస తోరేఁ ॥ 4 ॥

"ఓ ప్రియంవద మంథరా! ఇదియంతయు నీమేలు కోరియే చెప్పినాను. నీ మీద నాకు స్వప్నములోగూడ కోపము ఉండదు. నీవు చెప్పిన విషయము (రామపట్టాభిషేకవిషయము) ఎప్పుడు సత్యమగునో అదియే శుభదినము. సోదరులలో పెద్దవాడు రాజ్యమునకు ప్రభువగుటయు, చిన్నవాడు సేవకుడు అగుటయు సూర్యవంశపు ఆచారము. శ్రీరాముడు రేపు యువరాజు ఐనచో నీ మనస్సున ఏ కోరికయున్నను నన్నడుగుము. నేను సంతోషముగా తీర్చెదను. కౌసల్యనువలె మమ్ములను అందఱిని అతడు ప్రేమాదరములతో సమానముగా గౌరవించును. అది ఆయనకు సహజస్వభావము. అతడు నన్ను అందఱికంటెను అత్యంత ప్రేమతో చూచును. ఆయనకు నామీదగల ప్రేమను నేను చాలాసార్లు పరీక్షించియుంటిని. విధాత నన్ను చల్లగా జూచి, మఱల నాకు మానవజన్మను ప్రసాదించినచో నాకు శ్రీరాముడు కుమారుడూ, సీత కోడలూ కావలెను. శ్రీరాముడు నాకు ప్రాణములకంటెను ఎక్కువ ప్రీతిపాత్రుడు. అతని రాజ్యాభిషేకోత్సవము నిన్ను ఎందులకు క్షోభపెట్టుచున్నది? (చౌ॥ 1-4)

దో- భరత సపథ తోహి సత్య కహు, పరిహరి కపట దురావు ।
హరష సమయ బిసమఉ కరసి, కారన మోహి సునావు ॥ 15 ॥

భరతునిమీద ఒట్టు. నీవు నీకపటప్రవర్తనను మాని, నిజము చెప్పుము. సంతోష పడవలసిన సమయమున దుఃఖించుటకుగల కారణమేమి? (దో॥ 15)

చౌ- ఏకహిం బార ఆస సబ పూజీ । అబ కఛు కహబ జీభ కరి దూజీ ॥
ఫోరై జోగు కపారు అభాగా । భలేఉ కహత దుఖ రఉరేహి లాగా ॥ 1 ॥
కహహిం ఝూఠి ఫురి బాత బనాఈ । తే ప్రియ తుమ్హహి కరుఇ మైం మాఈ ॥
హమహుం కహబి అబ ఠకురసోహాతీ । నాహిం త మౌన రహబ దిను రాతీ ॥ 2 ॥
కరి కురూప బిధి పరబస కీన్హా । బవా సో లునిఅ లహిఅ జో దీన్హా ॥
కోఉ నృప హోఉ హమహి కా హానీ । చేరి ఛాడి అబ హోబ కి రానీ ॥ 3 ॥
జారై జోగు సుభాఉ హమారా । అనభల దేఖి న జాఇ తుమ్హారా ॥
తాతేం కఛుక బాత అనుసారీ । ఛమిఅ దేబి బడి చూక హమారీ ॥ 4 ॥

మంథర పలికెను. "నా ఆశలన్నియు ఒకేసారి పూర్తియైనవి. నేను చెప్పవలసిన మాటలు ఏవైనను మిగిలియున్నచో వాటిని మఱియొక నాలుకతో చెప్పవలెను. నా దౌర్భాగ్యమైన తలను పగులగొట్ట వలెను. మీకు మంచి మాటలు చెప్పినను అవి దుఃఖమునే కలిగించుచున్నవి. అమ్మా! నిజమును కప్పిపుచ్చి మాట్లాడెడి వాళ్లే మీకు ఇష్టులు. నేను చెప్పినది మీకు నచ్చదు. నేటి నుండి నేనుగూడ మీకడ ఇచ్చకపుమాటలనే పలికెదను. లేనిచో మౌనముగనే యుండెదను. బ్రహ్మ నన్ను 'కురూపి'గా సృష్టించి, పరాధీనను గా జేసినాడు. ఇందు ఇతరులదోషము ఏ మాత్రము లేదు. "చేసికొన్న వారికి చేసికొన్నంత మహాదేవ!" నా కర్మను నేను అనుభవింపవలసినదే. ఎవరు యువరాజైన నాకేమి? నేను దాసినిగాక రాణిని కాగలనా? శ్రీరాముడు యువరాజైనచో నీవు కౌసల్యాదేవికి దాసివే అగుదువు. రాణిగా ఉందువా? నా స్వభావము కాల్చదగినది. నీకు కలుగబోవు హానిని నేను చూడజాలను. అందులకే ఒకటి రెండు మాటలను పలికితిని. నన్ను క్షమింపుము. నాది పొరపాటే" (చౌ॥ 1-4)

దో- గూఢ కపట ప్రియ బచన సుని, తీయ అధరబుధి రాని ।
సురమాయా బస బైరినిహి, సుహృద జాని పతిఆని ॥ 16 ॥

కపటముతో నిండిన 'ఈ తీయని మాటలను విని, నిలకడలేనిబుద్ధిగల కైకేయి, దేవతల మాయకు వశమై శత్రువైన మంథరను స్నేహితురాలుగా విశ్వసించెను. (దో॥ 16)

చౌ- సాదర పుని పుని పూంఛతి ఓహీ । సబరీ గాన మృగీ జను మోహీ ॥
తసి మతి ఫిరీ అహఇ జసి భాబీ । రహసీ చేరి ఘాత జను ఫాబీ ॥ 1 ॥
తుమ్హ పూంఛహు మైం కహత డెరాఊం । ధరెహు మోర ఘరఫోరీ నాఊం ॥
సజి ప్రతీతి బహుబిధి గఢి ఛోలీ । అవధ సాఢసాతీ తబ బోలీ ॥ 2 ॥
ప్రియ సియ రాము కహా తుమ్హ రానీ । రామహి తుమ్హ ప్రియ సో ఫురి బానీ ॥
రహా ప్రథమ అబ తే దిన బీతే । సమఉ ఫిరేం రిపు హోహిం పిరీతే ॥ 3 ॥
భాను కమల కుల పోషనిహారా । బిను జల జారి కరఇ సోఇ ఛారా ॥
జరి తుమ్హారి చహ సవతి ఉఖారీ । రూంధహు కరి ఉపాఉ బర బారీ ॥ 4 ॥

కైకేయి మఱీ మఱీ ప్రేమతో అడిగెను. భిల్ల స్త్రీ పాటకు జింకవలె ఆమె మంథర యొక్క మచ్చు మాటలకు ముగ్ధురాలయ్యెను. విధి వైపరీత్యమున ఆమె బుద్ధి మాఱిపోయెను. దాసి తన పాచిక పాఱినదని లోలోన సంతసించెను. "నీవు అడుగుచున్నను చెప్పుటకు నాకు భయమగు చున్నది. ఏలనన ఇంతకు ముందు నీవు నన్ను కుటుంబనాశనివి అని, యుంటివి" ఈ విధముగా అనేకరీతుల తియ్యనిమాటలతో అయోధ్యపాలిటిశనియైనమంథర ఆమెవిశ్వాసమును చూరగొనెను. "రాణీ! సీతారాములు నీకు అత్యంతప్రియులని చెప్పియుంటివి. నీవనిన రామునకును ఇష్టమే. ఇది సత్యము. కాని ఆ దినములు గడిచిపోయినవి. కాలము మాఱినచో మిత్రులుగూడ శత్రువులే యయ్యెదరు. కమలములు నీటిలోనున్నప్పుడే సూర్యుడు వాటిని పోషించును. నీటి నుండి బయటపడినప్పుడు ఆ కమలములే సూర్యకిరణముల వేడికి భస్మమగును.[1]

నీ సవతి కౌసల్య నిన్ను సమూలముగ నాశనము చేయదలచినది. కావున బాగుగాఆలోచించి, ఆమెమార్గమునకు అవరోధములను కలిగించి నిన్ను నీవు రక్షించు కొనుము. (చౌ॥ 1-4)

దో- తుమ్హహి న సోచు సోహాగ బల, నిజ బస జానహు రాఉ।
మన మలీన ముహ మీఠ నృపు, రాఉర సరల సుభాఉ ॥ 17 ॥

నీభర్తప్రేమలోమునిగి, ఆయనతీయనిమాటలను నమ్మెదవు. నీవు మిక్కిలి అమాయికురాలవు. రాజు నీ వశుడని భావించుచున్నావు. ఆయనమనసంతయు విషమే. మాటలు మాత్రమే తియ్యనివి. (దో॥ 17)

చౌ- చతుర గంభీర రామ మహతారీ । బీచు పాఇ నిజ బాత సంవారీ ॥
పఠఏ భరతు భూప ననిఅఉరేం । రామ మాతు మత జానబ రఉరేం ॥ 1 ॥
సేవహిం సకల సవతి మోహి నీకేం । గరబిత భరతమాతు బల పీ కేం ॥
సాలు తుమ్హార కౌసిలహి మాఈ । కపట చతుర నహిం హోఇ జనాఈ ॥ 2 ॥
రాజహి తుమ్హ పర ప్రేము బిసేషీ । సవతి సుభాఉ సకఇ నహిం దేఖీ ॥
రచి ప్రపంచు భూపహి అపనాఈ । రామతిలక హిత లగన ధరాఈ ॥ 3 ॥
యహ కుల ఉచిత రామ కహుం టీకా । సబహి సోహాఇ మోహి సుఠి నీకా ॥
ఆగిలి బాత సముఝి డరు మోహీ। దేఉ దైఉ ఫిరి సో ఫలు ఓహీ ॥ 4 ॥

రామునితల్లి కౌసల్య చతురురాలు. ఆమెమనస్సులోతులు నీ వెఱుగవు. ఆమె ప్రతి- అవకాశమును తనకు అనుకూలముగా మలచుకొనును. రామునితల్లి సూచనను పాటించి, రాజుగారు భరతుని ఆయన అమ్మమ్మగారింటికి పంపెను. "రాణులందఱును తనకు సేవలు చేయుదురనియు, నీవు మాత్రము చేయవనియు, రాజుగారికి నీయందే అనురాగము మెండుగావున నీవు గర్వితమతివనియు, కౌసల్యాదేవి భావించును. అమ్మా నీవు కౌసల్యకు ప్రక్కలో

1 కమలములు నీటబాసిన, కమలాప్తునిరశ్మి సోకి, కమలిన భంగిన్,
తమ తమనెలవులు దప్పిన, తమ మిత్రులె శత్రులౌట తథ్యము సుమతీ!

బల్లెమువంటిదానవు. కాని ఆమె మిక్కిలిజాణ. బయటికి ఆమె తనమనోభావములను తెలియనీయదు. రాజుగారికి నీమీదగలప్రేమను జూచి, సవతులకు అసూయ. కావున రాజుగారిని లోబఱచుకొనుటకై రాముని యువరాజపట్టాభిషేకమునకు శుభముహూర్తమును నిర్ణయింపజేసినది. వంశాచారమననుసరించి శ్రీరాముడు యువరాజగుట సమంజసమే. అందఱును దీనికి సమ్మతించెదరు. నాకుగూడ ఇష్టమే. కాని రాబోవు ఫలితములను ఊహించి చూడగా నాకు భయమగుచున్నది. దైవము దీనిప్రభావమును విపరీతమొనర్చి, ఆ దుష్ఫలితములను కౌసల్యయే అనుభవించునట్లు చేయుగాక." (చౌ॥ 1-4)

దో- రచి పచి కోటిక కుటిలపన, కీన్హేసి కపట ప్రబోధు।
కహిసి కథా సత సవతి కై, జెహి బిధి బాఢ బిరోధు ॥ 18 ॥

ఈ విధముగా మంథర పెక్కు కపటకుటిలవచనములను పలికెను. సవతుల గాథలను పెక్కు చెప్పి, కైకేయి మనస్సును మార్చి వేసెను. (దో॥ 18)

చౌ- భావీ బస ప్రతీతి ఉర ఆఈ। పూఁఛ రాని పుని సపథ దేవాఈ ॥
కా పూఁఛహు తుమ్హ అబహుఁ న జానా। నిజ హిత అనహిత పసు పహిచానా ॥ 1 ॥
భయఉ పాఖు దిన సజత సమాజా। తుమ్హ పాఈ సుధి మోహి సన ఆజా ॥
ఖాఇఅ పహిరిఅ రాజ తుమ్హారేఁ। సత్య కహేఁ నహిఁ దోషు హమారేఁ ॥ 2 ॥
జౌఁ అసత్య కఛు కహబ బనాఈ। తౌ బిధి దేఇహి హమహి సజాఈ ॥
రామహి తిలక కాలి జౌఁ భయఊ। తుమ్హ కహుఁ బిపతి బీజు బిధి బయఊ ॥ 3 ॥
రేఖ ఖఁచాఈ కహఉఁ బలు భాషీ। భామిని భఇహు దూధ కఇ మాఖీ ॥
జౌఁ సుత సహిత కరుహు సెవకాఈ। తౌ ఘర రహహు న ఆన ఉపాఈ ॥ 4 ॥

విధివైపరీత్యమున కైకేయికి మంథరపై పూర్తివిశ్వాసము కుదురుకొనెను. ఆమె ఒట్టు పెట్టుకొని, మఱల అడిగెను. అప్పుడు మంథర ఇట్లు పలికెను. "ఇంకను తెలుపవలసినదేమున్నది? ఇప్పటికిని నీకు అవగతము కాకపోవుట ఆశ్చర్యకరము. జంతువులుసైతము తమ మంచి చెడ్డలను గుర్తింప గలవు. పదునైదు దినముల నుండియు ఏర్పాట్లు జరుగుచునే యున్నవి. నీకు ఈ సమాచారము నేడు నాద్వారా తెలిసినదా? ఆశ్చర్యము! నేను నీ ఉప్పు, పులుసు తినుచున్నందున నిజము పలుకుచున్నాను. కల్లబొల్లి మాటలను చెప్పుచున్నచో, దేవుడు నాకు శిక్ష విధించును. రాముడు రేపు యువరాజ్యాభిషిక్తుడైనచో ఆ మఱుక్షణమునుండియే నీకు కష్టములు ప్రారంభమగునని తెలిసికొనుము. అమ్మా! నేను నూటికి నూఱు పాళ్లు గట్టిగా ఒట్టు పెట్టుకొని చెప్పుచున్నాను. నిన్ను పాలలోని ఈగను వలె అందఱును తీసివేయుదురు. నీవు నీ కొడుకుతోగూడ కౌసల్యకు సేవలు చేసినచోమాత్రమే ఈ ఇంటిలో నిలువగలవు. వేఱు ఉపాయము లేదు. (చౌ॥ 1-4)

దో- కద్రూఁ బినతహి దీన్హ దుఖు, తుమ్హహి కౌసిలాఁ దేబ।
భరతు బందిగృహ సేఇహహిఁ, లఖను రామ కే నేబ ॥ 19 ॥

కశ్యపుని భార్యయైన కద్రువ తన సవతియైన 'వినత'ను కష్టపెట్టినట్లు కౌసల్య నిన్ను కష్టాలపాలుచేయును. భరతుడు చెరసాలపాలగును. లక్ష్మణుడు రామునకు అంతరంగికు డగును." (దో॥ 19)

చౌ- కైకయసుతా సునత కటు బానీ । కహి న సకఇ కఛు సహమి సుఖానీ ॥
తన పసేఉ కదలీ జిమి కాఁపీ । కుబరీఁ దసన జీభ తబ చాఁపీ ॥ 1 ॥
కహి కహి కోటిక కపట కహానీ । ధీరజు ధరహు ప్రబోధిసి రానీ ॥
ఫిరా కరము ప్రియ లాగి కుచాలీ । బకిహి సరాహఇ మాని మరాలీ ॥ 2 ॥
సును మంథరా బాత ఫురి తోరీ । దహిని ఆఁఖి నిత ఫరకఇ మోరీ ॥
దిన ప్రతి దేఖఉఁ రాతి కుసపనే । కహఉఁ న తోహి మోహ బస అపనే ॥ 3 ॥
కాహ కరౌఁ సఖి సూధ సుభాఊ । దాహిన బామ న జానఉఁ కాఊ ॥

మంథర పలికినచేదుమాటలను వినగానే కైకేయిముఖము భీతితో వాడిపోయెను. ఆమె నోట మాటరాలేదు. చెమటకు శరీరము తడిసెను. ఆమె ఎండినఅరటిఆకువలె వణకెను. అప్పుడు ఆ గూనిదాసి నాలుకకొఱుకు కొనెను. (కైకేయి గుండె ఆగిపోయినచో తన పన్నాగము చెల్లదని ఆమెకు భయము వేసెను) తరువాత కపటముముతో నిండిన పెక్కు ఉదంతములతో ఆమె రాణిని అనునయించెను. ధైర్యము వహింపుమనెను. కల్లబొల్లి మాటలతో ఆమె మనస్సును గట్టి పఱచెను. విధి వైపరీత్యమువలన కైకేయి మాఱిపోయెను. ఆమెకు మంథర తన హితైషిణిగా తోచెను. కొంగవంటిమంథరను హంసగా భావించి, ఆమెను ప్రశంసించెను. కైకేయి ఇట్లు పలికెను. "మంథరా! వినుము. నీవు చెప్పునదియెంతయు సత్యము. నాకుడికన్నుగూడ ప్రతిదినము అదఱుచున్నది. తఱచు నాకు చెడ్డకలలు వచ్చుచున్నవి. తెలివితక్కువదాననై వాటిని నీకు చెప్పలేదు. అమాయకురాలను. మంచి చెడులను గమనింపలేక పోయితిని. (చౌ॥ 1-4)

దో- అపనేఁ చలత న ఆజు లగి, అనభల కాహుక కీన్హ ।
కెహిఁ అఘ ఏకహి బార మోహి, దైఅఁ దుసహ దుఖు దీన్హ ॥ 20 ॥

నేను ఇంత వఱకు ఎవ్వరికిని బుద్ధి పూర్వకముగా అపకారము చేసియుండలేదు. విధి ఈ దుఃస్థితిని నాకు ఎందుకు తెచ్చిపెట్టుచున్నాడో తెలియకున్నది. (దో॥ 20)

చౌ- నైహర జనము భరబ బరు జాఈ । జిఅత న కరబి సవతి సెవకాఈ ॥
అరి బస దైఉ జిఆవత జాహీ । మరను నీక తెహి జీవన చాహీ ॥ 1 ॥
దీన బచన కహ బహుబిధి రానీ । సుని కుబరీఁ తియమాయా ఠానీ ॥
అస కస కహహు మాని మన ఊనా । సుఖు సోహాగు తుమ్హ కహుఁ దిన దూనా ॥ 2 ॥
జెహిఁ రాఉర అతి అనభల తాకా । సోఇ పాఇహి యహు ఫలు పరిపాకా ॥
జబ తేఁ కుమత సునా మైఁ స్వామిని । భూఖ న బాసర నీఁద న జామిని ॥ 3 ॥
పూఁఛెఉఁ గునిన్హ రేఖ తిన్హ ఖాఁచీ । భరత భుఆల హోహిఁ యహ సాఁచీ ॥
భామిని కరహు త కహౌఁ ఉపాఊ । హై తుమ్హరీఁ సేవా బస రాఊ ॥ 4 ॥

నేను నా పుట్టింటికి వెళ్లి, నా శేషజీవితమును అచటనే గడిపెదను. కాని బ్రతికియున్నంత వఱకు నేను సవతి సేవలుమాత్రము చేయను. బానిసగా పరులవశములో ఉండుటకంటెను చావే నయము." ఈ విధముగా రాణి అనేకదీనవచనములను పలుకగా ఆ కుబ్జ తన కపటమును ఇంకను బలము చేసెను. "అమ్మా! నిన్ను నీవు హీనపఱచుకొనవలదు. నీ దాంపత్య సుఖజీవితము రెండింతలుగా సాగును. నీకు కీడుతలపెట్టినవారు దానిఫలితమును తప్పక అనుభవింతురు. అమ్మా! ఈ దుర్వార్త విన్నక్షణమునుండియు నాకు అన్నమే సయించుట లేదు. రాత్రులయందు నిద్రపట్టుట లేదు. నేను జోస్యులను అడుగగా వారు "భరతుడు రాజగుట తథ్యము" అని గట్టిగా చెప్పినారు. అమ్మా! నీవు చేయుదునన్నచో నేనొక ఉపాయమును చెప్పెదను. రాజు నీ వశమునందే యున్నాడు."

(చౌ॥ 1-4)

దో- పరఉఁ కూప తుఅ బచన పర, సకఉఁ పూత పతి త్యాగి ।
కహసి మోర దుఖు దేఖి బడ, కస న కరబ హిత లాగి ॥ 21 ॥

కైక పలికెను. "నీవు బావిలో దూకుమన్నచో దూకుటకైనను నేను సిద్ధము. అవసరమగుచో నా పుత్రుని, భర్తను గూడ త్యజింతును. నీవు నా దుఃఖమును తొలగించు మార్గమును చూపినచో నా మేలుకొఱకు నేనెందుకు చేయను?"

(దో॥ 21)

చౌ- కుబరీఁ కరి కబులీ కైకేఈ । కపట ఛురీ ఉర పాహన టేఈ ॥
లఖఇ న రాని నికట దుఖు కైసేఁ । చరఇ హరిత తిన బలిపసు జైసేఁ ॥ 1 ॥
సునత బాత మృదు అంత కఠోరీ । దేతి మనహుఁ మధు మాహుర ఘోరీ ॥
కహఇ చేరి సుధి అహఇ కి నాహీఁ । స్వామిని కహిహు కథా మోహి పాహీఁ ॥ 2 ॥
దుఇ బరదాన భూప సన థాతీ । మాగహు ఆజు జుడావహు ఛాతీ ॥
సుతహి రాజు రామహి బనబాసూ । దేహు లేహు సబ సవతి హులాసూ ॥ 3 ॥
భూపతి రామ సపథ జబ కరఈ । తబ మాగేహు జేహిఁ బచను న టరఈ ॥
హోఇ అకాజు ఆజు నిసి బీతేఁ । బచను మోర ప్రియ మానేహు జీ తేఁ ॥ 4 ॥

ఇట్లు ఆ గూనిమంథర కైకేయిని వశపఱచుకొని, అనగా ఆమెను బలిపశువుమగా జేసి, కపటమనెడికత్తికి తనహృదయమనెడిరాతిపై పదును పెట్టెను. బలిపశువు తనకు రాబోవు ఆపదలను గుర్తింపక గడ్డిని మేసినట్లు కైకేయి తనకు ప్రాప్తింపబోవు కళంకమును, వైధవ్యమును గుర్తింపలేక ఆ గూనిదాసిమాటలకు చెవియొగ్గెను. మంథరమాటలు ప్రస్తుతము తియ్యగానున్నను కడకు విషతుల్యములేయగును. ఆమె తేనెలో విషమునుకలిపి త్రాగించెను. ఆ దాసి ఇట్లు పలికెను. "అమ్మా! నీవు లోగడ నాకొక కథ చెప్పి యుంటివి. జ్ఞాపకమున్నదా? ఒకసారి రాజుగారు నీకు రెండువరములను ఇచ్చుటకు వాగ్దానము చేసియున్నారు. నేడు ఆ రెండు వరములను కోరుకొని, నీ మనస్సును చల్లబఱచుకొనుము. భరతునకు రాజ్యమును, రామునకు వనవాసమును కోరుకొనుము. నీ సవతుల ఆనందమును పూర్తిగా లాగికొనుము. శ్రీరాముని మీద ఒట్టు పెట్టుకొనిన తరువాతనే ఈ వరములనడుగుము.

లేనిచో రాజుగారు తన మాటతప్పవచ్చును. ఈ రాత్రి గడిచినచో మనపథకము ఫలింపదు. నా మాటను ప్రాణతుల్యముగా భావింపుము." (చౌ॥ 1-4)

దో- బడ కుఘాతు కరి పాతకిని, కహేసి కోపగృహఁ జాహు ।
కాజు సఁవారెహు సజగ సబు, సహసా జని పతిఆహు ॥ 22 ॥

ఈ విధముగా పాపాత్మురాలైన ఆ గూనిమంథర కైకేయిని తనదురాలోచనలనెడి కత్తివేటుకు గురిచేసి, "ఇప్పుడు నీవు కోపగృహమునకు పొమ్ము. అతి జాగ్రతతో పనిని సాధించుకొనుము. తొందరపడి రాజుగారిని విశ్వసింపకుము."- అని పలికెను. (దో॥ 22)

కైకేయి కోపగృహమునకు ఏగుట-రెండు వరములను కోరుట

చౌ- కుబరిహి రాని ప్రానప్రియ జానీ । బార బార బడి బుద్ధి బఖానీ ॥
తోహి సమ హిత న మోర సంసారా । బహే జాత కఇ భఇసి అధారా ॥ 1 ॥
జౌఁ బిధి పురబ మనోరథు కాలీ । కరౌఁ తోహి చఖ పూతరి ఆలీ ॥
బహుబిధి చేరిహి ఆదరు దేఈ । కోపభవన గవనీ కైకేఈ ॥ 2 ॥
బిపతి బీజు బరషా రితు చేరీ । భుఇఁ భఇ కుమతి కైకఈ కేరీ ॥
పాఇ కపట జలు అంకుర జామా । బర దోఉ దల దుఖ ఫల పరినామా ॥ 3 ॥
కోప సమాజు సాజి సబు సోఈ । రాజు కరత నిజ కుమతి బిగోఈ ॥
రాఉర నగర కొలాహలు హోఈ । యహ కుచాలి కఛు జాన న కోఈ ॥ 4 ॥

కైకేయి మంథరను ప్రాణప్రియముగా భావించెను. పదే పదే ఆమెను మెచ్చుకొనుచు, "ఈ జగత్తున నీ వలె నాహితము గోరెడివారెవరు గలరు? ప్రవాహములో కొట్టుకొని పోవుచున్న నాకు ఒక ఆలంబనముగా దొరకితివి. విధాత రేపు నా అభిలాషను పూర్తి చేసినచో నేను నిన్ను నాకంటి పాపగా భావించెదను." అని తనదాసిని మిక్కిలి శ్లాఘించుచు కైకేయి కోపగృహమునకు పోయెను. మంథర వర్ష-ఋతువు, ఆపదయనెడి బీజము కైకేయిబుద్ధియనెడినేలలో నాటబడినది. కపటమనెడి నీటిధారచే తడుపబడి, అది మొలకెత్తినది. ఫలితముగా వరములనెడి రెండు చిగురుటాకులను వేసినది. దుఃఖము దీనిపరిణామఫలము. కోపమును సూచించుటకై తగినవేషమునుదాల్చి కైకేయి కోపగృహమున నేలపై పరుండెను. రాజ్యాధికారము కల్గియుండియు దుర్బుద్ధి కారణముగా ఆమె అన్నింటిని కోల్పోయెను. రాజ భవనము, నగరము ఆనందోత్సాములతో నిండియుండెను. ఎవ్వరునూ ఈ కుతంత్రమును పసిగట్టలేదు. (చౌ॥ 1-4)

దో- ప్రముదిత పుర నర నారి సబ, సజహిఁ సుమంగలచార ।
ఏక ప్రబిసహిఁ ఏక నిర్గమహిఁ, భీర భూప దరబార ॥ 23 ॥

నగర వాసులైన స్త్రీ పురుషులెల్లరును అత్యుత్సాహముతో పట్టాభిషేకపు ఏర్పాట్లలో మునిగి తేలుచుండిరి. రాజభవనద్వారమున ప్రజలు గుమిగూడి, లోపలికిని బయటికిని నిరంతరము తిరుగుచుండిరి. (దో॥ 23)

చౌ- బాల సఖా సుని హియఁ హరషాహీఁ । మిలి దస పాంచ రామ పహిఁ జాహీఁ ॥
ప్రభు ఆదరహిఁ ప్రేము పహిచానీ । పూఁఛహిఁ కుసల ఖేమ మృదు బానీ ॥ 1 ॥
ఫిరహిఁ భవన ప్రియ ఆయసు పాఈ । కరత పరసపర రామ బడాఈ ॥
కో రఘుబీర సరిస సంసారా । సీలు సనేహు నిబాహనిహారా ॥ 2 ॥
జెహిఁ జెహిఁ జోని కరమ బస భ్రమహీఁ । తహఁ తహఁ ఈసు దేఉ యహ హమహీఁ ॥
సేవక హమ స్వామీ సియనాహూ । హోఉ నాత యహ ఓర నిబాహూ ॥ 3 ॥
అస అభిలాషు నగర సబ కాహూ । కైకయసుతా హృదయఁ అతి దాహూ ॥
కో న కుసంగతి పాఇ నసాఈ । రహఇ న నీచ మతేఁ చతురాఈ ॥ 4 ॥

శ్రీరామచంద్రునిచిన్ననాటిస్నేహితులు యువరాజపట్టాభిషేకవార్తను విని, మిక్కిలి సంతుష్ట హృదయులైరి. వారు గుంపులుగుంపులుగా శ్రీరామచంద్రునికడకు వచ్చిరి. వారి ప్రేమలను గుర్తించి, శ్రీరాముడు వారిని ఆదరించి, మృదుమధురముగా వారిక్షేమసమాచారములను అడిగెను. తమ ప్రియమిత్రుడైన రామచంద్రునినుండి సెలవు గైకొని వెళ్లుచు "శ్రీరామునివంటి స్నేహశీలురు ఈ జగత్తున ఎవరుందురు? మా కర్మవశమున ఎవరికడుపున పుట్టినను జన్మజన్మలయందును సీతాపతియే మాకు ప్రభువుగను, మేము ఆయనకు సేవకులుగను ఉండునట్లు భగవంతుడు మమ్ములను అనుగ్రహించు గాక. ఈ సంబంధము ఎప్పటికిని ఇట్లే నిలిచియుండుగాక"- అని తమలో తాము అనుకొనుచుండిరి. నగరములోని ప్రతివ్యక్తి యొక్క అభిలాషయు ఇదియే. కైకేయిహృదయముమాత్రము ఈర్ష్యాగ్నితో మండిపోవుచుండెను. దుర్జనసహవాసమువలన చెడిపోనివారెవరు? నీచుల సాంగత్యము వలన వివేకము నశించును. (చౌ॥ 1-4)

దో- సాఁఝ సమయ సానంద నృపు, గయఉ కైకఈ గేహఁ ।
గవను నిఠురతా నికట కియ, జను ధరి దేహ సనేహఁ ॥ 24 ॥

సంధ్యాసమయమున దశరథమహారాజు సంతోషముతో మూర్తీభవించినప్రేమ నిష్ఠురత్వముకడకు వచ్చినట్లు కైకేయిగృహమునకు వచ్చెను. (దో॥ 24)

చౌ- కోపభవన సుని సకుచెఉ రాఊ । భయ బస అగహుడ పరఇ న పాఊ ॥
సురపతి బసఇ బాహఁబల జాకేఁ । నరపతి సకల రహహిఁ రుఖ తాకేఁ ॥ 1 ॥
సో సుని తియ రిస గయఉ సుఖాఈ । దేఖహు కామ ప్రతాప బడాఈ ॥
సూల కులిస అసి అఁగవనిహారే । తే రతినాథ సుమన సర మారే ॥ 2 ॥
సభయ నరేసు ప్రియా పహిఁ గయఊ । దేఖి దసా దుఖు దారున భయఊ ॥
భూమి సయన పటు మోట పురానా । దిఏ డారి తన భూషన నానా ॥ 3 ॥
కుమతిహి కసి కుబేషతా ఫాబీ । అనఅహివాతు సూచ జను భాబీ ॥
జాఇ నికట నృపు కహ మృదు బానీ । ప్రానప్రియా కెహి హేతు రిసానీ ॥ 4 ॥

కోపభవనముపేరు చెవినిబడినంతనే రాజుగుండె జల్లుమనెను. భూమిపై కాళ్లు నిలుపలేదు. దేవరాజైన ఇంద్రునియంతటివానికి కుడిభుజముగానుండువాడును, రాజులందరికిని తలమానికమైనవాడును అగు దశరథమహారాజు ఒక స్త్రీకోపమునకు వణకిపోయెను. త్రిశూలము, వజ్రాయుధము, ఖడ్గముల దాడిని ఎదుర్కొనగల ధీరులు సైతము మన్మథునిపూలబాణములతాకిడికి నిల్వజాలరు. మన్మథునిమహిమ, బలప్రతాపముల ప్రభావములట్టివి. దశరథుడు భయపడుచు తన ముద్దులభార్యయైన కైకేయికడకు చేరెను. ఆమెస్థితిని జూచి ఆయనకు అమితమైనదుఃఖము కలిగెను. ఆ సమయమున కైకేయి తన ఆభరణములను అన్నింటిని తీసివేసి, ఒక పాతముతకవస్త్రమును ధరించి, నేలపై పరుండియుండెను. విధాత రాబోవు వైధవ్యమును ముందుగనే సూచించుచున్నాడాయనునట్లు ఆమె వేషము కుత్సితపథకములకు తగినట్లే యుండెను. రాజు ఆమెను సమీపించి, మృదు మధురముగా "ప్రియా! ఏల అలిగితివి?" అని పల్కెను. (చౌ॥ 1-4)

ఛం- కెహి హేతు రాని రిసాని పరసత పాని పతిహి నెవారఈ ।
మానహుఁ సరోష భుఅంగ భామిని బిషమ భాఁతి నిహారఈ ॥
దోఉ బాసనా రసనా దసన బర మరమ ఠాహరు దేఖఈ ।
తులసీ నృపతి భవతబ్యతా బస కామ కౌతుక లేఖఈ ॥

"రాణీ! కోపమేల?" అనుచు రాజు ఆమెను చేతితో తాకగానే కైక ఆ చేతిని విదిలించి వేసెను. తోకత్రొక్కిన ఆడుత్రాచువలె ఆయనవైపు చూచెను. ఆమె రెండుకోరికలే నాలుకలుగా, వరములనెడివి రెండుకోరలుకాగా, కాటువేయుటకు అనువైనఅయువుపట్టుకొఱకు వెదకుచుండెను. తులసీదాసు చెప్పుచున్నాడు. దశరథరాజు దీనిని ప్రేమపూర్వకసరసముగా భావించెను. (ఛంద్)

సో- బార బార కహ రాఉ, సుముఖి సులోచని పికబచని ।
కారన మోహి సునాఉ, గజగామిని నిజ కోప కర ॥ 25 ॥

మహారాజు "ఓ సుముఖీ! సులోచనా! సుభాషిణీ! గజగామినీ! నీ కోపకారణమును తెలుపుము" అని పదే పదే పలికెను. (సోరఠ॥ 25)

చౌ- అనహిత తోర ప్రియా కెఇఁ కీన్హా । కెహి దుఇ సిర కెహి జము చహ లీన్హా ॥
కహు కెహి రంకహి కరౌఁ నరేసూ । కహు కెహి నృపహి నికాసౌఁ దేసూ ॥ 1 ॥
సకఉఁ తోర అరి అమరఉ మారీ । కాహ కీట బపురే నర నారీ ॥
జానసి మోర సుభాఉ బరోరూ । మను తవ ఆనన చంద చకోరూ ॥ 2 ॥
ప్రియా ప్రాన సుత సరబసు మోరేఁ । పరిజన ప్రజా సకల బస తోరేఁ ॥
జౌఁ కఛు కహౌఁ కపటు కరి తోహీ । భామిని రామ సపథ సత మోహీ ॥ 3 ॥
బిహసి మాగు మనభావతి బాతా । భూషన సజహి మనోహర గాతా ॥
ఘరీ కుఘరీ సముఝి జియఁ దేఖూ । బేగి ప్రియా పరిహరహి కుబేషూ ॥ 4 ॥

"ప్రియా! నీకు అపకారమును చేసినవారు ఎవరు? ఎవరి శిరమును ఛేదింపవలెను? యముడు ఎవరిని కోరుచున్నాడు? ఏ దరిద్రుని రాజుగా చేయవలెను? ఏ సామంతరాజును దేశబహిష్కృతుని జేయవలెను? నీకు

శత్రువులు దేవతలైనను సరే వారిని వధించెదను. ఇక మనుష్యులేమిలెక్క? వారు కీటకములతో సమానము. సుందరీ! నీవు నా స్వభావమును ఎఱుగుదువు. నీముఖచంద్రునకు నేను చకోరమును. ప్రియా! నా ప్రాణములు, పుత్రులు, కుటుంబము, ప్రజలు సర్వస్వము నీ అధీనము. నేనీ మాటలను కపటముతో చెప్పుట లేదు. వందసార్లు రామునిపై 'ఒట్టు పెట్టి! చెప్పుచున్నాను. ఇది ముమ్మాటికి సత్యము. నీ మనోరథమేమో నిండు మనసుతో తెలుపుము. సుందరమైన నీ తనువును ఆభరణములతో అలంకరించుకొనుము. సమయాసమయములను ఎఱింగి, ఈ వికృత వేషమును త్యజింపుము.

(చౌ॥ 1-4)

దో- యహ సుని మన గుని సపథ బడి, బిహసి ఉఠీ మతిమంద ।
భూషన సజతి బిలోకి మృగు, మనహుఁ కిరాతిని ఫంద ॥ 26 ॥

రాజుగారి ఈ మాటలను విని, ఆయనవాగ్దానప్రభావమును మనస్సునదలచి బుద్ధిహీనయైన కైకేయి నవ్వుచూ లేచి, ఆభరణములను ధరించెను. జింకను జూచి వేటాడు ఒక కిరాతస్త్రీవలె వలపన్నెను. (దో॥ 26)

చౌ- పుని కహ రాఉ సుహృద జియఁ జానీ । ప్రేమ పులకి మృదు మంజుల బానీ ॥
భామిని భయఉ తోర మనభావా । ఘర ఘర నగర అనంద బధావా ॥ 1 ॥
రామహి దేఉఁ కాలి జుబరాజూ । సజహి సులోచని మంగల సాజూ ॥
దలకి ఉఠెఉ సుని హృదఉ కఠోరూ । జను ఛుఇ గయఉ పాక బరతోరూ ॥ 2 ॥
ఐసిఉ పీర బిహసి తెహిఁ గోఈ । చోర నారి జిమి ప్రగటి న రోఈ ॥
లఖహిఁ న భూప కపట చతురాఈ । కోటి కుటిల మని గురూ పఢాఈ ॥ 3 ॥
జద్యపి నీతి నిపున నరనాహూ । నారిచరిత జలనిధి అవగాహూ ॥
కపట సనేహు బఢాఇ బహోరీ । బోలీ బిహసి నయన ముహు మోరీ ॥ 4 ॥

కైకేయికోపము తగ్గినదని తలచి, రాజు మోహపరవశుడై మృదుమధురముగా పలికెను. "ఓ భామినీ! నీ మనోరథము నెఱవేఱుచున్నది. నగరములో ప్రతిగృహము ఆనందోత్సాహములతో వెల్లివిరియుచున్నది. ఓ సుందరనయనా! రేపు రాముని యువరాజును చేయుచున్నాను. కావున మంగళకరవస్త్రములను ధరింపుము" ఇది వినగానే పాషాణహృదయ యైన కైకేయి గుండె బ్రద్దలాయెను. ఇది ఆమెకు పుండుపై కారముచల్లినట్లాయెను. ఆమె కృత్రిమముగా నవ్వుచు హృదయమునందలి తనవిషాదమును దాచుకొనెను. తేలుకుట్టినదొంగ బహిరంగముగా ఏడ్వలేడు గదా! రాజు ఆమె కపటచాతుర్యమును గమనింపలేదు. ఏలనన కుటిలత్వబోధనలో పండితురాలైన మంథర ఆమెకు ఉపదేశమిచ్చి యున్నది. రాజు ఇంగితజ్ఞుడేయైనను స్త్రీచిత్తము సముద్రమువలె అగాధమైనది. తెలిసికొన వీలుకానిది. ఆమె మఱల కపటప్రేమను నటించుచు, నవ్వుచు కనులును, మూతియు త్రిప్పుచు పలికెను. (చౌ॥ 1-4)

దో- మాగు మాగు పై కహహు పియ, కబహుఁ న దేహు న లేహు ।
దేన కహేహు బరదాన దుఇ, తెఉ పావత సందేహు ॥ 27 ॥

"ప్రియతమా! అడుగుము, అడుగుము' అని అనుటయే గాని ఇంత వఱకు ఏమియు ఇచ్చియే యెఱుగరు. మీరు నాకు లోగడ రెండు వరములను ఇచ్చి యుంటిరి. కాని వాటిని నేను పొందగలనో? లేనో?" (దో॥ 27)

చౌ- జానెఉఁ మరము రాఉ హఁసి కహఈ । తుమ్హహి కొహాబ పరమ ప్రియ అహఈ ॥
థాతీ రాఖి న మాగిహు కాఊ । బిసరి గయఉ మొహి భోర సుభాఊ ॥ 1 ॥
ఝూఠెహుఁ హమహి దోషు జని దేహూ । దుఇ కై చారి మాగి మకు లేహూ ॥
రఘుకుల రీతి సదా చలి ఆఈ । ప్రాన జాహుఁ బరు బచను న జాఈ ॥ 2 ॥
నహిఁ అసత్య సమ పాతక పుంజా । గిరి సమ హోహిఁ కి కోటిక గుంజా ॥
సత్యమూల సబ సుకృత సుహాఏ । బేద పురాన బిదిత మను గాఏ ॥ 3 ॥
తెహి పర రామ సపథ కరి ఆఈ । సుకృత సనేహ అవధి రఘురాఈ ॥
బాత దృఢాఇ కుమతి హఁసి బోలీ । కుమత కుబిహగ కులహ జను ఖోలీ ॥ 4 ॥

రాజనవ్వి, "ఓ! ఇప్పుడు నీ మనస్సు అర్థమైనది. కనుక నీవు అలకబూనుట యుక్తమే- అని అనిపించుచున్నది. నీవు న్యాసముగా ఉంచినవరములను ఇంతవఱకు అడుగనేలేదు. మఱచుట నా స్వభావమగుటచే అవినాకు జ్ఞప్తిలో లేవు. నాపై మిథ్యాదోషము మోపకుండ రెండింటికి మాఱుగా నాలుగు వరములను కోరుకొనుము. ప్రాణములు పోయినాసరే! ఇచ్చిన మాట తప్పకుండుట రఘువంశజులనీతి. అసత్యముతో సమానమైన పాపమేమున్నది? కోటాను కోట్ల గంజాయి విత్తనాలు పర్వతముతో సమానమగునా? సత్యమే సర్వసద్గుణములకు మూలము' అని వేదములు, పురాణములు, మనువు నొక్కి చెప్పిన విషయము సువిదితము. అంతేగాక నేను రామునిపై ప్రమాణము చేసియుంటిని. రామచంద్రుడు నా నోముల పంట, ప్రేమకు పరాకాష్ఠ" ఈ విధముగా రాజు తన వాగ్దానమును ధ్రువపఱచిన పిమ్మట ఆ కుబుద్ధి కైకేయి ఒక విషపు నవ్వు నవ్వి, సంచాన పక్షి (డేగ) కండ్లపై కప్పిన టోపీని తీసివేసి, దానిని వేటకు వదలినట్లు ఆమె తన దురాలోచనలను కన్నులతో ప్రకటించుచు పలికెను. (చౌ॥ 1-4)

దో- భూప మనోరథ సుభగ బను, సుఖ సుబిహంగ సమాజు ।
భిల్లిని జిమి ఛాడన చహతి, బచను భయంకరు బాజు ॥ 28 ॥

రాజు యొక్క మనోరథమే ఒక సుందరవనము. అతని సుఖములే అందమైన పక్షుల సమూహము. కైకేయి అనెడి కిరాతవనిత వాటిపై తన క్రూర వచనములనెడి భయంకరములైన సంచాన పక్షులను వదలెను. (దో॥ 28)

మాసపారాయణము-పదమూడవ విరామము

చౌ- సునహు ప్రానప్రియ భావత జీ కా । దేహు ఏక బర భరతహి టీకా ॥
మాగఉఁ దూసర బర కర జోరీ । పురవహు నాథ మనోరథ మోరీ ॥ 1 ॥
తాపస బేష బిసేషి ఉదాసీ । చౌదహ బరిస రాము బనబాసీ ॥
సుని మృదు బచన భూప హియఁ సోకూ । ససి కర ఛుఅత బికల జిమి కోకూ ॥ 2 ॥
గయఉ సహమి నహిఁ కఛు కహి ఆవా । జను సచాన బన ఝపటెఉ లావా ॥
బిబరన భయఉ నిపట నరపాలూ । దామిని హనెఉ మనహుఁ తరు తాలూ ॥ 3 ॥

మాథేఁ హాథ మూది దోఉ లోచన । తను ధరి సోచు లాగ జను సోచన ॥
మోర మనోరథు సురతరు ఫూలా । ఫరత కరిని జిమి హతెఉ సమూలా ॥ 4 ॥
అవధ ఉజారి కీన్హి కైకేఈఁ । దీన్హిసి అచల బిపతి కై నేఈఁ ॥ 5 ॥

ఆమె పలికెను. "ప్రాణనాథా! వినుడు. భరతుడు అయోధ్యకు యువరాజు అగుట నా మొదటివరము. నాథా! చేతులు జోడించి, మిమ్మి మఱియొక వరమునుగూడ కోరుకొనుచున్నాను. నా మనోరథమును తీర్పుడు. వైభవవిలాసములను వీడి, తాపసివేషము దాల్చి, ఉదాసీనుడై, మునులవలె శ్రీరాముడు పదునాలుగువత్సరములు వనవాసము చేయవలెను. ఇదియే నా రెండవవరము. దయచేసి ఈ రెండువరములను నాకు ప్రసాదింపుము. కైకేయి మెత్తనిపలుకులు చెవినబడగానే చంద్రకిరణములు సోకిన చక్రవాకమువలె రాజు శోకతప్త హృదయుడయ్యెను. గ్రద్దచేతిలోచిక్కి గిలగిల కొట్టుకొనుచున్న పక్షివలె రాజు చకితుడై, అయోమయావస్థలో పడిపోయెను. గొంతు పెగలకుండెను. తాటి చెట్టుపై పిడుగుపడినట్లు ఆయనముఖము వివర్ణమాయెను. తలపై చేతులుంచుకొని, కన్నులు మూసికొని, శోకమూర్తియై వగచెను. "నామనోరథ రూపమగు కల్పవృక్షము ఇప్పుడే ఫలింపబోవుచుండగా, కైకేయియను ఏనుగు దానిని సమూలముగా పెకలించివేయుచున్నది. ఈమె అయోధ్యను నాశనముచేయుచున్నది. శాశ్వతమైనఆపదలకు పునాది వేయుచున్నది. (చౌ॥ 1-5)

దో- కవనేఁ అవసర కా భయఉ, గయఉఁ నారి బిస్వాస ।
జోగ సిద్ధి ఫల సమయ జిమి, జతిహి అబిద్యా నాస ॥ 29 ॥

ఈ సమయమున జరుగవలసినదేమి? జరిగినదేమి? ఒక యోగి యోగసిద్ధిని పొందు సమయమున అజ్ఞానముచే భ్రష్టుడైనట్లు నేను స్త్రీవ్యామోహములో పడి చెడిపోయితిని." (దో॥ 29)

చౌ- ఏహి బిధి రాఉ మనహిఁ మన ఝాఁఖా । దేఖి కుభాఁతి కుమతి మన మాఖా ॥
భరతు కి రాఉర పూత న హోహీఁ । ఆనేహు మోల బెసాహి కి మోహీఁ ॥ 1 ॥
జో సుని సరు అస లాగ తుమ్హారేఁ । కాహె న బోలహు బచను సఁభారేఁ ॥
దేహు ఉతరు అను కరహు కి నాహీఁ । సత్యసంధ తుమ్హ రఘుకుల మాహీఁ ॥ 2 ॥
దేన కహేహు అబ జని బరు దేహూ । తజహు సత్య జగ అపజసు లేహూ ॥
సత్య సరాహి కహేహు బరు దేనా । జానెహు లేఇహి మాగి చబేనా ॥ 3 ॥
సిబి దధీచి బలి జో కఛు భాషా । తను ధను తజెఉ బచన పను రాఖా ॥
అతి కటు బచన కహతి కైకేఈ । మానహుఁ లోన జరే పర దేఈ ॥ 4 ॥

ఈ విధముగా దశరథుడు లోలోన పరితపించుచుండెను. ఆయనదుస్థితినిజూచి దుర్బుద్ధిగలరాణి క్రుద్ధురాలై యిట్లు పలికెను. "భరతుడు మీ కుమారుడు కాడా? నన్ను బానిసగా కొనుక్కొని వచ్చినారా? నా పలుకులు వినగానే అవి ములుకులవలె గ్రుచ్చుకొన్నచో ముందుగనే ఎందుకు ఆలోచింపలేదు. ఔనా? కాదా? స్పష్టముగా తెల్పుడు. ప్రతిజ్ఞను పాలింతురా? లేదా? మీరు రఘువంశజులలో సత్యసంధులని పేరుమోసినవారు. మీరిచ్చిన వరములను మీరే నిరాకరింపుడు. సత్యమును వీడి అపకీర్తిపాలుకండు. సత్యపాలనమునుగూర్చి గట్టిగా

చెప్పి, నాకు వరములను ఇచ్చియుంటిరి. బహుశా నేను శనగలను అడుగుతానని మీరు భావించి యుండవచ్చును, శిబి, దధీచి, బలిచక్రవర్తిమున్నగు మహాపురుషులు తమ సంపదలను, ప్రాణములనుగూడ లెక్కచేయక తమమాటలను నిలబెట్టుకొనినారు." కైకేయికటు వచనములు పుండుపై కారము చల్లినట్లు రాజును బాధించెను. (చౌ॥ 1-4)

దో- ధరమ ధురంధర ధీర ధరి, నయన ఉఘారే రాయఁ।
సిరు ధుని లీన్హి ఉసాస అసి, మారెసి మోహి కుఠాయఁ ॥ 30 ॥

ధర్మాత్ముడైన రాజు ధైర్యమును దెచ్చుకొని, కన్నులు దెఱచి, ఒక నిట్టూర్పువిడిచి, తలబాదుకొనుచు, "ఈమె నా ఆయువుపట్టుపై పెద్ద దెబ్బతీసినది." అని వాపోయెను. (దో॥ 30)

చౌ- ఆగేఁ దీఖి జరత రిస భారీ । మనహుఁ రోష తరవారి ఉఘారీ ॥
మూఠి కుబుద్ధి ధార నిఠురాఈ । ధరీ కూబరీఁ సాన బనాఈ ॥ 1 ॥
లఖీ మహీప కరాల కఠోరా । సత్య కి జీవను లేఇహి మోరా ॥
బోలే రాఉ కఠిన కరి ఛాతీ । బానీ సబినయ తాసు సోహాతీ ॥ 2 ॥
ప్రియా బచన కస కహసి కుభాఁతీ । భీర ప్రతీతి ప్రీతి కరి హాఁతీ ॥
మోరేఁ భరతు రాము దుఇ ఆఁఖీ । సత్య కహఉఁ కరి సంకరు సాఖీ ॥ 3 ॥
అవసి దూతు మైఁ పఠఇబ ప్రాతా । ఐహహిఁ బేగి సునత దోఉ భ్రాతా ॥
సుదిన సోధి సబు సాజు సజాఈ । దేఉఁ భరత కహుఁ రాజు బజాఈ ॥ 4 ॥

క్రోధమనెడిఖడ్గము ఒరనుండి బయటికివచ్చియున్నట్లు రోషాగ్నిభుగభుగలతో మండిపడుచున్న కైకేయి ఆయన సమ్ముఖమున కన్నులనుండి నిప్పులు గురియుచు నిలబడెను. ఆ ఖడ్గమునకు దుర్బుద్ధియే పిడి. నిష్ఠురత్వమేధార (కత్తి అంచు). మంథరయనుసానపై అది పదును పెట్టబడినది. ఈ ఖడ్గము చాల భయంకరమైనది, కఠోరమైనది. "ఇది నిజముగా నాప్రాణములను తీయదుగదా!" అనిరాజు భయపడెను. పిమ్మట రాజు తనగుండెను దిటవు చేసికొని, వినమ్రముగా కైకేయికి ప్రియమగు రీతిలో పలికెను. "ప్రియా! భయమును వీడి, ప్రేమ విశ్వాసములను గంగపాలుచేసి, ఇట్టి అప్రియవచనములను ఎట్లు పలికితివి? భరతుడు రాముడు ఇద్దఱును నాకు రెండు కన్నుల వంటివారు. ఈశ్వరుని సాక్షిగా ప్రమాణము చేసి ఈ మాటను చెప్పుచున్నాను. ప్రాతఃకాలముననే అవశ్యముగా దూతలను బంపి, భరత శత్రుఘ్నులను ఇచటకు రప్పించెదను. ఒక శుభముహూర్తమును నిర్ణయించి, వైభవోపేతముగా భరతునకు రాజ్యమును అప్పగించెదను. (చౌ॥ 1-4)

దో- లోభు న రామహి రాజు కర, బహుత భరత పర ప్రీతి ।
మైఁ బడ ఛోట బిచారి జియఁ, కరత రహేఉఁ నృపనీతి ॥ 31 ॥

రామునకు రాజ్యకాంక్ష ఏమాత్రము లేదు. అతనికి భరతునిపై అపారప్రేమ గలదు. పెద్ద,చిన్న అను విషయమును నా మనస్సులో విచారణ చేసి రాజనీతిని పాటించుచుంటిని. (దో॥ 31)

చౌ- రామ సపథ సత కహఉఁ సుభాఊ । రామమాతు కఛు కహేఉ న కాఊ ॥
మైఁ సబు కీన్హ తోహి బిను పూఛేఁ । తెహి తేఁ పరెఉ మనోరథు ఛూఛేఁ ॥ 1 ॥
రిస పరిహరు అబ మంగల సాజూ । కఛు దిన గఏఁ భరత జుబరాజూ ॥
ఏకహి బాత మోహి దుఖు లాగా । బర దూసర అసమంజస మాగా ॥ 2 ॥
అజహూఁ హృదఉ జరత తెహి ఆఁచా । రిస పరిహాస కి సాఁచెహుఁ సాఁచా ॥
కహు తజి రోషు రామ అపరాధూ । సబు కోఉ కహఇ రాము సుఠి సాధూ ॥ 3 ॥
తుహూఁ సరాహసి కరసి సనేహూ । అబ సుని మోహి భయఉ సందేహూ ॥
జాసు సుభాఉ అరిహి అనుకూలా । సో కిమి కరిహి మాతు ప్రతికూలా ॥ 4 ॥

శ్రీరాముని తల్లి కౌసల్య ఎప్పుడును ఏమియు అడుగలేదు. ఈ మాటను రామునిపై ఎన్ని పర్యాయములైనను 'ఒట్టు పెట్టుకొని' చెప్పగలను. నీకు చెప్పకయే నేను ఈ యేర్పాట్లు గావించితిని. అందులకే నాకోర్కె ఫలించుట లేదు. నీ కోపమును మాని, ఇప్పుడు మంగళకరములైన దుస్తులను ధరింపుము. కొన్నిదినములతరువాత భరతుడు యువరాజగును. ఒక్క విషయము మాత్రము నన్ను మిక్కిలి బాధించు చున్నది. నీ రెండవ కోరిక పూర్తిగా అసమంజసము. దానివలన కలిగిన దుఃఖాగ్ని ఇప్పటికిని నా హృదయమును దహించి వేయుచున్నది. ఇది కోపమా? హాస్యమా? లేక నిజముగనే పలికితివా? కోపమును మాని, రాముని తప్పేమిటో తెలుపుము. రాముడు గొప్పసాధుపురుషుడని అందరును పలుకుచుందురు. అంతెందుకు? నీవుకూడ రాముని మెచ్చుకొనుచుంటివి. ప్రేమించుచుంటివి. ఇప్పటి నీ ధోరణిని బట్టి నీ విషయమున సందేహము గలుగుచున్నది. శత్రువునకును కీడుతలపెట్టని వాడు తల్లికి ప్రతికూలముగా ఎట్లు చరించును? (చౌ॥ 1-4)

దో- ప్రియా హాస రిస పరిహరహి, మాగు బిచారి బిబేకు ।
జెహిఁ దేఖౌఁ అబ నయన భరి, భరత రాజ అభిషేకు ॥ 32 ॥

ప్రియా! పరిహాసము, కోపము వీడి, వివేకముతో యోచన చేసి కోరుకొనుము. దానివలన భరతునిరాజ్యాభిషేకమును నేత్రానందకరముగా చూడవచ్చును. (దో॥ 32)

చౌ- జిఐఇ మీన బరు బారి బిహీనా । మని బిను ఫనికు జిఐ దుఖ దీనా ॥
కహఉఁ సుభాఉ న ఛలు మన మాహీఁ । జీవను మోర రామ బిను నాహీఁ ॥ 1 ॥
సముఝి దేఖు జియఁ ప్రియా ప్రబీనా । జీవను రామ దరస అధీనా ॥
సుని మృదు బచన కుమతి అతి జరఈ । మనహు అనల ఆహుతి ఘృత పరఈ ॥ 2 ॥
కహఇ కరహు కిన కోటి ఉపాయా । ఇహాఁ న లాగిహి రాఉరి మాయా ॥
దేహు కి లేహు అజసు కరి నాహీఁ । మోహి న బహుత ప్రపంచ సోహాహీఁ ॥ 3 ॥
రాము సాధు తుమ్హ సాధు సయానే । రామమాతు భలి సబ పహిచానే ॥
జస కౌసిలాఁ మోర భల తాకా । తస ఫలు ఉన్హహి దేఉఁ కరి సాకా ॥ 4 ॥

బహుశా నీరులేకుండా చేప జీవింపవచ్చును, మణిలేకుండ సర్పము దీనమైన జీవితమును గడపవచ్చును. కాని నిర్మలమనస్సుతో నిజము పల్కుచున్నాను. రాముడు లేనిదే నా జీవితము ఉండదు. ఓ చతురప్రియా! బాగుగా ఆలోచింపుము. నేను జీవించుట రామ దర్శనముపై ఆధారపడియుండును." అగ్నికి ఆజ్యము తోడైనట్లు

రాజుగారిహితవచనములు దుర్బుద్ధియగు కైకేయిక్రోధాగ్నిని ప్రజ్వలింపజేసినవి. కైకేయి పలికెను. "మీరు ఎన్ని పన్నుగడలు పన్నినను నాకడ అవి పనిచేయవు. ఇష్టమయినచో నేను కోరిన వరములను ఇచ్చివేయుడు. లేనిచో 'లేదు' అని చెప్పి, అపకీర్తిని మూటకట్టుకొనుడు. నాకు ఈ మోసపుమాటలు నచ్చవు. రాముడు సాధువు, మీరు పరమసాధువులు, రామునితల్లియు తక్కువేమీగాదు. ఆమె ఇంకనూ పరమసాధువు. నేను అందఱినిగూర్చియు బాగుగా తెలిసికొనినాను. కౌసల్య నామేలు ఎట్లు కోరినదో నేనుగూడ ఆమెకునట్లే చక్కగా జ్ఞాపకము ఉండునట్లు ప్రతిఫలమును కూర్చెదను. (చౌ॥ 1-4)

దో- హోత ప్రాతు మునిబేష ధరి, జౌఁ న రాము బన జాహిఁ।
మోర మరను రాఉర అజస, నృప సముఝిఅ మన మాహిఁ ॥ 33 ॥

తెల్లవాఱగనే రాముడు మునివేషమును దాల్చి, వనమునకు పోనిచో నేను ప్రాణత్యాగము చేయుట, మీరు అపకీర్తి పాలగుట తథ్యము, గ్రహింపుడు." (దో॥ 33)

చౌ- అస కహి కుటిల భఈ ఉఠి ఠాఢీ । మానహుఁ రోష తరంగిని బాఢీ ॥
పాప పహార ప్రగట భఇ సోఈ । భరీ క్రోధ జల జాఇ న జోఈ ॥ 1 ॥
దోఉ బర కూల కఠిన హఠ ధారా । భవఁర కూబరీ బచన ప్రచారా ॥
ఢాహత భూపరూప తరు మూలా । చలీ బిపతి బారిధి అనుకూలా ॥ 2 ॥
లఖీ నరేస బాత ఫురి సాఁచీ । తియ మిస మీచు సీస పర నాచీ ॥
గహి పద బినయ కీన్హ బైఠారీ । జని దినకర కుల హోసి కుఠారీ ॥ 3 ॥
మాగు మాథ అబహీఁ దేఉఁ తోహీ । రామ బిరహఁ జని మారసి మోహీ ॥
రాఖు రామ కహుఁ జెహి తెహి భాఁతీ । నాహిఁ త జరిహి జనమ భరి ఛాతీ ॥ 4 ॥

అని పలికి ఆ కుటిలాత్మురాలు కైకేయి, పాపమనెడిపర్వతమునబుట్టి క్రోధమనెడి జలములతోగూడిన నదీతరంగములు ఉవ్వెత్తుగా లేచినట్లు, నిటారుగా లేచి నిలబడెను. రెండు వరములును ఆ క్రోధరూపనదికి రెండుతీరములు. కైకేయికఠినమైనపట్టుదలయే ఆనదీ ప్రవాహవేగము. మంథరమాటలే సుడిగుండములు. ఆ నది దశరథుడనెడి మహా వృక్షమును సమూలముగా పెకలించి, విపత్తులనెడి సముద్రములో కల్పుటకు పూనుకొనెను. కైకేయి ఆ వరములను నిజముగానే కోరుకొనుచున్నట్లు దశరథుడు గ్రహించి, స్త్రీ రూపమున మృత్యువే తన నెత్తిపై నాట్యమాడుచున్నట్లు భావించి, కైకేయికాళ్లను పట్టుకొని, కూర్చుండబెట్టి "నీవు సూర్యవంశవృక్షమును నఱికివేయుగొడ్డలివి కావలదు." అని ప్రాధేయపడెను. "నీవు నా శిరస్సును కోరినను ఇప్పుడే ఇచ్చెదను. కాని రాముని నానుండి వేఱుచేసి నన్ను చంపవద్దు. ఎట్లైనను సరే రాముని ఇచట ఉండనిమ్ము. లేనిచో జీవితమంతయు నీకు హృదయవేదన తప్పదు." (చౌ॥ 1-4)

దశరథుని పరితాపము

దో- దేఖీ బ్యాధి అసాధ నృపు, పరెఉ ధరని ధుని మాథ ।
కహత పరమ ఆరత బచన, రామ రామ రఘునాథ ॥ 34 ॥

కైకేయిని పట్టిపీడించుచున్న రోగమును నివారించుట అసాధ్యమని గ్రహించి, దశరథుడు తలబాదుకొనుచు 'రామా! రామా! ఓ రఘురామా!' అని విలపించుచు కుప్పగూలి పోయెను. (దో॥ 34)

చౌ- బ్యాకుల రాఉ సిథిల సబ గాతా । కరిని కలపతరు మనహుఁ నిపాతా ॥
కంఠు సూఖ ముఖ ఆవ న బానీ । జను పాఠీను దీన బిను పానీ ॥ 1 ॥
పుని కహ కటు కఠోర కైకేఈ । మనహుఁ ఘాయ మహుఁ మాహుర దేఈ ॥
జౌఁ అంతహుఁ అస కరతబు రహేఊ । మాగు మాగు తుమ్హ కేహిఁ బల కహేఊ ॥ 2 ॥
దుఇ కి హోఇ ఎక సమయ భుఆలా । హఁసబ ఠఠాఇ ఫులాఉబ గాలా ॥
దాని కహాఉబ అరు కృపనాఈ । హోఇ కి ఖేమ కుసల రౌతాఈ ॥ 3 ॥
ఛాడహు బచను కి ధీరజు ధరహూ । జని అబలా జిమి కరునా కరహూ ॥
తను తియ తనయ ధాము ధను ధరనీ । సత్యసంధ కహుఁ తృన సమ బరనీ ॥ 4 ॥

దశరథుడు అతివ్యాకులమనస్కుడాయెను. కల్పవృక్షమును ఒక (పిచ్చిపట్టిన) అడవిఏనుగు పెకలించి పడగొట్టినట్లు ఆయన శరీరము శిథిలమయ్యెను. కంఠము ఎండిపోయెను, నోటమాటరాకుండెను, నీరు దొఱకని చేపవలె గిలగిలాడెను. గాయముపై విషము చల్లుచు కైకేయి మఱల కఠోర వచనములను ఇట్లు పలికెను. "చివరకు ఈ విధముగా చేయదలచుకొని, మాటి మాటికిని 'అడుగు అడుగు' అని యేల పల్కితిరి? రాజా! పగలబడి నవ్వుట చెంపలు ఉబ్బుట, రెండును ఒకేసారి సాధ్యమా? కృపణత్వము వహించుట దాతయని పేరుగాంచుట ఇవి ఒకేసారి సాధ్యము కావుగదా? అట్లే యుద్ధము చేయుట, గాయములు కాకుండుట- ఇవి అసంభవములు. ప్రతిజ్ఞా భంగమునైనను చేయుము. లేదా ధైర్యముతో ప్రవర్తింపుము. ఒక ఆడుదానివలె ఏడ్చుట, మొత్తుకొనుట తగదు. సత్య ప్రతిజ్ఞునకు శరీరము, భార్యాపుత్రులు, గృహము, సంపదలు, పృథ్వి మొదలగునవి అన్నియును గడ్డిపోచలతో సమానములని చెప్పబడినవి." (చౌ॥ 1-4)

దో- మరమ బచన సుని రాఉ కహ, కహు కఛు దోషు న తోర ।
లాగేఉ తోహి పిసాచ జిమి, కాలు కహావత మోర ॥ 35 ॥

కైకేయి పలికిన కర్ణకఠోరపు మాటలు విని, దశరథుడు, "నీకు తోచినట్లు మాట్లాడుము. ఇందులో నీ దోషము లేదు. నా మృత్యువే పిశాచమై నిన్ను ఆవహించి, ఇట్లు మాట్లాడించు చున్నది" అనెను. (దో॥ 35)

చౌ- చహత న భరత భూపతహి భోరేఁ । బిధి బస కుమతి బసీ జియ తోరేఁ ॥
సో సబు మోర పాప పరినామూ । భయఉ కుఠాహర జేహిఁ బిధి బామూ ॥ 1 ॥
సుబస బసిహి ఫిరి అవధ సుహాఈ । సబ గున ధామ రామ ప్రభుతాఈ ॥
కరిహహిఁ భాఇ సకల సేవకాఈ । హోఇహి తిహుఁ పుర రామ బడాఈ ॥ 2 ॥
తోర కలంకు మోర పఛితాఊ । ముఏహుఁ న మిటిహి న జాఇహి కాఊ ॥
అబ తోహి నీక లాగ కరు సోఈ । లోచన ఓట బైఠు ముహు గోఈ ॥ 3 ॥

జబ లగి జిఔఁ కహఉఁ కర జోరీ । తబ లగి జని కఛు కహసి బహోరీ ॥
ఫిరి పఛితైహసి అంత అభాగీ । మారసి గాఇ నహారూ లాగీ ॥ 4 ॥

"భరతుడు తాను యువరాజు కావలెనని పొరపాటునగూడ కోరడు. విధివైపరీత్యమున నీకే ఈ దుర్బుద్ధి కలిగినది. ఇది యంతయు నా పాపఫలమే. అందులకే విధాత తగని సమయమున నాకు ప్రతికూలుడైనాడు. నీవలన పాడుబడుచున్న సర్వాంగసుందరమైన ఈ అయోధ్య శ్రీరాముని పరిపాలనలో మఱల వికసించి, శోభాయమానమగును. సోదరులందఱును కలిసి, అతనికి సేవలొనర్తురు. శ్రీరామునికీర్తి ముల్లోకములలో వ్యాపించును. కాని నీ కళంకము, నా పశ్చాత్తాపము మన మరణానంతరముగూడ మాసిపోవు. నీకు ఇష్టమైనట్లు చేయుము, నాయెదుటనుండి తొలగిపొమ్ము. నీ ముఖమును నాకు చూపవద్దు. నేను బ్రతికియున్నంత కాలము నాతో మాట్లాడ వలదని నిన్ను దోసిలొగ్గి అర్థించుచున్నాను. ఓ దౌర్భాగ్యురాలా! కడకు నీవు గూడ పశ్చాత్తాపపడక తప్పదు. వారు (తోలుదారము) కొఱకు ఆవును వధించుచున్నావు. ('రాజమాత'యని పిలిపించుకొనుటకై పతిని వధించుచున్నావు.) (చౌ॥ 1-4)

దో- పరెఉ రాఉ కహి కోటి బిధి, కాహే కరసి నిదాను ।
కపట సయాని న కహతి కఛు, జాగతి మనహుఁ మసాను ॥ 36 ॥

ఎన్ని విధముల నచ్చజెప్పినను వినక, నీవు నా సర్వనాశనమునకు పూనుకొంటివి" అని యనుచు, విలపించుచు రాజు నేలకొరిగెను. కపటప్రవర్తనలో ఆరితేరిన కైకేయి శ్మశానములో మౌనముగా ప్రేతల నాహ్వానించుచున్నట్లు, ఏమియు మాట్లాడక నిలుచుండెను. (దో॥ 36)

చౌ- రామ రామ రట బికల భుఆలూ । జను బిను పంఖ బిహంగ బెహాలూ ॥
హృదయఁ మనావ భోరు జని హోఈ । రామహి జాఇ కహై జని కోఈ ॥ 1 ॥
ఉదఉ కరహు జని రబి రఘుకుల గుర । అవధ బిలోకి సూల హోఇహి ఉర ॥
భూప ప్రీతి కైకఇ కఠినాఈ । ఉభయ అవధి బిధి రచీ బనాఈ ॥ 2 ॥
బిలపత నృపహి భయఉ భినుసారా । బీనా బేను సంఖ ధుని ద్వారా ॥
పఢహిఁ భాట గున గావహిఁ గాయక । సునత నృపహి జను లాగహిఁ సాయక ॥ 3 ॥
మంగల సకల సోహాహిఁ న కైసేఁ । సహగామినిహి బిభూషన జైసేఁ ॥
తెహిఁ నిసి నీద పరీ నహిఁ కాహూ । రామ దరస లాలసా ఉఛాహూ ॥ 4 ॥

'రామా! రామా' యని విలపించుచు ఱెక్కలూడిన పక్షివలె రాజు విలవిలలాడెను. అతడు మనస్సులో "తెల్లవాఱకుండును గాక, రామునకు ఈ విషయమును ఎవ్వరును చెప్పకుందురు గాక" అని అనుకొనెను. "ఓ రఘువంశమూలపురుషుడా! సూర్య భగవానుడా! ఉదయింప వలదు. అయోధ్యదుర్దశను జూచినచో నీకు అపారవేదనయే మిగులును" అని సూర్యుని అర్థించెను. రాజు యొక్క ప్రేమను, కైకేయి యొక్క కాఠిన్యమును విధాత పరాకాష్ఠకు జేర్చెను. రాజు విలపించుచునేయుండెను. ఇంతలోనే తెల్లవాఱెను. రాజద్వారముకడ వీణావేణుశంఖధ్వనులు ప్రతిధ్వనించుచుండెను. వందిమాగధులు స్తోత్ర పాఠములను పఠించుచుండిరి. గాయకులు గుణ గానములను కావించుచుండిరి. కాని అవి రాజుచెవులకు శూలములవలె గ్రుచ్చుకొను చుండెను. ఈ మంగళగానములు పతితో సహగమనము చేయబోవు స్త్రీకి ఆభరణములవలె రాజునకు మిక్కిలి

బాధాకరములేయయ్యెను. తెల్లవారిన పిదప యువరాజపట్టాభిషిక్తుడగు శ్రీరామచంద్రుని చూడవలెనను కోరికతో పురజనులు ఎవ్వరును ఆ రాత్రి నిద్రింపనే లేదు. (చౌ॥ 1-4)

దో- ద్వార భీర సేవక సచివ, కహహిఁ ఉదిత రబి దేఖి ।
జాగేఉ అజహుఁ న అవధపతి, కారను కవను బిసేషి ॥ 37 ॥

రాజద్వారమున జనసమూహము చేరెను. సూర్యోదయమైనను దశరథ మహారాజు ఇంకను నిద్రలేవని కారణమేమని వారు సేవకులను మంత్రులను అడుగుచుండిరి. (దో॥ 37)

చౌ- పఛిలే పహర భూపు నిత జాగా । ఆజు హమహి బడ అచరజు లాగా ॥
జాహు సుమంత్ర జగావహు జాఈ । కీజిఅ కాజు రజాయసు పాఈ ॥ 1 ॥
గఏ సుమంత్రు తబ రాఉర మాహీఁ । దేఖి భయావన జాత డెరాహీఁ ॥
ధాఇ ఖాఇ జను జాఇ న హేరా । మానహుఁ బిపతి బిషాద బసేరా ॥ 2 ॥
పూఛేఁ కోఉ న ఊతరు దేఈ । గఏ జెహిఁ భవన భూప కైకేఈ ॥
కహి జయజీవ బైఠ సిరు నాఈ । దేఖి భూప గతి గయఉ సుఖాఈ ॥ 3 ॥
సోచ బికల బిబరన మహి పరెఊ । మానహుఁ కమల మూలు పరిహరెఊ ॥
సచిఉ సభీత సకఇ నహిఁ పూఛీ । బోలీ అసుభ భరీ సుభ ఛూఛీ ॥ 4 ॥

"రాజుగారు ప్రతిదినము రాత్రిచివరిజామువనే నిద్రలేచెడి వారు. ఈనాడు ఇంత వఱకును నిద్రలేవకుండుట మాకు ఆశ్చర్యమును కలిగించు చున్నది. సుమంత్రా! పొమ్ము, రాజు గారిని నిద్రలేపుము. వారి ఆజ్ఞలతో మేము మా పనులలో నిమగ్నులమయ్యెదము." అని వారు పలికిరి. సుమంత్రుడు రాజప్రాసాదమున ప్రవేశింపగనే అచటి విషాదకర దృశ్యమును జూచి భయపడెను. కనబడని ఒక పెనుభూతము అతనిపైబడి మ్రింగునాయనునట్లు ఉండెను. విపత్తు విషాదములకు అది నెలవుగా కనబడెను. ఎవ్వరిని అడిగినను ఏమియును చెప్పకుండిరి. పిమ్మట అతడు కైకేయిమందిరమున ప్రవేశించెను. 'జయము జయము మహారాజునకు' అని పలికి, అతడు తలవంచుకొని కూర్చుండెను. రాజుగారిస్థితిని జూచి, చింతాక్రాంతుడయ్యెను. కమలము మూలమునుండి వేఱై, క్రిందపడివాడిపోయినట్లు రాజుగారు నేలపై పడియుండిరి. ఆయన ముఖము వివర్ణమై శోకాకులమైయుండెను. భయముతో మంత్రి ఏమియు అడుగజాలక పోయెను. దోష పూరితయు, గుణరహితయు ఐన కైకేయి పలికెను. (చౌ॥ 1-4)

దో- పరీ న రాజహి నీద నిసి, హేతు జాన జగదీసు ।
రాము రాము రటి భోరు కియ, కహఇ న మరము మహీసు ॥ 38 ॥

"రాజుగారు రాత్రియంతయు నిద్రింపలేదు. దానికిగల కారణమును దేవుడే యెఱుంగును. తెల్లవాఱునవఱకు 'రామా! రామా! యనుట తప్ప మఱేమియు చేయలేదు. కారణమేమో తెలుపలేదు. (దో॥ 38)

చౌ- ఆనహు రామహి బేగి బొలాఈ । సమాచార తబ పూఁఛెహు ఆఈ ॥
చలెఉ సుమంత్రు రాయ రుఖ జానీ । లఖీ కుచాలి కీన్హి కఛు రానీ ॥ 1 ॥
సోచ బికల మగ పరఇ న పాఊ । రామహి బోలి కహిహి కా రాఊ ॥
ఉర ధరి ధీరజు గయఉ దుఆరేఁ । పూఁఛహిఁ సకల దేఖి మను మారేఁ ॥ 2 ॥
సమాధాను కరి సో సబహీ కా । గయఉ జహాఁ దినకర కుల టీకా ॥
రామ సుమంత్రహి ఆవత దేఖా । ఆదరు కీన్హ పితా సమ లేఖా ॥ 3 ॥
నిరఖి బదను కహి భూప రజాఈ । రఘుకులదీపహి చలెఉ లెవాఈ ॥
రాము కుభాఁతి సచివ సఁగ జాహీఁ । దేఖి లోగ జహఁ తహఁ బిలఖాహీఁ ॥ 4 ॥

వెంటనే వెళ్లి, రాముని ఇచటికి పిలుచుకొని రమ్ము. వచ్చిన పిమ్మట విషయమును తెలిసికొనవచ్చును." రాజుగారి వైఖరిని బట్టి రాణియేదో కుతంత్రమును పన్నినట్లు ఊహించుచు సుమంత్రుడు అచటినుండి వెడలి పోయెను. 'శ్రీరామచంద్రుని పిలిచి రాజుగారు ఏమి పలుక వచ్చును?" ఈ ఆలోచనలతో కలతచెందిన సుమంత్రుడు ముందుకు నడువలేక పోయెను. మనస్సును దృఢపఱచుకొని రాజద్వారమును జేరెను. చింతాక్రాంతుడుగా నున్న ఆయనను జూచి అందఱును కారణమడుగసాగిరి. వారికి ఎల్లరకును సర్దిచెప్పి, అతడు సూర్యకుల తిలకుడైన శ్రీరామచంద్రునిమందిరమునకు చేరెను. శ్రీరాముడు సుమంత్రుని పితృతుల్యునిగా భావించి, గౌరవించెను. సుమంత్రుడు శ్రీరామునకు రాజాజ్ఞను వినిపించి, రఘుకులదీపమైన రాముని తనవెంట నిడుకొని బయలు దేతెను. ఛత్ర చామరములు లేకుండ పాదచారియై మంత్రితో వచ్చు రాముని జూచి ప్రజలు మిక్కిలి వగచిరి. (చౌ॥ 1-4)

దో- జాఇ దీఖ రఘుబంసమని, నరపతి నిపట కుసాజు ।
సహమి పరెఉ లఖి సింఘినిహి, మనహుఁ బృద్ధ గజరాజు ॥ 39 ॥

ఒక ఆడు సింహమును జూచి భీతిల్లి, నేలపై పడిన ఏనుగువలె శోకసంతప్తహృదయుడై అస్తవ్యస్తముగా పడియున్న రాజును శ్రీరామచంద్రుడు చూచెను. (దో॥ 39)

చౌ- సూఖహిఁ అధర జరఇ సబు అంగూ । మనహుఁ దీన మనిహీన భుఅంగూ ॥
పరుష సమీప దీఖి కైకేఈ । మానహుఁ మీచు ఘరీఁ గని లేఈ ॥ 1 ॥
కరునామయ మృదు రామ సుభాఊ । ప్రథమ దీఖ దుఖు సునా న కాఊ ॥
తదపి ధీర ధరి సమఉ బిచారీ । పూఁఛీ మధుర బచన మహతారీ ॥ 2 ॥
మొహి కహు మాతు తాత దుఖ కారన । కరిఅ జతన జెహిఁ హోఇ నివారన ॥
సునహు రామ సబు కారన ఏహూ । రాజహి తుమ్హ పర బహుత సనేహూ ॥ 3 ॥
దేన కహెన్హి మొహి దుఇ బరదానా । మాగెఉఁ జో కఛు మోహి సోహానా ॥
సో సుని భయఉ భూప ఉర సోచూ । ఛాడి న సకహిఁ తుమ్హార సఁకోచూ ॥ 4 ॥

రాజుపెదవులు ఎండిపోయియుండెను. ప్రత్యంగము(జ్వరముతో) కాలిపోవు చుండెను. మణిహీనమైన సర్పమువలె అతడు నిస్సహాయస్థితిలో పడియుండెను. రాజుగారి అంతిమ ఘడియలను లెక్కపెట్టుచున్న

మృత్యుదేవతవలె సమీపముననే కైకేయి క్రోధమూర్తియై నిలబడియుండెను. శ్రీరామచంద్రుడు కోమలస్వభావుడు, కరుణామూర్తి, అతడెన్నడును దుఃఖమునుగూర్చియే వినియుండలేదు. ఈ శోక వాతావరణము జూచుట ఆయనకు ఇదియే మొదటిసారి. ఐనను సందర్భమును గుర్తించి, ధైర్యము వహించి, మృదువుగా అడిగెను. 'మాతా! పితృదేవులదుఃఖకారణమేమో తెల్పుడు తెలిసినచో దుఃఖనివారణప్రయత్నమును చేయవచ్చును." అప్పుడు ఆమె సమాధానమిచ్చెను." రామా! రాజుగారి దుఃఖమునకు నీమీది ప్రేమయే కారణము. వీరు నాకు రెండు వరములను ఇచ్చుటకు వాగ్దానముచేసి యుండిరి. నాకు ఇష్టములైన వరములను నేను అడిగితిని. దానిని విని రాజు గారి హృదయము దుఃఖపూరితమైనది. ఏలనన వారు నీమీది మమకారమును వదలుకొనలేకున్నారు. (చౌ॥ 1-4)

దో- సుత సనేహు ఇత బచను ఉత, సంకట పరేఉ నరేసు ।
సకహు త ఆయసు ధరహు సిర, మేటహు కఠిన కలేసు ॥ **40** ॥

ఒకవైపు పుత్రప్రేమ, మఱియొకవైపు ప్రతిజ్ఞాపాలనము- ఈ రెండింటి మధ్య నిర్ణయము తీసికొనలేక రాజుగారు ధర్మసంకటమునకు లోనైనారు. సాధ్యమైనచో ఆయన ఆజ్ఞను శిరసావహింపుము. ఆయన దుర్భర దుఃఖమును రూపుమాపుము. (దో॥ 40)

చౌ- నిధరక బైఠి కహఇ కటు బానీ । సునత కఠినతా అతి అకులానీ ॥
జీభ కమాన బచన సర నానా । మనహుఁ మహిప మృదు లచ్ఛ సమానా ॥ **1** ॥
జను కఠోరపను ధరేఁ సరీరూ । సిఖఇ ధనుషబిద్యా బర బీరూ ॥
సబు ప్రసంగు రఘుపతిహి సునాఈ । బైఠి మనహుఁ తను ధరి నిఠురాఈ ॥ **2** ॥
మన ముసుకాఇ భానుకుల భానూ । రాము సహజ ఆనంద నిధానూ ॥
బోలే బచన బిగత సబ దూషన । మృదు మంజుల జను బాగబిభూషన ॥ **3** ॥
సును జననీ సోఇ సుతు బడభాగీ । జో పితు మాతు బచన అనురాగీ ॥
తనయ మాతు పితు తోషనిహారా । దుర్లభ జనని సకల సంసారా ॥ **4** ॥

సంకోచమనునదియేమాత్రము లేక కైకేయి పలికిన కఠోరవచనములను కఠోరత్వమే తలవంచు కొనెను. ఆమె నాలుక ఒక ధనుస్సుకాగా ఆమె వచనములు బాణములు. అవి నేరుగా దశరథుని హృదయమున గ్రుచ్చుకొనెను. కాఠిన్యము అస్త్రవిద్యను అభ్యసించుచున్నట్లుండెను. మూర్తీభవించిన నిష్ఠురత్వమువలె కైకేయి కూర్చొని కథనంతయు శ్రీరామునకు వివరించెను. స్వభావతః ఆనంద స్వరూపుడైన శ్రీరామచంద్రుడు మనస్సులో నవ్వుకొని, దోషరహితములైన కోమలమధురవచనములను పలికెను. అవి వాగ్దేవి ఆభరణములాయనునట్లుండెను. "మాతా! వినుము. మాతాపితరుల ఆజ్ఞలను పాలించుటయందు అనురాగముగల పుత్రుడే నిజముగా భాగ్యశాలి. జననీ! తల్లిదండ్రులను సంతృప్తిపఱచుపుత్రుడు ప్రపంచములో దుర్లభుడు. (చౌ॥ 1-4)

దో- మునిగన మిలను బిసేషి బన, సబహి భాఁతి హిత మోర ।
తేహి మహఁ పితు ఆయసు బహురి, సమ్మత జననీ తోర ॥ **41** ॥

వనములో గూడ అన్ని విధముల నాకు మేలే జరుగును. అక్కడ ముఖ్యముగా మునులతో సమాగమమగును. పైగా మీరు చెప్పినట్లు ఇది మా తండ్రిగారి ఆజ్ఞ. దీనికి మీ సమ్మతియు కలదు. (దో॥ 41)

చౌ- భరతు ప్రానప్రియ పావహిఁ రాజూ । బిధి సబ బిధి మోహి సనముఖ ఆజూ ॥
జౌఁ న జాఉఁ బన ఐసెహు కాజా । ప్రథమ గనిఅ మోహి మూఢ సమాజా ॥ 1 ॥
సేవహిఁ అరఁడు కలపతరు త్యాగీ । పరిహరి అమృత లేహిఁ బిషు మాగీ ॥
తెఉ న పాఇ అస సమఉ చుకాహీఁ । దేఖు బిచారి మాతు మన మాహీఁ ॥ 2 ॥
అంబ ఏక దుఖు మోహి బిసేషీ । నిపట బికల నరనాయకు దేఖీ ॥
థోరిహిఁ బాత పితహి దుఖ భారీ । హోతి ప్రతీతి న మోహి మహతారీ ॥ 3 ॥
రాఉ ధీర గున ఉదధి అగాధూ । భా మోహి తేఁ కఛు బడ అపరాధూ ॥
జాతేఁ మోహి న కహత కఛు రాఊ । మోరి సపథ తోహి కహు సతిభాఊ ॥ 4 ॥

నాబహిఃప్రాణమైన భరతుడు రాజ్యమేలును. విధాత నేడు నాకంతయును అనుకూలముగనే చేయుచున్నాడు. ఇట్టి పరిస్థితులలోగూడ వనములకు పోనిచో నేనొక మహామూర్ఖుడనే అగుదును. ఇట్టి సదవకాశమును వదలుకొనుట కల్పవృక్షమును కాదని ఆముదపు చెట్టునకై ఆరాటపడుట వంటిది. అమృతమును నిరాకరించి, విషమును కోరుకొనుటవంటిది. కాని మాతా! మహారాజు మిగుల వ్యాకులపాటుతో ఉండుట చూచి, నాకు మిక్కిలి దుఃఖము కలుగు చున్నది. ఇంత చిన్నవిషయమునకే తండ్రిగారు ఇంతగా దుఃఖితులైనారా? నిజముగా నాకు విశ్వాసము కలుగుట లేదు. మహారాజుగారు ధీరులు, సద్గుణనిధులు వాస్తవముగా నావలన ఏదో మహాపరాధము జరిగియుండవచ్చును. అందువలననే రాజుగారు నాతో మాట్లాడుట లేదు కాబోలును. తల్లీ! నామీద ఒట్టు, నిజము వచింపుడు. (చౌ॥ 1-4)

దో- సహజ సరల రఘుబర బచన, కుమతి కుటిల కరి జాన।
చలఇ జోఁక జల బక్రగతి, జద్యపి సలిలు సమాన ॥ 42 ॥

రఘునాథుని పలుకులు స్వాభావికముగా నిర్మలములేయైనను దుర్బుద్ధియైన కైకేయి వాటిని వక్రముగానే అర్థము చేసికొనెను. నీరు ఎంత ప్రశాంతముగా నేరుగా ప్రవహించినను అందులో జలగ వక్రముగనే సంచరించును. (దో॥ 42)

చౌ- రహసీ రాని రామ రుఖ పాఈ । బోలీ కపట సనేహు జనాఈ ॥
సపథ తుమ్హార భరత కై ఆనా । హేతు న దూసర మైఁ కఛు జానా ॥ 1 ॥
తుమ్హ అపరాధ జోగు నహిఁ తాతా । జననీ జనక బంధు సుఖదాతా ॥
రామ సత్య సబు జో కఛు కహహూ । తుమ్హ పితు మాతు బచన రత అహహూ ॥ 2 ॥
పితహి బుఝాఇ కహహు బలి సోఈ । చౌథేఁపన జెహిఁ అజసు న హోఈ ॥
తుమ్హ సమ సుఅన సుకృత జెహిఁ దీన్హే । ఉచిత న తాసు నిరాదరు కీన్హే ॥ 3 ॥

లాగహిం కుముఖ బచన సుభ కైసే । మగహాం గయాదిక తీరథ జైసే ॥
రామహి మాతు బచన సబ భాఏ । జిమి సురసరి గత సలిల సుహాఏ ॥ 4 ॥

శ్రీరాముని వినయమునకు కైకేయి ప్రసన్నచిత్తయై, కపట ప్రేమను నటించుచు, "నీపైన, భరతునిపైన ఒట్టు. రాజుగారి దుఃఖమునకు మఱియొక కారణమును నేనెఱుగను." అని యనెను. "నాయనా! నీవు తల్లిదండ్రులయెడల అపరాధముచేయుట అసంభవము. నీవు తల్లిదండ్రులకును సోదరులకును ఆనందమునిచ్చువాడవు. సత్యమునే పల్కుచుంటివి. మాతాపితృవాక్యపరిపాలనాతత్పరుడవు. ప్రేమతో పల్కుచుంటివి. ఈ ముసలితనములో మీ తండ్రిగారికి అపకీర్తి రాకుండునట్లు ఆయనకు నచ్చజెప్పుము. ఏ పుణ్యఫలమువలన నీవంటిపుత్రుడు కలిగెనో దానిని నిరాదరణచేయుట మంచిదిగాదు." దుర్భాషలాడు కైకేయి ముఖమునుండి మగధదేశములో గయాక్షేత్రమువలె ఇచ్చకపు మాటలు వచ్చుచుండెను. కాని అన్ని విధములైన జలప్రవాహము (మంచి చెడు)లు గూడ గంగానది(జలముల)లో చేరిన పిదప పవిత్రములుగానే భావింపబడినట్లు శ్రీరామచంద్రునకు ఆమెవాక్కులు శుభములుగనే అనిపించెను. (చౌ॥ 1-4)

దో- గఇ మురుఛా రామహి సుమిరి, నృప ఫిరి కరవట లీన్హ ।
సచివ రామ ఆగమన కహి, బినయ సమయ సమ కీన్హ ॥ 43 ॥

రాజుగారు మూర్ఛనుండి తేరుకొని, రామచంద్రుని స్మరించుచు ప్రక్కకు మఱలి పండుకొనిరి. శ్రీరామచంద్రుడు అచటికి వచ్చినవిషయమును చెప్పి, మంత్రి సమయానుకూలమగు విజ్ఞప్తిని జేసెను. (దో॥ 43)

చౌ- అవనిప అకని రాము పగు ధారే । ధరి ధీరజు తబ నయన ఉఘారే ॥
సచివఁ సఁభారి రాఉ బైఠారే । చరన పరత నృప రాము నిహారే ॥ 1 ॥
లిఏ సనేహ బికల ఉర లాఈ । గై మని మనహుఁ ఫనిక ఫిరి పాఈ ॥
రామహి చితఇ రహెఉ నరనాహూ । చలా బిలోచన బారి ప్రబాహూ ॥ 2 ॥
సోక బిబస కఛు కహై న పారా । హృదయఁ లగావత బారహిఁ బారా ॥
బిధిహి మనావ రాఉ మన మాహీఁ । జెహిఁ రఘునాథ న కానన జాహీఁ ॥ 3 ॥
సుమిరి మహేసహి కహఇ నిహోరీ । బినతీ సునహు సదాసివ మోరీ ॥
ఆసుతోష తుమ్హ అవఢర దానీ । ఆరతి హరహు దీన జను జానీ ॥ 4 ॥

శ్రీరామచంద్రుడు వచ్చినవార్త చెవిసోకగనే రాజు ధైర్యమువహించి మెల్లగా కన్నులు తెఱచెను. ఆయనను మంత్రి తిన్నగా కూర్చుండ బెట్టెను. శ్రీరాముడు ఆయనకు పాదాభివందనమాచరించెను. సర్పము తాను పోగొట్టుకొనిన మణిని మఱల పొందినట్లు ప్రేమచే వ్యాకులుడైన దశరథుడు శ్రీరాముని తనహృదయమునకు హత్తుకొనెను. శ్రీరాముని చూడగనే దశరథుని కన్నులు అశ్రుపూర్ణములయ్యెను. శోకవివశుడైన రాజు మాట్లాడలేక పోయెను. మాటి మాటికిని శ్రీరామచంద్రుని తనఅక్కున జేర్చుకొనుచుండెను. 'శ్రీరాముడు అడవులకు పోకుండుగాక' అని ఆతడు తనమనస్సులోనే విధికి విన్నవించుకొనుచుండెను. ఆతడు శివుని స్మరించుచు ప్రార్థించెను. "ఓసదాశివా! నా ప్రార్థనను ఆలకింపుము. నీవు ఆశుతోషుడవు (శీఘ్రముగా సంతసించు వాడవు), కోరిన కోరికలను దీర్చువాడవు. ఈ దీనసేవకునిదుఃఖమును దూరముచేయుము. (చౌ॥ 1-4)

దో- తుమ్హ ప్రేరక సబ కే హృదయ్ఁ, సో మతి రామహి దేహు ।
బచను మోర తజి రహహిఁ ఘర, పరిహారి సీలు సనేహు ॥ **44** ॥

నీవు అందఱిహృదయములకును ప్రేరణగలిగించువాడవు. శ్రీరామచంద్రుడు నా వచనములను పాటింపక తన సహజ స్నేహశీలస్వభావములను వీడి, ఇంటిలో ఉండునట్లు అతనికి బుద్ధిని ప్రసాదింపుము. (దో॥ 44)

చౌ- అజసు హోఉ జగ సుజసు నసాఊ । నరక పరౌఁ బరు సురపురు జాఊ ॥
సబ దుఖ దుసహ సహావహు మోహీ । లోచన ఓట రాము జని హోంహీ ॥ **1** ॥
అస మన గునఇ రాఉ నహిఁ బోలా । పీపర పాత సరిస మను డోలా ॥
రఘుపతి పితహి ప్రేమబస జానీ । పుని కఛు కహిహి మాతు అనుమానీ ॥ **2** ॥
దేస కాల అవసర అనుసారీ । బోలే బచన బినీత బిచారీ ॥
తాత కహఉఁ కఛు కరఉఁ ఢిఠాఈ । అనుచితు ఛమబ జాని లరికాఈ ॥ **3** ॥
అతి లఘు బాత లాగి దుఖు పావా । కాహుఁ న మోహి కహి ప్రథమ జనావా ॥
దేఖి గోసాఇఁహి పూఁఛిఉఁ మాతా । సుని ప్రసంగు భఏ సీతల గాతా ॥ **4** ॥

ఈ కార్యమువలన నా ప్రతిష్ఠదెబ్బ తిని, నాకు అపకీర్తి వచ్చినను వచ్చుగాక. స్వర్గము లభ్యముగాక నరకమే ప్రాప్తించు గాక, ఎట్టి దుఃఖములనైనను సహింపగలను గాని శ్రీరాముని చూడకుండ మాత్రము ఉండలేను. కనుక ఆతనిని నానుండి దూరము చేయవలదు." ఈ విధముగా రాజు తనమనస్సులోనే కలవరపడుచుండెను. కాని బయటికి మాట్లాడలేకుండెను. ఆయన మనస్సు రావిఆకువలె కొట్టుకొనుచుండెను. తండ్రి ప్రేమవివశుడగుటను జూచి, కైక మఱల ఏమైనను జెప్పినచో తండ్రిగారు మిక్కిలి విలవిలలాడుదురని భావించి, దేశకాల- అవసరములకు అనుగుణముగా శ్రీరాముడు నమ్రవచనములను పల్కెను. "నాయనగారూ! నేను ఒకవిషయమును చెప్పుటకు సాహసించుచున్నాను. నా ఈ అనుచితకార్యమును బాల్యచేష్టగా భావించి క్షమింపుడు. ఇంత చిన్నవిషయమునకై మీరు ఇంతగా దుఃఖపడుచున్నారు. ఎవ్వరును ఈ విషయమును నాకు ముందుగా తెల్పియుండలేదు. మీరు దుఃఖితులగుటను జూచి, నేను తల్లిగారిని అడిగితిని. ఆమెవలన విషయమునంతయును విని, ప్రశాంత చిత్తుడనైతిని. (చౌ॥ 1-4)

దో- మంగల సమయ సనేహ బస, సోచ పరిహరిఅ తాత ।
ఆయసు దేఇఅ హరషి హియఁ, కహి పులకే ప్రభు గాత ॥ **45** ॥

తండ్రిగారూ! సంతోషింప వలసిన సమయమున ప్రేమవిహ్వలురై విచారపడకుడు. ప్రసన్న చిత్తముతో నన్ను ఆజ్ఞాపింపుడు." ఈ మాటలను పలుకుచుండగా శ్రీరామునిశరీరము పులకించి పోయెను. (దో॥ 45)

చౌ- ధన్య జనము జగతీతల తాసూ । పితహి ప్రమోదు చరిత సుని జాసూ ॥
చారి పదారథ కరతల తాకేఁ । ప్రియ పితు మాతు ప్రాన సమ జాకేఁ ॥ **1** ॥

ఆయసు పాలి జనమ ఫలు పాఈ । ఐహఉఁ బేగిహిఁ హోఉ రజాఈ ॥
బిదా మాతు సన ఆవఉఁ మాగీ । చలిహఉఁ బనహి బహురి పగ లాగీ ॥ 2 ॥
అస కహి రామ గవను తబ కీన్హా । భూప సోక బస ఉతరు న దీన్హా ॥
నగర బ్యాపి గఇ బాత సుతీఛీ । ఛుఅత చఢీ జను సబ తన బీఛీ ॥ 3 ॥
సుని భఏ బికల సకల నర నారీ । బేలి బిటప జిమి దేఖి దవారీ ॥
జో జహఁ సునఇ ధునఇ సిరు సోఈ । బడ బిషాదు నహిఁ ధీరజు హోఈ ॥ 4 ॥

(తులసీదాసు పలుకుచున్నాడు) ఈ పృథ్వియందు ఎవనిచరిత్రను విని, అతని తండ్రి పరమానందభరితుడగునో అట్టికుమారునిజన్మ ధన్యము. తనతల్లిదండ్రులను ప్రాణతుల్యులనుగా ప్రేమించు కుమారునకు ధర్మార్థకామమోక్షములు కరతలామలకములు. "మీ ఆజ్ఞను పాటించి, నా జన్మను సఫలమొనర్చుకొని, శీఘ్రముగా తిరిగి రాగలను. నాకు అనుజ్ఞ నిండు. నేను తల్లిగారిఅనుమతిని గైకొని వత్తును. మఱల మీ పాదములకడ ప్రణమిల్లి, వనములకు వెళ్లెదెను" ఇట్లు పల్కి, శ్రీరాముడు వెళ్లిపోయెను. శోకతప్తుడైన రాజు ఏమియు పలుక జాలక పోయెను. ఈ దారుణవార్త నగరమునందంతటను తేలుకుట్టిన శరీరమున విషము వలె ప్రాకెను. దావానలముయొక్క సెగలు సోకినంతనే తీగలు, వృక్షములు వివర్ణములైనట్లు ఈ వార్తను విన్న స్త్రీ పురుషులముఖములన్నియును వెలవెల బోయెను. ప్రతివ్యక్తియు ఈవార్తకు చలించి, తలబాదుకొనుచు ఎక్కడి వారక్కడ కూలబడిరి. ఈ దుఃఖము దుర్భరమైనది. (చౌ॥ 1-4)

దో- ముఖ సుఖాహిఁ లోచన స్రవహిఁ, సోకు న హృదయఁ సమాఇ ।
మనహుఁ కరున రస కటకఈ, ఉతరీ అవధ బజాఇ ॥ 46 ॥

వారి ముఖములెండి పోయెను. కన్నీరు మున్నీరయ్యెను. హృదయములు శోక సంతప్తములయ్యెను. కరుణరసవాహిని ఢంకామ్రోగించి, అయోధ్యలో దిగినట్లాయెను. పురమంతయు శోకాకులమయ్యెను. ఆనందము పలాయనము చిత్తగించెను. (దో॥ 46)

చౌ- మిలెహి మాఝు బిధి బాత బెగారీ । జహఁ తహఁ దేహిఁ కైకఇహి గారీ ॥
ఏహి పాపినిహి బూఝి కా పరేఊ । ఛాఇ భవన పర పావకు ధరేఊ ॥ 1 ॥
నిజ కర నయన కాఢి చహ దీఖా । డారి సుధా బిషు చాహత చీఖా ॥
కుటిల కఠోర కుబుద్ధి అభాగీ । భఇ రఘుబంస బేను బన ఆగీ ॥ 2 ॥
పాలవ బైఠి పేడు ఏహిఁ కాటా । సుఖ మహుఁ సోక ఠాటు ధరి ఠాటా ॥
సదా రాము ఏహి ప్రాన సమానా । కారన కవన కుటిలపను ఠానా ॥ 3 ॥
సత్య కహహిఁ కబి నారి సుభాఊ । సబ బిధి అగహు అగాధ దురాఊ ॥
నిజ ప్రతిబింబు బరుకు గహి జాఈ । జాని న జాఇ నారి గతి భాఈ ॥ 4 ॥

పౌరులు పల్కుచుండిరి. "అన్ని ఏర్పాట్లును జరిగిన తరువాత విధి ఈ కార్యక్రమమునంతయును చెడగొట్టెను." మూలమూలలయందును (ప్రతిప్రదేశమునందును) ప్రజలు కైకేయిని తిట్టిపోయుచుండిరి. "ఈ పాపాత్మురాలు క్రొత్తగా నిర్మించిన భవనమును తగులబెట్టుటకు ఏల ప్రయత్నించుచున్నది? అరే! ఈమె చేజేతులా తన కన్నులను పెకలించి, తానే చూడగోరుచున్నది? అమృతమును పాఱబోసి విషమును రుచి చూచుచున్నది. ఈ కుటిల కఠోర దుర్బుద్ధి, దౌర్భాగ్యురాలు కైక రఘువంశముఅనెడివనమును కాల్చెడి అగ్నియైనది. తాను కూర్చున్నకొమ్మను తానే నఱకుకొనుచున్నది. శుభానందోత్సాహములమధ్య దుర్భర శోకములను సృష్టించినది. రాముడు ఈమెకు సర్వదా ప్రాణసమానుడు. మఱి ఆమె ఇంత కుటిలత్వమును కాఠిన్యమును వహించుటకుగల కారణమేమి? కవులపలుకులు వాస్తవములు. స్త్రీల స్వభావములు అగ్రాహ్యములు, అగాధములు, ఎవ్వరైనను తమనీడనైనను పట్టుకొనవచ్చునేమోగాని స్త్రీలచిత్తములను దెలిసికొనుట కష్టము. అవి భేదబుద్ధితో నిండియుండును. (చౌ॥ 1-4)

దో- కాహ న పావకు జారి సక, కా న సముద్ర సమాఇ ।
కా న కరై అబలా ప్రబల, కెహి జగ కాలు న ఖాఇ ॥ **47** ॥

అగ్నిచే కాల్చబడనిదేది? సముద్రమున మునుగని వస్తువేది? అట్లే స్త్రీ ప్రబలయైనచో ఆమె చేయజాలని పనియేమి? ఈ నశ్వరజగత్తున మృత్యువుచే కబళింపబడనిదేది? (దో॥ 47)

చౌ- కా సునాఇ బిధి కాహ సునావా । కా దేఖాఇ చహ కాహ దేఖావా ॥
ఏక కహహిఁ భల భూప న కీన్హా । బరు బిచారి నహిఁ కుమతిహి దీన్హా ॥ **1** ॥
జో హఠి భయఉ సకల దుఖ భాజను । అబలా బిబస గ్యాను గును గా జను ॥
ఏక ధరమ పరమితి పహిచానే । నృపహి దోసు నహిఁ దేహిఁ సయానే ॥ **2** ॥
సిబి దధీచి హరిచంద కహానీ । ఏక ఏక సన కహహిఁ బఖానీ ॥
ఏక భరత కర సమ్మత కహహీఁ । ఏక ఉదాస భాయఁ సుని రహహీఁ ॥ **3** ॥
కాన మూది కర రద గహి జీహా । ఏక కహహిఁ యహ బాత అలీహా ॥
సుకృత జాహిఁ అస కహత తుమ్హారే । రాము భరత కహుఁ ప్రానపిఆరే ॥ **4** ॥

బ్రహ్మ మొదట నిర్ణయించినదేమి? ఇప్పుడు ప్రకటించినదేమి? అతడు చూపదలచిన దృశ్యమేమి? ఇప్పుడు చూపించినదేమి? ఒక పౌరుడిట్లు పలికెను. "రాజుగారు దుర్బుద్ధియైన కైకేయికి వరములనిచ్చుట మంచిపనిగాదు. ముందు వెనుకల నాలోచింపక ఇచ్చిన వరములు దుఃఖములకు మూలములైనవి. ముఖ్యముగా స్త్రీకివశమగుటవలన తనజ్ఞానగుణములను కోల్పోయినాడు. "ధర్మమునెఱింగిన మఱికొందఱు బుద్ధిమంతులు రాజును దోషిగా భావింపలేదు. వారు పరస్పరము సత్యవ్రతులైన శిబి, దధీచి, హరిశ్చంద్రుల కథలను చెప్పికొనుచుండిరి. బహుశా ఇది భరతుని పన్నాగమై యుండవచ్చునని కొందఱు ఊహించిరి. కాని ఇతరులు ఈ మాటను వినియు మౌనము వహించిరి. మఱికొందఱు చెవులు మూసికొని, నాలుకలు కఱచుకొని ఆశ్చర్యమును ప్రకటించుచు "ఇది అబద్ధము. ఇట్టి మాటలు పల్కినచో నీ పుణ్యము నశించును. భరతునకు శ్రీరాముడు ప్రాణతుల్యుడు. (చౌ॥ 1-4)

దో- చందు చవై బరు అనల కన, సుధా హోఇ బిషతూల ।
సపనెహుఁ కబహుఁ న కరహిఁ కిఛు, భరతు రామ ప్రతికూల ॥ 48 ॥

చంద్రుడు శీతల కిరణములకు మారుగా అగ్నిని కురియవచ్చును. అమృతము విషము గావచ్చును. కాని భరతుడు కలలోగూడ శ్రీరామచంద్రునకు ప్రతికూలముగా ఏకార్యమును చేయనే చేయడు. (దో॥ 48)

చౌ- ఏక బిధాతహి దూషను దేహీఁ । సుధా దెఖాఇ దీన్హ బిషు జేహీఁ ॥
ఖరభరు నగర సోచు సబ కాహూ । దుసహ దాహు ఉర మిటా ఉఛాహూ ॥ 1 ॥
బిప్రబధూ కులమాన్య జఠేరీ । జే ప్రియ పరమ కైకఈ కేరీ ॥
లగీఁ దేన సిఖ సీలు సరాహీ । బచన బానసమ లాగహిఁ తాహీ ॥ 2 ॥
భరతు న మొహి ప్రియ రామ సమానా । సదా కహహు యహు సబు జగు జానా ॥
కరహు రామ పర సహజ సనేహూ । కెహిఁ అపరాధ ఆజు బను దేహూ ॥ 3 ॥
కబహుఁ న కియహు సవతి ఆరేసూ । ప్రీతి ప్రతీతి జాన సబు దేసూ ॥
కౌసల్యాఁ అబ కాహ బిగారా । తుమ్హ జెహి లాగి బజ్ర పుర పారా ॥ 4 ॥

కొందఱు విధాతను దూషించిరి. అతడు అమృతమును జూపి, విషమును ఇచ్చినాడనిరి. నగరమంతయు అల్లకల్లోలమాయెను. ప్రతివ్యక్తియు విషాదమునకు గురియయ్యెను. వారి హృదయములలో దుస్సహమైనబాధ, దుర్భరమైనవేదన నిండియుండెను. ఉత్సాహము అడుగంటెను. బ్రాహ్మణ స్త్రీలు వృద్ధలైన కులస్త్రీలు, కైకేయికి ప్రీతిపాత్రలైనవారు ఆమె సౌశీల్యమును పొగడుచు, ఆమెకు నచ్చజెప్పసాగిరి. కాని వారిహితవచనములు ఆమె చెవులకు ములుకులయ్యెను. వారు ఇట్లు పలుకసాగిరి. "నాకు భరతునికంటెను శ్రీరామచంద్రుడే మిక్కిలి ప్రేమపాత్రుడని ఇంతవఱకును నీవు చెప్పుచుంటివి గదా! ఈ విషయము జగత్ప్రసిద్ధము. నీకు శ్రీరామునిపై సహజముగా ప్రేమగలదు. మఱి వనములకు పంపుటకు అతడు చేసిన అపరాధమేమి? నీవు ఎప్పుడును సవతులపై ఈర్ష్య చెందలేదు. వారియెడల నీకు గల ప్రేమవిశ్వాసములను అందఱును ఎఱుగుదురు. కౌసల్య నీకు చేసిన అపకారమేమి? నగర ప్రజలపై ఈ వజ్రాయుధమును ఏల ప్రయోగించితివి? (చౌ॥ 1-4)

దో- సీయ కి పియ సఁగు పరిహరిహి, లఖను కి రహిహహిఁ ధామ ।
రాజు కి భూఁజబ భరత పుర, నృపు కి జిఇహి బిను రామ ॥ 49 ॥

సీతాదేవి శ్రీరాముని విడిచియుండగలదా? లక్ష్మణుడు ఇంటిలో నిలుచునా? శ్రీరాముడు లేని అయోధ్యను భరతుడు ఏలునా? శ్రీరాముడు లేకుండ రాజు బ్రతుక గలడా? (దో॥ 49)

చౌ- అస బిచారి ఉర ఛాడహు కోహూ । సోక కలంక కోఠి జని హోహూ ॥
భరతహి అవసి దేహు జుబరాజూ । కానన కాహ రామ కర కాజూ ॥ 1 ॥
నాహిన రాము రాజ కే భూఖే । ధరమ ధురీన బిషయ రస రూఖే ॥
గుర గృహ బసహుఁ రాము తజి గేహూ । నృప సన అస బరు దూసర లేహూ ॥ 2 ॥

జౌ(నహి(లగిహహు కహే(హమారే । నహి(లాగిహి కఛు హోథ తుమ్హారే ॥
జౌ(పరిహాస కీన్హి కఛు హో-ఈ । తౌ కహి ప్రగట జనావహు సో-ఈ ॥ 3 ॥
రామ సరిస సుత కానన జోగూ । కాహ కహిహి సుని తుమ్హ కహు(లోగూ ॥
ఉఠహు బేగి సోఇ కరహు ఉపా-ఈ । జెహి బిధి సోకు కలంకు నసా-ఈ ॥ 4 ॥

ఈ విషయములను ఆలోచించి, నీ కోపమును మానుకొనుము. శోకకళంకములకు నెలవు కావలదు. భరతుని యువరాజుగా చేయదలచికొనినచో అవశ్యముగా చేయుము. కాని శ్రీరాముని అడవులకు పంపుట ఎందులకు? శ్రీరామునకు రాజ్యకాంక్ష లేదు. అతడు ధర్మమూర్తి. విషయ వాంఛలకు ఇష్టపడడు. శ్రీరాముడు ఇల్లు వదలి గురువు గారి ఇంటిలో నుండునట్లు రెండవ వరమును అడుగుము. నీవు మా సూచనలను పాటింపనిచో నీకెట్టి ప్రయోజనమూ చేకూరదు. ఒకవేళ ఇది అంతయు పరిహాసమునకై చేయుచున్నచో ఆ విషయమును స్పష్టముగా చెప్పుము. రామునివంటి పుత్రుడు వనవాసమునకు అర్హుడా? ఈ విషయమును విన్నచో లోకులు నిన్నేమందురు? త్వరగా లేచి, ఈ శోకమూ, కళంకమూ తొలగిపోవు ఉపాయమును చూడుము. (చౌ॥ 1-4)

ఛం- జెహి భా(తి సోకు కలంకు జాఇ ఉపాయ కరి కుల పాలహీ ।
హఠి ఫేరు రామహి జాత బన జని బాత దూసరి చాలహీ ॥
జిమి భాను బిను దిను ప్రాన బిను తను చంద బిను జిమి జామినీ ।
తిమి అవధ తులసీదాస ప్రభు బిను సముఝి ధౌ(జియ(భామినీ ॥

ఈ విధముగా చేసినచో నగరవాసులశోకము తొలగిపోవును. నీకు కలిగెడి కళంకము మాసి పోవును. అట్టి ఉపాయమును చేసి, నీ వంశమును రక్షించుకొనుము. శ్రీరాముడు వనములకు పోకుండ నీవు ఎట్లైనను అతనిని ఆపుము. మఱియొక మాటనే పలుక వలదు. (తులసీదాసు పలుకుచున్నాడు) సూర్యుడు లేని పగలు, చంద్రుడు లేని రాత్రి, ప్రాణములు లేని శరీరము శోభావిహీనములగునట్లే శ్రీరాముడులేని అయోధ్య ఎట్టి కళాకాంతులులేక తన వైభవమును కోల్పోవును. కావున ఓ భామినీ! ఈ విషయములను గ్రహింపుము." (ఛం)

సో- సఖిన్హ సిఖావను దీన్హ, సునత మధుర పరినామ హిత ।
తెఇ(కఛు కాన న కీన్హ, కుటిల ప్రబోధీ కూబరీ ॥ 50 ॥

సఖులు కైకేయికి వినుటకు మధురములు, పరిణామమున శుభంకరములు ఐన బోధలను చేసిరి. కాని కుటిల కుబ్జ మంథర చేసిన ఉపదేశము తన మనస్సున బాగుగా నాటుకొని యుండుట వలన ఆమె వారి మాటలను పెడచెవిన బెట్టెను. (సో॥ 50)

చౌ- ఉతరు న దేఇ దుసహ రిస రూఖీ । మృగిన్హ చితవ జను బాఘిని భూఖీ ॥
బ్యాధి అసాధి జాని తిన్హ త్యాగీ । చలీ(కహత మతిమంద అభాగీ ॥ 1 ॥
రాజు కరత యహ దైఅ(బిగో-ఈ । కీన్హెసి అస జస కరఇ న కో-ఈ ॥
ఏహి బిధి బిలపహి(పుర నర నారీ(। దేహి(కుచాలిహి కోటిక గారీ(॥ 2 ॥

జరహిఁ బిషమ జర లేహిఁ ఉసాసా । కవని రామ బిను జీవన ఆసా ॥
బిపుల బియోగ ప్రజా అకులానీ । జను జలచర గన సూఖత పానీ ॥ 3 ॥
అతి బిషాద బస లోగ లొగాఈఁ । గఏ మాతు పహిఁ రాము గొసాఈఁ ॥
ముఖ ప్రసన్న చిత చౌగున చాఊ । మిటా సోచు జని రాఖై రాఊ ॥ 4 ॥

దుస్సహమైన కోపముతో క్రౌర్యము వహించిన కైకేయికన్నులు ఎఱుపెక్కెను. ఆమె వారికి ఎట్టి సమాధానమును ఇయ్యక, ఆకలిగొన్న ఆడుపులి జింకలవైపు జూచినట్లు ఆమె వారి వైపు చూచెను. ఆమెజబ్బు నయమగునదికాదని తెలిసికొని, మందబుద్ధి, అభాగిని అని ఆమెను నిందించుచు వారు వెడలిపోయిరి. ఆమెకు రాజ్యవైభవములు ఎన్నియున్నను విధి వాటిని దూరము చేసెను. ఈమె చేసిన ఈ దుష్కృత్యమును ఇతరులు ఊహించుటకును సాహసింపరు." ఈ విధముగా నగరములోని స్త్రీ పురుషులందఱును పరితపించిరి. కైకేయిని పెక్కురీతుల తిట్టిపోసిరి. ఆయోధ్యావాసులు శోకాగ్నిచే సంతప్తులైరి. దీర్ఘనిఃశ్వాసలు వదలుచు "రాముడు లేనిచోట బ్రతుకుపై ఆశ యెట్లుండును?" అనియనుకొనుచుండిరి. చెఱువులోని నీరు ఇంకిపోవునపుడు జలచరములవలె రామవియోగాశంకతో వారు వ్యాకులురైరి. స్త్రీ పురుషులందఱును విషాదవిహ్వలులైరి. ఇంతలో శ్రీరాముడు కౌసల్యామాతకడకు వెళ్లెను. ఆయనముఖము ప్రసన్నముగాను, మనస్సు మిక్కిలి ఉల్లాసముగాను ఉండెను. మహారాజు తనను వనములకు పోకుండా అపునేమోయను భయము ఏ మాత్రములేకుండ ఉండెను. (రాజ్యాభిషేకవార్త వినగానే తనసోదరులను వీడి, పెద్దవాడైన తనకే పట్టాభిషేకమును ఏల చేయుచున్నారని ఇదివరలో శ్రీరాముడు విచారమును ప్రకటించియుండెను. ఇపుడు కైకేయిమాతఆజ్ఞ, తన తండ్రిగారి మౌనసమ్మతి తనవిచారమును దూరమొనర్చెనని శ్రీరాముడు సంతోషించెను. (చౌ॥ 1-4)

శ్రీరాముని వినతి - తల్లి కౌసల్య అనుమతి

దో- నవ గయందు రఘుబీర మను, రాజు అలాన సమాన ।
ఛూట జాని బన గవను సుని, ఉర అనందు అధికాన ॥ 51 ॥

శ్రీ రఘునాథుని మానసికస్థితి అప్పుడే బంధింపబడినగున్ననేనుగువలె ఉండెను. రాజ్యాభిషేకము ఆయేనుగునుబంధించు పగ్గమువంటిది. వనవాసవార్తను విన్నంతనే బంధవిముక్తుడైనంత ఆనందమును అనుభవించెను. (దో॥ 51)

చౌ- రఘుకులతిలక జోరి దోఉ హాథా । ముదిత మాతు పద నాయఉ మాథా ॥
దీన్హి అసీస లాఇ ఉర లీన్హే । భూషన బసన నిఛావరి కీన్హే ॥ 1 ॥
బార బార ముఖ చుంబతి మాతా । నయన నేహ జలు పులకిత గాతా ॥
గోద రాఖి పుని హృదయఁ లగాఏ । స్రవత ప్రేమరస పయద సుహాఏ ॥ 2 ॥
ప్రేము ప్రమోదు న కఛు కహి జాఈ । రంక ధనద పదబీ జను పాఈ ॥
సాదర సుందర బదను నిహారీ । బోలీ మధుర బచన మహతారీ ॥ 3 ॥

కహహు తాత జననీ బలిహారీ । కబహిఁ లగన ముద మంగలకారీ ॥
సుకృత సీల సుఖ సీవఁ సుహాఈ । జనమ లాభ కఇ అవధి అఘాఈ ॥ 4 ॥

రఘువంశతిలకుడైన శ్రీరాముడు అంజలి ఘటించి, ప్రసన్నచిత్తముతో కౌసల్యామాత చరణములపై మోకరిల్లెను. తల్లి అతనిని ఆశీర్వదించి, తన హృదయమునకు హత్తుకొనెను. ఆయనను ఆభరణములతో నూతనవస్త్రములతో ముంచెత్తెను. మాటిమాటికిని శ్రీరాముని ముద్దాడెను. ఆమె శరీరము పులకించెను. కన్నులలో ఆనంద బాష్పములు పెల్లుబికెను. తన యొడిలో కూర్చుండ బెట్టుకొని అక్కున జేర్చుకొనెను. తల్లి వక్షఃస్థలమునుండి ప్రేమ స్తన్యములు పొంగారెను. ఆమె ప్రేమానందములు వర్ణనాతీతములు ఒక నిరుపేద కుబేరుడైనంత ఆనందమును ఆమె అనుభవించెను. సాదరముగా శ్రీరామునిముఖమును జూచి, తల్లి మృదుమధురముగా పల్కెను. "నాయనా! ప్రేమతో అడుగుచున్నాను. నిశ్చయముగా తెల్పుము. ఆనందమంగళప్రదమైన ఆ శుభముహూర్తము ఎప్పుడు? పుణ్యాత్ములశీలసుఖములకును మానవజన్మసాఫల్యసిద్ధికిని పరాకాష్ఠయైన ఆ శుభసమయమెప్పుడు?
(చౌ॥ 1-4)

దో- జెహి చాహత నర నారి సబ, అతి ఆరత ఎహి భాఁతి ।
జిమి చాతక చాతకి తృషిత, బృష్టి సరద రితు స్వాతి ॥ 52 ॥

దప్పిగొన్న చాతకపక్షులు శరదృతువునందు స్వాతివానకు ఎదురుచూచినట్లు ఆబాలగోపాలము యువరాజ పట్టాభిషేక శుభముహూర్తముకొఱకు ఎదురుచూచు చున్నారు. (దో॥ 52)

చౌ- తాత జాఉఁ బలి బేగి నహాహూ । జో మన భావ మధుర కఛు ఖాహూ ॥
పితు సమీప తబ జాఏహు భైఆ । భఇ బడి బార జాఇ బలి మైఆ ॥ 1 ॥
మాతు బచన సుని అతి అనుకూలా । జను సనేహ సురతరు కే ఫూలా ॥
సుఖ మకరంద భరే శ్రియమూలా । నిరఖి రామ మను భవఁరు న భూలా ॥ 2 ॥
ధరమ ధురీన ధరమ గతి జానీ । కహెఉ మాతు సన అతి మృదు బానీ ॥
పితాఁ దీన్హ మోహి కానన రాజూ । జహఁ సబ భాఁతి మోర బడ కాజూ ॥ 3 ॥
ఆయసు దేహి ముదిత మన మాతా । జెహిఁ ముద మంగల కానన జాతా ॥
జని సనేహ బస డరపసి భోరేఁ । ఆనందు అంబ అనుగ్రహ తోరేఁ ॥ 4 ॥

నాయనా! ప్రేమతో పలుకు చున్నాను. త్వరగా స్నానమొనర్చి, నీకు ఇష్టములగు మధుర పదార్థములను భుజింపుము. పిదప తండ్రిగారికడకు వెళ్లుము. ఇప్పటికే చాల ఆలస్యమైనది. "తల్లి ప్రేమానురాగములనెడి కల్పవృక్ష పుష్పములనుండి సుఖసంపదలనెడి మకరందములతో నిండిన వచనములు శ్రీరామునకు వీనుల విందు గావించెను. ఐనను పూలవంటి ఆ వచనములకుగూడ రామచంద్రుని మనస్సనెడి భ్రమరము ఆకర్షింపబడలేదు. ధర్మధురీణుడైన రాముడు ధర్మ మర్మములను ఎఱింగినవాడుగావున తల్లితో మధురముగా ఇట్లు పలికెను. "అమ్మా! తండ్రి గారు నాకప్పగించినవనరాజ్యమున నేను గొప్పగొప్ప కార్యములను నెఱవేర్పవలసి యున్నది. అమ్మా! నీవు ప్రసన్నమైన మనస్సుతో నాకు ఆజ్ఞనిమ్ము. దానివలన నా వనయాత్రలో ఆనందము, శుభము చేకూరును. నా ప్రేమలో నిమగ్నవై పొరపాటున గూడ భయపడవలదు. నీ కృపవలన అంతయు శుభమే జరుగును. (చౌ॥ 1-4)

దో- బరష చారిదస బిపిన బసి, కరి పితు బచన ప్రమాన।
అఇ పాయ పుని దేఖిహఉఁ, మను జని కరసి మలాన ॥ 53 ॥

తండ్రిగారిఆజ్ఞమేరకు పదునాల్గు సంవత్సరములు వనవాసమును గడిపి, తిరిగి రాగలను. ఆ పిమ్మట మీ పాదములను దర్శింపగలను. కావున మనస్సున బాధకు తావీయ వలదు." (దో॥ 53)

చౌ- బచన బినీత మధుర రఘుబర కే । సర సమ లగే మాతు ఉర కరకే ॥
సహమి సూఖి సుని సీతలి బానీ । జిమి జవాస పరేఁ పావస పానీ ॥ 1 ॥
కహి న జాఇ కఛు హృదయ బిషాదూ । మనహుఁ మృగీ సుని కేహరి నాదూ ॥
నయన సజల తన థర థర కాఁపీ । మాజహి ఖాఇ మీన జను మాపీ ॥ 2 ॥
ధరి ధీరజు సుత బదను నిహారీ । గదగద బచన కహతి మహతారీ ॥
తాత పితహి తుమ్హ ప్రాన పిఆరే । దేఖి ముదిత నిత చరిత తుమ్హారే ॥ 3 ॥
రాజు దేన కహుఁ సుభ దిన సాధా । కహేఉ జాన బన కెహిఁ అపరాధా ॥
తాత సునావహు మోహి నిదానూ । కో దినకర కుల భయఉ కృసానూ ॥ 4 ॥

రఘువంశ శ్రేష్ఠుడైన రామచంద్రుని వినమ్రవచనములు మిక్కిలి మృదు మధురములేయై నను అవి ఆస్థితిలో ఆమెకు కటువుగా తోచెను. హృదయములో బాణములవలె గ్రుచ్చుకొని, అవి ఆమెను బాధింప సాగెను. ఆ చల్లని వాక్కులను విని వర్షపు నీటిలో జవసము (తెల్లుగడ్డి) వలె కౌసల్యముఖము వాడిపోయెను. ఆమె మనోవేదన వర్ణింపనలవికానిదాయెను. సింహగర్జన విన్న జింకవలె ఆమెమనస్సు వికలమాయెను. నేత్రములు అశ్రుపూర్ణములాయెను. శరీరము గడగడ వణకసాగెను. తొలకరి వర్షపునీటినురుగునుతిన్నచేపవలె గిలగిలలాడెను. ఆమె ధైర్యమును కూడగట్టుకొని, కుమారుని ముఖమును జూచుచు గద్గదస్వరముతో పల్కెను. "నాయనా! నీవు తండ్రిగారికి ప్రాణసమానుడవు. వారు నీచరితమును జూచి సంతసించెదరు. మహారాజుగారే నీయువరాజపట్టాభిషేకసుముహూర్తమును నిర్ణయింపజేసిరి. ఇప్పుడు ఏ అపరాధమునకు నిన్ను వనములకు పంపుచున్నారు? కుమారా! దీనికిగలకారణములను దెల్పుము. ఈ సూర్యవంశవనమునకు చిచ్చుపెట్టినదెవరు?" (చౌ॥ 1-4)

దో- నిరఖి రామ రుఖ సచివసుత, కారను కహేఉ బుఝాఇ।
సుని ప్రసంగు రహి మూక జిమి, దసా బరని నహిఁ జాఇ ॥ 54 ॥

శ్రీరామునికనుసన్నలను అనుసరించి, సుమంత్రునిపుత్రుడు కౌసల్యకు విషయమునంతయును వివరించెను. (హర్షశోకాదివికారరహితుడును మర్యాదా పురుషోత్తముడును ఐన రాముడు తన సవతితల్లి యొక్క తప్పునుసైతము తన నోట చెప్పడు) ఆ వృత్తాంతమును విన్న కౌసల్యగొంతు మూగవోయెను. అప్పటిఆమెమానసికస్థితిని వర్ణించుట అసాధ్యము. (దో॥ 54)

చౌ- రాఖి న సకఇ న కహి సక జాహూ । దుహూఁ భాఁతి ఉర దారున దాహూ ॥
లిఖత సుధాకర గా లిఖి రాహూ । బిధి గతి బామ సదా సబ కాహూ ॥ 1 ॥
ధరమ సనేహ ఉభయఁ మతి ఘేరీ । భఇ గతి సాఁప ఛుఛుందరి కేరీ ॥
రాఖఉఁ సుతహి కరఉఁ అనురోధూ । ధరము జాఇ అరు బంధు బిరోధూ ॥ 2 ॥
కహఉఁ జాన బన తౌ బడి హానీ । సంకట సోచ బిబస భఇ రానీ ॥
బహురి సముఝి తియ ధరము సయానీ । రాము భరతు దోఉ సుత సమ జానీ ॥ 3 ॥
సరల సుభాఉ రామ మహతారీ । బోలీ బచన ధీర ధరి భారీ ॥
తాత జాఉఁ బలి కీన్హెహు నీకా । పితు ఆయసు సబ ధరమక టీకా ॥ 4 ॥

(కర్తవ్యము-మమతల సంఘర్షణలవలన) కౌసల్య శ్రీరాముని ఆపలేదు, వనములకు వెళ్ళుమని చెప్పలేదు. రెండు విధములా ఆమె హృదయమున సంతాపమే కలుగుచుండెను. ఒక్కొక్కపుడు విధాతనిర్ణయములు అందటికిని ప్రతికూలములే. అతడు చంద్రుని వ్రాయబోయి రాహువును వ్రాసినాడు. (రాజ్యమునకు మాఱుగా వనవాసమును ప్రసాదించినాడు. అని మనస్సులో విచారపడెను) ధర్మము, పుత్రవాత్సల్యము. అను ఈ రెండింటి మధ్య కౌసల్య బుద్ధి ఊగిసలాటకు లోనయ్యెను. ఆమెమనఃస్థితి చుంచెలుకనునోటగఱచిన పాముస్థితి వలె నుండెను..[1] "నేను పట్టుదలవహించి, శ్రీరాముని నిల్పినచో ధర్మమునకు విరుద్ధమగును. సోదరులకు పరస్పర విరోధములు ఏర్పడును. ఒకవేళ వనములకు పొమ్మని చెప్పినచో విశేషనష్టము సంభవించును." ఇట్టి ధర్మ సంకటమునకులోనై రాణి విచారగ్రస్తురాలయ్యెను చివరకు తన భర్త యెడల తన ధర్మమును దెలిసికొని, రాముడు, భరతుడు ఇరువురును తనకు సమానులేయని భావించి, నిష్కపట స్వభావమైన కౌసల్య గుండెనిబ్బరమునుపూని శ్రీరామునితో ఇట్లు పలికెను. "కుమారా! ముమ్మాటికిని నీవు మంచిపనియే చేసితివి. పితృాజ్ఞాపాలనము సర్వధర్మములలో శ్రేష్ఠమైనది. నీ ధర్మనిష్ఠకు నాజోహారులు- (కౌసల్యా సుప్రజారామ) (చౌ॥ 1-4)

దో- రాజు దేన కహి దీన్హ బను, మోహి న సో దుఖ లేసు ।
తుమ్హ బిను భరతహి భూపతిహి, ప్రజహి ప్రచండ కలేసు ॥ 55 ॥

మీ తండ్రిగారు మొదట రాజ్యమును ఇయ్యజూపి, పిదప వనవాసమును ఇచ్చినారు. ఇందులకు నేను లేశమాత్రమూ దుఃఖించుటలేదు. కాని నీవు లేకున్నచో భరతునకును, మహారాజుగారికిని, అయోధ్యావాసులకును తీరనిక్లేశములు కలుగును. (దో॥ 55)

చౌ- జౌఁ కేవల పితు ఆయసు తాతా । తౌ జని జాహు జాని బడి మాతా ॥
జౌఁ పితు మాతు కహేఉ బన జానా । తౌ కానన సత అవధ సమానా ॥ 1 ॥

F.N సర్పము చుంచెలుకను సామాన్యమైన ఎలుకయని భావించి, దానిని నోటగఱచుకొనును. పిమ్మట దానిని విషపూరితమైన చుంచెలుకయని యెఱుంగును. మ్రింగినచో సర్పము చనిపోవును. క్రక్కినచో ఆ సర్పము గ్రుడ్డిదియగును. మ్రింగలేక, క్రక్కలేక ఆ సర్పము ఊగిసలాటలో పడును. కౌసల్య యొక్క మానసికస్థితి గూడ ఇట్టిదే. వనవాసమునకు వలదని చెప్పుట ధర్మహాని. అది తనకు మరణ సమానము. శ్రీరాముడు తనకంటిపాప. అనుమతించినచో కంటిపాప కనుమఱుగగును. అది తనకు అంధత్వతుల్యము.

పితు బనదేవ మాతు బనదేవీ । ఖగ మృగ చరన సరోరుహ సేవీ ॥
అంతహుఁ ఉచిత నృపహి బనబాసూ । బయ బిలోకి హియఁ హోఇ హరాఁసూ ॥ 2 ॥
బడభాగీ బను అవధ అభాగీ । జో రఘుబంసతిలక తుమ్హ త్యాగీ ॥
జౌఁ సుత కహౌఁ సంగ మోహి లేహూ । తుమ్హరే హృదయఁ హోఇ సందేహూ ॥ 3 ॥
పూత పరమ ప్రియ తుమ్హ సబహీ కే । ప్రాన ప్రాన కే జీవన జీ కే ॥
తే తుమ్హ కహహు మాతు బన జాఊఁ । మైఁ సుని బచన బైఠి పఛితాఊఁ ॥ 4 ॥

నాయనా! ఇది కేవలము తండ్రిగారిఆజ్ఞమాత్రమేయైనచో వనములకు పోవలదు. తల్లిస్థానము తండ్రిస్థానముకంటె ఉన్నతము. తల్లిదండ్రులిద్దఱును నిన్ను వనములకు పొమ్మనినచో అడవులు వంద అయోధ్యలతో సమానము. అచ్చట వనదేవతలే నీ తల్లిదండ్రులు. పశుపక్ష్యాదులే నీ సేవకులు. రాజులు వార్ధకమున వనవాసము చేయుట యుక్తము. కాని నీ సౌకుమార్యమును జూచి, నా మనస్సు వ్యాకులపడుచున్నది. ఓ రఘువంశభూషణా! నీవు వెళ్లి అడుగిడువనమే మిక్కిలి భాగ్యవంతమైనది. నీవు వదలెడి అయోధ్య భాగ్యహీనమైనది. కుమారా! నన్ను గూడ నీతో తీసికొని పొమ్మని అడిగినచో (తల్లి ఈ నెపముతో నన్నాపుటకు ప్రయత్నించు చున్నదని) నీకు సంశయము కలుగును. కుమారా! నీవు అందఱికిని ప్రియతముడవు. ప్రాణులకు ప్రాణము, జీవులకు జీవనమైనవాడవు. "అమ్మా! నేను వనములకు వెళ్లెదను" అని నీవు చెప్పగా విని, నేను (చేతులు ముడుచుకొని) కూర్చొని, కుమిలి పోవలసి వచ్చినది. (చౌ॥ 1-4)

దో- యహ బిచారి నహిఁ కరఉఁ హఠ, ఝూఠ సనేహు బఢాఇ ।
మాని మాతు కర నాత బలి, సురతి బిసరి జని జాఇ ॥ 56 ॥

నీ మీద నాకున్న అనురాగమును ఎక్కువగా ప్రదర్శించి, నేను నిన్ను నిలుపజాలను. కాని ఈ తల్లిబంధమును, ఈ తల్లిని మాత్రము మఱువవద్దు. (దో॥ 56)

చౌ- దేవ పితర సబ తుమ్హహి గోసాఈఁ । రాఖహుఁ పలక నయన కీ నాఈఁ ॥
అవధి అంబు ప్రియ పరిజన మీనా । తుమ్హ కరునాకర ధరమ ధురీనా ॥ 1 ॥
అస బిచారి సోఇ కరహు ఉపాఈ । సబహి జిఅత జెహిఁ భేంటహు ఆఈ ॥
జాహు సుఖేన బనహి బలి జాఊఁ । కరి అనాథ జన పరిజన గాఊఁ ॥ 2 ॥
సబ కర ఆజు సుకృత ఫల బీతా । భయఉ కరాల కాలు బిపరీతా ॥
బహుబిధి బిలపి చరన లపటానీ । పరమ అభాగిని ఆపుహి జానీ ॥ 3 ॥
దారున దుసహ దాహు ఉర బ్యాపా । బరని న జాహిఁ బిలాప కలాపా ॥
రామ ఉఠాఇ మాతు ఉర లాఈ । కహి మృదు బచన బహురి సముఝాఈ ॥ 4 ॥

నా కన్నతండ్రీ! కనురెప్పలు కనులను రక్షించునట్లు దేవతలును, పితరులును నిన్ను అడవిలో రక్షించుచుందురు గాక. నీవనవాససమయము సరస్సులోని నీరువంటిది. (జీవనాధారము) నీ ప్రియతమజనులు,

కుటుంబసభ్యులు అందులోని చేపలు. నీవు కరుణాసాగరుడవు. ధర్మమూర్తివి. వనవాస సమయము పూర్తికాగానే నీవు వెంటనే తిరిగి రమ్ము. నీ పునరాగమనమునకై నిరీక్షించుచు వారు జీవించి యుందురను విషయమును విస్మరింపవద్దు. నీ ప్రజలును, కుటుంబసభ్యులును, పురవాసులును నీవు వనములకు వెళ్లినచో దిక్కులేనివారగుదురు. ఐనను నీవనవాసవ్యవధి వఱకు వారు తమ ప్రాణములను నిలుపుకొని యుందురు. కనుక వారు బ్రతికి యుండగనే నీవు అయోధ్యకు తిరిగి రమ్ము. నిండు మనస్సుతో నిన్ను పంపుచున్నాను. వనములలో నీవు సుఖముగా నుండుము, వెళ్ళిరమ్ము. ప్రజలందఱి సత్కర్మఫలములు నేటితో ముగిసినవి. ఈ కరాళకాలము మాకు వ్యతిరేకమైనది." ఇట్లు అనేక విధములుగా విలపించి, తనను భాగ్యహీనురాలినిగా భావించి, కౌసల్య శ్రీరామచంద్రుని చరణములకు అంటుకొని పోయెను. ఆమె హృదయమున దుర్భరశోకము అలముకొనెను. ఆమెశోక విలాపములు వర్ణింపనలవికానివి. శ్రీరామచంద్రుడు తల్లిని లేపి, కూర్చుండబెట్టి, తన హృదయమునకు హత్తుకొని, మృదువచనములతో ఆమెను ఊరడించెను. (చౌ॥ 1-4)

సీతాదేవి అభ్యర్థన - రాముని ఆమోదము

దో- సమాచార తెహి సమయ సుని, సీయ ఉఠీ అకులాఇ ।
జాఇ సాసు పద కమల జుగ, బంది బైఠి సిరు నాఇ ॥ 57 ॥

అదే సమయమున శ్రీరామచంద్రునివనవాసవార్తను విని, సీతాదేవి వ్యాకులపాటునకు లోనయ్యెను. ఆమె అత్తగారికడకువచ్చి, ఆమెకు పాదాభివందనమాచరించి, అవనతవదనయై కూర్చుండెను. (దో॥ 57)

చౌ- దీన్హి అసీస సాసు మృదు బానీ । అతి సుకుమారి దేఖి అకులానీ ॥
బైఠి నమితముఖ సోచతి సీతా । రూప రాసి పతి ప్రేమ పునీతా ॥ 1 ॥
చలన చహత బన జీవననాథూ । కెహి సుకృతీ సన హోఇహి సాథూ ॥
కీ తను ప్రాన కి కేవల ప్రానా । బిధి కరతబు కఛు జాఇ న జానా ॥ 2 ॥
చారు చరన నఖ లేఖతి ధరనీ । నూపుర ముఖర మధుర కబి బరనీ ॥
మనహుఁ ప్రేమ బస బినతీ కరహీఁ । హమహి సీయ పద జని పరిహరహీఁ ॥ 3 ॥
మంజు బిలోచన మోచతి బారీ । బోలీ దేఖి రామ మహతారీ ॥
తాత సునహు సియ అతి సుకుమారీ । సాస ససుర పరిజనహి పిఆరీ ॥ 4 ॥

కౌసల్యాదేవి తనకోమలస్వరముతో ఆమెను ఆశీర్వదించెను. ఆమె సీతాదేవి యొక్క సౌకుమార్యమును జూచి మిక్కిలి వ్యాకులపడెను. పతిప్రేమలోపునీతయైన సౌందర్యరాశి సీతాదేవి తలవంచుకొని, ఆలోచించుచుండెను. "ప్రాణనాథుడు వనవాస గమనమునకు సన్నద్ధుడగుచున్నాడు. వారి (నాపతి)తో గూడి వెళ్లుటకు నాప్రాణ శరీరములలో ఏది పుణ్యము చేసికొనినదో? నా శరీరము, ప్రాణములు రెండును కలిసి ఆయన వెంట పోవునా? లేక ప్రాణములు మాత్రమేనా? విధాత కృత్యములు అగ్రాహ్యములు" సీతాదేవి తన సుందర చరణ నఖములచే నేలను రాచుచుండెను. ఆ సమయమున ఆమె నూపురములు మధురధ్వనులను చేయుచుండెను. అవి సీతాదేవిచరణములనుండి మమ్ము దూరముచేయవలదని ప్రార్థించుచున్నట్లుండెను. సీతాదేవిసుందర

నేత్రములనుండి అశ్రువులు స్రవించుచుండెను. ఆమెస్థితికి చలించి, కౌసల్యాదేవి పలికెను. "నాయనా! సీత మిక్కిలి సుకుమారి. అత్తమామలకును కుటుంబములోని వారెల్లరకును ప్రీతిపాత్రురాలైనది. (చౌ॥ 1-4)

దో- పితా జనక భూపాల మని, ససుర భానుకుల భాను।
పతి రబికుల కైరవ బిపిన, బిధు గున రూప నిధాను ॥ 58 ॥

ఈమెతండ్రి రాజశ్రేష్ఠుడైన జనకుడు, మామగారు సూర్యవంశభానుడు, భర్త సూర్యవంశమనెడి కుముదవనమునకు చంద్రుడు, రూపసద్గుణనిధి. (దో॥ 58)

చౌ- మైం పుని పుత్రబధూ ప్రియ పాఈ। రూప రాసి గున సీల సుహాఈ॥
నయన పుతరి కరి ప్రీతి బఢాఈ। రాఖేఉం ప్రాన జానకిహిం లాఈ ॥ 1 ॥
కలపబేలి జిమి బహుబిధి లాలీ। సీంచి సనేహ సలిల ప్రతిపాలీ॥
ఫూలత ఫలత భయఉ బిధి బామా। జాని న జాఇ కాహ పరినామా ॥ 2 ॥
పలంగ పీఠ తజి గోద హిండోరా। సియం న దీన్హ పగు అవని కఠోరా॥
జిఅనమూరి జిమి జోగవత రహఉం। దీప బాతి నహిం టారన కహఉం ॥ 3 ॥
సోఇ సియ చలన చహతి బన సాథా। ఆయసు కాహ హోఇ రఘునాథా॥
చంద కిరన రస రసిక చకోరీ। రబి రుఖ నయన సకఇ కిమి జోరీ ॥ 4 ॥

ఈ సౌందర్యరాశి నా ముద్దుల కోడలు. సౌశీల్యవతి, సద్గుణ సంపన్న. ఈమెను నాకంటి పాపనువలె చూచుకొనుచుంటిని. ఈమెనాబహిఃప్రాణము, అంతేగాదు, నా సర్వస్వమూ ఈ జానకియే. ఈ కల్పలతను నా ప్రేమయనెడి జలములతో పోషించుచున్నాను. ఈ లత పుష్పఫలములతో శోభించవలసినతరుణమున విధాత ఈమెకు ప్రతికూలమైనాడు. దీని పరిణామమేమగునో తెలియదుగదా! సీత సుతిమెత్తనిపట్టుపు, కోమలమైన ఆసనము, చల్లని యొడి, తూగుటుయ్యేలలపై తప్ప కఠినమైన నేలపై కాలుగూడ మోపియెఱుగదు. సంజీవని మొక్కనువలె సురక్షితముగా ఈమెను కాపాడుకొనుచున్నాను. దీపపువత్తిని సరిచేయుమని గూడ ఎప్పుడును చెప్పలేదు. అట్టి సుకుమారియైన సీత నీవెంట వనములకు రాగోరుచున్నది. రఘునాథా! నీ ఆజ్ఞకై ఎదురుచూచుచున్నది. చంద్రుని శీతలకిరణామృతమును ఆస్వాదించు చకోరము ప్రచండ సూర్యకిరణముల తాకిడికి ఎట్లు తట్టుకొనగలదు? (చౌ॥ 1-4)

దో- కరి కేహరి నిసిచర చరహిం, దుష్ట జంతు బన భూరి।
బిష బాటికాం కి సోహ సుత, సుభగ సజీవని మూరి ॥ 59 ॥

వనములలో ఏనుగులు, సింహములు, రాక్షసులు మొదలగు దుష్ట ప్రాణులు సంచరించు చుండును. కుమారా! కోమలమైన సంజీవనీ మూలిక విష వృక్షముల మధ్య నెగడగలదా? (దో॥ 59)

చౌ- బన హిత కోల కిరాత కిసోరీ। రచీం బిరంచి బిషయ సుఖ భోరీ॥
పాహన కృమి జిమి కఠిన సుభాఊ। తిన్హహి కలేసు న కానన కాఊ ॥ 1 ॥

కై తాపస తియ కానన జోగూ । జిన్హ తప హేతు తజా సబ భోగూ ॥
సియ బన బసిహి తాత కెహి భాఀతీ । చిత్రలిఖిత కపి దేఖి డెరాతీ ॥ 2 ॥
సురసర సుభగ బనజ బన చారీ । డాబర జోగు కి హంసకుమారీ ॥
అస బిచారి జస ఆయసు హోఈ । మైఀ సిఖ దేఉఀ జానకిహి సోఈ ॥ 3 ॥
జౌఀ సియ భవన రహై కహ అంబా । మొహి కహఀ హోఇ బహుత అవలంబా ॥
సుని రఘుబీర మాతు ప్రియ బానీ । సీల సనేహ సుధాఀ జను సానీ ॥ 4 ॥

బ్రహ్మదేవుడు అడవిలో నివసించుటకు కోల కిరాత జాతి స్త్రీలను సృష్టించినాడు. వారు ఈ సుఖ భోగములకు నోచుకొనరు. సహజముగా కఠిన స్వభావము గల కీటకములు ఱాళ్లలో నుండును. వాటికి అవి క్లేశకరములుగావు. తాపసపత్నులు సాంసారికసుఖములను వీడి, తపముల నొనర్చుచు అడవులలోనే తమజీవితములను వెళ్లబుచ్చుచుందురు. కాని కుమారా! చిత్రపటమునందలికోతిని జూచి భయపడుసీత వనములలో ఎట్లుండగలదు? మానససరోవరమునందలి సుందరకమలములమధ్య విహరించురాజహంస మురికి గుంటలో ఉండగలదా? ఆలోచింపుము. నీఆజ్ఞగా నేను జానకికి ఉపదేశింపగలను. ఆమె గృహమున (ఇచట)నే ఉండినచో నాకు తోడుగా ఉండును."- ప్రేమాదరములతో కౌసల్య పలికిన అమృత వచనములను శ్రీరాముడు వినెను. (చౌ॥ 1-4)

దో- కహి ప్రియ బచన బిబేకమయ, కీన్హి మాతు పరితోష।
లగే ప్రబోధన జానకిహి, ప్రగటి బిపిన గున దోష॥ 60 ॥

శ్రీరాముడు మృదువుగా ప్రియవచనములతో తల్లిని అనునయించెను. అనంతరము వనవాస క్లేశములను వాటి గుణ దోషములను గూర్చి, జానకికి వివరింప సాగెను. (దో॥ 60)

మాసపారాయణము - పదునాల్గవ విరామము

చౌ- మాతు సమీప కహత సకుచాహీఀ । బోలే సమఉ సమురిఝి మన మాహీఀ ॥
రాజకుమారి సిఖావను సునహూ । ఆన భాఀతి జియఀ జని కఛు గునహూ ॥ 1 ॥
ఆపన మోర నీక జౌఀ చహహూ । బచను హమార మాని గృహ రహహూ ॥
ఆయసు మోర సాసు సెవకాఈ । సబ బిధి భామిని భవన భలాఈ ॥ 2 ॥
ఎహి తే అధిక ధరము నహిఀ దూజా । సాదర సాసు ససుర పద పూజా ॥
జబ జబ మాతు కరిహి సుధి మోరీ । హోఇహి ప్రేమ బికల మతి భోరీ ॥ 3 ॥
తబ తబ తుమ్హ కహి కథా పురానీ । సుందరి సముఝాఏహు మృదు బానీ ॥
కహఉఀ సుభాయఀ సపథ సత మోహీ । సుముఖి మాతు హిత రాఖఉఀ తోహీ ॥ 4 ॥

తల్లి సమక్షమున సీతాదేవితో మాట్లాడుటకు రాముడు సంకోచపడెను. కాని ఆపద్ధర్మమును అనుసరించి, ఆమెతో ఇట్లు పలికెను. "ఓ రాజకుమారీ! నాసూచనను శ్రద్ధగా ఆలకింపుము. మనసులో వేఱొక విధముగా ఆలోచింప వలదు. నీవు మన ఇద్దఱి మేలును కోరు కొనుచున్నచో నామాటను పాటించి, ఇంటిలో (ఇచట)నే

యుండుము. ఆ విధముగా నాఆజ్ఞను పాలించినదానవూ కాగలవు, తల్లి గారికి సేవలనూ చేయగలవు. ఇంటిలో ఉండుటచే అన్ని విధాలుగ మేలే జరుగును. సాదరముగా అత్తమామలకు సేవలుచేయుట కంటె స్త్రీకి మఱియొక ధర్మమే లేదు. మా తల్లి గారు నామీది ప్రేమపారవశ్యముచే వ్యాకులపడినప్పుడు నీవు మృదు మధురముగా పౌరాణికగాథలను వినిపించుచు ఆమెను ఓదార్చగలవు. మా తల్లిగారిసేవల కొఱకే నిన్ను ఇచట ఉండుమని కోరుచున్నాను. ఇది ముమ్మాటికి నిజము. (చౌ॥ 1-4)

దో- గుర శ్రుతి సమ్మత ధరమ ఫలు, పాఇఅ బినహిఁ కలేస ।
హఠ బస సబ సంకట సహే, గాలవ నహుష నరేస ॥ 61 ॥

నాఆజ్ఞను పాలించుచు నీవు ఇంటిలో (ఇచట)నే యున్నచో గురువులు, వేదములు బోధించెడి సమస్త ధర్మములును నీకు అవలీలగా అబ్బును. పట్టుదలవహించినచో గాలవముని, నహుషుడు పడిన కష్టములను నీవు ఎఱుగుదువు. (దో॥ 61)

చౌ- మైఁ పుని కరి ప్రవాన పితు బానీ । బేగి ఫిరబ సును సుముఖి సయానీ ॥
దివస జాత నహిఁ లాగిహి బారా । సుందరి సిఖవను సునహు హమారా ॥ 1 ॥
జౌఁ హఠ కరహు ప్రేమ బస బామా । తౌ తుమ్హ దుఖు పాఉబ పరినామా ॥
కానను కఠిన భయంకరు భారీ । ఘోర ఘాము హిమ బారి బయారీ ॥ 2 ॥
కుస కంటక మగ కాఁకర నానా । చలబ పయాదెహిఁ బిను పదత్రానా ॥
చరన కమల మృదు మంజు తుమ్హారే । మారగ అగమ భూమిధర భారే ॥ 3 ॥
కందర ఖోహ నదీఁ నద నారే । అగమ అగాధ న జాహిఁ నిహారే ॥
భాలు బాఘ బృక కేహరి నాగా । కరహిఁ నాద సుని ధీరజు భాగా ॥ 4 ॥

ఓ సుకుమారీ! బుద్ధిమంతురాలా! వినుము. మా తండ్రిగారిఆజ్ఞను పాలించి, నేను శీఘ్రముగా తిరిగిరాగలను. ఈ వనవాసకాలము ఇట్లే గడిచిపోవును. నా మాట వినుము. ఒక వేళ నామీదిప్రేమతో హఠముచేసినచో చివరకు దుఃఖములను అనుభవింపవలసి వచ్చును. వనవాసము మిక్కిలి కష్టభూయిష్ఠము, భయానకము, అచటి ఎండ, చలి, వర్షము, గాలి అన్నియును దుర్భరములే. మార్గము గడ్డి, ముండ్లు, ఱాళ్లతో నిండియుండును. వాటిపై పాదరక్షలు లేకుండ నడువవలసివచ్చును. కమలములవంటి నీ చరణములు మిక్కిలి కోమలములు. త్రోవలలో దుర్గమములైన పర్వతములు, గుహలు, బిలములు, ఉండును. మిక్కిలి లోతైె దాటుటకు వీలులేని నదీనదములు, వాగులు, వంకలు ఎదురగును. అవి చూచుటకే భయంకరములు. వనములలో ఎలుగుబంట్లు, తోడేళ్లు, ఏనుగులు, పులులు, సింహములు చేయు భీతిగొలుపు ధ్వనులకు ఎట్టి వారి ధైర్యమైనను చెదరిపోవును. (చౌ॥ 1-4)

దో- భూమి సయన బలకల బసన, అసను కంద ఫల మూల ।
తే కి సదా సబ దిన మిలహిఁ, సబుఇ సమయ అనుకూల ॥ 62 ॥

అక్కడ నేలపై పరుండవలెను. వల్కలములను ధరింపవలెను. దొరికిన మేరకు కందమూలఫలములే ఆహారము. ఋతుధర్మములను అనుసరించి లభించుఫలములనే భుజించుచుండవలెను. ఒక్కొక్కప్పుడు అవియును లభింపవు. (దో॥ 62)

చౌ- నర అహార రజనీచర చరహీం । కపట బేష బిధి కోటిక కరహీం ॥
లాగఇ అతి పహార కర పానీ । బిపిన బిపతి నహిఁ జాఇ బఖానీ ॥ 1 ॥
బ్యాల కరాల బిహగ బన ఘోరా । నిసిచర నికర నారి నర చోరా ॥
డరపహిం ధీర గహన సుధి ఆఏఁ । మృగలోచని తుమ్హ భీరు సుభాఏఁ ॥ 2 ॥
హంసగవని తుమ్హ నహిఁ బన జోగూ । సుని అపజసు మోహి దేఇహి లోగూ ॥
మానస సలిల సుధాఁ ప్రతిపాలీ । జిఅఇ కి లవన పయోధి మరాలీ ॥ 3 ॥
నవ రసాల బన బిహరనసీలా । సోహ కి కోకిల బిపిన కరీలా ॥
రహహు భవన అస హృదయఁ బిచారీ । చందబదని దుఖు కానన భారీ ॥ 4 ॥

అక్కడ నరమాంసభక్షకులైన రాక్షసులు సంచరించుచుందురు. వారు అనేకవిధములగు కామరూపములను ధరించుచుందురు. కొండలలో ఉండెడినీరు ఆరోగ్యమునకు భంగకరము. అడవులలో ఎదురగుకష్టములు వర్ణింపనలవికానివి. భయంకరమైన సర్పములు, పక్షులు తిరుగుచుండును. స్త్రీపురుషులను ఎత్తుకొనిపోవు రాక్షసులు గుంపులుగుంపులుగా తిరుగాడుచుందురు. ఆకారడవులను తలఁచుకొన్నచో ఎంతటి ధైర్యముగలవారైనను భయపడుదురు. ఓ మృగనయనా! నీవు సహజముగ భయస్థురాలవు. హంసగమనా! నీవు వన వాసమునకు తగవు. నీవు వనవాసముచేసినచో జనులు నన్ను నిందింతురు. మానస సరోవరమున అమృతజలములచే మనుగడ సాగించు హంస సముద్రపుఉప్పునీటితో ఎట్లు జీవింపగలదు? లేతచిగురుమామిడితోపులలో విహరించుకోయిలలు కరీల (బలుసు/కలే) పొదలలో సంతోషమును పొందునా? చంద్రముఖీ! ఈ విషయములనన్నింటిని బాగుగా ఆలోచింపుము. ఇంటి యొద్దనే యుండుట యుక్తము. వనములలో చాలా కష్టములుండును. (చౌ॥ 1-4)

దో- సహజ సుహృద గుర స్వామి సిఖ, జో న కరఇ సిర మాని ।
సో పఛితాఇ అఘాఇ ఉర, అవసి హోఇ హిత హాని ॥ 63 ॥

గురువులు, ప్రభువులు, సుహృదులు స్వాభావికముగా మేలుగోరువారు. వారి ఉపదేశములను శిరసావహింపనివారికి తప్పక హానికలుగును. తరువాత పశ్చాత్తాపపడవలసి వచ్చును." (దో॥ 63)

చౌ- సుని మృదు బచన మనోహర పియ కే । లోచన లలిత భరే జల సియ కే ॥
సీతల సిఖ దాహక భఇ కైసేం । చకఇహి సరద చంద నిసి జైసేం ॥ 1 ॥
ఉతరు న ఆవ బికల బైదేహీ । తజన చహత సుచి స్వామి సనేహీ ॥
బరబస రోకి బిలోచన బారీ । ధరి ధీరజు ఉర అవనికుమారీ ॥ 2 ॥
లాగి సాసు పగ కహ కర జోరీ । ఛమబి దేబి బడి అబినయ మోరీ ॥
దీన్హి ప్రానపతి మోహి సిఖ సోఈ । జేహి బిధి మోర పరమ హిత హోఈ ॥ 3 ॥
మైం పుని సముఝి దీఖి మన మాహీం । పియ బియోగ సమ దుఖు జగ నాహీం ॥ 4 ॥

తనకు ప్రియతముడైన శ్రీరామునిమృదుమధురవచనములను విని, సీతాదేవి యొక్క మనోహరనేత్రములు సజలములాయెను. ఆయన చల్లనిఉపదేశము చక్రవాకపక్షులను శరదృతువునందలి వెన్నెలరాత్రివలె ఆమెను బాధించెను. సంతప్తహృదయముతో ఆమె నిరుత్తరయయ్యెను. "నాపై ఎనలేని పవిత్రప్రేమగల నాభర్త నన్ను ఇచటనే వదలిపోవుటకు ఇష్టపడుచున్నాడు." అని ఆమె భావించెను. అశ్రుధారలను బలవంతముగా ఆపుకొని, ధైర్యమును కూడగట్టుకొని, భూమిసుత (సీత) అత్తగారి పాదములను గట్టిగా పట్టుకొని వగచెను. "అత్తగారూ! నన్ను క్షమింపుడు. నాకు పరమహితకరమైన ఉపదేశమునే నా ప్రాణపతి ఇచ్చినారు. కాని పతివియోగముకంటెను ప్రపంచములో స్త్రీకి మఱియొకదుఃఖము లేదని నామనస్సునకు తోచుచున్నది. (చౌ॥ 1-4)

దో- ప్రాననాథ కరునాయతన, సుందర సుఖద సుజాన ।
తుమ్హ బిను రఘుకుల కుముద బిధు, సురపుర నరక సమాన ॥ 64 ॥

ఓ ప్రాణనాథా! కరుణానిధీ! సుందర! సుఖప్రదా! సజ్జన శిరోమణీ! రఘువంశకుముద చంద్రుడా! మీరు లేని స్వర్గముగూడ నాకు నరకప్రాయమే. (దో॥ 64)

చౌ- మాతు పితా భగినీ ప్రియ భాఈ । ప్రియ పరివారు సుహృద సముదాఈ ॥
సాసు ససుర గుర సజన సహాఈ । సుత సుందర సుసీల సుఖదాఈ ॥ 1 ॥
జహఁ లగి నాథ నేహ అరు నాతే । పియ బిను తియహి తరనిహు తే తాతే ॥
తను ధను ధాము ధరని పుర రాజూ । పతి బిహీన సబు సోక సమాజూ ॥ 2 ॥
భోగ రోగసమ భూషన భారూ । జమ జాతనా సరిస సంసారూ ॥
ప్రాననాథ తుమ్హ బిను జగ మాహీఁ । మో కహుఁ సుఖద కతహుఁ కఛు నాహీఁ ॥ 3 ॥
జియ బిను దేహ నదీ బిను బారీ । తైసిఅ నాథ పురుష బిను నారీ ॥
నాథ సకల సుఖ సాథ తుమ్హారేఁ । సరద బిమల బిధు బదను నిహారేఁ ॥ 4 ॥

తల్లిదండ్రులు, సోదరులు, బంధువులు, సుహృదులు, అత్తమామలు, గురువు, కుటుంబ సభ్యులు, సేవకులు, కడకు కుమారులు గూడ ఎంతటి సజ్జనులు, సుశీలురు ఐనను భర్త లేనిచో సూర్యునికంటెను ఎక్కువగా తపింపజేయువారే. శరీరము, ధనము, గృహము, భూమి, నగరము, రాజ్యము ఇవియన్నియు భర్తకు దూరమైనప్పుడు స్త్రీకి శోకకారణములే. భోగము రోగతుల్యమే యగును. ఆభరణములు భారమగును. సంసారము యమయాతన వంటిదగును. ఓ ప్రాణేశ్వరా! మీరు లేకుండ ఇవి యేవియును ఈ ప్రపంచమున నాకు సుఖమునియ్యజాలవు. జీవుడులేని శరీరమువలె, నీరులేని నదిలాగున నాథా! భర్తలేనిభార్యజీవితముగూడ శోభిల్లదు. మీతోకూడియుండి శరత్పూర్ణిమనాటి చంద్రునిబోలు మీముఖమును చూచుచుండుటవలన నాకు సమస్తసుఖములును లభించును. (చౌ॥ 1-4)

దో- ఖగ మృగ పరిజన నగరు బను, బలకల బిమల దుకూల।
నాథ సాథ సురసదన సమ, పరనసాల సుఖ మూల ॥ 65 ॥

నాథా! మీతో కూడియుండుటవలన పశుపక్ష్యాదులే కుటుంబసభ్యులు. వనమే మహా నగరము. వల్కలములే నిర్మలవస్త్రములు. పర్ణశాలయే స్వర్గధామము- అగును. (దో॥ 65)

చౌ- బనదేబీం బనదేవ ఉదారా । కరిహహిం సాసు ససుర సమ సారా ॥
కుస కిసలయ సాథరీ సుహాఈ । ప్రభు సఁగ మంజు మనోజ తురాఈ ॥ 1 ॥
కంద మూల ఫల అమిఅ అహారూ । అవధ సౌధ సత సరిస పహారూ ॥
ఛిను ఛిను ప్రభు పద కమల బిలోకీ । రహిహఉఁ ముదిత దివస జిమి కోకీ ॥ 2 ॥
బన దుఖ నాథ కహే బహుతేరే । భయ బిషాద పరితాప ఘనేరే ॥
ప్రభు బియోగ లవలేస సమానా । సబ మిలి హోహిం న కృపానిధానా ॥ 3 ॥
అస జియఁ జాని సుజాన సిరోమని । లేఇఅ సంగ మోహి ఛాడిఅ జని ॥
బినతీ బహుత కరౌం కా స్వామీ । కరునామయ ఉర అంతరజామీ ॥ 4 ॥

ఉదారహృదయములుగల వనదేవతలే నన్ను అత్తమామలవలె సంరక్షించెదరు. నా ప్రభువుప్రక్కన ఉన్నచో కుశకిసలయములే మన్మథతల్పములు. కందమూలఫలములే అమృతప్రాయభోజనపదార్థములు. వనపర్వతములన్నియును అయోధ్యారాజభవనములతో సమానము. ప్రతిక్షణము పతిదేవునిచరణకమలములను జూచుచు పగటివేళ చక్రవాకమువలె ఆనందించెదను. నాథా! వనములలో మిక్కిలి దుఃఖము, భయము, విషాదము, సంతాపములను అనుభవింపవలసి వచ్చునని మీరు తెలిపియుంటిరి. కాని దయానిధీ! ఇవి అన్నియును కలిసిగూడ భర్తృవిరహదుఃఖముతో లేశమాత్రమైనను సమానముగావు. ఓ సజ్జనశిరోమణీ! ఈ విషయములనన్నింటిని బాగుగా పరిశీలించి, నన్ను మీతోపాటు తీసికొనిపొండు. ఇక్కడ వదలివేయకుడు. స్వామీ! ఇంతకంటె ఎక్కువగా ఏమని ప్రార్థింపను? మీరు కరుణామయులు. సర్వప్రాణులహృదయములలో నివసించువారు. (చౌ॥ 1-4)

దో- రాఖిఅ అవధ జో అవధి లగి, రహత న జనిఅహిం ప్రాన।
దీనబంధు సుందర సుఖద, సీల సనేహ నిధాన ॥ 66 ॥

ఓ దీనబంధూ! సుందరా! సుఖప్రదాతా! స్నేహసౌశీల్యనిధానా! మీ వనవాసకాలము వఱకు నన్ను ఇక్కడనే ఉంచి వెళ్లినచో మీరు లేకుండా నేను ఒక్కక్షణము గూడ బ్రతికి యుండజాలను. ఇది ముమ్మాటికిని నిజము. (దో॥ 66)

చౌ- మోహి మగ చలత న హోఇహి హారీ । ఛిను ఛిను చరన సరోజ నిహారీ ॥
సబహి భాఁతి పియ సేవా కరిహౌం । మారగ జనిత సకల శ్రమ హరిహౌం ॥ 1 ॥
పాయ పఖారి బైఠి తరు ఛాహీం । కరిహఉఁ బాఉ ముదిత మన మాహీం ॥
శ్రమ కన సహిత స్యామ తను దేఖేం । కహఁ దుఖ సమఉ ప్రానపతి పేఖేం ॥ 2 ॥

సమ మహి తృన తరుపల్లవ డాసీ । పాయ పలోటిహి సబ నిసి దాసీ ॥
బార బార మృదు మూరతి జోహీ । లాగిహి తాత బయారి న మోహీ ॥ 3 ॥
కో ప్రభు సఁగ మొహి చితవనిహారా । సింఘబధుహి జిమి ససక సిఆరా ॥
మైఁ సుకుమారి నాథ బన జోగూ । తుమ్హహి ఉచిత తప మో కహుఁ భోగూ ॥ 4 ॥

ప్రతిక్షణము మీపాదపద్మసందర్శనప్రభావమున వనములలో నాకు మార్గాయాసము ఏ మాత్రము కలుగదు. ప్రాణేశ్వరా! నేను పెక్కువిధముల మీకు సేవలొనర్చుచు, మీకు మార్గాయాసము లేకుండ మీ బడలికలను తీర్చెదను. శీతలవృక్షచ్ఛాయలయందు కూర్చుండి, మీచరణములను కడిగెదను. ప్రసన్నచిత్తముతో వీచెదను. స్వేదబిందువులతో శోభించు మీశ్యామసుందరశరీరమును చూచునప్పుడు దుఃఖములు నన్నెట్లు స్పృశించును? సమతలమైన నేలపై గడ్డితో, ఆకులతో శయ్యను ఏర్పఱచి, ఈ దాసి రాత్రియంతయు మీపాదసేవచేయును. మీకోమలమూర్తిని అనుక్షణము చూచుచున్నప్పుడు వేడిగాలులు నన్ను తాకనే తాకవు. నా స్వామి చెంతనుండగా నావైపు కన్నెత్తి చూడగల వారెవ్వరు? ఆడుసింహమువైపు కుందేళ్లు, నక్కలు చూడగలవా? నన్ను సుకుమారినిగా తెలిసి, ఇంటిలో (ఇచటనే) నన్ను వదలి, మీరు మాత్రమే వనములకు వెళ్లుచున్నారు. నన్ను విషయభోగములను అనుభవింపు మనుచు మీరు వనములలో తపస్సు చేయుటకై వెళ్లుచున్నట్లు తెల్పుచున్నారు- (చౌ॥ 1-4)

దో- ఐసెఉ బచన కఠోర సుని, జౌఁ న హృదఉ బిలగాన ।
తౌ ప్రభు బిషమ బియోగ దుఖ, సహిహహిఁ పావఁర ప్రాన ॥ 67 ॥

ఇట్టి కఠోర వచనములను వినియు నా గుండె పగులలేదనగా ఈ తుచ్ఛప్రాణములు మీ వియోగక్లేశములకుగూడ తట్టు కొనగలవు. (అర్థాత్ మీ వియోగమునకు నా ప్రాణములు నిలువనే నిలువవు.)"- (దో॥ 67)

చౌ- అస కహి సీయ బికల భఇ భారీ । బచన బియోగు న సకీ సఁభారీ ॥
దేఖి దసా రఘుపతి జియఁ జానా । హఠి రాఖేఁ నహిఁ రాఖిహి ప్రానా ॥ 1 ॥
కహెఉ కృపాల భానుకులనాథా । పరిహరి సోచు చలహు బన సాథా ॥
నహిఁ బిషాద కర అవసరు ఆజూ । బేగి కరహు బన గవన సమాజూ ॥ 2 ॥
కహి ప్రియ బచన ప్రియా సముఝాఈ । లగే మాతు పద ఆసిష పాఈ ॥
బేగి ప్రజా దుఖ మేటబ ఆఈ । జననీ నిఠుర బిసరి జని జాఈ ॥ 3 ॥
ఫిరిహి దసా బిధి బహురి కి మోరీ । దేఖిహఉఁ నయన మనోహర జోరీ ॥
సుదిన సుఘరీ తాత కబ హోఇహి । జననీ జిఅత బదన బిధు జోఇహి ॥ 4 ॥

ఈ విధముగా పలికి, సీతాదేవి అత్యంతము వ్యాకులచిత్త అయ్యెను. (శారీరిక వియోగము కంటెను ముందు) ఆమెకు వియోగమను మాటయే సహింపరానిదయ్యెను. ఆమె స్థితిని జూచిన రఘునాథుడు" ఆమెను ఇంటిలో (ఇచట)నే యుంచినచో ఆమె మరణము తథ్యము" అని విశ్వసించెను. కావున దయాళువు, సూర్యవంశ ప్రభువు ఐన

శ్రీరాముడు ఇట్లు పలికెను. "ప్రియా! చింతింపకుము. నాతోపాటు విచ్చేయుము. దుఃఖింపనవసరములేదు. త్వరగా వనగమనమునకు సిద్ధము కమ్ము." ఇట్టి ప్రియవచనములతో శ్రీరామచంద్రుడు తనసీతను ఓదార్చెను. మఱల తల్లికి పాదాభివందనము చేసి, ఆమె ఆశీర్వాదములను పొందెను. అపుడు తల్లి వచించెను. "కుమారా! వెంటనే వెళ్లి నీప్రజలదుఃఖములను దూరముచేయుము. కఠినాత్ము రాలైన ఈ తల్లిని మఱువకుము. విధాతా! నా అదృష్టము తిరిగివచ్చునా? చూడ ముచ్చటైన ఈ జంటను నేను మఱల చూడగలనా? నాయనా! చంద్రబింబమునుబోలు నీ మనోహర ముఖమును మఱల చూచుశుభక్షణములు నీ తల్లికి ఎప్పుడు లభించునో గదా? (చౌ॥ 1-4)

దో- బహురి బచ్ఛ కహి లాలు కహి, రఘుపతి రఘుబర తాత ।
కబహిఁ బొలాఇ లగాఇ హియఁ, హరషి నిరఖిహఉఁ గాత ॥ 68 ॥

"వత్సా! ముద్దులతనయా! రఘుపతీ! రఘువరా! అని పదే పదే పిలుచుచు నిన్ను నా హృదయమునకు హత్తుకొని, నీ వదనమును మఱల ఎప్పుడు చూడగలను?" (దో॥ 68)

చౌ- లఖి సనేహ కాతరి మహతారీ । బచను న ఆవ బికల భఇ భారీ ॥
రామ ప్రబోధు కీన్హ బిధి నానా । సమఉ సనేహు న జాఇ బఖానా ॥ 1 ॥
తబ జానకీ సాసు పగ లాగీ । సునిఅ మాయ మైఁ పరమ అభాగీ ॥
సేవా సమయ దైఅఁ బను దీన్హా । మోర మనోరథు సఫల న కీన్హా ॥ 2 ॥
తజబ ఛోభు జని ఛాడిఅ ఛోహూ । కరము కఠిన కఛు దోసు న మోహూ ॥
సునిసియ బచన సాసు అకులానీ । దసా కవని బిధి కహౌఁ బఖానీ ॥ 3 ॥
బారహిఁ బార లాఇ ఉర లీన్హీ । ధరి ధీరజు సిఖ ఆసిష దీన్హీ ॥
అచల హోఉ అహివాతు తుమ్హారా । జబ లగి గంగ జమున జల ధారా ॥ 4 ॥

ప్రేమ విహ్వలయై నోట మాటకూడ పలుకలేని తనతల్లిని జూచి, శ్రీరాముడు ఆమెను పెక్కురీతుల ఓదార్చెను. ఆ దృశ్యమును గాని, ఆ ప్రేమనుగాని వర్ణించుట అసాధ్యము. అపుడు జానకి అత్తగారిపాదములకు ప్రణమిల్లి పలికెను. "అమ్మా! నేను మిక్కిలి దురదృష్ట వంతురాలిని. మీకు సేవచేయువలసిన సమయమున విధాత నాకు వనవాసమును విధించెను. నా మనోరథము సఫలముకాలేదు. మీరు మీదుఃఖమును వీడుడు. కాని నాపైగల ప్రేమవాత్సల్యములను మఱువవలదు. కర్మగతి కఠినమైనది. నాదోషమేమియును లేదు." సీతాదేవివచనములకు కౌసల్య మిక్కిలి పరితపించెను. అప్పటి ఆమెస్థితిని తులసీదాసు వర్ణింపజాలడు. ఆమె మాటిమాటికిని సీతను అక్కున జేర్చుకొనుచు ధైర్యము వహించి, ఇట్లు పలికెను." గంగా యమునా నదులలో జలధారలు ఉన్నంత వఱకు నీ సౌభాగ్యము చెక్కుచెదరక నిలుచును." అని యాశీర్వదించెను. (చౌ॥ 1-4)

దో- సీతహి సాసు అసీస సిఖ, దీన్హి అనేక ప్రకార ।
చలీ నాఇ పద పదుమ సిరు, అతి హిత బారహిఁ బార ॥ 69 ॥

సీతాదేవికి కౌసల్య పెక్కు ఆశీర్వచనములను, ఉపదేశములను ఇచ్చెను. సీతాదేవి పదే పదే ఆమెకు పాదాభివందన మొనర్చి ఆమె అజ్ఞగైకొని వెళ్లెను. (దో॥ 69)

లక్ష్మణుని విన్నపము-అన్న ఆమోదము

చౌ- సమాచార జబ లఛిమన పాఏ । బ్యాకుల బిలఖ బదన ఉఠి ధాఏ ॥
కంప పులక తన నయన సనీరా । గహే చరన అతి ప్రేమ అధీరా ॥ 1 ॥
కహి న సకత కఛు చితవత ఠాఢే । మీను దీన జను జల తేఁ కాఢే ॥
సోచు హృదయఁ బిధి కా హోనిహారా । సబు సుఖు సుకృతు సిరాన హమారా ॥ 2 ॥
మో కహుఁ కాహ కహబ రఘునాథా । రఖిహహిఁ భవన కి లేహహిఁ సాథా ॥
రామ బిలోకి బంధు కర జోరేఁ । దేహ గేహ సబ సన తృను తోరేఁ ॥ 3 ॥
బోలే బచను రామ నయనాగర । సీల సనేహ సరల సుఖ సాగర ॥
తాత ప్రేమ బస జని కదరాహూ । సముఝి హృదయఁ పరినామ ఉఛాహూ ॥ 4 ॥

లక్ష్మణునకు ఈ సమాచారము అంతయును తెలియగానే వ్యాకులమనస్కుడై విచారవదనుడై, పరుగుపరుగున అన్నకడకు వచ్చెను. శరీరము కంపించుచుండగా సజలనయనుడై, ప్రేమవిహ్వలుడై శ్రీరామునిచరణములను పట్టుకొనెను. లక్ష్మణుడేమియు మాట్లాడలేక పోయెను. కేవలము నిలబడి చూచుచుండెను. నీటిలో నుండి బయటికి తీయబడిన చేపవలె అతడు దీనముగా గిలగిలలాడుచుండెను. అతడు మానసికముగా విచారగ్రస్తుడై ఆందోళనపడసాగెను. "భగవంతుడా! ఏమి కానున్నది? మాసుఖము, పూర్వపుణ్యములు పూర్తియైనవా? శ్రీరామచంద్రుడు నాకేమి ఆజ్ఞనిచ్చును? నన్ను ఇంటియొద్దనే ఉంచునా? లేక వెంటదీసికొని పోవునా?" ఈ విధముగా లక్ష్మణుడు విచారవదనుడై దేహగేహపరివారముల యందు ఆసక్తిని, మమకారమును వదలి, చేతులు కట్టుకొని నిలబడియుండుట జూచి, నీతి శాస్త్రనిపుణుడు, స్నేహశీలసుఖసాగరుడైన శ్రీరాముడు ఇట్లు పలికెను. "నాయనా! ప్రేమాతిరేకమున నీవు అధైర్యమునకు లోనుకావలదు. నీవు ఇచ్చట ఉండుటవలన పరిణామము శుభమే అగునని ఎఱుంగుము. (చౌ॥ 1-4)

దో- మాతు పితా గురు స్వామి సిఖ, సిర ధరి కరహిఁ సుభాయఁ ।
లహేఉ లాభు తిన్హ జనమ కర, నతరు జనము జగ జాయఁ ॥ 70 ॥

సహజముగా తల్లిదండ్రుల హితోక్తులను, గురువుల ఉపదేశములను, ప్రభువుల ఆజ్ఞలను పాటించువాని జన్మయే సార్థకము. అట్లు చేయని వానిజన్మనిరర్థకము. (దో॥ 70)

చౌ- అస జియఁ జాని సునహు సిఖ భాఈ । కరహు మాతు పితు పద సేవకాఈ ॥
భవన భరతు రిపుసూదను నాహీఁ । రాఉ బృద్ధ మమ దుఖు మన మాహీఁ ॥ 1 ॥
మైఁ బన జాఉఁ తుమ్హహి లేఇ సాథా । హోఇ సబహి బిధి అవధ అనాథా ॥
గురు పితు మాతు ప్రజా పరివారూ । సబ కహుఁ పరఇ దుసహ దుఖ భారూ ॥ 2 ॥
రహహు కరహు సబ కర పరితోషూ । నతరు తాత హోఇహి బడ దోషూ ॥
జాసు రాజ ప్రియ ప్రజా దుఖారీ । సో నృపు అవసి నరక అధికారీ ॥ 3 ॥

రహహు తాత అసి నీతి బిచారీ । సునత లఖను భఏ బ్యాకుల భారీ ॥
సిఅరేం బచన సూఖి గఏ కైసేం । పరసత తుహిన తామరసు జైసేం ॥ 4 ॥

"సోదరా! దీనిని మనసులో ఉంచుకొని, నాసూచనను పాటించి, తల్లిదండ్రులను సేవించుచు ఇక్కడనే యుండుము. భరతశత్రుఘ్నులును ఇంటలేరు. మహారాజుగారు వృద్ధులు, నాగుటించి వారు చాల దుఃఖితులగుచున్నారు. ఇట్టిస్థితిలో నేను నిన్నుగూడ వనమునకు తీసికొని పోయినచో అయోధ్య అన్నివిధముల అనాథయగును. గురువుగారు, తల్లిదండ్రులు, ప్రజలు, పరివారము అందఱును దుర్భరమైన దుఃఖమును పొందెదరు. కావున నీవిచ్చటనే యుండి అందఱిని ఓదార్చి, సంతుష్టులను జేయుము. లేనిచో సోదరా! గొప్ప తప్పిదమే యగును. తనను ప్రేమించుప్రజలను దుఃఖములపాలుసేయురాజు నిశ్చయముగా నరకమునకే పోవును. కావున నాయనా! దీనిని నీ ధర్మముగా భావించి ఇచటనే యుండుము." లక్ష్మణుడు ఈ మాటలను విని, అత్యంత వ్యాకులుడాయెను. శ్రీరాముని అనునయ వచనములు చల్లనివేయైనను మంచు తాకిడికి కమలము వలె ఆవచనములలోని తీవ్రతకు లక్ష్మణుని ముఖము వాడిపోయెను. (చౌ॥ 1-4)

దో- ఉతరు న ఆవత ప్రేమబస, గహే చరన అకులాఇ ।
నాథ దాసు మైం స్వామి తుమ్హ, తజహు త కాహ బసాఇ ॥ 71 ॥

ప్రేమాధిక్యమున లక్ష్మణుడు సమాధానమియ్యలేక పోయెను. కాని ఎంతో వ్యాకులుడై శ్రీరాముని చరణములపై బడి పలికెను. "ప్రభూ! నేను సేవకుడను, మీరు నా ప్రభువులు. మీరే నన్ను త్యజించినచో నేనేమిజేయగలను? (దో॥ 71)

చౌ- దీన్హి మోహి సిఖ నీకి గోసాఈం । లాగి అగమ అపనీ కదరాఈం ॥
నరబర ధీర ధరమ ధుర ధారీ । నిగమ నీతి కహుం తే అధికారీ ॥ 1 ॥
మైం సిసు ప్రభు సనేహం ప్రతిపాలా । మందరు మేరు కి లేహిం మరాలా ॥
గుర పితు మాతు న జానఉం కాహూ । కహఉం సుభాఉ నాథ పతిఆహూ ॥ 2 ॥
జహం లగి జగత సనేహ సగాఈ । ప్రీతి ప్రతీతి నిగమ నిజు గాఈ ॥
మోరేం సబఇ ఏక తుమ్హ స్వామీ । దీనబంధు ఉర అంతరజామీ ॥ 3 ॥
ధరమ నీతి ఉపదేసిఅ తాహీ । కీరతి భూతి సుగతి ప్రియ జాహీ ॥
మన క్రమ బచన చరన రత హోఈ । కృపాసింధు పరిహరిఅ కి సోఈ ॥ 4 ॥

స్వామీ! మీరు నాకు చాలా మంచిఉపదేశమునే ఇచ్చితిరి. కాని నేను దుర్బల హృదయుడనగుటవలన దానిని అనుసరించుట కష్టతరము. ధీరులు, ధర్మనిరతులు ఐన శ్రేష్ఠులు మాత్రమే వేద, నీతి శాస్త్ర ప్రబోధములకు అధికారులు. నేను ప్రభువులవారిప్రేమతో పెఱిగిన పసిబాలుడను. హంసయెప్పుడైనను మందరాచలమును, మేరుపర్వతమును ఎత్తగలదా? ప్రభూ! నిక్కము వచించుచున్నాను. విశ్వసింపుడు. మిమ్ము దప్ప తల్లిని, తండ్రిని,

గురువును ఎవ్వరిని నేనెఱుగను. ఓ దీనబంధూ! అంతర్యామీ! వేదములు ప్రవచించిన స్నేహబంధములు, ప్రేమ, విశ్వాసము, అన్నియును ఈ జగత్తున నాకు మీరే. యశమును, ఐశ్వర్యమును, సద్గతిని కోరుకొను వానికి ధర్మమును నీతిశాస్త్రమును బోధింపవలెను. కాని, నాకు అవియేమియు వద్దు. ఓ కృపాసింధూ! మనోవాక్కర్మలచే మీయందనురక్తుడై యుండు వానిని త్యజింపదగునా? (చౌ॥ 1-4)

దో- కరునాసింధు సుబంధు కే, సుని మృదు బచన బినీత ।
సముఝాఏ ఉర లాఇ ప్రభు, జాని సనేహఁ సభీత ॥ 72 ॥

కరుణాసింధువైన శ్రీరామచంద్రుడు తనసోదరునివినయపూర్వకకోమలవచనములను విని, ప్రేమాతిరేకముచే అతడు కలతచెందినాడని యెఱింగి, అతనిని హృదయమునకు హత్తుకొని, అనునయించెను. (దో॥ 72)

లక్ష్మణునకు సుమిత్రా మాత అనుజ్ఞ

చౌ- మాగహు బిదా మాతు సన జాఈ । ఆవహు బేగి చలహు బన భాఈ ॥
ముదిత భఏ సుని రఘుబర బానీ । భయఉ లాభ బడ గఇ బడి హానీ ॥ 1 ॥
హరషిత హృదయఁ మాతు పహిఁ ఆఏ । మనహుఁ అంధ ఫిరి లోచన పాఏ ॥
జాఇ జనని పగ నాయఉ మాథా । మను రఘునందన జానకి సాథా ॥ 2 ॥
పూఁఛే మాతు మలిన మన దేఖీ । లఖన కహీ సబ కథా బిసేషీ ॥
గఈ సహమి సుని బచన కఠోరా । మృగీ దేఖి దవ జను చహు ఓరా ॥ 3 ॥
లఖన లఖేఉ భా అనరథ ఆజూ । ఏహిఁ సనేహ బస కరబ అకాజూ ॥
మాగత బిదా సభయ సకుచాహీఁ । జాఇ సంగ బిధి కహిహి కి నాహీఁ ॥ 4 ॥

(మఱియు పల్కెను) "సోదరా! నీవు వెళ్లి తల్లిగారిఅనుజ్ఞను తీసికొని రమ్ము. త్వరగా వనములకు వెళ్లుదము." రఘునాథుని పల్కులను విని, లక్ష్మణుడు సంతసించెను. గొప్ప సంకటము తొలగి, ఎంతో లాభము చేకూరినట్లు అతడు హాయిని అనుభవించెను. అంధునకు చూపువచ్చినంత ఆనందముతో అతడు తల్లి సుమిత్రకడకు చేరెను. ఆమె పాదములకు ప్రణమిల్లెను. కాని అతని మనస్సు రఘుకులానందప్రదుడగు శ్రీరామునిపాదములమీదను, జగజ్జననియైన జానకీదేవిచరణకమలములయందును ఉండెను. చింతాకులుడైయున్న లక్ష్మణుని గాంచి సుమిత్ర కారణమడిగెను. లక్ష్మణుడు జరిగినకథనంతయును తెల్పెను. లక్ష్మణుడు తెల్పిన కఠోరమైన వనవాసవార్తను విని, అడవిలో నలువైపులా అగ్ని జ్వాలలనుజూచినలేడివలె ఆమె భయకంపిత యయ్యెను. వాత్సల్యకారణముగ తల్లి తనకోరికను కాదనుననియు, అనర్థము వాటిల్లుననియు లక్ష్మణుడు భావించెను. కనుక అనుజ్ఞనడుగుటకు వెనుకాడెను. మనస్సులో, "భగవంతుడా! వనములకు వెళ్లుచున్న శ్రీరాముని అనుసరించుటకు తల్లి అనుమతించునో లేదో?" అని ఆందోళన చెందెను. (చౌ॥ 1-4)

దో- సముఝి సుమిత్రాఀ రామ సియ, రూపు సుసీలు సుభాఉ ।
నృప సనేహు లఖి ధునెఉ సిరు, పాపిని దీన్హ కుదాఉ ॥ 73 ॥

సుమిత్రాదేవి శ్రీ సీతారాములరూపములను, సౌశీల్యములను, స్వభావములను తలంచుకొని, అట్లే రాజునకు వారిపై గల ప్రేమాను రాగములనుగూడ స్మరించి, తన తలబాదు కొనుచు "కైకేయి అయువు పట్టుపై పెద్ద దెబ్బ కొట్టినది" అని తలచెను. (దో॥ 73)

చౌ- ధీరజు ధరెఉ కుఅవసర జానీ । సహజ సుహృద బోలీ మృదు బానీ ॥
తాత తుమ్హారి మాతు బైదేహీ । పితా రాము సబ భాఀతి సనేహీ ॥ 1 ॥
అవధ తహాఀ జహఀ రామ నివాసూ । తహఀఇఀ దివసు జహఀ భాను ప్రకాసూ ॥
జౌఀ పై సీయ రాము బన జాహీఀ । అవధ తుమ్హార కాజు కఛు నాహీఀ ॥ 2 ॥
గుర పితు మాతు బంధు సుర సాఈఀ । సెఇఅహిఀ సకల ప్రాన కీ నాఈఀ ॥
రాము ప్రానప్రియ జీవన జీ కే । స్వారథ రహిత సఖా సబహీ కే ॥ 3 ॥
పూజనీయ ప్రియ పరమ జహాఀ తేఀ । సబ మానిఅహిఀ రామ కే నాతేఀ ॥
అస జియఀ జాని సంగ బన జాహూ । లేహు తాత జగ జీవన లాహూ ॥ 4 ॥

సహజముగా మంచిహృదయముగలదియగుటచే సుమిత్ర అది శోకమునకు తగిన సమయముగాదని గ్రహించి, ధైర్యము వహించి, మృదువచనములతో ఇట్లనెను. "నాయనా! వైదేహియే నీకు తల్లి, ప్రేమ స్వరూపుడైన శ్రీరాముడే నీకు తండ్రి, రాముడున్నచోటే అయోధ్య, సూర్యుడు వెలుగొందుచున్న సమయమే పగలు. నిజముగా సీతారాములు వనవాసమునకు పోవుచున్నచో నీకు అయోధ్యతో పనియేలేదు. గురువు, తల్లిదండ్రులు, సోదరుడు, దేవతలు, ప్రభువు- వీరందఱిని ప్రాణతుల్యముగా భావించి సేవింపవలెను. కాని శ్రీరామచంద్రుడు ప్రాణములకంటెను ప్రీతిపాత్రుడు. అందఱికిని ఆత్మయైనవాడు, నిఃస్వార్థ మిత్రుడు, శ్రీరామునియెడ భక్తిశ్రద్ధలుగలవారే ఈ ప్రపంచమున అందఱికిని పూజ్యులు, పరమప్రియులు.[1] దీనిని మనసులో నిలుపుకొని, అన్నతో నీవును వనములకు వెళ్లుము. ఈ జగత్తులో నీజన్మను సార్థక మొనర్చుకొనుము. (చౌ॥ 1-4)

దో- భూరి భాగ భాజను భయహు, మొహి సమేత బలి జాఉఀ ।
జౌఀ తుమ్హరేఀ మన ఛాడి ఛలు, కీన్హ రామ పద ఠాఉఀ ॥ 74 ॥

"కుమారా! నీ చిత్తము సర్వదా శ్రీరాముని చరణములకు నెలవు అగుటవలన నీవు ఎంతో భాగ్యశాలివి. నీకు తల్లినగుటవలన నేనును మిక్కిలి అదృష్టవంతురాలను. నీ రామభక్తికి నివాళులర్పించుచున్నాను. (దో॥ 74)

1. రామభక్తి సామ్రాజ్యము ఏ మానవులకబ్బెనో మనసా!
ఆమానవుల సందర్శన మత్యంత బ్రహ్మానందమే ॥ రామ ॥ (త్యాగరాజ)

చౌ- పుత్రవతీ జుబతీ జగ సోఈ । రఘుపతి భగతు జాసు సుతు హోఈ ॥
నతరు బాఁఝ భలి బాది బిఆనీ । రామ బిముఖ సుత తేఁ హిత జానీ ॥ 1 ॥
తుమ్హరెహిఁ భాగ రాము బన జాహీఁ । దూసర హేతు తాత కఛు నాహీఁ ॥
సకల సుకృత కర బడ ఫలు ఏహూ । రామ సీయ పద సహజ సనేహూ ॥ 2 ॥
రాగు రోషు ఇరిషా మదు మోహూ । జని సపనెహుఁ ఇన్హ కే బస హోహూ ॥
సకల ప్రకార బికార బిహాఈ । మన క్రమ బచన కరెహు సేవకాఈ ॥ 3 ॥
తుమ్హ కహుఁ బన సబ భాఁతి సుపాసూ । సఁగ పితు మాతు రాము సియ జాసూ ॥
జెహిఁ న రాము బన లహహిఁ కలేసూ । సుత సోఇ కరెహు ఇహఇ ఉపదేసూ ॥ 4 ॥

శ్రీరఘునాథునకు భక్తుడైనపుత్రునిగన్న స్త్రీయే నిజముగా పుత్రవతి. రామునకు విరోధియైన పుత్రునిగనుటకంటెను గొడ్రాలుగానుండుటయే మేలు. పశువువలె అట్టి వానికి జన్మనిచ్చుట వ్యర్థము. శ్రీరాముడు వనములకు వెళ్లుట నీ అదృష్ట ఫలమే. వేరే కారణము లేనే లేదు. నాయనా! శ్రీ సీతారాములపాదపద్మములపై నిసర్గమైన ప్రేమయుండుట పురాకృత సుకృత ఫలమే. రాగము, రోషము, ఈర్ష్య, మదము, మోహము- వీటికి స్వప్నములో గూడ వశము కారాదు. అన్ని రకముల వికారములను త్యజించి, మనోవాక్కర్మలచే సీతారాములను సేవింపుము. వారు నీకు తల్లిదండ్రులుగా ఉన్నప్పుడు వనములోనే నీకు సుఖశాంతులు లభించును. పుత్రా! శ్రీరామునికి క్లేశములు కలుగకుండా నీవు మెలగవలెను. ఇదియే నా ఉపదేశము. (చౌ॥ 1-4)

ఛం- ఉపదేసు యహు జెహిఁ తాత తుమ్హరే రామ సియ సుఖ పావహీఁ ।
పితు మాతు ప్రియ పరివార పుర సుఖ సురతి బన బిసరావహీఁ ॥
తులసీ ప్రభుహి సిఖ దేఇ ఆయసు దీన్హ పుని ఆసిష దఈ ।
రతి హోఉ అబిరల అమల సియ రఘుబీర పద నిత నిత నఈ ॥

నాయనా! నీవు తోడుగా ఉండుటవలన సీతారాములు సుఖముగా ఉండవలెను. వారు తల్లిదండ్రులను, ప్రియపరివారమును, నగరసుఖములను మఱచి పోవలెను. ఇదియే నా ఉపదేశము." తులసీదాసు చెప్పుచున్నాడు ఈ విధముగా సుమిత్రాదేవి మన లక్ష్మణస్వామికి ఉపదేశించి, వనవాసగమనమునకు అతనిని అనుమతించెను. "శ్రీ సీతారాములచరణములపై నీ విశుద్ధ ప్రగాఢప్రేమ నిత్యనూతనముగా ఉండుగాక" అని దీవించెను. (ఛం)

సో- మాతు చరన సిరు నాఇ, చలే తురత సంకిత హృదయఁ ।
బాగుర బిషమ తోరాఇ, మనహుఁ భాగ మృగు భాగ బస ॥ 75 ॥

లక్ష్మణుడు మాతృపదములకు మోకరిల్లి, భాగ్యవశమున వలనుండి తప్పించు కొనిన జింకవలె భయపడుచు వెళ్లెను. (మఱియేమి విఘ్నము వచ్చిపడునోయని భయము.) (సో॥ 75)

చౌ- గఏ లఖను జహఁ జానకినాథూ । భే మన ముదిత పాఇ ప్రియ సాథూ ॥
బంది రామ సియ చరన సుహాఏ । చలే సంగ నృపమందిర ఆఏ ॥ 1 ॥

కహహిఀ పరసపర పుర నర నారీ । భలి బనాఇ బిధి బాత బిగారీ ॥
తన కృస మన దుఖు బదన మలీనే । బికల మనహుఀ మాఖీ మధు ఛీనే ॥ 2 ॥
కర మీజహిఀ సిరు ధుని పఛితాహీఀ । జను బిను పంఖ బిగహ అకులాహీఀ ॥
భఇ బడి భీర భూప దరబారా । బరని న జాఇ బిషాదు అపారా ॥ 3 ॥
సచివఀ ఉఠాఇ రాఉ బైఠారే । కహి ప్రియ బచన రాము పగు ధారే ॥
సియ సమేత దోఉ తనయ నిహారీ । బ్యాకుల భయఉ భూమిపతి భారీ ॥ 4 ॥

పిమ్మట లక్ష్మణుడు మిక్కిలి ప్రసన్న చిత్తుడై, శ్రీరామునికడకు వెళ్లెను. సీతారాములకు నమస్కరించి, వారితోగూడ రాజప్రాసాదమునకు నడిచెను. "బాగుగా ఆలోచించి నిర్ణయించిన కార్యమును విధాత యెట్లు భంగపఱచెను?" అని నగరవాసులందఱును తమలో తాము చర్చించు కొనుచుండిరి. వారి శరీరములు కృశించెను. మనస్సులు దుఃఖభరితములాయెను, ముఖములు వాడిపోయెను. తేనెపట్టులోని తేనెను తొలగింపగా బాధపడు తేనెటీగలవలె వారందఱును వ్యాకులచిత్తులైరి. ఱెక్కలుతెగినపక్షులవలె కలవరపాటునకు గురియైరి, చేతులు పిసుకుకొనుచుండిరి. తలలుబాదుకొనుచుండిరి. రాజభవనద్వారముకడ ప్రజలు గుమిగూడిరి. 'శ్రీరామచంద్రుడు విచ్చేసినాడు' అని పల్కుచు మంత్రి రాజుగారిని లేపి కూర్చుండ బెట్టెను. సీతా, లక్ష్మణ సహితుడై శ్రీరాముడు వనవాసమునకు సిద్ధమగుట జూచి, రాజు మిక్కిలి శోకాకులుడయ్యెను. (చౌ॥ 1-4)

దో- సీయ సహిత సుత సుభగ దోఉ, దేఖి దేఖి అకులాఇ ।
బారహిఀ బార సనేహబస, రాఉ లేఇ ఉర లాఇ ॥ 76 ॥

సుకుమారియైన జానకిని, రామలక్ష్మణులను రాజు పరికించి, పరికించి చూచెను. అతడు కుమారులనిద్దఱిని ప్రేమతో పిచ్చిగా తనహృదయమునకు హత్తుకొనెను. (దో॥ 76)

చౌ- సకఇ న బోలి బికల నరనాహూ । సోక జనిత ఉర దారున దాహూ ॥
నాఇ సీసు పద అతి అనురాగా । ఉఠి రఘుబీర బిదా తబ మాగా ॥ 1 ॥
పితు అసీస ఆయసు మొహి దీజై । హరష సమయ బిసమఉ కత కీజై ॥
తాత కిఏఀ ప్రియ ప్రేమ ప్రమాదూ । జసు జగ జాఇ హోఇ అపబాదూ ॥ 2 ॥
సుని సనేహ బస ఉఠి నరనాహాఀ । బైఠారే రఘుపతి గహి బాహాఀ ॥
సునహు తాత తుమ్హ కహుఀ ముని కహహీఀ । రాము చరాచర నాయక అహహీఀ ॥ 3 ॥
సుభ అరు అసుభ కరమ అనుహారీ । ఈసు దేఇ ఫలు హృదయఀ బిచారీ ॥
కరఇ జో కరమ పావ ఫల సోఈ । నిగమ నీతి అసి కహ సబు కోఈ ॥ 4 ॥

మిక్కిలి శోకగ్రస్తుడగుటచే రాజు ఏమియు మాట్లాడలేక పోయెను. శ్రీరామచంద్రుడు ప్రేమతో రాజుగారిపాదములకు ప్రణమిల్లి, అనుజ్ఞను అర్థించెను. "నాయనగారూ! నన్ను ఆశీర్వదించి, ఆజ్ఞయిండు. హర్షింపవలసిన సమయమున మీరెందులకు దుఃఖించెదరు? తండ్రీ! ప్రియమైన వస్తువునెడగల వ్యామోహముతో కర్తవ్యము విస్మరించినచో కీర్తి దెబ్బతినును. నిందలుకల్గును." ఈ మాటలకు మహారాజు ప్రేమతో లేచి, రఘునాథుని స్వయముగా కూర్చుండ బెట్టి, పలికెను. "కుమారా! వినుము. శ్రీరాముడు సకల చరాచర ప్రాణికోటికిని ప్రభువని

నిన్ను గూర్చి మునులు పల్కుచుందురు. శుభాశుభకర్మలను పరిశీలించి, విధాత వాటిఫలితములను ప్రసాదించును. చేసిన కర్మలకు ఫలితములను అనుభవించుట అనివార్యము. (అవశ్యం అనుభోక్తవ్యం కృతం కర్మ శుభాశుభమ్) ఇదియే సర్వసమ్మతమైన వేదనీతి. (చౌ॥ 1-4)

దో- ఔరు కరై అపరాధు కోఉ, ఔర పావ ఫల భోగు।
అతి బిచిత్ర భగవంత గతి, కో జగ జానై జోగు ॥ 77 ॥

కాని విధివైపరీత్యమున ఈ సమయమున అపరాధము ఒకరిది కాగా దాని ఫలితమును వేఱొకరు అనుభవించుచున్నారు. భగవంతునిలీలలు విచిత్రములైనవి. ప్రపంచమున వాటిని ఎవ్వరును తెలిసికొన జాలరు." (దో॥ 77)

చౌ- రాయఀ రామ రాఖన హిత లాగీ । బహుత ఉపాయ కిఏ ఛలు త్యాగీ ॥
లఖీ రామ రుఖ రహత న జానే । ధరమ ధురంధర ధీర సయానే ॥ 1 ॥
తబ నృప సీయ లాఇ ఉర లీన్హీ । అతి హిత బహుత భాఀతి సిఖ దీన్హీ ॥
కహి బన కే దుఖ దుసహ సునాఏ । సాసు ససుర పితు సుఖ సముఝాఏ ॥ 2 ॥
సియ మను రామ చరన అనురాగా । ఘరు న సుగము బను బిషము న లాగా ॥
ఔరఉ సబహిఀ సీయ సముఝాఈ । కహి కహి బిపిన బిపతి అధికాఈ ॥ 3 ॥
సచివ నారి గుర నారి సయానీ । సహిత సనేహ కహహిఀ మృదు బానీ ॥
తుమ్హ కహుఀ తౌ న దీన్హ బనబాసూ । కరహు జో కహహిఀ ససుర గుర సాసూ ॥ 4 ॥

శ్రీరాముని ఆపుటకు దశరథుడు నిండు మనస్సుతో అనేకవిధముల ప్రయత్నించెను. కాని శ్రీరాముడు ధర్మనిరతుడు, ధీరుడు, బుద్ధిమంతుడు అనియు, తాను ఎంతగా ప్రయత్నించినను అతడు తనదృఢనిశ్చయమును మార్చుకొనడనియు తెలిసికొని, రాజు సీతాదేవిని దగ్గఱకుదీసికొని ఆమెకు పెక్కురీతుల బోధించెను. వనవాసక్లేశములనుగూర్చియు, అత్తమామలకును, తల్లిదండ్రులకును సేవలు చేయుటలోగల సుఖములను గూర్చియు తెలిపెను. కాని సీతాదేవిమనస్సు శ్రీరామునిచరణములమీదనే యుండెను. కావున గృహవాసము సుఖమని గాని, వనవాసము కష్టమనిగాని ఆమె భావింప లేదు. ఇతరులును వనవాస కష్టములనుగూర్చి మిక్కిలి భయావహముగా వర్ణించిరి. సుమంత్రుని భార్యయు, వసిష్ఠ మహర్షిభార్యయైన అరుంధతియు ఇంకను వివేకవతులైన కొందఱును మిక్కిలి ప్రేమతో మృదుమధురముగా ఆమెతో పల్కిరి. "రాజుగారు నిన్ను వనవాసము చేయుమని ఆదేశింపలేదు గదా! కావున నీ అత్తమామలు, గురువు ఆజ్ఞాపించినట్లు చేయుము." (చౌ॥ 1-4)

దో- సిఖ సీతలి హిత మధుర మృదు, సుని సీతహి న సోహాని।
సరద చంద చందిని లగత, జను చకఈ అకులాని ॥ 78 ॥

హితకరములైన ఈ చల్లనిమధురవచనములు సీతాదేవికి ఏ మాత్రమూ రుచింపలేదు. శరదృతువునందలి చంద్రుని వెన్నెలలకు చక్రవాకమువలె ఆమె వ్యాకులత నొందెను. (దో॥ 78)

చౌ- సీయ సకుచ బస ఉతరు న దేఈం । సో సుని తమకి ఉఠీ కైకేఈం ॥
ముని పట భూషన భాజన ఆనీ । ఆగేం ధరి బోలీ మృదు బానీ ॥ 1 ॥
నృపహి ప్రానప్రియ తుమ్హ రఘుబీరా । సీల సనేహ న ఛాడిహి భీరా ॥
సుకృతు సుజసు పరలోకు నసాఊ । తుమ్హహి జాన బన కహిహి న కాఊ ॥ 2 ॥
అస బిచారి సోఇ కరహు జో భావా । రామ జనని సిఖ సుని సుఖు పావా ॥
భూపహి బచన బానసమ లాగే । కరహిం న ప్రాన పయాన అభాగే ॥ 3 ॥
లోగ బికల మురుఛిత నరనాహూ । కాహ కరిఅ కఛు సూఝ న కాహూ ॥
రాము తురత ముని బేషు బనాఈ । చలే జనక జననిహి సిరు నాఈ ॥ 4 ॥

సంకోచవశమున సీతాదేవి సమాధానమును చెప్పలేదు. ఇది చూచి, కైకేయి తమకముతో వనవాసమునకు తగిన వల్కలములను ఆభరణములను, పాత్రలను తెచ్చి, శ్రీరాముని ముందుంచి, మృదువుగా ఇట్లు పలికెను. "ఓ రామా! నీవు రాజుగారికి ప్రాణసమానుడవు. ప్రేమ వశమున దుర్బలహృదయుడైన రాజు స్నేహశీలములను విడిచిపెట్టలేరు. రాజుగారు తన యశమును, పుణ్యమును, పరలోకసౌఖ్యములనుసైతము వదలుకొందురు. నిన్ను మాత్రము వనములకు పోనియ్యరు. ఈ విషయమును బాగుగా యోచించి, నీకు యుక్తమైన దానిని ఆచరింపుము." కైకేయిమాతఉపదేశవచనములకు శ్రీరాముడు సంతసించెను. మహారాజునకు ఈ మాటలు ములుకులవలె గ్రుచ్చుకొనెను. "నా ప్రాణములింకను ఏలనిలిచియున్నవి?" అనినుడువుచు రాజు మూర్ఛితుడాయెను. ప్రజలు వికలులైరి. ఏమి చేయుటకును వారికి తోచదాయెను. శ్రీరామచంద్రుడు వెంటనే మునివేషము దాల్చి తల్లిదండ్రులకు నమస్కరించి ముందునకు సాగెను. (చౌ॥ 1-4)

శ్రీ సీతారామలక్ష్మణుల వనగమనము

దో- సజి బన సాజు సమాజు సబు, బనితా బంధు సమేత ।
బంది బిప్ర గుర చరన ప్రభు, చలే కరి సబహి అచేత ॥ 79 ॥

వనవాసమునకు అవసరములగు వస్తువులను గైకొని, సీతాలక్ష్మణసహితుడై శ్రీరాముడు బ్రాహ్మణులకును, వసిష్ఠునకును ప్రణమిల్లెను. వనములకు బయలుదేఱుచున్న రాముని జూచి, అందఱును అచేతనులైరి. (దో॥ 79)

చౌ- నికసి బసిష్ఠ ద్వార భఏ ఠాఢే । దేఖే లోగ బిరహ దవ దాఢే ॥
కహి ప్రియ బచన సకల సముఝాఏ । బిప్ర బృంద రఘుబీర బోలాఏ ॥ 1 ॥
గుర సన కహి బరషాసన దీన్హే । ఆదర దాన బినయ బస కీన్హే ॥
జాచక దాన మాన సంతోషే । మీత పునీత ప్రేమ పరితోషే ॥ 2 ॥
దాసీం దాస బోలాఇ బహోరీ । గురహి సౌంపి బోలే కర జోరీ ॥
సబ కై సార సంభార గోసాఈం । కరబి జనక జననీ కీ నాఈం ॥ 3 ॥

బారహిఁ బార జోరి జుగ పానీ । కహత రాము సబ సన మృదు బానీ ॥
సోఇ సబ భాఁతి మోర హితకారీ । జెహి తేఁ రహై భుఆల సుఖారీ ॥ 4 ॥

అక్కడినుండి బయలుదేతీ, వారు వసిష్ఠునినివాసమునకు చేరిరి. అక్కడనూ ప్రజలెల్లరు గుమిగూడి, రామునియెడబాటునకు తట్టుకొనలేక విరహాగ్నికి విలవిలలాడు చుండుటను వారు చూచిరి. రఘురాముడు తన ప్రియ వచనములతో వారిని ఓదార్చి, బ్రాహ్మణులను పిలిపించెను. వారికి సంవత్సర గ్రాసమును ఇప్పింపవలసినదిగా, అతడు వసిష్ఠుని ప్రార్థించెను, ఆదరముతో దానములతో వినయముతో వారి మనస్సులను ఆనందింపజేసెను. పిదప దానసమ్మానములతో అర్థులను సంతోషపఱచెను. మిత్రులను తన ప్రేమతో సంతుష్టులను గావించెను. పిమ్మట దాసదాసీలను పిలిపించి, వారిని గురువునకు అప్పగించి, చేతులు జోడించి, "స్వామీ! మీరు తల్లిదండ్రులవలె వీరిని కాపాడుడు." అని ప్రార్థించెను. అచటనున్న ప్రతివ్యక్తికిని నమస్కరించి, మృదుమధురముగా పలికెను. "రాజుగారిని ఆనందపఱచువారే నాకు హితులు. (చౌ॥ 1-4)

దో- మాతు సకల మోరే బిరహఁ, జెహిఁ న హోహిఁ దుఖ దీన ।
సోఇ ఉపాఉ తుమ్హ కరేహు సబ, పుర జన పరమ ప్రబీన ॥ 80 ॥

పరమసహృదయులైన ఓ పౌరులారా! నాతల్లులకు నావియోగబాధ తెలియకుండ చేయుడు. (దో॥ 80)

చౌ- ఏహి బిధి రామ సబహి సముఝావా । గుర పద పదుమ హరషి సిరు నావా ॥
గనపతి గౌరి గిరీసు మనాఈ । చలే అసీస పాఇ రఘురాఈ ॥ 1 ॥
రామ చలత అతి భయఉ బిషాదూ । సుని న జాఇ పుర ఆరత నాదూ ॥
కుసగున లంక అవధ అతి సోకూ । హరష బిషాద బిబస సురలోకూ ॥ 2 ॥
గఇ మురుఛా తబ భూపతి జాగే । బోలి సుమంత్రు కహన అస లాగే ॥
రాము చలే బన ప్రాన న జాహీఁ । కెహి సుఖ లాగి రహత తన మాహీఁ ॥ 3 ॥
ఏహి తేఁ కవన బ్యథా బలవానా । జో దుఖు పాఇ తజహిఁ తను ప్రానా ॥
పుని ధరి ధీర కహఇ నరనాహూ । లై రథు సంగ సఖా తుమ్హ జాహూ ॥ 4 ॥

ఈ విధముగా శ్రీరాముడు పురప్రముఖులందఱికిని నచ్చజెప్పి, గురువుగారి పాదపద్మములకు సాదరముగా ప్రణమిల్లి, గణేశుని, గౌరీదేవిని, పరమేశ్వరుని ధ్యానించి, వారి ఆశీర్వాదములతో బయలుదేఱెను. శ్రీరాముడు బయలుదేఱువేళ నగరమంతయును విషాదముతో ఆర్తనాదములతో నిండిపోయెను. లంకలో అపశకునములు పొడసూపెను. అయోధ్య శోకవిహ్వలమాయెను. దేవలోకము హర్షశోకసమ్మిళితమాయెను. మూర్ఛనుండి స్పృహలోనికి వచ్చిన రాజు సుమంత్రుని బిలిచి, యిట్లు పలికెను. "శ్రీరాముడు వనములకు పోయినను నా ప్రాణములుమాత్రము పోకున్నవి. ఏ సుఖము నాసించి, అవి ఈ శరీరమును అంటిపెట్టుకొనియున్నవో తెలియుట లేదు. దుఃఖమునకు గురియైగూడ ఈ ప్రాణములు పోవుటలేదు. ఇంతకంటెను వ్యథ ఏముండును?" మఱల ధైర్యమును దెచ్చుకొని రాజు ఇట్లు పలికెను. "మిత్రమా! నీవు రథమును దీసికొని రామునితో వెళ్లుము. (చౌ॥ 1-4)

దో- సుఠి సుకుమార కుమార దోఉ, జనకసుతా సుకుమారి ।
రథ చఢాఇ దెఖరాఇ బను, ఫిరేహు గఏఁ దిన చారి ॥ 81 ॥

రాజకుమారులిద్దఱును, జానకియు మిక్కిలి సుకుమారులు. వారిని రథముపై ఎక్కించుకొని, వనమును చూపి, నాలుగుదినములలో తిరిగిరమ్ము. (దో॥ 81)

చౌ- జౌం నహిం ఫిరహిం ధీర దౌఉ భాఈ । సత్యసంధ దృఢవ్రత రఘురాఈ ॥
తౌ తుమ్హ బినయ కరెహు కర జోరీ । ఫేరిఅ ప్రభు మిథిలేసకిసోరీ ॥ 1 ॥
జబ సియ కానన దేఖి డెరాఈ । కహెహు మోరి సిఖ అవసరు పాఈ ॥
సాసు ససుర అస కహెఉ సందేసూ । పుత్రి ఫిరిఅ బన బహుత కలేసూ ॥ 2 ॥
పితుగృహ కబహుం కబహుం ససురారీ । రహెహు జహాం రుచి హోఇ తుమ్హారీ ॥
ఏహి బిధి కరెహు ఉపాయ కదంబా । ఫిరఇ త హోఇ ప్రాన అవలంబా ॥ 3 ॥
నాహిం త మోర మరను పరినామా । కఛు న బసాఇ భఏం బిధి బామా ॥
అస కహి మురుఛి పరా మహి రాఊ । రాము లఖను సియ ఆని దెఖాఊ ॥ 4 ॥

రఘునాథుడు సత్యవ్రతుడు గావున సోదరులిద్దఱును 'మేము తిరిగిరాము' అని చెప్పినచో చేతులు జోడించి, 'దయచేసి జనకసుత నైనను అయోధ్యకు పంపుడు' అని ప్రార్థింపుము. సీతాదేవి అడవిదృశ్యములకు భయపడినప్పుడు దానిని అవకాశముగా తీసికొని, ఇట్లు నా సందేశమును వినిపింపుము. 'కుమారీ! నీ అత్తమామలసందేశమును అనుసరించి, ఈ భయంకరవనమునుండి మఱలిరమ్ము. నీవు తండ్రిగారి ఇంటిలోనైనను అత్తగారింటిలోనైనను నీయిష్టప్రకారము నీకు తోచినంతకాలము ఉండవచ్చును.' ఏవిధముగనైనను ఏ ఉపాయములతోడనైనను, ఆమెను అయోధ్యకు తోడ్కొనిరమ్ము. కనీసము సీతమ్మ వచ్చినను నాప్రాణములకు ఆలంబనముదొరకును. లేనిచో పర్యవసానము నా మరణమే. విధి వైపరీత్యమునకు ఎవ్వరును ఏమియు చేయజాలరు." అనియిట్లు పలికిన పిమ్మట "నాకు సీతారామలక్ష్మణులను తెచ్చిచూపుము." అని పల్కుచు దశరథ మహారాజు మూర్ఛితుడాయెను. (చౌ॥ 1-4)

దో- పాఇ రజాయసు నాఇ సిరు, రథు అతి బేగ బనాఇ ।
గయఉ జహాం బాహెర నగర, సీయ సహిత దౌఉ భాఇ ॥ 82 ॥

రాజాజ్ఞను పొందిన సుమంత్రుడు ఆయనకు నమస్కరించి, వెంటనే వేగవంతములైన హయములనుబూన్చిన రథముపై నగరపుపొలిమేరలను చేరెను. అక్కడ సీతారామలక్ష్మణులుండిరి. (దో॥ 82)

చౌ- తబ సుమంత్ర నృప బచన సునాఏ । కరి బినతీ రథ రాము చఢాఏ ॥
చఢి రథ సీయ సహిత దౌఉ భాఈ । చలే హృదయం అవధహి సిరు నాఈ ॥ 1 ॥
చలత రాము లఖి అవధ అనాథా । బికల లోగ సబ లాగే సాథా ॥
కృపాసింధు బహుబిధి సముఝావహిం । ఫిరహిం ప్రేమబస పుని ఫిరి ఆవహిం ॥ 2 ॥
లాగతి అవధ భయావని భారీ । మానహుం కాలరాతి అంధిఆరీ ॥
ఘోర జంతు సమ పుర నర నారీ । డరపహిం ఏకహి ఏక నిహారీ ॥ 3 ॥
ఘర మసాన పరిజన జను భూతా । సుత హిత మీత మనహుం జమదూతా ॥
బాగన్హ బిటప బేలి కుమ్హిలాహీం । సరిత సరోవర దేఖి న జాహీం ॥ 4 ॥

పిదప సుమంత్రుడు శ్రీరామునకు రాజుగారిసందేశమును వినిపించి, రథమును అధిరోహింపుమని ప్రార్థించి, వారిని రథారూఢులుగా జేసెను. అంతట వారు అయోధ్యకు ప్రణమిల్లి, ముందునకుసాగిరి. శ్రీరామచంద్రుడు అయోధ్యను అనాథగా చేసిపోవుట చూచి, వ్యాకులురైన ప్రజలు వారిరథమువెంట పరుగులుదీసిరి. దయామూర్తియైన ఆ రామచంద్రుడు వారికి అనేకవిధముల నచ్చజెప్పి, తిరిగిపొండని పల్కెను. వారు కొంత దూరము అయోధ్యవైపునకునడచి ప్రేమవశమున మఱల శ్రీరాముని అనుసరింపసాగిరి. ఇప్పుడు అయోధ్యలో కాళరాత్రి వ్యాపించినట్లు భయానకవాతావరణము ఏర్పడెను. నగరములోని స్త్రీ పురుషులు ఒకరికిమతియొకరు కూరమృగములుగా కన్పట్టుచుండిరి. వారిగృహములు శ్మశానములవలెను, అందున్నవారు భూతప్రేతములవలెను, మిత్రులు, పుత్రులు, హితైషులు యమదూతలవలెను కనబడసాగిరి. తోటలోని వృక్షములు, లతలు తేజోవిహీనములయ్యెను. నదులు, తటాకములు భయంకరముగా కన్పట్టుచుండెను. (చౌ॥ 1-4)

దో- హయ గయ కోటిన్హ కేలిమృగ, పురపసు చాతక మోర।
పిక రథాంగ సుక సారికా, సారస హంస చకోర ॥ 83 ॥

అసంఖ్యాకములైన ఏనుగులు, గుఱ్ఱములు, వినోదమునకై పెంచిన జింకలు, నగరములోని పశువులు, కోయిలలు, నెమళ్ళు, చిలుకలు, గోర్వంకలు, మైనా పక్షులు, హంసలు, చకోర పక్షులు- (దో॥ 83)

చౌ- రామ బియోగ బికల సబ ఠాఢే । జహఁ తహఁ మనహుఁ చిత్ర లిఖి కాఢే ॥
నగరు సఫల బను గహబర భారీ । ఖగ మృగ బిపుల సకల నర నారీ ॥ 1 ॥
బిధి కైకఈ కిరాతిని కీన్హీ । జెహిఁ దవ దుసహ దసహుఁ దిసి దీన్హీ ॥
సహి న సకే రఘుబర బిరహాగీ । చలే లోగ సబ బ్యాకుల భాగీ ॥ 2 ॥
సబహిఁ బిచారు కీన్హ మన మాహీఁ । రామ లఖన సియ బిను సుఖు నాహీఁ ॥
జహాఁ రాము తహఁ సబుఇ సమాజూ । బిను రఘుబీర అవధ నహిఁ కాజూ ॥ 3 ॥
చలే సాథ అస మంత్రు దృఢాఈ । సుర దుర్లభ సుఖ సదన బిహాఈ ॥
రామ చరన పంకజ ప్రియ జిన్హహీ । బిషయ భోగ బస కరహిఁ కి తిన్హహీ ॥ 4 ॥

శ్రీరాముని యెడబాటునకు కలతచెంది కలవరపాటునకులోనై ఎక్కడివక్కడ చిత్రములోనిబొమ్మలవలె నిలిచిపోయినవి. ఇంతకుముందు నగరమంతయు ఫలవృక్షములతో నిండిన దట్టమైన వనము వలెనుండెను. అందలి స్త్రీపురుషులు, పశు పక్షులు సుఖసంపదలతో హాయిగా నుండిరి. కాని విధాత కైకేయి యనెడి కిరాత స్త్రీని సృష్టించెను. ఆమె ఈ వనమును కాల్చుటకు దశదిశల దుస్సహదావాగ్నులను ప్రజ్వలింపజేసెను. తత్ఫలితముగా ఏర్పడిన శ్రీరామచంద్రుని విరహాగ్నిని భరింపలేక అందఱును వ్యాకులురై పరుగులు దీసిరి. అందఱును తమ తమ మనస్సులలో ఒకే ఆలోచనను కలిగియుండిరి. "సీతారామ లక్ష్మణులు లేనిదే సుఖము లేదు. శ్రీరాముడున్నచోటనే

సమాజము సుఖముగా ఉండును. శ్రీరాముడు లేని అయోధ్యలో మాకేమి పని?"[1] ఇట్లు దృఢనిశ్చయము చేసికొని, వారు శ్రీరాముని అనుసరించిరి. దేవతలకుగూడ అసూయను గలిగించు సుఖశాంతులకు నెలవైన తమఇండ్లనుగూడ వదలి వేసిరి. శ్రీరాముని చరణకమలములను ప్రేమించు వారు విషయభోగములలో చిక్కుపడుదురా? (చౌ॥ 1-4)

దో- బాలక బృద్ధ బిహాఇ గృహఁ, లగే లోగ సబ సాథ।
తమసా తీర నివాసు కియ, ప్రథమ దివస రఘునాథ ॥ 84 ॥

బాలురను వృద్ధులను తమ ఇండ్లలో వదలి, నగర ప్రజలందఱును ఆయనను అనుసరించిరి. శ్రీ రఘురాముడు మొదటి దినమున తమసానదీతీరమున బసచేసెను. (దో॥ 84)

చౌ- రఘుపతి ప్రజా ప్రేమబస దేఖీ । సదయ హృదయఁ దుఖు భయఉ బిసేషీ ॥
కరునామయ రఘునాథ గొసాఁఈ । బేగి పాఇఅహిఁ పీర పరాఈ ॥ 1 ॥
కహి సప్రేమ మృదు బచన సుహాఏ । బహుబిధి రామ లోగ సముఝాఏ ॥
కిఏ ధరమ ఉపదేస ఘనేరే । లోగ ప్రేమ బస ఫిరహిఁ న ఫేరే ॥ 2 ॥
సీలు సనేహు ఛాడి నహిఁ జాఈ । అసమంజస బస భే రఘురాఈ ॥
లోగ సోగ శ్రమ బస గఏ సోఈ । కఛుక దేవమాయాఁ మతి మోఈ ॥ 3 ॥
జబహిఁ జామ జుగ జామిని బీతీ । రామ సచివ సన కహేఉ సప్రీతీ ॥
ఖోజ మారి రథు హాఁకహు తాతా । ఆన ఉపాయఁ బనిహి నహిఁ బాతా ॥ 4 ॥

ప్రేమ (భక్తి) పరవశులైన తనప్రజలను జూచి, దయాళువైన శ్రీరామునిహృదయము ద్రవించెను. శ్రీరామచంద్రప్రభువు కరుణామయుడు. ఇతరుల దుఃఖమును వెంటనే గ్రహించును. ప్రేమపూర్వకముగా కోమలమధురవచనములతో వారికి అనేకవిధముల నచ్చజెప్పెను. ధార్మికమైన ఉపదేశములనిచ్చెను. కాని ప్రేమవిహ్వలురైన వారు తిరిగి పోవుటకు సమ్మతింపలేదు. శ్రీరామచంద్రునియెడగల తమస్నేహశీలములను వారు విడువలేకపోయిరి. శ్రీరాముడు ఇట్టి ధర్మసంకటమున చిక్కుకొనెను. ఆ రాత్రి శోకశ్రమలకారణముగ ప్రజలందఱును నిద్రలో మునిగియుండిరి. దేవతల మాయవలన గూడ వారి బుద్ధి మోహములో పడిపోయెను. రాత్రి రెండు జాములు గడిచిన పిమ్మట శ్రీరామచంద్రుడు ప్రేమపూర్వకముగా సుమంత్రునితో ఇట్లు పలికెను. "తండ్రీ! రథమును ఇచ్చటి నుండియే మఱలించుకొనిపొండు. ఆ రథచక్రముల జాడలుగూడ ఎవ్వరికిని తెలియకుండునట్లు చూడుడు. ఆకారణమున రథము ఏ దిశకు వెళ్లినదియు ఎవ్వరును తెలిసికొన జాలరు. ఇంతకంటె గత్యంతరము లేదు. (చౌ॥ 1-4)

దో- రామ లఖన సియ జాన చఢి, సంభు చరన సిరు నాఇ।
సచివఁ చలాయఉ తురత రథు, ఇత ఉత ఖోజ దురాఇ ॥ 85 ॥

---

1. సీతమ్మ మాయమ్మ, శ్రీరాముడు మాకుతండ్రి ॥ సీతమ్మ ॥
వాతాత్మజ సౌమిత్రి వైన తేయరిపుమర్దన
ధాత భరతాదులు సోదరులు మాకు ఓ మనసా! ॥ సీతమ్మ ॥ (త్యాగరాజ)

శివుని ప్రార్థించి, సీతారామలక్ష్మణులు రథమును అధిరోహించిరి. మంత్రి వెంటనే రథమును అటునిటు త్రిప్పుచు జాడలు గుర్తుపట్టకుండునట్లు చేసెను. (దో॥ 85)

చౌ- జాగే సకల లోగ భఏఁ భోరూ । గే రఘునాథ భయఉ అతి సోరా ॥
రథ కర ఖోజ కతహుఁ నహిఁ పావహిఁ । రామ రామ కహి చహు దిసి ధావహిఁ ॥ 1 ॥
మనహుఁ బారినిధి బూడ జహాజూ । భయఉ బికల బడ బనిక సమాజూ ॥
ఏకహి ఏక దేహిఁ ఉపదేసూ । తజే రామ హమ జాని కలేసూ ॥ 2 ॥
నిందహిఁ ఆపు సరాహహిఁ మీనా । ధిగ జీవను రఘుబీర బిహీనా ॥
జౌఁ పై ప్రియ బియోగు బిధి కీన్హా । తౌ కస మరను న మాగేఁ దీన్హా ॥ 3 ॥
ఏహి బిధి కరత ప్రలాప కలాపా । ఆఏ అవధ భరే పరితాపా ॥
బిషమ బియోగు న జాఇ బఖానా । అవధి ఆస సబ రాఖహిఁ ప్రానా ॥ 4 ॥

తెల్లవారినంతనే నిద్ర నుండి లేచి, సీతారామ లక్ష్మణులను గాంచక ప్రజలు గగ్గోలుపడి, 'రఘునాథుడు వెళ్లిపోయినాడు.' అని పలికిరి. రథచక్రపుజాడలు ఎచ్చటను గన్పింపలేదు. 'రామా! రామా!' అనుచు నలుదెసలకును పరుగెత్తిరి. సముద్రమున ఓడ మునిగినప్పుడు వికలురైనవ్యాపారులస్థితివలె ఆ ప్రజలస్థితి కనపడెను. 'మనము వనవాస క్లేశములకు తట్టుకొన లేమని భావించి, శ్రీరాముడు మనలను ఇచటనే వదలివెళ్లినాడు'- అనుచు వారు పరస్పరము చెప్పికొనసాగిరి. వారు తమనుతాము (అందఱును ఒక్కుమ్మడిగా నిద్రావశులైనందులకు) దూషించుకొనసాగిరి. శ్రీరాముని ఎడబాసి, జీవించుట వ్యర్థము. విధాత మనప్రియతమప్రభువును మననుండి వేఱుచేసి, అతడు మనకు మృత్యువును ఏల ప్రసాదింపలేదు?' అని ఒకొరినొకరు ప్రశ్నించు కొనుచు, (నీటినుండి తీయగానే చనిపోవు) చేపల నెంతో పొగడిరి. ఇట్లు పరిపరి విధములుగా పరితపించుచు వారు అయోధ్యకు తిరిగి వచ్చిరి. వారి విరహబాధ వర్ణనాతీతము. శ్రీరాముడు వనవాసమునుండి తిరిగివచ్చునను ఆశతో వారు జీవించుచుండిరి. (చౌ॥ 1-4)

దో- రామ దరస హిత నేమ బ్రత, లగే కరన నర నారి ।
మనహుఁ కోక కోకీ కమల, దీన బిహీన తమారి ॥ 86 ॥

శ్రీరాముని పునరాగమనమునకై స్త్రీ పురుషులందఱును ఉపవాసాదివ్రతనియమములను పాటింపసాగిరి. సూర్యుడు లేనప్పుడు చక్రవాక పక్షులవలె, కమలముల భంగి, శ్రీరాముడు లేనందున వారు దీనావస్థకు గురియైరి. (దో॥ 86)

చౌ- సీతా సచివ సహిత దోఉ భాఈ । సృంగబేరపుర పహుఁచే జాఈ ॥
ఉతరే రామ దేవసరి దేఖీ । కీన్హ దండవత హరషు బిసేషీ ॥ 1 ॥
లఖన సచివఁ సియఁ కిఏ ప్రనామా । సబహి సహిత సుఖు పాయఉ రామా ॥
గంగ సకల ముద మంగల మూలా । సబ సుఖ కరని హరని సబ సూలా ॥ 2 ॥

కహి కహి కోటిక కథా ప్రసంగా । రాము బిలోకహిఀ గంగ తరంగా ॥
సచివహి అనుజహి ప్రియహి సునాఈ । బిబుధ నదీ మహిమా అధికాఈ ॥ 3 ॥
మజ్జను కీన్హ పంథశ్రమ గయఊ । సుచి జలు పిఅత ముదిత మన భయఊ ॥
సుమిరత జాహి మిటఇ శ్రమ భారూ । తెహి శ్రమ యహ లౌకిక బ్యవహారూ ॥ 4 ॥

సీతాదేవితోడను, మంత్రి తోడను సోదరులిద్దఱును శృంగబేరపురమునకు చేరిరి. అచట సురనదియైన గంగనుజూచి, శ్రీరాముడు రథమునుండి దిగి, సంతోషముతో జాహ్నవికి దండ ప్రణామములాచరించెను. లక్ష్మణుడును, సీతాదేవియు, సుమంత్రుడును గంగాదేవికి ప్రణమిల్లిరి. అందఱును అమితానందమును పొందిరి. భాగీరథి ఆనందస్వరూపిణి, సర్వమంగళములకును ఆలవాలము, సకల సుఖప్రదాయిని, సమస్త దుఃఖములను దూరము చేయునది. గంగాతరంగములను జూచుచు శ్రీరాముడు గంగానదీమహిమలనుగూర్చి పెక్కుకథలను సుమంత్రునకు లక్ష్మణునకు సీతాదేవికి చెప్పెను. తరువాత వారందఱును నదిలో స్నానములాచరించి, ప్రయాణపుబడలికలను దీర్చుకొనిరి. పవిత్రనదీతీర్థమును స్వీకరించుటచే వారిమనస్సులు ప్రసన్నములాయెను. శ్రీరామునినామశ్రవణమాత్రముననే సకలశ్రమలు దూరమగును. అట్టి ప్రభువు స్వచ్ఛందముగా మానవశరీరమును దాల్చి, లౌకిక శ్రమలకు గురియగుట ఆయన లీలావిలాసమే. (చౌ॥ 1-4)

దో- సుద్ధ సచ్చిదానందమయ, కంద భానుకుల కేతు ।
చరిత కరత నర అనుహరత, సంసృతి సాగర సేతు ॥ 87 ॥

శ్రీరామచంద్రుడు సత్త్వ రజస్తమో గుణములకతీతుడైన సచ్చిదానందవిగ్రహుడు. ఐనను అతడు సామాన్య మానవులవలె ప్రవర్తించుచుండెను. సూర్యవంశమునకే ఆయన అలంకారము. మానవులు భవసాగరమును దాటుటకు అతడొకసేతువు. (దో॥ 87)

శ్రీరామ గుహుల సమాగమము

చౌ- యహ సుధి గుహఀ నిషాద జబ పాఈ । ముదిత లిఏ ప్రియ బంధు బోలాఈ ॥
లిఏ ఫల మూల భేఀట భరి భారా । మిలన చలేఉ హియఀ హరషు అపారా ॥ 1 ॥
కరి దండవత భేఀట ధరి ఆగేఀ । ప్రభుహి బిలోకత అతి అనురాగేఀ ॥
సహజ సనేహ బిబస రఘురాఈ । పూఀఛీ కుసల నికట బైఠాఈ ॥ 2 ॥
నాథ కుసల పద పంకజ దేఖేఀ । భయఉఀ భాగభాజన జన లేఖేఀ ॥
దేవ ధరని ధను ధాము తుమ్హారా । మైఀ జను నీచు సహిత పరివారా ॥ 3 ॥
కృపా కరిఅ పుర ధారిఅ పాఊ । థాపిఅ జను సబు లోగు సిహాఊ ॥
కహేహు సత్య సబు సఖా సుజానా । మోహి దీన్హ పితు ఆయసు ఆనా ॥ 4 ॥

నిషాదరాజైన గుహునకు శ్రీరాముని ఆగమనవార్త తెలియగనే అతడు సంతోషముతో తనబంధుమిత్రులను బిలిచి, ఫలమూలాదిఉపాయనములను కావళ్లకు ఎత్తుకొని, శ్రీరాముని దర్శించుటకై అపారహర్షముతో వచ్చెను. కానుకలను ప్రభువుముందుంచి, ఆయనకు ప్రణామములను ఆచరించి, మిక్కిలి భక్తితో దర్శింపసాగెను. శ్రీరామచంద్రుడు అతని సహజ ప్రేమకు వశుడై, దగ్గరకు పిలిచి, కుశలమడిగెను. నిషాదరాజు పలికెను. "ప్రభూ! మీ చరణకమలముల దర్శనమే మా సర్వసుఖములకును మూలము. నేను మిక్కిలి భాగ్యశాలిని. ఈ నేల, సంపదలు, అన్నియు మీవే. నేను, నా పరివారము మీ సామాన్య సేవకులము. దయతో మానగరమునకు (శృంగబేర పురమునకు) విచ్చేసి, ఈ దాసునికీర్తిని ఇనుమడింపజేయుడు. అందఱును నా అదృష్టమును కొనియాడెదరు." శ్రీరామచంద్రుడు పలికెను. "ప్రియమిత్రమా! నీవు లెస్స పలికితివి. కాని తండ్రిగారు నాకొసంగిన ఆజ్ఞవేఱుగా ఉన్నది. (చౌ॥ 1-4)

దో- బరష చారిదస బాసు బన, ముని బ్రత బేషు అహారు।
గ్రామ బాసు నహిఁ ఉచిత సుని, గుహహి భయఉ దుఖు భారు ॥ 88 ॥

నేను మునివేషముతో కందమూలఫలములను భుజించుచు పదునాలుగు సంవత్సరములు వనములలో నివసింపవలెను. గ్రామములోనుండుట నాకు ఉచితముగాదు." ఈ మాటలకు గుహుడు మిగుల దుఃఖితుడాయెను. (దో॥ 88)

చౌ- రామ లఖన సియ రూప నిహారీ । కహహిఁ సప్రేమ గ్రామ నర నారీ ॥
తే పితు మాతు కహహు సఖి కైసే । జిన్హ పఠఏ బన బాలక ఐసే ॥ 1 ॥
ఏక కహహిఁ భల భూపతి కీన్హా । లోయన లాహు హమహి బిధి దీన్హా ॥
తబ నిషాదపతి ఉర అనుమానా । తరు సింసుపా మనోహర జానా ॥ 2 ॥
లై రఘునాథహి ఠాఉఁ దెఖావా । కహేఉ రామ సబ భాఁతి సుహావా ॥
పురజన కరి జోహారు ఘర ఆఏ । రఘుబర సంధ్యా కరన సిధాఏ ॥ 3 ॥
గుహఁ సఁవారి సాఁథరీ డసాఈ । కుస కిసలయ మయ మృదుల సుహాఈ ॥
సుచి ఫల మూల మధుర మృదు జానీ । దోనా భరి భరి రాఖేసి పానీ ॥ 4 ॥

సీతారామలక్ష్మణులసౌందర్యమును జూచి ఆ గ్రామములోని స్త్రీపురుషులు మిక్కిలి సంబరపడి, ఇట్లు చర్చించుకొనిరి. "ఈ సుకుమారులైన బాలకులను అడవులకు పంపిన ఆ తల్లిదండ్రులెట్టివారు? వారిలో ఒకరు "రాజు చేసినది మంచిపనియే. ఈ నెపమున విధాత మనకు నేత్రానందమును గల్గించినాడు". అనిరి. శ్రీరామాదులు బసచేయుటకు నిషాదరాజు ఒక చక్కని శింశుపావృక్షచ్ఛాయలో ఏర్పాట్లు కావించెను. అతడు ఆ రఘువరునకు ఆ స్థానమును చూపెను. రామచంద్రుడు దానిని ఎంతో మెచ్చుకొనెను. నగరప్రజలు వారికి నమస్కరించి ఇండ్లకు చేరిరి. శ్రీరాముడు, సౌమిత్రియు సాయంసంధ్యోపాసన నిర్వర్తించుటకై వెళ్లిరి. గుహుడు మెత్తని చిగురుటాకులతో, కుశలతో చూడముచ్చటైన పరుపును సిద్ధముచేసి, స్వయముగా తీసికొని వచ్చి పఱచెను. నిర్మలమధురఫలములను, మూలములను దొన్నెలలో గొనివచ్చెను. నీటిని గూడ దొన్నెలలో తెచ్చెను. (చౌ॥ 1-4)

దో- సియ సుమంత్ర భ్రాతా సహిత, కంద మూల ఫల ఖాఇ।
సయన కీన్హ రఘుబంసమని, పాయ పలోటత భాఈ ॥ 89 ॥

శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు, సుమంత్రుడు కందమూల ఫలములను ఆరగించిరి. పిదప రఘుకులమణి నిద్రింపగా లక్ష్మణుడు ఆయన పాదముల నొత్తెను. (దో॥ 89)

చౌ- ఉఠే లఖను ప్రభు సోవత జానీ । కహి సచివహి సోవన మృదు బానీ ॥
కఛుక దూరి సజి బాన సరాసన । జాగన లగే బైఠి బీరాసన ॥ 1 ॥
గుహఁ బోలాఇ పాహరూ ప్రతీతీ । ఠావఁ ఠావఁ రాఖే అతి ప్రీతీ ॥
ఆపు లఖన పహిఁ బైఠెఉ జాఈ । కటి భాథీ సర చాప చఢాఈ ॥ 2 ॥
సోవత ప్రభుహి నిహారి నిషాదూ । భయఉ ప్రేమబస హృదయఁ బిషాదూ ॥
తను పులకిత జలు లోచన బహాఈ । బచన సప్రేమ లఖన సన కహాఈ ॥ 3 ॥
భూపతి భవన సుభాయఁ సుహావా । సురపతి సదను న పటతర పావా ॥
మనిమయ రచిత చారు చౌబారే । జను రతిపతి నిజ హాథ సఁవారే ॥ 4 ॥

శ్రీరామచంద్ర ప్రభువు నిద్రింపగానే లక్ష్మణుడు సుమంత్రుని గూడ "నిద్రింపుము" అని చెప్పి, తాను ధనుర్బాణములను గైకొని, అల్లంతదూరమున వీరాసనమున కూర్చొని మేల్కొనియుండెను. గుహుడు విశ్వాసపాత్రులైన కావలాదారులను వేర్వేఱు స్థలములలో నియమించి, తానును స్వయముగా అమ్ములపొదితోను, ధనుర్బాణములతోను లక్ష్మణుని ప్రక్కన కూర్చుండెను. ప్రభువు నిద్రించుటను జూచి, నిషాదరాజుహృదయము ప్రేమవశమున విషాదమునకు లోనయ్యెను. ఐనను శరీరము పులకితమాయెను. కన్నులు చెమర్చెను. లక్ష్మణునితో ప్రేమపూర్వకముగా ఇట్లు పలికెను. " దశరథ మహారాజు ప్రాసాదము సహజముగా మిక్కిలి అందముగా నుండును. దానికి ఇంద్రభవనముగూడ సాటిరాదు. మన్మథుడు స్వయముగా నిర్మించెనా? అనునట్లు ఆ ప్రాసాదము యొక్క పైగదులు (బాల్కనీలు) మణి ఖచితములైనవి. (చౌ॥ 1-4)

దో- సుచి సుబిచిత్ర సుభోగమయ, సుమన సుగంధ సుబాస ।
పలఁగ మంజు మనిదీప జహఁ, సబ బిధి సకల సుపాస ॥ 90 ॥

ఆ భవనములు పవిత్రములు. మధుర భోగపదార్థములతో నిండినవి. పూలసువాసనలతో గుబాళించునవి. చిత్రవిచిత్రములైన మెత్తని పాన్పులు మణిదీపములు, అనేక సౌకర్యములు గలవి. (దో॥ 90)

చౌ- బిబిధ బసన ఉపధాన తురాఈఁ । ఛీర ఫేన మృదు బిసద సుహాఈఁ ॥
తహఁ సియ రాము సయన నిసి కరహీఁ । నిజ ఛబి రతి మనోజ మదు హరహీఁ ॥ 1 ॥
తే సియ రాము సాథరీఁ సోఏ । శ్రమిత బసన బిను జాహిఁ న జోఏ ॥
మాతు పితా పరిజన పురబాసీ । సఖా సుసీల దాస అరు దాసీ ॥ 2 ॥
జోగవహిఁ జిన్హహి ప్రాన కీ నాఈఁ । మహి సోవత తెఇ రామ గోసాఈఁ ॥
పితా జనక జగ బిదిత ప్రభాఊ । ససుర సురేస సఖా రఘురాఊ ॥ 3 ॥

రామచంద్రు పతి సో బైదేహీ । సోవత మహి బిధి బామ న కేహీ ॥
సియ రఘుబీర కి కానన జోగూ । కరమ ప్రధాన సత్య కహ లోగూ ॥ 4 ॥

పరుపులపై పరుచు వస్త్రములు దిండ్లు మొదలగునవి పాలమీగడలవలె స్వచ్ఛమై, సుందరమై, కోమలమై యుండును. అట్టి పరుపులపై అచ్చట నిద్రించుచుండెడివారు. అందచందములలో రతీమన్మథులను గూడ అధః కరించునట్టి సీతారాములు నేడు ఈ ఆకులలములతో ఏర్పఱచబడి వస్త్రములుగూడ లేని చాపపై అలసి సొలసి పరుండినారు. వారిని చూచుటకు గూడ బాధ వేయుచున్నది. వారిని తమ ప్రాణములతో సమానముగా చూచుకొను తల్లిదండ్రులను, కుటుంబసభ్యులను, ప్రజలను, మిత్రులను, దాస, దాసీజనులను వదలి, ఈనాడు ఇచట నేలపై పరుండినారు. జగద్విఖ్యాతినందిన జనకునియంతటి మహారాజునకు కూతురై, ఇంద్ర సఖుడైన దశరథమహారాజునకు కోడలై, పురుషోత్తముడైన శ్రీరామచంద్రునకు పత్నియైన సీతాదేవి నేడు ఇక్కడ భూమిపై శయనించినది. "విధి బలీయమైనది. కర్మ ప్రభావము అధిగమింపరానిది" అని లోకులు పలుకుట నిజమే. సీతారాములు వనవాసమునకు అర్హులా? (చౌ॥ 1-4)

దో- కైకయనందిని మందమతి, కఠిన కుటిలపను కీన్హ ।
జెహిఁ రఘునందన జానకిహి, సుఖ అవసర దుఖ దీన్హ ॥ 91 ॥

నీచబుద్ధిగల కైకేయి తన కుటిలత్వమువలన సుఖింపవలసిన సమయమున సీతారాములను దుఃఖములపాలు చేసినది. (దో॥ 91)

చౌ- భఇ దినకర కుల బిటప కుఠారీ । కుమతి కీన్హ సబ బిస్వ దుఖారీ ॥
భయఉ బిషాదు నిషాదహి భారీ । రామ సీయ మహి సయన నిహారీ ॥ 1 ॥
బోలే లఖన మధుర మృదు బానీ । గ్యాన బిరాగ భగతి రస సానీ ॥
కాహు న కోఉ సుఖ దుఖ కర దాతా । నిజ కృత కరమ భోగ సబు భ్రాతా ॥ 2 ॥
జోగ బియోగ భోగ భల మందా । హిత అనహిత మధ్యమ భ్రమ ఫందా ॥
జనము మరను జహఁ లగి జగ జాలూ । సంపతి బిపతి కరము అరు కాలూ ॥ 3 ॥
ధరని ధాము ధను పుర పరివారూ । సరగు నరకు జహఁ లగి బ్యవహారూ ॥
దేఖిఅ సునిఅ గునిఅ మన మాహీఁ । మోహమూల పరమారథు నాహీఁ ॥ 4 ॥

కైకేయి సూర్యవంశమనెడి వృక్షమునకు ఒక గొడ్డలియైనది. ఆదుర్బుద్ధి ప్రపంచమునే దుఃఖమునముంచినది." సీతారాములు నేలపై పండుకొని యుండుట నిషాదరాజునకు మిక్కిలి విషాదమును కలిగించెను. అపుడు లక్ష్మణుడు జ్ఞానభక్తివైరాగ్యములతోగూడిన మృదుమధుర వచనములు పలికెను. "సోదరా! ఒకరి సుఖములకు గాని దుఃఖములకుగాని మఱియొక రెవ్వరును కారణముకాదు. ప్రతివ్యక్తియు తన కర్మఫలమును తానే అనుభవింపవలయును. సంయోగవియోగములు, సుఖదుఃఖానుభవములు శత్రుమిత్రోదాసీనులు– ఇవియన్నియును

భ్రమపాశములు. జననమరణములు, సంపదలు- ఆపదలు, కర్మలు, కాలములు- ఇవియన్నియును సంసారబంధములు. భూమి, ఇల్లు, ధనము, నగరము, పరివారములు, స్వర్గనరకములు మొదలగునవి, చూచినవి, వినినవి, మనస్సులో ఆలోచించినవి- ఇవియన్నియును అజ్ఞాన జనితములు. నిజముగా ఇవియెవ్వియును సత్యములుగావు. (చౌ॥ 1-4)

దో- సపనేఁ హోఇ భిఖారి నృపు, రంకు నాకపతి హోఇ।
జాగేఁ లాభు న హాని కఛు, తిమి ప్రపంచ జియఁ జోఇ ॥ 92 ॥

ఒకవేళ బిచ్చగాడు స్వప్నములో రాజైనను లేదా ఇంద్రుడు దరిద్రుడైనను మేల్కొనిన పిదప వారికి లాభముగాని, నష్టముగాని ఉండదు. అట్లే దృశ్యప్రపంచవిషయమును మనము గ్రహింపవలెను. (దో॥ 92)

చౌ- అస బిచారి నహిఁ కీజిఅ రోసూ। కాహుహి బాది న దేఇఅ దోసూ ॥
మోహ నిసాఁ సబు సోవనిహారా। దేఖిఅ సపన అనేక ప్రకారా ॥ 1 ॥
ఏహిఁ జగ జామిని జాగహిఁ జోగీ। పరమారథీ ప్రపంచ బియోగీ ॥
జానిఅ తబహిఁ జీవ జగ జాగా। జబ సబ విషయ బిలాస బిరాగా ॥ 2 ॥
హోఇ బిబేకు మోహ భ్రమ భాగా। తబ రఘునాథ చరన అనురాగా ॥
సఖా పరమ పరమారథు ఏహూ। మన క్రమ బచన రామ పద నేహూ ॥ 3 ॥
రామ బ్రహ్మ పరమారథ రూపా। అబిగత అలఖ అనాది అనూపా ॥
సకల బికార రహిత గతభేదా। కహి నిత నేతి నిరూపహిఁ బేదా ॥ 4 ॥

ఇట్లాలోచించి, ఎవ్వరినీ కోపగించుటగాని, దోషారోపణ చేయుటగాని తగదు. అందఱును మోహమనెడి రాత్రిలో నిద్రించువారే. నిద్రించునపుడు అనేక విధములైన స్వప్నములు కలుగును. ఈ జగత్తనెడి రాత్రియందు యోగులు జాగరూకులైయుందురు. వారు పరమార్థమునందులీనమై దృశ్య ప్రపంచమునెడ విరక్తులయ్యెదరు. సంసారభోగవిలాసవస్తువులనుండి విరక్తుడైన వాడే నిజముగా మేల్కొనిన వాడని గ్రహింపవలెను. వివేకవంతుని నుండి మోహభ్రమలు పాఱిపోవును. అపుడు పారమార్థికసత్యజ్ఞానముచే శ్రీరఘునాథునిచరణములయందు ప్రేమ ఏర్పడును. మిత్రమా! మనో వాక్కర్మలచే శ్రీరాముని చరణములయందుగల ప్రేమయే పరమ పురుషార్థము. శ్రీరాముడు పరమార్థ స్వరూపుడైన బ్రహ్మ. అతడు అనిర్దేశ్య స్వరూపుడు, అగోచరుడు, ఆద్యంత రహితుడు, అనుపమసత్యస్వరూపుడు, అవికారుడు, భేద శూన్యుడు. వేదములు నేతి, నేతి యని పల్కుచు అతని స్వరూప నిరూపణమును చేయుచున్నవి. (చౌ॥ 1-4)

దో- భగత భూమి భూసుర సురభి, సుర హిత లాగి కృపాల।
కరత చరిత ధరి మనుజ తను, సునత మిటహిఁ జగ జాల ॥ 93 ॥

కృపాళువైన శ్రీరాముడు భూగోబ్రాహ్మణదేవతాభక్త బృందముల దుఃఖనివారణకై మానవ శరీరము దాల్చి, లీలలు ప్రదర్శించు చుండును. ఆలీలావిశేషములను వినినంత మాత్రముననే భవబంధములు తొలగిపోవును." (దో॥ 93)

మాసపారాయణము-పదునైదవ విరామము

చౌ- సఖా సముఝి అస పరిహరి మోహూ । సియ రఘుబీర చరన రత హోహూ ॥
కహత రామ గున భా భినుసారా । జాగే జగ మంగల సుఖదారా ॥ 1 ॥
సకల సౌచ కరి రామ నహావా । సుచి సుజాన బట ఛీర మగావా ॥
అనుజ సహిత సిర జటా బనాఏ । దేఖి సుమంత్ర నయన జల ఛాఏ ॥ 2 ॥
హృదయఁ దాహు అతి బదన మలీనా । కహ కర జోరి బచన అతి దీనా ॥
నాథ కహేఉ అస కోసలనాథా । లై రథు జాహు రామ కేఁ సాథా ॥ 3 ॥
బను దేఖాఇ సురసరి అన్హవాఈ । ఆనేహు ఫేరి బేగి దోఉ భాఈ ॥
లఖను రాము సియ ఆనేహు ఫేరీ । సంసయ సకల సఁకోచ నిబేరీ ॥ 4 ॥

లక్ష్మణుడు పలికెను. "మిత్రమా! దీనిని గ్రహించి, మోహమును వీడుము. శ్రీరామచంద్రుని చరణములను సేవింపుము." ఈ విధముగా శ్రీరాముని గుణములను వర్ణించు చుండగా తెల్లవారెను. జగత్కల్యాణకరుడు, సుఖప్రదాయకుడు అగు శ్రీరాముడు మేల్కాంచెను. పవిత్రుడు, సచ్ఛీలుడు ఐన శ్రీరాముడు స్నానాది నిత్యకృత్యములనాచరించిన పిమ్మట మఱ్ఱిపాలు తెప్పించెను. తాను, తన తమ్ముడైన లక్ష్మణుడు జటాజూటములను చుట్టుకొనిరి. ఈ దృశ్యమును జూచి, సుమంత్రునిహృదయము పరితపించెను. నేత్రములు సజలములాయెను. విషాదవదనుడై, చేతులు జోడించి, అతడు ఇట్లు విన్నవించెను. "ఓ ప్రభూ! కోసలరాజు దశరథుడు నన్ను ఇట్లు ఆజ్ఞాపించెను. 'రథమును తీసికొని, శ్రీరామునకు అడవి వఱకు తోడుగా వెళ్లుము. అడవిని చూపించి, గంగానదిలో స్నానము చేసినపిమ్మట సోదరులిద్దఱిని ఇంటికి తీసికొని రమ్ము. అన్ని సంశములను, సంకోచములను దూరమొనర్చి, సీతారామలక్ష్మణులను తోడ్కొని రమ్ము.' (చౌ॥ 1-4)

దో- నృప అస కహేఉ గోసాఇఁ జస, కహఇ కరౌఁ బలి సోఇ ।
కరి బినతీ పాయన్హ పరేఉ, దీన్హ బాల జిమి రోఇ ॥ 94 ॥

ప్రభూ! మహారాజు ఈ విధముగా నుడివెను. కాని ఇప్పుడు మీరు చెప్పిన రీతిగా నడచుకొందునని ప్రమాణపూర్వకముగా పల్కుచున్నాను. ఇట్లు విన్నవించి, సుమంత్రుడు శ్రీరామచంద్రుని పాదములపై బడి, బాలుని వలె ఏడ్వసాగెను. (దో॥ 94)

చౌ- తాత కృపా కరి కీజిఅ సోఈ । జాతేఁ అవధ అనాథ న హోఈ ॥
మంత్రిహి రామ ఉఠాఇ ప్రబోధా । తాత ధరమ మతు తుమ్హ సబు సోధా ॥ 1 ॥
సిబి దధీచ హరిచంద నరేసా । సహే ధరమ హిత కోటి కలేసా ॥
రంతిదేవ బలి భూప సుజానా । ధరము ధరేఉ సహి సంకట నానా ॥ 2 ॥
ధరము న దూసర సత్య సమానా । ఆగమ నిగమ పురాన బఖానా ॥
మైఁ సోఇ ధరము సులభ కరి పావా । తజేఁ తిహూఁ పుర అపజసు ఛావా ॥ 3 ॥
సంభావిత కహుఁ అపజస లాహూ । మరన కోటి సమ దారున దాహూ ॥
తుమ్హ సన తాత బహుత కా కహఊఁ । దిఏఁ ఉతరు ఫిరి పాతకు లహఊఁ ॥ 4 ॥

"తండ్రీ! దయచేసి, అయోధ్యను దిక్కులేని దానినిగా చేయవద్దు." శ్రీరాముడు మంత్రిని లేవనెత్తి, ఆయనకు నచ్చజెప్పుచు ఇట్లు పలికెను. మిత్రమా! మీరు అన్ని ధర్మములను బాగుగా తెలిసినవారు. శిబి, దధీచి, హరిశ్చంద్రుడు ధర్మరక్షణకై అనేకకష్టములను సహించిరి. బుద్ధిమంతులైన రంతిదేవుడు, బలిచక్రవర్తి పెక్కు ఇడుమలకు ఓర్చి ధర్మమును పాలించిరి. సత్యపాలనముతో సమానమైన ధర్మము ఏదియును లేదని వేదశాస్త్ర పురాణములు ముక్త కంఠముతో పలుకుచున్నవి. అప్రయత్నముగాలభించిన ఆ ధర్మపాలనావకాశమును హాయిగా పాటించుచున్నాను. ధర్మమును విడిచి పెట్టినచో ముల్లోకములలో అపకీర్తిపాలగుదు. పరువు ప్రతిష్ఠలుగలవానికి అపకీర్తి కోటిమృత్యువులతో తుల్యమగు దారుణసంతాపమును గల్గించును. మిత్రమా! నేనునీకు ఎక్కువగా చెప్పవలసినది యేమున్నది? పెద్దలముందు ఇంతకంటె ఎక్కువగా చెప్పుటయు పాపహేతువేయగును. (చౌ॥ 1-4)

దో- పితు పద గహి కహి కోటి నతి, బినయ కరబ కర జోరి।
చింతా కవనిహు బాత కై, తాత కరిఅ జని మోరి ॥ 95 ॥

మీరు అయోధ్య చేరి తండ్రిగారి పాదములకు ప్రణమిల్లి, అంజలి ఘటించి, నాకు మాటుగా "నన్ను గూర్చి చింతింప వలదు" అని విన్నవింపుడు. (దో॥ 95)

చౌ- తుమ్హ పుని పితు సమ అతి హిత మోరేఁ। బినతీ కరఉఁ తాత కర జోరేఁ॥
సబ బిధి సోఇ కరతబ్య తుమ్హారేఁ। దుఖ న పావ పితు సోచ హమారేఁ ॥ 1 ॥
సుని రఘునాథ సచివ సంబాదూ। భయఉ సపరిజన బికల నిషాదూ॥
పుని కఛు లఖన కహీ కటు బానీ। ప్రభు బరజే బడ అనుచిత జానీ ॥ 2 ॥
సకుచి రామ నిజ సపథ దెవాఈ। లఖన సఁదేసు కహిఅ జని జాఈ॥
కహ సుమంత్రు పుని భూప సఁదేసూ। సహి న సకిహి సియ బిపిన కలేసూ ॥ 3 ॥
జెహి బిధి అవధ ఆవ ఫిరి సీయా। సోఇ రఘుబరహి తుమ్హహి కరనీయా॥
నతరు నిపట అవలంబ బిహీనా। మైఁ న జిఅబ జిమి జల బిను మీనా ॥ 4 ॥

మీరును మా పితృపాదులవలె నా హితమును గోరెడువారు. మా తండ్రిగారు మా కొఱకై విచారపడుచు దుఃఖమగ్నులు కాకుండ చూచెడి బాధ్యత మీపై గూడ ఉన్నదను విషయమును మీరు మరువవలదని, చేతులు జోడించి, మిమ్ముఅర్థించుచున్నాను. "శ్రీరామచంద్రునకును సుమంత్రునకును మధ్యజరిగిన సంభాషణమును విని, నిషాదరాజు, అతనికుటుంబసభ్యులు మిక్కిలి వ్యాకులపడిరి. లక్ష్మణుడు కొన్ని కఠినవచనములను పలికెను. అట్లుపలుకుట అనుచితమని శ్రీరాముడు లక్ష్మణుని వారించెను. లక్ష్మణుని పరుషపుమాటలు ఎవరితోడను చెప్పవలదు. అని "శ్రీరాముడు తనపై ఒట్టు పెట్టుకొని" సుమంత్రునితో వినయముగా పలికెను. సుమంత్రుడు 'సీతాదేవి వనవాసక్లేశములకు తట్టుకొనజాలదు' అని రాజుగారి సందేశమును రామునకు వినిపించెను. కావున "కనీసము సీతాదేవియైనను అయోధ్యకు తిరిగి వచ్చుటకు ఆమెకు నచ్చజెప్పవలెను. లేనిచో రాజుగారు ఎట్టి ఆధారమూ లేక నీటి నుండి బయట పడిన చేపవలె విలవిలలాడెదరు. (చౌ॥ 1-4)

దో- మఇకేఁ ససురేఁ సకల సుఖ, జబహిఁ జహాఁ మను మాన।
తహఁ తబ రహిహి సుఖేన సియ, జబ లగి బిపతి బిహాన ॥ 96 ॥

ఆమె పుట్టింటనైనను మెట్టినింటనైనను ఈ వనవాసకాలము ముగియువఱకు తన యిష్టము వచ్చినచోట సుఖముగా నుండవచ్చును. (దో॥ 96)

చౌ- బినతీ భూప కీన్హ జెహి భాఁతీ । ఆరతి ప్రీతి న సో కహి జాతీ ॥
పితు సందేసు సుని కృపానిధానా । సియహి దీన్హ సిఖ కోటి బిధానా ॥ 1 ॥
సాసు ససుర గుర ప్రియ పరివారూ । ఫిరహు త సబ కర మిటై ఖభారూ ॥
సుని పతి బచన కహతి బైదేహీ । సునహు ప్రానపతి పరమ సనేహీ ॥ 2 ॥
ప్రభు కరునామయ పరమ బిబేకీ । తను తజి రహతి ఛాఁహ కిమి ఛేఁకీ ॥
ప్రభా జాఇ కహఁ భాను బిహాఈ । కహఁ చంద్రికా చందు తజి జాఈ ॥ 3 ॥
పతిహి ప్రేమమయ బినయ సునాఈ । కహతి సచివ సన గిరా సుహాఈ ॥
తుమ్హ పితు ససుర సరిస హితకారీ । ఉతరు దేఉఁ ఫిరి అనుచిత భారీ ॥ 4 ॥

"ప్రేమతో ఈ సందేశమును ఇచ్చుచు రాజుగారు ఎట్టి దైన్యమునకు లోనైయుండిరో తెల్పుటకు మాటలు చాలవు" దయానిధియైన శ్రీరాముడు తండ్రిగారి సందేశము విని, సీతాదేవికి పెక్కువిధముల నచ్చజెప్పుటకు యత్నించెను. "నీవు తిరిగి అయోధ్యకు పోయినచో అత్తమామలు, గురువుగారు, ప్రియజనులు, కుటుంబసభ్యులు మొదలగు వారి అందఱి దుఃఖములు దూరమగును." పతిదేవుని వచనములు విని జానకీ దేవి ఇట్లనెను. "నా ప్రాణనాథా! వినుడు. మీరు కరుణామయులు, పరమజ్ఞానులు. ప్రాణసఖులు. శరీరమునువీడి, దానిఛాయ వేఱుగా ఉండగలదా? తెలుపుడు. సూర్యుని వదలి సూర్యకాంతియు, చంద్రుని వదలి చంద్రికయు వేఱుగా ఉండునా?" ఇట్లు పతిదేవునితో ప్రేమపూర్వకముగా పలికి, మంత్రితో మృదు మధురముగా ఇట్లనెను. "మీరు మా తండ్రిగారివలె, మామగారివలె నా హితమును అభిలషించు వారు. మీ యెదుట మాటకుమాట చెప్పుట ఎంతయు అనుచితము." (చౌ॥ 1-4)

దో- ఆరతి బస సనముఖ భఇఉఁ, బిలగు న మానబ తాత ।
ఆరజసుత పద కమల బిను, బాది జహాఁ లగి నాత ॥ 97 ॥

ఐనప్పటికిని ఆర్తితో నేను మీముందు మాట్లాడుచున్నందులకు మీరు అన్యథా భావింప వలదు. నా ప్రభువు చరణ కమలములకు దూరముగా నాకెట్టి బంధములునూ వ్యర్థమే. (దో॥ 97)

చౌ- పితు బైభవ బిలాస మైఁ డీఠా । నృప మని ముకుట మిలిత పద పీఠా ॥
సుఖనిధాన అస పితు గృహ మోరేఁ । పియ బిహీన మన భావ న భోరేఁ ॥ 1 ॥
ససుర చక్కవఇ కోసలరాఊ । భువన చారిదస ప్రగట ప్రభాఊ ॥
ఆగేఁ హోఇ జెహి సురపతి లేఈ । అరధ సింఘాసన ఆసను దేఈ ॥ 2 ॥
ససుర ఏతాదృస అవధ నివాసూ । ప్రియ పరివారు మాతు సమ సాసూ ॥
బిను రఘుపతి పద పదుమ పరాగా । మోహి కేఉ సపనేహుఁ సుఖద న లాగా ॥ 3 ॥

అగమ పంథ బనభూమి పహారా । కరి కేహరి సర సరిత అపారా ॥
కోల కిరాత కురంగ బిహంగా । మొహి సబ సుఖద ప్రానపతి సంగా ॥ 4 ॥

నా తండ్రిగారిఐశ్వర్యవైభవములను జూచితిని. వారిపాదపీఠమునకు మహారాజు లెల్లరును తమ మణికిరీటములతో ప్రణమిల్లెడి వారు. అట్టి సుఖనిధానమైన నా తండ్రిగారిఇల్లు గూడ నాపతి దేవుడు నాచెంత లేనిచో పొరపాటున నైనను సుఖమునీయదు. కోసలప్రభువులును నాకు మామగారును ఐన దశరథమహారాజుగారి వైభవము, కీర్తి ప్రతిష్ఠలు పదునాలుగు లోకములయందును ప్రసిద్ధములు. దేవేంద్రుడుగూడ వారికి తనఅర్ధసింహాసనమునిచ్చి గౌరవించుచుండును. అట్టి మామగారు, అయోధ్యానివాసులు, ప్రియకుటుంబజనులు, మాతృప్రేమను వర్షించు అత్తగార్లు - వీరందఱును రఘునాథుని చరణ కమల ధూళి లేకుండ నాకు కలలోనైనను ఆనందమును ఈయజాలరు. నా ప్రాణేశ్వరుడు చెంతనుండినచో దుర్గమములైన అడవిత్రోవలు, వనభూములు, కొండలు, నదులు, తటాకములు నాకడ్డుకావు. ఏనుగులు, సింహములు భయంకరములు కానే కావు. జింకలు, పక్షులు ప్రియమిత్రములే యగును. కోలులు, భిల్లులు ఆత్మీయులేయగుదురు. ఇవి యున్నియు నాకు సుఖములను ఇచ్చునవియే యగును. (చౌ॥ 1-4)

దో- సాసు ససుర సన మోరి హుఁతి, బినయ కరబి పరి పాయఁ ।
మోర సోచు జని కరిఅ కఛు, మైఁ బన సుఖీ సుభాయఁ ॥ 98 ॥

నన్నుగూర్చి ఏమాత్రమూ దిగులుపడవలదని నాకుమాఱుగా నా అత్తమామలకు విన్నవింపుడు. సహజముగా నాకు వనములయందు మక్కువ ఎక్కువ. (దో॥ 98)

చౌ- ప్రాననాథ ప్రియ దేవర సాథా । బీర ధురీన ధరేఁ ధను భాథా ॥
నహిఁ మగ శ్రము భ్రము దుఖ మన మోరేఁ । మొహి లగి సోచు కరిఅ జని భోరేఁ ॥ 1 ॥
సుని సుమంత్రు సియ సీతలి బానీ । భయఉ బికల జను ఫని మని హానీ ॥
నయన సూఝ నహిఁ సునఇ న కానా । కహి న సకఇ కఛు అతి అకులానా ॥ 2 ॥
రామ ప్రబోధు కీన్హ బహు భాఁతీ । తదపి హోతి నహిఁ సీతలి ఛాతీ ॥
జతన అనేక సాథ హిత కీన్హే । ఉచిత ఉతర రఘునందన దీన్హే ॥ 3 ॥
మేటి జాఇ నహిఁ రామ రజాఈ । కఠిన కరమగతి కఛు న బసాఈ ॥
రామ లఖన సియ పద సిరు నాఈ । ఫిరేఉ బనిక జిమి మూర గవాఁఈ ॥ 4 ॥

వీరులలో అగ్రగణ్యులైన నా ప్రాణనాథుడు, నా మఱది, ధనుర్బాణధారులై, నాతో గూడి యున్నారు. కావున మార్గాయాసము గాని, భ్రమగాని, మనోవ్యధగాని ఏ మాత్రము నన్ను తాకవు. మీరు పొరపాటునగూడ నన్ను గూర్చి విచారింపకుడు" సీతాదేవి చల్లని మాటలను పలికినను (ఆమె అయోధ్యకు మఱలుటకు సమ్మతింపకుండటచే) సుమంత్రుడు మణిని పోగొట్టుకొన్న సర్పమువలె వికలమనస్కుడాయెను. ఆ స్థితిలో ఆయనకన్నులు కనలేకుండెను. చెవులు వినలేకుండెను, మిక్కిలి పరితాపమువలన ఆయననోట మాటరాకుండెను. శ్రీరాముడు ఆయనను ఎంతగానో ఓదార్చెను. కాని ఆయనమనస్సు ఊరటచెందలేదు. మంత్రి శ్రీరాముని మఱల్చుటకు మిక్కిలి ప్రయత్నించెను. కాని

అందులకు సమ్మతింపక రఘురాముడు ఆయనను తగు రీతిగా సముదాయించెను. శ్రీరాముని ఆజ్ఞ అనుల్లంఘ్యము. కర్మగతి అనివార్యము. అదియెవ్వరికిని స్వాధీనములో ఉండదు. సుమంత్రుడు శ్రీ సీతారామలక్ష్మణులకు శిరసా ప్రణమిల్లి, మూల ధనముతోపాటు సర్వమునుకోల్పోయిన వ్యాపారి వలె వెనుకకు మఱలెను. (చౌ॥ 1-4)

దో- రథు హాఁకేఉ హయ రామ తన, హేరి హేరి హిహినాహిఁ ।
దేఖి నిషాద బిషాదబస, ధునహిఁ సీస పఛితాహిఁ ॥ 99 ॥

సుమంత్రుడు రథాశ్వములను అదలింపగానే అవి శ్రీరామునివైపుచూచుచు సకిలింపసాగెను. ఈ దృశ్యమును గాంచి, నిషాదులెల్లరును విషాదముతో తలలు బాదుకొనుచు దుఃఖింప సాగిరి. (దో॥ 99)

నావికుని అనుగ్రహించుట-నావపై గంగను దాటుట

చౌ- జాసు బియోగ బికల పసు ఐసేఁ । ప్రజా మాతు పితు జిఇహహిఁ కైసేఁ ॥
బరబస రామ సుమంత్రు పఠాఏ । సురసరి తీర ఆపు తబ ఆఏ ॥ 1 ॥
మాగీ నావ న కేవటు ఆనా । కహఇ తుమ్హార మరము మైఁ జానా ॥
చరన కమల రజ కహుఁ సబు కహఈ । మానుష కరని మూరి కఛు అహఈ ॥ 2 ॥
ఛుఅత సిలా భఇ నారి సుహాఈ । పాహన తేఁ న కాఠ కఠినాఈ ॥
తరనిఉముని ఘరినీ హోఇ జాఈ । బాట పరఇ మోరి నావ ఉడాఈ ॥ 3 ॥
ఏహిఁ ప్రతిపాలఉఁ సబు పరివారూ । నహిఁ జానఉఁ కఛు అఉర కబారూ ॥
జౌఁ ప్రభు పార అవసి గా చహహూ । మోహి పద పదుమ పఖారన కహహూ ॥ 4 ॥

నోరులేని మూగ జీవులు సైతము శ్రీరాముని యెడబాటునకు తట్టుకొనలేక వ్యాకుల పాటునకు లోనైనవి. ఇక ప్రజలు, తల్లిదండ్రులు ఆయన వియోగమును ఎట్లు సహింపగలరు? ఎట్లు జీవించియుండ గలరు? శ్రీరామచంద్రుడు ఎట్టకేలకు సుమంత్రుని అయోధ్యకు మఱల్చెను. పిదప ఆయన గంగానదీతీరమునకు జేరెను. గంగను దాటుటకు శ్రీరాముడు నావికుని అడిగెను. కాని అతడు పడవను తీసికొని రాలేదు. సరిగదా ఇట్లు పలికెను. "నాకు మీ రహస్యము తెలియును. మీ చరణకమలధూళిలో మనుష్యులను సృష్టించు మూలికయున్నదని ప్రతీతి. ఆ ధూళి సోకినంతనే ఒక పాషాణము అందమైన స్త్రీగా మాఱినదట! చెక్క ఱాతికంటెను కఠినమైనది కాదు గదా! నా నావగూడ నారీమణి (అహల్యవలె) అయిననో నేను నావను, నా జీవికను గూడ కోల్పోవలసివచ్చును. ఈ నావవలననే నా కుటుంబపోషణ జరుగుచున్నది. ఇది నాకు ప్రాణము. ఏలనన మఱి యొక పని (వృత్తి)ని నేను చేయజాలను. ప్రభూ! నిజముగా మీరు గంగానదిని దాట దలచినచో మొదట మీ చరణములను కడుగనిండు. (చౌ॥ 1-4)

ఛం- పద కమల ధోఇ చఢాఇ నావ న నాథ ఉతరాఈ చహౌఁ ।
మోహి రామ రాఉరి ఆన దసరథ సపథ సబ సాచీ కహౌఁ ॥

బరు తీర మారహిం లఖను పై జబ లగి న పాయ పఖారిహౌం ।
తబ లగి న తులసీదాస నాథ కృపాల పారు ఉతారిహౌం ॥

ఓ ప్రభూ! మీచరణకమలములను కడిగినతరువాతనే మిమ్ములను నావను ఎక్కనిచ్చెదను. నాకు సుంకము అక్కరలేదు. మీమీద, దశరథ మహారాజుపైన ప్రమాణముచేసి నిజము పల్కుచున్నాను. లక్ష్మణుడు తనబాణములతో నన్ను కొట్టినను కొట్టనిమ్ము. ఓతులసీ దాస ప్రభూ! కృపాళూ! మీ కాళ్లు కడుగనంత వఱకు మిమ్ము నదిని దాటింపను. (ఛం)

సో- సుని కేవట కే బైన, ప్రేమ లపేటే అటపటే ।
బిహసే కరునాఐన, చితఇ జానకీ లఖన తన ॥ 100 ॥

పడవ వాని మాటలు నర్మగర్భితములు. ప్రేమ పూర్ణములు. దయానిధియైన శ్రీరాముడు ఆ మాటల ఆంతర్యమును గ్రహించి, జానకీదేవివైపును లక్ష్మణునివైపును జూచి నవ్వెను. (సో॥ 100)

చౌ- కృపాసింధు బోలే ముసుకాఈ । సోఇ కరు జెహి తవ నావ న జాఈ ॥
బేగి ఆను జల పాయ పఖారూ । హోత బిలంబు ఉతారహి పారూ ॥ 1 ॥
జాసు నామ సుమిరత ఏక బారా । ఉతరహిం నర భవసింధు అపారా ॥
సోఇ కృపాలు కేవటహి నిహోరా । జెహిం జగు కియ తిహుం పగహు తె థోరా ॥ 2 ॥
పద నఖ నిరఖి దేవసరి హరషీ । సుని ప్రభు బచన మోహం మతి కరషీ ॥
కేవట రామ రజాయసు పావా । పాని కఠవతా భరి లెఇ ఆవా ॥ 3 ॥
అతి ఆనంద ఉమగి అనురాగా । చరన సరోజ పఖారన లాగా ॥
బరషి సుమన సుర సకల సిహాహీం । ఏహి సమ పున్యపుంజ కోఉ నాహీం ॥ 4 ॥

దయాళువైన శ్రీరాముడు చిఱునవ్వులొలుకుచు పడవవానితో ఇట్లనెను. "సోదరా! నీ నావను రక్షించుచర్యనే చేయుము. త్వరగా నీళ్లు తెచ్చి కాళ్లు కడుగుము. ఆలస్యమగుచున్నది. మమ్ము నదిని దాటింపుము." శ్రీరాముని యొక్క నామస్మరణమాత్రముననే మనుజుడు అపార భవసాగరమును దాటును. ఆయన వామనావతారమున ముల్లోకములను తన మూడు పాదములకంటెను చిన్నవని నిరూపించెను. అట్టి కృపాళువైన శ్రీరామచంద్రుడు గంగానదిని దాటుటకు ఒక పడవవానిని ప్రార్థించుచున్నాడు. ప్రభువు మాటలనువిని, ఆ విష్ణుమూర్తియేనా? ఈ నావికుని ప్రార్థించుచున్నది.' అని గంగ తలంచెను. వెంటనే ఆమె మనస్సు ప్రభువు కృప వైపునకు ఆకర్షిత మయ్యెను. బలిచక్రవర్తి యొక్క తలపై మోపినపాదమునే కడుగుమని ఒక నావికుని అతనిపై తన కృపను ప్రసరింప జేయుటకు అడుగుచున్నాడు నిజముగా ప్రభువెంత దయాళువు?" ఇట్లాలోచించుచు గంగ శ్రీ రామపాదనఖములను జూచి, అవితన పుట్టుక స్థానములని గుర్తించి, ఎంతయో పొంగిపోయెను. శ్రీరాముని ఆజ్ఞతో నావికుడు ఒక చెక్కగిన్నెలో నీళ్లు తెచ్చెను. అతడు ప్రేమ పూరితమనస్కుడై, పరమానందభరితుడై భగవంతుని చరణములను కడిగెను. దేవతలు విరులజల్లులుగురిపించుచు "ఈయనతో సరితూగగల పుణ్యపురుషుడు లేడు" అని ఆయనను ప్రశంసించిరి.

(చౌ॥ 1-4)

దో- పద పఖారి జలు పాన కరి, ఆపు సహిత పరివార ।
పితర పారు కరి ప్రభుహి పుని, ముదిత గయఉ లెఇ పార ॥ 101 ॥

శ్రీరామచంద్రుని చరణములను కడిగి నావికుడు ఆ పాదతీర్థమును తన పరివారముతో గూడి స్వీకరించెను. తత్పుణ్యప్రభావమున వాని పితరులును భవసాగరమును దాటిరి. పిమ్మట ఆనందోత్సాహములతో ఆ పడవవాడు సీతారామలక్ష్మణులను గంగానదిని దాటించెను. (దో॥ 101)

చౌ- ఉతరి ఠాఢ భఏ సురసరి రేతా । సీయ రాము గుహ లఖన సమేతా ॥
కేవట ఉతరి దండవత కీన్హా । ప్రభుహి సకుచ ఏహి నహిఁ కఛు దీన్హా ॥ 1 ॥
పియ హియ కీ సియ జాననిహారీ । మని ముదరీ మన ముదిత ఉతారీ ॥
కహెఉ కృపాల లేహి ఉతరాఈ । కేవట చరన గహే అకులాఈ ॥ 2 ॥
నాథ ఆజు మైఁ కాహ న పావా । మిటే దోష దుఖ దారిద దావా ॥
బహుత కాల మైఁ కీన్హి మజూరీ । ఆజు దీన్హ బిధి బని భలి భూరీ ॥ 3 ॥
అబ కఛు నాథ న చాహిఅ మోరేఁ । దీనదయాల అనుగ్రహ తోరేఁ ॥
ఫిరతీ బార మోహి జో దేబా । సో ప్రసాదు మైఁ సిర ధరి లేబా ॥ 4 ॥

నిషాద రాజైన గుహునితో, లక్ష్మణునితో సీతారాములు పడవను దిగి, భాగీరథీ తీరమున నిలిచిరి. పడవవాడును పడవనుండి దిగి, శ్రీరామునకు నమస్కరించెను. అది చూచి శ్రీరాముడు నావికునకు బహుమతి నీయ దలచెను. తన పతిమనమునందలి భావమును పసిగట్టిన సీతాదేవి రత్న ఖచితమైన ఉంగరమును దీసెను. శ్రీరాముడు నావికునితో "నీ సుంకమును దీసికొనుము" అని పలికెను. నావికుడు అందులకు నొచ్చుకొని, ప్రభుపాదములను పట్టుకొని, పలికెను. "ప్రభూ! నేను ఈనాడు మీనుండి పొందనిది ఏమున్నది? నా పాపములు, దుఃఖము, దారిద్ర్యము అన్నియు నానుండి దూరమైనవి. నా జీవిక కొఱకై చాలాకాలమునుండి శ్రమపడుచుంటిని. కాని విధాత నిజముగా నాకు ఈనాడే సంతృప్తికరముగా ప్రతిఫలములనిచ్చినాడు. ప్రభూ! దీనావనా! నీ అనుగ్రహముతప్ప నాకు ఇంకేమియు అక్కఱలేదు. మీరు తిరిగి వచ్చునప్పుడు మీరేమిచ్చినను ఆ ప్రసాదమును నేను స్వీకరించెదను.

(చౌ॥ 1-4)

దో- బహుత కీన్హ ప్రభు లఖన సియఁ, నహిఁ కఛు కేవటు లేఇ ।
బిదా కీన్హ కరునాయతన, భగతి బిమల బరు దేఇ ॥ 102 ॥

శ్రీరామచంద్ర ప్రభువు, సీతాదేవి, లక్ష్మణుడు ఎంతగా బలవంతము చేసినను నావికుడేమియు తీసికొనలేదు. కరుణానిధియైన శ్రీరాముడు అతనికి నిర్మల భక్తిని వరముగా అనుగ్రహించి, వీడ్కొనెను. (దో॥ 102)

చౌ- తబ మజ్జను కరి రఘుకులనాథా । పూజి పారథివ నాయఉ మాథా ॥
సియఁ సురసరిహి కహెఉ కర జోరీ । మాతు మనోరథ పురఉబి మోరీ ॥ 1 ॥

పతి దేవర సంగ కుసల బహోరీ । ఆఇ కరౌం జెహిం పూజా తోరీ ॥
సుని సియ బినయ ప్రేమ రస సానీ । భఇ తబ బిమల బారి బర బానీ ॥ 2 ॥
సును రఘుబీర ప్రియా బైదేహీ । తవ ప్రభాఉ జగ బిదిత న కేహీ ॥
లోకప హోహిం బిలోకత తోరేం । తోహి సేవహిం సబ సిధి కర జోరేం ॥ 3 ॥
తుమ్హ జో హమహి బడి బినయ సునాఈ । కృపా కీన్హి మోహి దీన్హి బడాఈ ॥
తదపి దేబి మైం దేబి అసీసా । సఫల హోన హిత నిజ బాగీసా ॥ 4 ॥

పిదప రఘునాథుడు స్నానమాచరించి, పార్థివ పూజనొనర్చి, పరమశివునకు ప్రణమిల్లెను. సీతాదేవి గంగాదేవిని పూజించి, అంజలి ఘటించి, "మాతా! నా మనోరథమును పూర్తి చేయుము. మఱల నా పతిదేవునితో, మఱదితో తిరిగి వచ్చి, నీకు పూజలొనర్తును." అని ప్రార్థించెను. సీతాదేవి యొక్క ప్రేమపూర్వక ప్రార్థనను విని, నిర్మలగంగాజలములనుండి ఒక దివ్యవాణి వినిపించెను. "రఘురాముని ప్రియపత్నీ! ఓ సీతా ! నీ మహత్త్వమును ఈ జగత్తున ఎఱుంగని వారెవరు? నీ కృపాదృష్టి సోకినంతనే జనులు లోకపాలకులగుదురు. సర్వ సిద్ధులును కరములు మోడ్చి, నీకు ఊడిగములు చేయుచుండును. నీవు వినయముతో నన్ను ప్రార్థించి, నా అపారకృపను నాపై ప్రసరింపచేసితివి. నాకు ఔన్నత్యమును కూర్చితివి. నావాణిని సఫలమొనర్చు కొనుటకు నీకు మంగళవచనములు పలుకుచున్నాను. (చౌ॥ 1-4)

దో- ప్రాననాథ దేవర సహిత, కుసల కోసలా ఆఇ ।
పూజిహి సబ మనకామనా, సుజసు రహిహి జగ ఛాఇ ॥ 103 ॥

నీవు నీప్రాణేశ్వరునితో, మఱదితో క్షేమముగా అయోధ్యకు తిరిగిరాగలవు. నీ మనోరథములన్నియును నెఱవేఱును. నీ కీర్తి ప్రపంచమునందంతటను వ్యాపించును. (దో॥ 103)

చౌ- గంగ బచన సుని మంగల మూలా । ముదిత సీయ సురసరి అనుకూలా ॥
తబ ప్రభు గుహహి కహేఉ ఘర జాహూ । సునత సూఖ ముఖు భా ఉర దాహూ ॥ 1 ॥
దీన బచన గుహ కహ కర జోరీ । బినయ సునహు రఘుకులమని మోరీ ॥
నాథ సాథ రహి పంథు దెఖాఈ । కరి దిన చారి చరన సెవకాఈ ॥ 2 ॥
జెహిం బన జాఇ రహబ రఘురాఈ । పరనకుటీ మైం కరబి సుహాఈ ॥
తబ మోహి కహం జసి దేబ రజాఈ । సోఇ కరిహఉం రఘుబీర దొహాఈ ॥ 3 ॥
సహజ సనేహ రామ లఖి తాసూ । సంగ లీన్హ గుహ హృదయం హులాసూ ॥
పుని గుహం గ్యాతి బోలి సబ లీన్హే । కరి పరితోషు బిదా తబ కీన్హే ॥ 4 ॥

మంగళకరములైన ఈ పల్కులను విని, దేవనదీ వచనములు శుభంకరములని విశ్వసించి, సీతాదేవి సంతోషించెను. పిదప శ్రీరామచంద్రుడు గుహుని 'తిరిగి పొమ్ము' అని చెప్పెను. ఆ మాట చెవిసోకినంతనే అతనిముఖము పాలిపోయెను. హృదయము పరితపించెను. చేతులు జోడించి, గుహుడు దీనముగా వేడుకొనెను. "ఓ రఘుకుల శిరోమణీ! నాదొక విన్నపము. నేను కొన్నిదినములు మీతోపాటు ఉండి, మీకు దారి చూపుచు

మీపాదపద్మముల సేవచేసెదను. మీరున్న వనములలో మీకై పర్ణకుటీరములను నిర్మించుచుందును. పిదప మీ ఆజ్ఞానుసారము నడచుకొందును అని ప్రమాణము చేయుచున్నాను." అతనిసహజస్నేహసౌశీల్యములను జూచి, శ్రీరామచంద్రుడు అతనిని తనతో వచ్చుటకు అనుమతించెను. గుహునిహృదయము ఆనందముతో ఉప్పొంగెను. పిమ్మట గుహుడు తనవారినందఱిని పిలిచి, తగిన మాటలతో సంతృప్తుల గావించి, వారిని గృహోన్ముఖులజేసెను. (చౌ॥ 1-4)

దో- తబ గనపతి సివ సుమిరి ప్రభు, నాఇ సురసరిహి మాథ ।
సఖా అనుజ సియ సహిత బన, గవను కీన్హ రఘునాథ ॥ **104** ॥

పిమ్మట శ్రీరామచంద్రప్రభువు గణపతిని, శివుని స్మరించి, గంగాదేవికి ప్రణమిల్లి, గుహునితో, లక్ష్మణునితో, సీతాదేవితో గూడి వనములకు బయలు దేఱెను. (దో॥ 104)

శ్రీరాముడు ప్రయాగను చేరుట-భరద్వాజుని దర్శించుట

చౌ- తేహి దిన భయఉ బిటప తర బాసూ । లఖన సఖాఁ సబ కీన్హ సుపాసూ ॥
ప్రాత ప్రాతకృత కరి రఘురాఈ । తీరథరాజు దీఖ ప్రభు జాఈ ॥ 1 ॥
సచివ సత్య శ్రద్ధా ప్రియ నారీ । మాధవ సరిస మీతు హితకారీ ॥
చారి పదారథ భరా భఁడారూ । పున్య ప్రదేస దేస అతి చారూ ॥ 2 ॥
ఛేత్రు అగమ గఢు గాఢ సుహావా । సపనెహుఁ నహిఁ ప్రతిపచ్ఛిన్హ పావా ॥
సేన సకల తీరథ బర బీరా । కలుష అనీక దలన రనధీరా ॥ 3 ॥
సంగము సింహాసను సుఠి సోహా । ఛత్రు అఖయబటు ముని మను మోహా ॥
చవఁర జమున అరు గంగ తరంగా । దేఖి హోహిఁ దుఖ దారిద భంగా ॥ 4 ॥

ఆనాడు ప్రభువు సీతాదేవితో గూడ ఒక చెట్టు క్రింద నివసించెను. లక్ష్మణుడు, గుహుడు వారికి అనుకూలమైన ఏర్పాట్లు కావించిరి. ప్రాతఃకాలమున శ్రీరాముడు శౌచస్నానాదులాచరించి, అచటినుండి బయలుదేఱి, తీర్థములకురాజైన ప్రయాగకు చేరెను. ఈ తీర్థ రాజమునకు సత్యమే మంత్రి, విశ్వాసము అతనిభార్య. వేణీమాధవుడు అతనిస్నేహితుడు. నాలుగు పురుషార్థములును అతనిసంపదలు. గంగాయమునాసంగమప్రదేశమే అతని రాజ్యము. ఆ పుణ్యభూమి దుర్గమము, దృఢము, బలమైన కోట. ఎట్టి శత్రువులును స్వప్నములో గూడ అచట అడుగిడలేరు. సకలతీర్థములును ఈ తీర్థరాజము యొక్క యోధులు. వారు పాపములనెడి శత్రువులను పాఱద్రోలురణధీరులు. గంగా యమునా సరస్వతీ సంగమస్థానమే ఆ తీర్థరాజ సింహాసనము. మునుల మనస్సులను ముగ్ధులగావించు అక్షయవటము అతనిఛత్రము. గంగా యమునా తరంగములాయన చామరములు, వాటిదర్శనమే దుఃఖములను, దారిద్ర్యములను దూరము చేయును. (చౌ॥ 1-4)

దో- సేవహిఁ సుకృతీ సాధు సుచి, పావహిఁ సబ మనకామ।
బందీ బేద పురాన గన, కహహిఁ బిమల గున గ్రామ ॥ 105 ॥

పుణ్యాత్ములును, పవిత్రమనస్కులునైన సాధువులును ఆ తీర్థరాజమును సేవించి, తమ మనోరథములను పొందెదరు. వేదపురాణములు అతని వందిమాగధులు. వారతని నిర్మల గుణములను గానము చేసెదరు. (దో॥ 105)

చౌ- కో కహి సకఇ ప్రయాగ ప్రభాఊ । కలుష పుంజ కుంజర మృగరాఊ ॥
అస తీరథపతి దేఖి సుహావా । సుఖ సాగర రఘుబర సుఖు పావా ॥ 1 ॥
కహి సియ లఖనహి సఖహి సునాఈ । శ్రీముఖ తీరథరాజ బడాఈ ॥
కరి ప్రనాము దేఖత బన బాగా । కహత మహాతమ అతి అనురాగా ॥ 2 ॥
ఎహి బిధి ఆఇ బిలోకీ బేనీ । సుమిరత సకల సుమంగల దేనీ ॥
ముదిత నహాఇ కీన్హి సివ సేవా । పూజి జథాబిధి తీరథ దేవా ॥ 3 ॥
తబ ప్రభు భరద్వాజ పహిఁ ఆఏ । కరత దండవత ముని ఉర లాఏ ॥
ముని మన మోద న కఛు కహి జాఈ । బ్రహ్మానంద రాసి జను పాఈ ॥ 4 ॥

పాపములనెడి గజసమూహములను హతమార్చు సింహమగు ప్రయాగరాజు మాహాత్మ్యమును ఎవరు వర్ణింపగలరు. ఇట్టి శోభాసంపన్నమైన తీర్థరాజమును జూచి, సుఖసాగరుడైన శ్రీరాముడు ఆనందమున మునిగెను. ఆయన ఆ తీర్థరాజమహిమను సీతాదేవికిని, లక్ష్మణునకును, గుహునకును స్వయముగా వినిపించెను. ఆ తీర్థరాజమునకు నమస్కరించి, అచటి వనములను, ఉపవనములను దర్శించి, వాటిమహిమను మిక్కిలి ప్రేమాదరములతో వర్ణించెను. స్మరణ మాత్రముననే సకలశుభములనొసగెడి ఆ త్రివేణీ సంగమమును శ్రీరాముడు తనివిదీర దర్శించెను. అందు స్నానమాచరించి, భక్తి ప్రపత్తులతో పరమశివుని, తీర్థదేవతలను ఆరాధించెను. పిదప శ్రీరామచంద్రుడు భరద్వాజమునియొద్దకు వెళ్లి, దండప్రణామములను ఆచరించెను. ముని బ్రహ్మానందభరితుడై శ్రీరాముని ఆలింగనము చేసికొనెను. (చౌ॥ 1-4)

దో- దీన్హి అసీస మునీస ఉర, అతి అనందు అస జాని ।
లోచన గోచర సుకృత ఫల, మనహుఁ కిఏ బిధి ఆని ॥ 106 ॥

భరద్వాజ మహర్షి శ్రీరాముని ఆశీర్వదించెను. శ్రీ సీతారామలక్ష్మణులదర్శనముద్వారా తమపుణ్యఫలములను అన్నింటిని విధాత ఆ దినముననే తమకు అనుగ్రహించినట్లు భావించి, ముని మిక్కిలి సంతసించెను. (దో॥ 106)

చౌ- కుసల ప్రస్న కరి ఆసన దీన్హే । పూజి ప్రేమ పరిపూరన కీన్హే ॥
కంద మూల ఫల అంకుర నీకే । దిఏ ఆని ముని మనహుఁ అమీ కే ॥ 1 ॥
సీయ లఖన జన సహిత సుహాఏ । అతి రుచి రామ మూల ఫల ఖాఏ ॥
భఏ బిగతశ్రమ రాము సుఖారే । భరద్వాజ మృదు బచన ఉచారే ॥ 2 ॥

ఆజు సుఫల తపు తీరథ త్యాగూ । ఆజు సుఫల జప జోగ బిరాగూ ॥
సఫల సకల సుభ సాధన సాజూ । రామ తుమ్హహి అవలోకత ఆజూ ॥ 3 ॥
లాభ అవధి సుఖ అవధి న దూజీ । తుమ్హరేఁ దరస ఆస సబ పూజీ ॥
అబ కరి కృపా దేహు బర ఏహూ । నిజ పద సరసిజ సహజ సనేహూ ॥ 4 ॥

క్షేమసమాచారములను తెలిసికొనిన పిమ్మట ముని శ్రీరామునకు ఉచితాసనమును సమకూర్చి, భక్తితో పూజించి, ఆయనను సంతృప్తుని గావించెను. అమృతతుల్యములై రుచికరములైన కందమూలఫలములను, అంకురములను సమర్పించెను. సీతా లక్ష్మణ గుహులతో గూడి శ్రీరామచంద్రుడు ఆ పదార్థములను ప్రీతితో ఆరగించెను. సేదదీరి ప్రభువు ప్రశాంత చిత్తుడాయెను. భరద్వాజుడు ఆయనతో మృదువుగా ఇట్లనెను. "రామా! నీ దర్శనము వలన నాతపస్సు, తీర్థసేవనము, త్యాగము నేడు సఫలములైనవి. నా జపము, యోగము, వైరాగ్యము సాఫల్యమును పొందినవి. నేనొనర్చిన పుణ్యకార్యములకు ఫలము లభించినది. ఇంత కంటె అధికమైన సుఖలాభములేముండును? నీ దర్శనముతో నా మనోరథములన్నియును నెఱవేఱినవి, అంతే గాదు నా జన్మమే ధన్యమైనది. నీ చరణకమలములయందే నాకు సహజ భక్తి కలుగునట్లు దయతో వరమును ప్రసాదింపుడు.
(చౌ॥ 1-4)

దో- కరమ బచన మన ఛాడి ఛలు, జబ లగి జను న తుమ్హార ।
తబ లగి సుఖు సపనేహుఁ నహీఁ, కిఏఁ కోటి ఉపచార ॥ 107 ॥

మనో వాక్కాయకర్మలచే నీపై అనన్యభక్తి కలిగియున్ననేతప్ప మానవుడెన్ని ఉపాయములు చేసినను అతనికి కలలోగూడ సుఖశాంతులు కలుగవు. (దో॥ 107)

చౌ- సుని ముని బచన రాము సకుచానే । భావ భగతి ఆనంద అఘానే ॥
తబ రఘుబర ముని సుజసు సుహావా । కోటి భాఁతి కహి సబహి సునావా ॥ 1 ॥
సో బడ సో సబ గున గన గేహూ । జెహి మునీస తుమ్హ ఆదర దేహూ ॥
ముని రఘుబీర పరసపర నవహీఁ । బచన అగోచర సుఖు అనుభవహీఁ ॥ 2 ॥
యహ సుధి పాఇ ప్రయాగ నివాసీ । బటు తాపస ముని సిద్ధ ఉదాసీ ॥
భరద్వాజ ఆశ్రమ సబ ఆఏ । దేఖన దసరథ సుఅన సుహాఏ ॥ 3 ॥
రామ ప్రనామ కీన్హ సబ కాహూ । ముదిత భఏ లహి లోయన లాహూ ॥
దేహిఁ అసీస పరమ సుఖు పాఈ । ఫిరే సరాహత సుందరతాఈ ॥ 4 ॥

మునివచనములకు శ్రీరాముడు కొంతసిగ్గుపడెను. కాని ఆయనయొక్కభక్తి భావమునకు మిక్కిలి సంతృప్తుడాయెను. పిదప రఘువీరుడు భరద్వాజునియశమును వేనోళ్ల పొగడెను. "మునీశ్వరా! మీ ఆదరణకుపాత్రుడైనవాడు గుణాఢ్యుడు, ఉత్తముడు. "ఈ విధమైన సంభాషణలతో శ్రీరాముడును,

భరద్వాజమహర్షియు పరస్పరము ప్రేమాదరములతో వినమ్రముగా నమస్కరించు కొనిరి. వారు పొందిన ఆనందమునకు మేరయే లేకుండెను. శ్రీరాముని రాకను విని, ప్రయాగలోని బ్రహ్మచారులు, తపోధనులు, మునులు, సిద్ధులు, సన్న్యాసులు మొదలగు వారందఱును దశరథ కుమారులను చూచుటకై భరద్వాజాశ్రమమునకు వచ్చిరి. శ్రీరామచంద్రుడు అందఱికిని నమస్కరించెను. వారికి నేత్రానందమును కలిగించెను. వారు సీతారామలక్ష్మణుల సౌందర్యములను మెచ్చుకొని, ఆశీర్వదించి,హర్షముతో వెళ్లిపోయిరి. (చౌ॥ 1-4)

దో- రామ కీన్హ బిశ్రామ నిసి, ప్రాత ప్రయాగ నహాఇ।
చలే సహిత సియ లఖన జన, ముదిత మునిహి సిరు నాఇ ॥ 108 ॥

శ్రీరాముడు ఆ రాత్రి ఆ ఆశ్రమమునందే విశ్రమించెను. ఉదయమున ప్రయాగలో స్నానమాచరించి, ప్రసన్నచిత్తుడై, మునికి నమస్కరించి, సీతాలక్ష్మణగుహులతో ముందునకు సాగెను. (దో॥ 108)

చౌ- రామ సప్రేమ కహేఉ ముని పాహీఀ । నాథ కహిఅ హమ కెహి మగ జాహీఀ ॥
ముని మన బిహసి రామ సన కహహీఀ । సుగమ సకల మగ తుమ్హ కహుఀ అహహీఀ ॥ 1 ॥
సాథ లాగి ముని సిష్య బోలాఏ । సుని మన ముదిత పచాసక ఆఏ ॥
సబన్హి రామ పర ప్రేమ అపారా । సకల కహహిఀ మగు దీఖ హమారా ॥ 2 ॥
ముని బటు చారి సంగ తబ దీన్హే । జిన్హ బహు జనమ సుకృత సబ కీన్హే ॥
కరి ప్రనాము రిషి ఆయసు పాఈ । ప్రముదిత హృదయఀ చలే రఘురాఈ ॥ 3 ॥
గ్రామ నికట జబ నికసహిఀ జాఈ । దేఖహిఀ దరసు నారి నర ధాఈ ॥
హోహిఀ సనాథ జనమ ఫలు పాఈ । ఫిరహిఀ దుఖిత మను సంగ పఠాఈ ॥ 4 ॥

అటనుండి బయలుదేఱుటకుముందు శ్రీరామచంద్రుడు సాదరముగా ఆ మునీశ్వరునితో "ప్రభూ! మేము ఏ దారిన వెళ్లవలెనో తెల్పుడు" అని పలికెను. ముని మనస్సులో నవ్వుకొని "నీకు అన్ని మార్గములును సుగమములే" అనియనెను. శ్రీరామునకు దారిచూపుటకై భరద్వాజుడు తనశిష్యులను పిలిచెను. వెంటనే పెక్కుమంది శిష్యులు అచ్చటికి చేరిరి. వారందఱికిని శ్రీరామునిపైగల ప్రేమ అపారము. కావున అందఱును "త్రోవ మాకు తెలియును, మాకు తెలియును" అనిరి. అపుడు భరద్వాజమహర్షి వారిలో నలుగురు బ్రహ్మచారులను శ్రీరామునకు తోడుగా నిచ్చెను. శ్రీరామునకు మార్గమును జూపుటయు, ఆ విధముగనైనను శ్రీరాముని సాంగత్యము లభించుటయు నిజముగా అనేకజన్మలలో చేసికొనిన తమపుణ్య ఫలముగా వారు భావించిరి. శ్రీ రఘునాథుడు మునికి నమస్కరించి, ఆయన అనుజ్ఞను పొంది, ప్రసన్న చిత్తుడై అటనుండి బయలు దేఱెను. వారేదైననొక గ్రామమును సమీపించినపుడు అచటి స్త్రీ పురుషులెల్లరును వారిదర్శనములకై పరుగెత్తుకొనివచ్చుచుండిరి. వారు తమజన్మలు సఫలములైనట్లు తలంచుచుండిరి. కొంతదూరము వారిని అనుగమించుచువచ్చిరి. తాము ధన్యులైనట్లు తలచి పొంగిపోవుచుండిరి. విధిలేక విచారముతో గృహోన్ముఖులగుచుండిరి. (చౌ॥ 1-4)

దో- బిదా కిఏ బటు బినయ కరి, ఫిరే పాఇ మన కామ।
ఉతరి నహాఏ జమున జల, జో సరీర సమ స్యామ ॥ 109 ॥

కొంతదూరము వెళ్లినపిదప శ్రీరామచంద్రుడు 'ఇంక మఱలిపొండు' అని అబ్రహ్మవారులకు విన్నవించెను. వారు తమ మనోవాంఛితమైన అనన్యభక్తిని పొంది, మఱలిరి. నీలవర్ణశోభలతో విలసిల్లుచున్న యమునాజలములలో శ్రీరాముడు మొదలగు వారందఱును స్నానములనాచరించిరి. (దో॥ 109)

చౌ- సునత తీరబాసీ నర నారీ । ధాఏ నిజ నిజ కాజ బిసారీ ॥
లఖన రామ సియ సుందరతాఈ । దేఖి కరహిఁ నిజ భాగ్య బడాఈ ॥ 1 ॥
అతి లాలసా బసహిఁ మన మాహీఁ । నాఉఁ గాఉఁ బూఝత సకుచాహీఁ ॥
జే తిన్హ మహుఁ బయబిరిధ సయానే । తిన్హ కరి జుగుతి రాము పహిచానే ॥ 2 ॥
సకల కథా తిన్హ సబహి సునాఈ । బనహి చలే పితు ఆయసు పాఈ ॥
సుని సబిషాద సకల పఛితాహీఁ । రానీ రాయఁ కీన్హ భల నాహీఁ ॥ 3 ॥

యమునానదీతీరమునుండు ప్రజలు వారిఆగమనవార్తను విని, తమతమ పనులనన్నింటిని ప్రక్కనబెట్టి, పరుగుపరుగున విచ్చేసిరి. శ్రీ సీతారామలక్ష్మణుల అందచందములకు అబ్బురపడి, వారు తమ భాగ్యములకు పొంగిపోయిరి. వారితో పరిచయములకై వారెల్లరును ఉవ్విళ్లూరుచుండిరి. కాని ఊరుపేర్లడుగుటకు సంకోచపడుచుండిరి. వయోవృద్ధులును, బుద్ధిమంతులును యుక్తితో శ్రీరాముని గుర్తించిరి. వారు అచటివారికి రామలక్ష్మణులు తమ పితృవాక్య పాలనకై వనములకు వచ్చినట్లు తెల్పిరి. ఈ విషయములను విన్న పిమ్మట 'రాజు-రాణులు' మంచి పనిచేయలేదని వగచిరి. (చౌ॥ 1-3)

తెహి అవసర ఏక తాపసు ఆవా । తేజపుంజ లఘుబయస సుహావా ॥
కబి అలఖిత గతి బేషు బిరాగీ । మన క్రమ బచన రామ అనురాగీ ॥ 4 ॥

అదే సమయమున అచటికి ఒక 'తపస్వి' వచ్చెను అతడు ఒక మహాతేజస్వి, యువకుడు, సుందరుడు. అతడెవరో కవికిని తెలియరాదు. ఆ భగవంతునకు మాత్రమే యెఱుక. అతడు విరాగి, కాని సహజముగనే త్రికరణ శుద్ధిగా శ్రీరామచంద్రునిపై అనురాగి. (చౌ॥ 4)

దో- సజల నయన తన పులకి నిజ, ఇష్టదేఉ పహిచాని ।
పరెఉ దండ జిమి ధరనితల, దసా న జాఇ బఖాని ॥ 110 ॥

తన ఇష్టదైవమును గుర్తింపగానే ఆయునకనులు చెమర్చెను, శరీరము పులకించెను, ఆయన భక్తిపారవశ్యమునమునిగెను. వెంటనే సాష్టాంగప్రణామములనాచరించెను. ఆ ప్రేమావేశము వర్ణింపతరముగాదు. (దో॥ 110)

F.N. తేజస్వియైన తపస్వి యొక్క ప్రస్తావన ప్రక్షిప్తము-అని కొందఱు టీకాకారులు భావింతురు. మఱికొందఱు ఈ ప్రస్తావన సుందర్భోచితముగా లేదని తలంతురు. కాని ప్రాచీన ప్రతులన్నింటిలోను ఇది కనబడుచున్నది. శ్రీ తులసీదాసు అలౌకికానుభవము గలవాడు. ఈ ప్రసంగ రహస్యమేమో ఎవ్వరికిని తెలియదు. కనుక దీనిని ప్రక్షిప్తమనుట-ఏమాత్రము తగదు. ఈ తాపసిని "కబిఅలఖితగతి" అని చెప్పుటచే అతడెవరో నిశ్చయముగా చెప్పజాలము. ఆ తాపసి ధ్యానస్థుడైన 'తులసీదాసు' ఐనను లేదా 'ఆంజనేయుడు' ఐనను కావచ్చును. తులసీదాసు ఈవిషయమును ఎందులకో నిగూఢముగా ఉంచెను.

చౌ- రామ సప్రేమ పులకి ఉర లావా । పరమ రంక జను పారసు పావా ॥
మనహుఁ ప్రేము పరమారథు దోఊ । మిలత ధరేఁ తన కహ సబు కోఊ ॥ 1 ॥
బహురి లఖన పాయన్హ సొఇ లాగా । లీన్హ ఉఠాఇ ఉమగి అనురాగా ॥
పుని సియ చరన ధూరి ధరి సీసా । జనని జాని సిసు దీన్హి అసీసా ॥ 2 ॥
కీన్హ నిషాద దండవత తేహీ । మిలెఉ ముదిత లఖి రామ సనేహీ ॥
పిఅత నయన పుట రూపు పియూషా । ముదిత సుఅసను పాఇ జిమి భూఖా ॥ 3 ॥

శ్రీరాముడు పులకితగాత్రుడై ఆతాపసిని ప్రేమతో ఆలింగనమొనర్చుకొనెను. నిర్ధనునకు పరుసవేది దొరకినప్పుడు కలుగునంత ఆనందమును అతడు అనుభవించెను. వారి కలయికను చూచిన వారందఱును ప్రేమ-పరమార్థములు శరీరములను ధరించి, కలిసినవనిరి. పిదప ఆ తాపసి లక్ష్మణునకు నమస్కరించెను. సౌమిత్రి అతనిని లేవనెత్తి ప్రేమతో కౌగిలించుకొనెను. పిదప తాపసి సీతామాతపాదధూళిని తనశిరమున దాల్చెను. ఆమె అతని/ తనతనయునిగా ఆదరించి, ఆశీర్వదించెను. నిషాదుడు ఆ తాపసికి నమస్కరించెను. అతడు శ్రీరామచంద్రునిభక్తుడని యెఱింగి తాపసి అతనిని సాదరముగా కౌగిలించుకొనెను. శ్రీరామచంద్రుని సౌందర్యామృతమును అతడు తనకనులతో తనివిదీరగ్రోలెను. ఆకలిగొన్న వానికి ఆహారము లభించినట్లు ఆనందించెను. (చౌ॥ 1-3)

తే పితు మాతు కహహు సఖి కైసే । జిన్హ పఠఏ బన బాలక ఐసే ॥
రామ లఖన సియ రూపు నిహారీ । హోహిఁ సనేహ బికల నర నారీ ॥ 4 ॥

ఒకగ్రామీణ స్త్రీ ఇతర స్త్రీలతో పలుకుచుండెను. "సఖీ ఇట్టి బాలకులను అడవులపాలు చేసిన ఆ తలిదండ్రులు ఎంతకఠినాత్ములో కదా!" శ్రీ సీతారామలక్ష్మణుల అందచందములను గాంచి, వారందఱును ప్రేమ పరవశులై వ్యాకుల చిత్తులైరి. (చౌ॥ 4)

దో- తబ రఘుబీర అనేక బిధి, సఖహి సిఖావను దీన్హ ।
రామ రజాయసు సీస ధరి, భవన గవను తెఇఁ కీన్హ ॥ 111 ॥

అప్పుడు రఘువీరుడు గుహునకు పెక్కురీతుల నచ్చజెప్పి, మఱలి పొమ్మని పలికెను. శ్రీరామచంద్రుని ఆజ్ఞను శిరసావహించి, అతడు గృహోన్ముఖుడాయెను. (దో॥ 111)

చౌ- పుని సియఁ రామ లఖన కర జోరీ । జమునహి కీన్హ ప్రనాము బహోరీ ॥
చలే ససీయ ముదిత దోఉ భాఈ । రబితనుజా కఇ కరత బడాఈ ॥ 1 ॥
పథిక అనేక మిలహిఁ మగ జాతా । కహహిఁ సప్రేమ దేఖి దోఉ భ్రాతా ॥
రాజ లఖన సబ అంగ తుమ్హారేఁ । దేఖి సోచు అతి హృదయ హమారేఁ ॥ 2 ॥
మారగ చలహు పయాదేహి పాఏఁ । జ్యోతిషు ఝూఠ హమారేఁ భాఏఁ ॥
అగము పంథు గిరి కానన భారీ । తెహి మహఁ సాథ నారి సుకుమారీ ॥ 3 ॥
కరి కేహరి బన జాఇ న జోఈ । హమ సంగ చలహిఁ జో ఆయసు హోఈ ॥
జాబ జహాఁ లగి తహఁ పహుఁచాఈ । ఫిరబ బహోరి తుమ్హహి సిరు నాఈ ॥ 4 ॥

సీతారామలక్ష్మణులు యమునా నదికి నమస్కరించిరి. వారు సూర్యసుతయైన యమునా దేవిని కీర్తించుచు ఆనందముతో ముందునకు నడచిరి. త్రోవలో పెక్కుమంది ప్రయాణికులు వారిని కలిసిరి. వారు ఈ సోదరులను జూచి ప్రేమతో ఇట్లనిరి. "మీ రాజలక్షణములను చూచి, మాకు విచారము కలుగుచున్నది. మీరు పాదచారులై సంచరించుచున్నారు. దీనినిబట్టి జ్యోతిష శాస్త్రము అసత్యమని మేము తలంచుచున్నాము. దట్టమైన అడవి, ఎత్తైన కొండల మార్గము దుర్గమము. అంతేగాక మీతోపాటు సుకుమారియైన స్త్రీకూడ కలదు. ఈ అడవులలో భయంకరములైన ఏనుగులు, సింహములు గలవు. మీ ఆజ్ఞయైనచో మేము మీతో పాటు వచ్చెదము. మీరు వెళ్లదలచినచోటికి మిమ్ము చేర్చెదము. పిదప మీకు నమస్కరించి, తిరిగి వచ్చెదము" (చౌ॥ 1-4)

దో- ఏహి బిధి పూఁఛహిఁ ప్రేమ బస, పులక గాత జలు నైన।
కృపాసింధు ఫేరహిఁ తిన్హహి, కహి బినీత మృదు బైన ॥ **112** ॥

ఈ విధముగా సజలనయనులై, పులకిత శరీరులై వారు అడుగ సాగిరి. దయాసాగరుడైన శ్రీరామచంద్రుడు వినయముతో మధురవచనములతో వారిని వారిగృహములకు పంపెను. (దో॥ 112)

చౌ- జే పుర గాఁవ బసహిఁ మగ మాహీఁ। తిన్హహి నాగ సుర నగర సిహాహీఁ ॥
కెహి సుకృతీఁ కెహి ఘరీఁ బసాఏ। ధన్య పున్యమయ పరమ సుహాఏ ॥ **1** ॥
జహఁ జహఁ రామ చరన చలి జాహీఁ। తిన్హ సమాన అమరావతి నాహీఁ ॥
పున్యపుంజ మగ నికట నివాసీ। తిన్హహి సరాహహిఁ సురపురబాసీ ॥ **2** ॥
జే భరి నయన బిలోకహిఁ రామహి। సీతా లఖన సహిత ఘనస్యామహి ॥
జే సర సరిత రామ అవగాహహిఁ। తిన్హహి దేవ సర సరిత సరాహహిఁ ॥ **3** ॥
జెహి తరు తర ప్రభు బైఠహిఁ జాఈ। కరహిఁ కలపతరు తాసు బడాఈ ॥
పరసి రామ పద పదుమ పరాగా। మానతి భూమి భూరి నిజ భాగా ॥ **4** ॥

సీతారామలక్ష్మణులకు దారిలో సౌభాగ్యవంతములైన పెక్కు పల్లెలు, గ్రామములు కనువిందు గావించుచుండెను. వాటిశోభలకు నాగలోక, దేవలోకముల నివాసులు గూడ ఈర్ష్యపడుచు వాటిని ప్రశంసించుచుండిరి. వాటినిగూర్చి దేవతలు ఇట్లు అనుకొనుచుండిరి. "ఏ పుణ్యాత్ముడు ఏ శుభముహూర్తమున ఈ గ్రామములను నెలకొల్పెనోగాని ఈనాడు అవి ధన్యములు, పవిత్రములు, సుందరములునై ఒప్పుచున్నవి." శ్రీరామచంద్రుడు అడుగిడిన స్థలములన్నియును అమరావతిని మించి విలసిల్లుచున్నవి. ఆ దారుల ప్రక్కన నివసించు వారు మిక్కిలి పుణ్యాత్ములు. స్వర్గవాసులుగూడ వారిని మెచ్చుకొనుచుండిరి. వారు శ్యామసుందరుడైన శ్రీరాముని, సీతాలక్ష్మణులను కన్నులవిందుగా జూచిరి. శ్రీరాముడు స్నానమాడిన సరస్సులును, నదులును, దేవనదీ సరోవరముల ప్రశంసలకు పాత్రములైనవి. తమనీడలలో శ్రీరాముని సేదదీర్చిన వృక్షములను కల్పతరువు పొగడుచుండెను. శ్రీరామునిచరణస్పర్శకు నోచుకొనిన భూమి తనను భాగ్యశాలినిగా భావించుకొనెను. (చౌ॥ 1-4)

దో- ఛాఁహ కరహిఁ ఘన బిబుధగన, బరషహిఁ సుమన సిహాహిఁ ।
దేఖత గిరి బన బిహగ మృగ, రాము చలే మగ జాహిఁ ॥ 113 ॥

శ్రీరాముడు పర్వతములను వనములను, పశుపక్షులను చూచుచువెళ్ళుచుండగా మేఘములు ఆయనకు ఛత్రములవలె నీడనిచ్చుచుండెను. దేవతలు వారిని ప్రశంసించుచు పూలవానలను కురిపించుచుండిరి. (దో॥ 113)

గ్రామప్రజల ప్రేమ పారవశ్యములు

చౌ- సీతా లఖన సహిత రఘురాఈ । గాఁవ నికట జబ నికసహిఁ జాఈ ॥
సుని సబ బాల బృద్ధ నర నారీ । చలహిఁ తురత గృహకాజు బిసారీ ॥ 1 ॥
రామ లఖన సియ రూప నిహారీ । పాఇ నయనఫలు హోహిఁ సుఖారీ ॥
సజల బిలోచన పులక సరీరా । సబ భఏ మగన దేఖి దోఉ బీరా ॥ 2 ॥
బరని న జాఇ దసా తిన్హ కేరీ । లహి జను రంకన్హ సురమని ఢేరీ ॥
ఏకన్హ ఏక బోలి సిఖ దేహీఁ । లోచన లాహు లేహు ఛన ఏహీఁ ॥ 3 ॥
రామహి దేఖి ఏక అనురాగే । చితవత చలే జాహిఁ సంగ లాగే ॥
ఏక నయన మగ ఛబి ఉర ఆనీ । హోహిఁ సిథిల తన మన బర బానీ ॥ 4 ॥

సీతారామలక్ష్మణులు సమీపింపగనే ప్రతిగ్రామములోని బాలురు, వృద్ధులు, స్త్రీ పురుషులు తమ ఇళ్ళ వాకిళ్లను, పనులను వదలి వారిని దర్శించుటకై వచ్చుచుండిరి. వారిని దర్శించి, తమ నేత్రములు సఫలములైనవని భావించుచుండిరి. వారినేత్రములు ఆనందబాష్పములు కురియుచుండెను. శరీరములు హర్షవిహ్వలములగుచుండెను. సోదరులిద్దఱిని గాంచి జనులు ప్రేమానందములలో మునుగుచుండిరి. వారిహర్షాతిరేకస్థితి వర్ణనాతీతము. నిఱుపేదకు చింతామణి లభించినంత ఆనందమును అనుభవించుచుండిరి. తమ నేత్రములసాఫల్యక్షణమిదియేయని వారు చెప్పుకొనుచుండిరి. వారిలో కొందఱు శ్రీరాముని జూచి ప్రేమపరవశులై ఆయన వెంట నడచు చుండిరి. నేత్రములద్వారా వారిసౌందర్యములను తమహృదయములలోనికి చేర్చుకొని, వారు తను మనో వచనముల విహ్వలస్థితిని పొందిరి. (చౌ॥ 1-4)

దో- ఏక దేఖి బట ఛాఁహ భలి, డాసి మృదుల తృన పాత ।
కహహిఁ గవాఁఇఅ ఛినుకు శ్రము, గవనబ అబహిఁ కి ప్రాత ॥ 114 ॥

మఱి కొందఱు చక్కని వటవృక్షములను జూచి, వాటి క్రింద మెత్తని గడ్డిని పఱచి "ఇచ్చట విశ్రమించి సేదదీర్చుకొనుడు, కొద్దిసేపు ఐన తరువాతగాని, లేక ఉదయమునగాని వెళ్లుదురుగాక" అనియనుచుండిరి. (దో॥ 114)

చౌ- ఏక కలస భరి ఆనహిఁ పానీ । అఁచఇఅ నాథ కహహిఁ మృదు బానీ ॥
సుని ప్రియ బచన ప్రీతి అతి దేఖీ । రామ కృపాల సుసీల బిసేషీ ॥ 1 ॥
జానీ శ్రమిత సీయ మన మాహీఁ । ఘరిక బిలంబు కీన్హ బట ఛాహీఁ ॥
ముదిత నారి నర దేఖహిఁ సోభా । రూప అనూప నయన మను లోభా ॥ 2 ॥
ఏకటక సబ సోహహిఁ చహుఁ ఓరా । రామచంద్ర ముఖ చంద చకోరా ॥
తరున తమాల బరన తను సోహా । దేఖత కోటి మదన మను మోహా ॥ 3 ॥

దామిని బరన లఖన సుఠి నీకే । నఖ సిఖ సుభగ భావతే జీ కే ॥
మునిపట కటిన్హ కసేఀ తూనీరా । సోహహిఀ కర కమలని ధను తీరా ॥ 4 ॥

మఱికొందఱు కడవలలో నీరుతెచ్చి, మధురవచనములతో "ప్రభూ! కొద్దిగా ఈ నీటిని స్వీకరింపుడు" అని అనుచుండిరి. వారితియ్యని మాటలకును అపారప్రేమలకును, కృపాళునైన శ్రీరాముడు ముగ్ధుడాయెను. సీతాదేవి అలసిపోయినట్లు గమనించి, కొంతసేపు మఱ్ఱిచెట్టు నీడలో విశ్రమించెను. అచటి స్త్రీ పురుషులెల్లరును వారిఅనుపమసౌందర్యములను జూచిఆనందించిరి. సీతారాములఅందచందములు వారిమనస్సులను దోచెను. నేత్రములకువిందొసర్చెను నలుదెసల నిలబడి ప్రజలు శ్రీరామచంద్రుని సౌందర్య చంద్రికలకు చకోరములైరి. తమాల వృక్షచ్ఛాయలతో కోటి మన్మథాకారుడైన ప్రభువు వారిని ముగ్ధులను జేసెను. విద్యుత్కాంతి సమానదేహుడగు లక్ష్మణుడు ఆపాదమస్తకము సుశోభితుడై ఒప్పారెను. మునివల్కలములను, అమ్ములపొదిని, కరకమలములలో ధనుర్బాణములను ధరించి, సోదరులిద్దఱును శోభాయమానులైరి. (చౌ॥ 1-4)

దో- జటా ముకుట సీసని సుభగ, ఉర భుజ నయన బిసాల ।
సరద పరబ బిధు బదన బర, లసత స్వేద కన జాల ॥ 115 ॥

వారితలలపై జటామకుటములు, వారివిశాలవక్షములు, దీర్ఘబాహువులు, మనోహర నేత్రములు, చూడముచ్చట గొలుపుచుండెను. వారిసుందరవదనములు శరత్పూర్ణిమనాటి చంద్రునిబోలి స్వేదబిందువులతో శోభిల్లుచుండెను. (దో॥ 115)

చౌ- బరని న జాఇ మనోహర జోరీ । సోభా బహుత థోరి మతి మోరీ ॥
రామ లఖన సియ సుందరతాఈ । సబ చితవహిఀ చిత మన మతి లాఈ ॥ 1 ॥
థకే నారి నర ప్రేమ పిఆసే । మనహుఀ మృగీ మృగ దేఖి దిఆ సే ॥
సీయ సమీప గ్రామతియ జాహీఀ । పూఀఛత అతి సనేహఀ సకుచాహీఀ ॥ 2 ॥
బార బార సబ లాగహిఀ పాఏఀ । కహహిఀ బచన మృదు సరల సుభాఏఀ ॥
రాజకుమారి బినయ హమ కరహీఀ । తియ సుభాయఀ కఛు పూఀఛత డరహీఀ ॥ 3 ॥
స్వామిని అబినయ ఛమబి హమారీ । బిలగు న మానబ జాని గవాఀరీ ॥
రాజకుఅఀర దోఉ సహజ సలోనే । ఇన్హ తేఀ లహీ దుతి మరకత సోనే ॥ 4 ॥

అన్ని విధములుగా ఈడుజోడైన ఆ సీతారాముల జంటను వర్ణించుటకు ఎవరి తరము? వారి సౌందర్యము అద్భుతావహము. నాబుద్ధి చాల అల్పము. అందఱును తమమనస్సులను, చిత్తములను, బుద్ధులను జతపఱచి శ్రీ సీతారామలక్ష్మణులదివ్యసౌందర్యములను చూచుచుండిరి. సౌందర్యపిపాసగల స్త్రీపురుషులు దీపశిఖనుజూచిన జింకలవలె తమనుతాము మఱచిపోయిరి. గ్రామీణస్త్రీలు సీతాదేవిని సమీపించిరి. కాని ప్రేమాధిక్యముచే ఆమెనడుగుటకు సంకోచించిరి. అందఱును సీతామాత చరణములపైబడి, కోమలసరళస్వరములతో ఇట్లనిరి. "రాజకుమారీ! మా విన్నపము ఒకటి గలదు. స్త్రీ స్వభావ కారణమున అడుగుటకు భయపడుచున్నాము. మా సాహసమును మన్నింపుడు. మేము పల్లె వాసులము. మా మాటలకు అన్యథా భావింపవలదు. ఈ రాకుమారులిద్దఱును సహజ సౌందర్య లావణ్యమూర్తులు. మరకతమణులు, బంగారము వీరినుండి కాంతులను గ్రహించి, శోభిల్లుచున్నవి. (చౌ॥ 1-4)

దో- స్యామల గౌర కిసోర బర, సుందర సుషమా ఐన।
పరద సర్బరీనాథ ముఖు, సరద సరోరుహ నైన ॥ 116 ॥

వీరిలో ఒకరిది శ్యామ వర్ణము, మఱియొకరిది గౌరవర్ణము. ఇద్దఱును సుందరులు, సుకుమారులు, శోభాపుంజములు, వీరి ముఖములు శరచ్చంద్రులు. నేత్రములు శరత్కాల కమలములు. "వీరిద్దఱెవరు?"
(దో॥ 116)

మాసపారాయణము - పదునాఱవ విరామము
నవాహ్నికపారాయణము - నాల్గవ విరామము

చౌ- కోటి మనోజ లజావనిహారే । సుముఖి కహహు కో ఆహిఁ తుమ్హారే ॥
సుని సనేహమయ మంజుల బానీ । సకుచీ సియ మన మహుఁ ముసుకానీ ॥ 1 ॥
తిన్హహి బిలోకి బిలోకతి ధరనీ । దుహుఁ సకోచ సకుచతి బరబరనీ ॥
సకుచి సప్రేమ బాల మృగ నయనీ । బోలీ మధుర బచన పికబయనీ ॥ 2 ॥
సహజ సుభాయ సుభగ తన గోరే । నాము లఖను లఘు దేవర మోరే ॥
బహురి బదను బిధు అంచల ఢాఁకీ । పియ తన చితఇ భౌఁహ కరి బాఁకీ ॥ 3 ॥
ఖంజన మంజు తిరీఛే నయనని । నిజ పతి కహేఉ తిన్హహి సియఁ సయనని ॥
భఈఁ ముదిత సబ గ్రామబధూటీఁ । రంకన్హ రాయ రాసి జను లూటీఁ ॥ 4 ॥

"ఓ సుందర వదనా! కోటి మన్మథులను మించి ప్రకాశించు వీరు నీకేమి కావలయును? తెలుపుము"- వారి ప్రేమపూర్వక మధురవ్యాకములను విని, సీతాదేవి బిడియపడుచు తనలో తానే నవ్వుకొనెను. మొదట రామలక్ష్మణులవైపును, పిదప భూమి వైపును చూచి, సీతాదేవి లజ్జా సంకోచములతో మౌనము వహించెను. పిమ్మట ఆహరిణలోచన సిగ్గుపడుచు కోకిలవంటి మధురస్వరముతో వారికి ప్రేమతో సమాధానమిచ్చెను. "సరళ స్వభావుడు, సుందరుడు, గౌరవర్ణము గల ఆ చిన్న వాడు నా మఱది. ఆయన పేరు లక్ష్మణుడు." తరువాత చంద్ర బింబమును బోలు తన ముఖమును చీర కొంగుతో కప్పుకొని, తన ప్రభువువైపు చూచి, భ్రూకుటి ముడిచి, కాటుక పిట్ట వంటి కన్నులతో ఓర చూపుతో అతడు 'తనపతి' యని కను సన్నలతోడనే తెలిపెను. ఆ గ్రామీణ యువతులు అందఱు నిఱుపేదకు ధననిధులు లభించినంతగా సంతసించిరి.
(చౌ॥ 1-4)

దో- అతి సప్రేమ సియ పాయఁ పరి, బహుబిధి దేహిఁ అసీస ।
సదా సోహాగిని హోహు తుమ్హ, జబ లగి మహి అహి సీస ॥ 117 ॥

వారు అత్యంత భక్తితో సీతామాత పాదములకు ప్రణమిల్లిరి. పిదప "శేషునితలపై ఈ పృథ్వీభారము ఉన్నంతవఱకును నీవు సౌభాగ్యవతివై ఉండుదువుగాక" అని ఆశీర్వదించిరి.
(దో॥ 117)

చౌ- పారబతీ సమ పతిప్రియ హోహూ । దేబి న హమ పర ఛాడబ ఛోహూ ॥
పుని పుని బినయ కరిఅ కర జోరీ । జౌఁ ఏహి మారగ ఫిరిఅ బహోరీ ॥ 1 ॥

దరసను దేబ జాని నిజ దాసీ । లఖీఁ సీయఁ సబ ప్రేమ పిఆసీ ॥
మధుర బచన కహి కహి పరితోషీఁ । జను కుముదినీఁ కౌముదీఁ పోషీఁ ॥ 2 ॥
తబహిఁ లఖన రఘుబర రుఖ జానీ । పూఁఛెఉ మగు లోగన్హి మృదు బానీ ॥
సునత నారి నర భఏ దుఖారీ । పులకిత గాత బిలోచన బారీ ॥ 3 ॥
మిటా మోదు మన భఏ మలీనే । బిధి నిధి దీన్హ లేత జను ఛీనే ॥
సముఝి కరమ గతి ధీరజు కీన్హా । సోధి సుగమ మగు తిన్హ కహి దీన్హా ॥ 4 ॥

వారు ఇంకను ఇట్లు పలికిరి. "పరమ శివునకు పార్వతీదేవివలె నీవును నీ పతికి ప్రేమ పాత్రురాలవు కమ్ము. దేవీ! మాపై నీ కృపాప్రేమలను మాత్రము విడువవలదు. మఱల ఈ దారిలోనే రావలసినదిగా చేతులు జోడించి మేము ప్రార్థించుచున్నాము. మమ్ము మీ చెలులుగా భావించి, మీ దర్శనభాగ్యమును ప్రసాదింపుడు." వారి ప్రేమపిపాసను జూచి, సీతాదేవి తనమధురవచనములతో వెన్నెల కలువలనువలె వారిని సంతోషపఱచెను. అదే సమయమున లక్ష్మణుడు శ్రీరామచంద్రుని అభిప్రాయము నెఱింగి, కోమల స్వరముతో వారిని మార్గమడిగెను. ఈ మాటను వినిన వెంటనే స్త్రీపురుషులు దుఃఖితులైరి. వారు గగుర్పాటు పొందిరి, కన్నులనీరు నిండెను. హృదయముల యందలి ఆనందములు మఱు మాయమాయెను. విధాత తానొసంగిన సంపదలను తిరిగి లాగుకొనినట్లు వారు నిస్పృహకు లోనైరి. ఇది కర్మగతి యని భావించి ధైర్యము వహించి, తమలో తాము చర్చించుకొని వారికి సుగమమైన మార్గమును జూపిరి. (చౌ॥ 1-4)

దో- లఖన జానకీ సహిత తబ, గవను కీన్హ రఘునాథ ।
ఫేరే సబ ప్రియ బచన కహి, లిఏ లాఇ మన సాథ ॥ 118 ॥

శ్రీరాముడు సీతాలక్ష్మణ సమేతుడై అక్కడి నుండి ముందునకు సాగెను. వెంటవచ్చిన వారిని ప్రియ వచనములతో తిరిగి పంపెను. వారి హృదయములను మాత్రము తనతో తీసికొని పోయెను. (దో॥ 118)

చౌ- ఫిరత నారి నర అతి పఛితాహీఁ । దైఅహి దోషు దేహీఁ మన మాహీఁ ॥
సహిత బిషాద పరసపర కహహీఁ । బిధి కరతబ ఉలటే సబ అహహీఁ ॥ 1 ॥
నిపట నిరంకుస నిఠుర నిసంకూ । జెహిఁ ససి కీన్హ సరుజ సకలంకూ ॥
రూఖ కలపతరు సాగరు ఖారా । తెహిఁ పఠఏ బన రాజకుమారా ॥ 2 ॥
జౌఁ పై ఇన్హహి దీన్హ బనబాసూ । కీన్హ బాది బిధి భోగ బిలాసూ ॥
ఏ బిచరహిఁ మగ బిను పదత్రానా । రచే బాది బిధి బాహన నానా ॥ 3 ॥
ఏ మహి పరహిఁ డాసి కుస పాతా । సుభగ సేజ కత సృజత బిధాతా ॥
తరుబర బాస ఇన్హహి బిధి దీన్హా । ధవల ధామ రచి రచి శ్రము కీన్హా ॥ 4 ॥

మఱలి వెళ్లునప్పుడు ఆ జానపదులు మిక్కిలిపరితపించిరి. లోలోన దైవమును నిందించిరి. 'విధాత కార్యములన్నియును విపరీతములే' అని మిక్కిలి చింతాక్రాంతులై పలుకుచుండిరి." విధాత అతిస్వతంత్రుడు, నిరంకుశుడు, నిర్దయుడు, భయరహితుడు, అమృతకిరణుడైన చంద్రుని రోగిగా (క్షీణించువానినిగా) కళంకసహితునిగా ఒనర్చెను, కల్పవృక్షమును చెట్టుగా, స్థావరముగాజేసెను, సముద్రమును ఉప్పునీటితో నింపెను. అతడే ఈ రాజకుమారులను వనములకు పంపెను. వీరిని అడవులపాలుగావించినవిధాత భోగవిలాసములను వ్యర్థముగా సృష్టించెను. పాదరక్షలుగూడ లేకుండ వీరిని తిరుగునట్లుగా జేసిన విధాత నానావిధ వాహనములనువృథాగాసృజించెను. వీరు కుశలను ఆకులను పఱచుకొని, పవళించునట్లుగాజేసి, అతడు మెత్తనిపాన్పులను ఏల సృష్టించెను? వీరికి చెట్లక్రింద నివాసములను ఏర్పఱచిన అతడు ఉజ్జ్వల సౌధములను నిర్మించి, మిక్కిలి ప్రయాసపడెను. (చౌ॥ 1-4)

దో- జౌ<ఏ ముని పట ధర జటిల, సుందర సుఠి సుకుమార।
బిబిధ భాఁతి భూషన బసన, బాది కిఏ కరతార ॥ 119 ॥

ఈ సుందరసుకుమార యువకులు మునివస్త్రములను, జడలను ధరించునట్లుగాజేసి, విధాత వివిధాభరణములను, వస్త్రములను నిర్మించుటవ్యర్థమే. (దో॥ 119)

చౌ- జౌఁ ఏ కంద మూల ఫల ఖాహీఁ । బాది సుధాది అసన జగ మాహీఁ ॥
ఏక కహహిఁ ఏ సహజ సుహాఏ । ఆపు ప్రగట భఏ బిధి న బనాఏ ॥ 1 ॥
జహఁ లగి బేద కహీ బిధి కరనీ । శ్రవన నయన మన గోచర బరనీ ॥
దేఖహు ఖోజి భుఅన దస చారీ । కహఁ అస పురుష కహాఁ అసి నారీ ॥ 2 ॥
ఇన్హహి దేఖి బిధి మను అనురాగా । పటతర జోగ బనావై లాగా ॥
కీన్హ బహుత శ్రమ ఐక న ఆఏ । తెహిఁ ఇరిషా బన ఆని దురాఏ ॥ 3 ॥
ఏక కహహిఁ హమ బహుత న జానహిఁ । ఆపుహి పరమ ధన్య కరి మానహిఁ ॥
తే పుని పున్యపుంజ హమ లేఖే । జే దేఖహిఁ దెఖిహహిఁ జిన్హ దేఖే ॥ 4 ॥

వీరికి కందమూలఫలములను ఆహారముగాజేసి, అతడు అమృతము మొదలగు మధుర పదార్థములను ఏలసృజించెను?" మఱి కొందఱీ విధముగా పలికిరి. "వీరు సహజసుందరులు. బ్రహ్మ వీరిని సృజింపలేదు. వీరు తమను తామే ప్రకటించుకొనిరి. విధాతసృష్టినిగూర్చి వేదములు వర్ణించినవి. దాని ప్రకారము ఇట్టి స్త్రీగాని, పురుషులు గాని పదునాల్గు లోకములలో ఎక్కడ వెదకిచూచినను కానరారు. వీరిరూపసౌభాగ్యములు కని, విని యెఱుగనట్టివి, ఊహలకు అందనట్టివి. వీరిని జూచి విధాత అనురక్తుడై వీరివంటివారిని సృష్టింప ప్రయత్నించి యుండవచ్చును. ఎంతగా పరిశ్రమించినను వీరిని పోలిన వారిని సృజించుటకు సాధ్యము గాక అసూయతో వీరిని వనములలో దాచెనేమో?"- మఱికొందఱు ఈ విధముగా నుడివిరి. " మాకు ఎక్కువగా తెలియదు. కాని మేము మాత్రము ఎంతయో ధన్యులము. మా ఉద్దేశ్యములో వీరిని చూచిన వారును, చూచుచున్నవారును, చూడబోవు వారును అందఱును ధన్యజీవులే పుణ్యాత్ములే. (చౌ॥ 1-4)

దో- ఏహి బిధి కహి కహి బచన ప్రియ, లేహిఁ నయన భరి నీర।
కిమి చలిహహిఁ మారగ అగమ, సుఠి సుకుమార సరీర ॥ 120 ॥

ఇట్టి ప్రియవచనములను పలుకుచు వారు కన్నీరు గార్చిరి. "మిక్కిలి సుకుమారులైన వీరు ఈ కారడవులలో దుర్గమమార్గములలో ఎట్లు నడువగలరు?" అని అనుచుండిరి. (దో॥ 120)

చౌ- నారి సనేహ బికల బస హోహీఁ । చకఈఁ సాఁఝ సమయ జను సోహీఁ ॥
మృదు పద కమల కఠిన మగు జానీ । గహబరి హృదయఁ కహహిఁ బర బానీ ॥ 1 ॥
పరసత మృదుల చరన అరునారే । సకుచతి మహి జిమి హృదయ హమారే ॥
జౌఁ జగదీస ఇన్హహి బను దీన్హా । కస న సుమనమయ మారగు కీన్హా ॥ 2 ॥
జౌఁ మాగా పాఇఅ బిధి పాహీఁ । ఏ రఖిఅహిఁ సఖి ఆఁఖిన్హ మాహీఁ ॥
జే నర నారి న అవసర ఆఏ । తిన్హ సియ రాము న దేఖన పాఏ ॥ 3 ॥
సుని సురూపు బూఝహిఁ అకులాఈ । అబ లగి గఏ కహాఁ లగి భాఈ ॥
సమరథ ధాఇ బిలోకహిఁ జాఈ । ప్రముదిత ఫిరహిఁ జనమఫలు పాఈ ॥ 4 ॥

సంధ్యా సమయమున తమకు కలుగబోవు వియోగమును శంకించి, చక్రవాకులు వ్యాకుల పాటునకు గురియగును. అట్లే ఆ స్త్రీలు తమకు సీతారామలక్ష్మణులతో ఎడబాటు కలుగునను శంకతో స్నేహవికలురైరి. వారిచరణ కమలకోమలత్వమును మార్గ కాఠిన్యమును తలంచుకొని, దుఃఖితలై గద్గదకంఠములతో పలికిరి. "వీరి ఎఱ్ఱనిమృదుపాదములను స్పృశించుటకు భూమి మా హృదయములవలె మిక్కిలి సంకోచపడుచున్నది. జగదీశ్వరుడు వీరికి వనవాసములను నిర్దేశించినపుడు మార్గములను పూలతో ఏల నింపలేదు? విధాత మనము కోరినవరములను ఇచ్చునట్లయితే వీరిని సర్వదా మనకన్నులలోనే ఉంచుకొనవలెనని కోరెడివారము." సమయమునకు అచటికి రానివారు సీతారాములను దర్శింపలేకపోయిరి. అట్టి వారు ఆ దంపతులసహజసౌందర్యములనుగూర్చి విని, "మిత్రమా! వారెంతదూరము పోయి ఉందురు?" అని అడుగుచుండిరి. వారిలో సమర్థులు పరుగెత్తుకొని వెళ్లి వారిని చూచుచుండిరి. తమజన్మలు ధన్యములైనవని తలచి, ఆనందముతో మఱలి వచ్చుచుండిరి. (చౌ॥ 1-4)

దో- అబలా బాలక బృద్ధ జన, కర మీజహిఁ పఛితాహిఁ।
హోహిఁ ప్రేమబస లోగ ఇమి, రాము జహాఁ జహఁ జాహిఁ॥ 121 ॥

అబలలైన అతివలు, పిల్లలు, వృద్ధులు, చేయునదిలేక చేతులు నలుపుకొనుచు పరితపించుచుండిరి. ఈ విధముగా శ్రీరాముడు ఎక్కడికి వెళ్లినను అచటివారు ప్రేమ పారవశ్యములనే పొందుచు వచ్చిరి. (దో॥ 121)

చౌ- గావఁ గావఁ అస హోఇ అనందూ । దేఖి భానుకుల కైరవ చందూ ॥
జే కఛు సమాచార సుని పావహిఁ । తే నృప రానిహి దోసు లగావహిఁ ॥ 1 ॥
కహహిఁ ఏక అతి భల నరనాహూ । దీన్హ హమహి జోఇ లోచన లాహూ ॥
కహహిఁ పరసపర లోగ లోగాఈఁ । బాతేఁ సరల సనేహ సుహాఈఁ ॥ 2 ॥

తే పితు మాతు ధన్య జిన్హ జాఏ । ధన్య సో నగరు జహాఁ తేఁ ఆఏ ॥
ధన్య సో దేసు సైలు బన గాఉఁ । జహఁ జహఁ జాహిఁ ధన్య సోఇ ఠాఉఁ ॥ 3 ॥
సుఖు పాయఉ బిరంచి రచి తేహీ । ఏ జెహి కే సబ భాఁతి సనేహీ ॥
రామ లఖన పథి కథా సుహాఈ । రహీ సకల మగ కానన ఛాఈ ॥ 4 ॥

సూర్యవంశమనెడి కలువను వికసింపజేయు శ్రీరాముడనెడి చంద్రుడు ఏ గ్రామమును సమీపించినను ఆ గ్రామము ఆనంద డోలికలలో తేలియాడుచు ఉండెను. వనవాస కథను వినిన జనులు రాజును, రాణిని తూలనాడుచుండిరి. కొందఱు, "ఒక విధముగా రాజుగారు చేసినది మంచిపనే. దానివలన మాకు నేత్రానందము కలిగినది. మేము ధన్యులమైతిమి." అని అనుచుండిరి. ఇతరులు సరళమైన ప్రేమపూరిత మధురవచనములను పలుకుచుండిరి. వారు అనుచుండిరి. "వీరికి జన్మనిచ్చిన ఆ తల్లిదండ్రులు ధన్యులు. వీరు నివసించు నగరము ధన్యము. వీరు నడచిన మైదానములు, పర్వతములు, అడవులు, గ్రామములు ధన్యాతి ధన్యములు. వీరు దర్శించిన ప్రదేశములన్నియును ధన్యములు. వీరిని సృష్టించిన విధాతయు తన సృష్టిసాఫల్యమునకు సంతసించి యుండును." తాను శ్రీరామునకు ప్రీతిపాత్రుడగుటచే మిక్కిలి భాగ్యశాలిగా బ్రహ్మతలపోసెను. బాటసారులై సాగిపోవుచున్న రామలక్ష్మణులమధురవృత్తాంతము సమస్తమార్గములయందును, వనములయందును వ్యాపించెను. (చౌ॥ 1-4)

దో- ఏహి బిధి రఘుకుల కమల రబి, మగ లోగన్హ సుఖ దేత ।
జాహిఁ చలే దేఖత బిపిన, సియ సౌమిత్రి సమేత ॥ 122 ॥

రఘువంశకమలమునకు సూర్యునివంటి శ్రీరామచంద్రుడు అందఱికిని సుఖములను గూర్చుచు సీతా లక్ష్మణులతో వనములను దర్శించుచుముందునకు సాగుచుండెను. (దో॥ 122)

చౌ- ఆగేఁ రాము లఖను బనే పాఛేఁ । తాపస బేష బిరాజత కాఛేఁ ॥
ఉభయ బీచ సియ సోహతి కైసేఁ । బ్రహ్మ జీవ బిచ మాయా జైసేఁ ॥ 1 ॥
బహురి కహఉఁ ఛబి జసి మన బసఈ । జను మధు మదన మధ్య రతి లసఈ ॥
ఉపమా బహురి కహఉఁ జియఁ జోహీ । జను బుధ బిధు బిచ రోహిని సోహీ ॥ 2 ॥
ప్రభు పద రేఖ బీచ బిచ సీతా । ధరతి చరన మగ చలతి సభీతా ॥
సీయ రామ పద అంక బరాఏఁ । లఖన చలహిఁ మగు దాహిన లాఏఁ ॥ 3 ॥
రామ లఖన సియ ప్రీతి సుహాఈ । బచన అగోచర కిమి కహి జాఈ ॥
ఖగ మృగ మగన దేఖి ఛబి హోహీఁ । లిఏ చోరి చిత రామ బటోహీఁ ॥ 4 ॥

ముందు శ్రీరామచంద్రుడు, వెనుక లక్ష్మణుడు తాపసివేషములలో హాయిగా నడచుచుండగా వారిమధ్య సీతాదేవి బ్రహ్మజీవులమధ్య మాయవలె విలసిల్లుచుండెను. మన్మథునకును వసంతునకును నడుమ రతీదేవివలెను, చంద్రునకును ఆతనికుమారుడైన బుధునకును మధ్య రోహిణివలెను, సీతాదేవి ప్రకాశించుచుండెను. శ్రీరామచంద్రుని పాదముద్రలపైన తాను అడుగులిడక నెమ్మదిగా మర్యాదతో సీతాదేవి నడచుచుండెను.

వారిద్దఱిపాదముద్రలకు ఎడమవైపున తనమర్యాదను పాటించుచు లక్ష్మణుడు నడచుచుండెను. శ్రీ సీతారామలక్ష్మణుల అలౌకికప్రేమ వర్ణింపనలవికానిది. పశుపక్షులుగూడ వారిసౌందర్యములకు పరవశించి పోవుచున్నవి. పథికుడైన శ్రీరాముడు వాటిమనస్సులనుగూడ హరించెను. (చౌ॥ 1-4)

దో- జిన్హ జిన్హ దేఖే పథిక ప్రియ, సియ సమేత దొఉ భాఇ।
భవ మగు అగము అనందు తెఇ, బిను శ్రమ రహే సిరాఇ ॥ 123 ॥

శ్రీ సీతారామలక్ష్మణులను బాటసారులుగా జూచిన వారందఱును ఎట్టి శ్రమలేకుండగనే ఆనందముతో పునర్జన్మరాహిత్యమును పొందుచుండిరి. (దో॥ 123)

చౌ- అజహుఁ జాసు ఉర సపనెహుఁ కాఊ । బసహుఁ లఖను సియ రాము బటాఊ ॥
రామ ధామ పథ పాఇహి సోఊ । జో పథ పావ కబహుఁ ముని కోఊ ॥ 1 ॥
తబ రఘుబీర శ్రమిత సియ జానీ । దేఖి నికట బటు సీతల పానీ ॥
తహఁ బసి కంద మూల ఫల ఖాఈ । ప్రాత నహాఇ చలే రఘురాఈ ॥ 2 ॥
దేఖత బన సర సైల సుహాఏ । బాలమీకి ఆశ్రమ ప్రభు ఆఏ ॥
రామ దీఖ ముని బాసు సుహావన । సుందర గిరి కానను జలు పావన ॥ 3 ॥
సరని సరోజ బిటప బన ఫూలే । గుంజత మంజు మధుప రస భూలే ॥
ఖగ మృగ బిపుల కోలాహల కరహీఁ । బిరహిత బైర ముదిత మన చరహీఁ ॥ 4 ॥

నేటికిని పాంథులుగానున్న సీతారామలక్ష్మణులపవిత్రరూపములను తమ హృదయములలో నిలుపుకొనినవారు శ్రీరాముని సాకేతధామమును జేరుదురు. తపోధనులైన మునీశ్వరులకును ఆ స్థానము ప్రాప్తించుట దుర్లభము. సీతాదేవిబడలికలను గమనించిన శ్రీరామచంద్రుడు చల్లనినీటివసతిగల ప్రదేశమున ఒకవటవృక్షచ్ఛాయలో ఆ దినము విశ్రాంతి దీసికొనెను. కందమూలఫలముల నారగించి, వారు ఆరాత్రి అచటనే గడిపిరి. ప్రాతఃకాలమున స్నానాదికములనాచరించి, శ్రీరఘురాముడు అచటనుండి బయలుదేఱెను. సుందర వనములను, సరస్సులను, కొండలను చూచుచు శ్రీరామచంద్రుడు వాల్మీకిఆశ్రమమునకు చేఱెను. మనోహర పర్వతములతో, వనములతో పవిత్రజలములతో ఆ ఋష్యాశ్రమము అత్యంత శోభాయమానముగా ఉండెను. అక్కడి సరోవరములయందలి కమలములు, వనవృక్షముల పుష్పములు వికసింపగా వాటిమకరందములను ఆస్వాదించిన తుమ్మెదలు మత్తిల్లి 'ఝుంకార' ధ్వనులను చేయుచుండెను. పలురకములపక్షులు మధురారావములను కావించుచుండెను. జంతువులు తమతమ సహజవైరములను మాని, హాయిగా సంచరించుచుండెను. (చౌ॥ 1-4)

వాల్మీకి మహర్షితో సమాగమము

దో- సుచి సుందర ఆశ్రము నిరఖి, హరషే రాజివనేన ।
సుని రఘుబర ఆగమను ముని, ఆగేఁ ఆయఉ లేన ॥ 124 ॥

రాజీవలోచనుడైన శ్రీరాముడు ఆ సుందరపవిత్ర-ఆశ్రమమును గాంచి, ప్రసన్నాంతరంగుడాయెను. రఘునాథునిఆగమనవార్తను విని, వాల్మీకిమహాముని వారిని ఆహ్వానించుటకు వచ్చెను. (దో॥ 124)

చౌ- ముని కహుఁ రామ దండవత కీన్హా । ఆసిరబాదు బిప్రబర దీన్హా ॥
దేఖి రామ ఛబి నయన జుడానే । కరి సనమాను ఆశ్రమహిఁ ఆనే ॥ 1 ॥
మునిబర అతిథి ప్రానప్రియ పాఏ । కంద మూల ఫల మధుర మగాఏ ॥
సియ సౌమిత్రి రామ ఫల ఖాఏ । తబ ముని ఆశ్రమ దిఏ సుహాఏ ॥ 2 ॥
బాలమీకి మన ఆనఁదు భారీ । మంగల మూరతి నయన నిహారీ ॥
తబ కర కమల జోరి రఘురాఈ । బోలే బచన శ్రవన సుఖదాఈ ॥ 3 ॥
తుమ్హ త్రికాల దరసీ మునినాథా । బిస్వ బదర జిమి తుమ్హరేఁ హాథా ॥
అస కహి ప్రభు సబ కథా బఖానీ । జేహి జేహి భాఁతి దీన్హ బను రానీ ॥ 4 ॥

శ్రీరాముడు మునీశ్వరునకు నమస్కరించి, ఆయనఆశీస్సులను పొందెను. రాముని నిరుపమానశోభలను ముని కనులపండువుగా చూచెను. సాదరముగా వారిని ఆయన తన ఆశ్రమమునకు తీసికొని వచ్చెను. వాల్మీకి మహాముని తనప్రియతమ - అతిథులకై మధురములైన కందమూల ఫలములను తెప్పించెను. వారు ఆ ఫలములను ఆరగించినపిదప, విశ్రమించుటకై చక్కని ఆసనములను ఏర్పాటుచేయించెను. దివ్యమంగళరూపుడైన శ్రీరాముని జూచిన వాల్మీకి హృదయము ఆనందముతో ఉప్పొంగిపోయెను. శ్రీరామచంద్రుడు తనకరకమలములుజోడించి, వీనులవిందుగొల్పుమధురవచనములను పలికెను. "మునీశ్వరా! మీరు త్రికాలవేదులు. విశ్వమంతయు మీకు కరతలామలకము" అని పలికి శ్రీరాముడు కైకేయి తమను వనవాసమునకు పంపిన వృత్తాంతమును దెలిపెను. (చౌ॥ 1-4)

దో- తాత బచన పుని మాతు హిత, భాఇ భరత అస రాఉ।
మో కహుఁ దరస తుమ్హార ప్రభు, సబు మమ పున్య ప్రభాఉ ॥ 125 ॥

శ్రీరాముడు మఱల పలికెను. "ప్రభూ! తండ్రిగారిఆజ్ఞను పాలించుట తల్లిగారికి (కైకేయికి) హితమును చేకూర్చుట, భరతునివంటి తమ్ముడు రాజగుట, మీ దర్శనభాగ్యము గల్గుట ఇవియన్నియు నాపుణ్యఫలములే. (దో॥ 125)

చౌ- దేఖి పాయ మునిరాయ తుమ్హారే । భఏ సుకృత సబ సుఫల హమారే ॥
అబ జహఁ రాఉర ఆయసు హోఈ । ముని ఉదబేగు న పావై కోఈ ॥ 1 ॥
ముని తాపస జిన్హ తేఁ దుఖు లహహీఁ । తే నరేస బిను పావక దహహీఁ ॥
మంగల మూల బిప్ర పరితోషూ । దహఇ కోటి కుల భూసుర రోషూ ॥ 2 ॥

అస జియఁ జాని కహిఅ సోఇ ఠాఊఁ । సియ సౌమిత్రి సహిత జహఁ జాఊఁ ॥
తహఁ రచి రుచిర పరన తృన సాలా । బాసు కరౌఁ కఛు కాల కృపాలా ॥ 3 ॥
సహజ సరల సుని రఘుబర బానీ । సాధు సాధు బోలే ముని గ్యానీ ॥
కస న కహహు అస రఘుకులకేతూ । తుమ్హ పాలక సంతత శ్రుతి సేతూ ॥ 4 ॥

"మునీశ్వరా! మీ పాదదర్శనమువలన నాపుణ్యకర్మలు సఫలములైనవి. మీఆజ్ఞ ప్రకారము మునీశ్వరులకును తపోధనులకును ఎట్టి ఆటంకములును కలుగనిచోట రమణీయమైన ఒక పర్ణశాలను నిర్మించుకొని, అక్కడ సీతాలక్ష్మణులతో నివసింపదలచితిని. మునులకోపము అగ్నిలేకుండగనే రాజులను భస్మము చేయును. బ్రాహ్మణులసంతోషము సర్వశుభములకును మూలము. వారికోపము అసంఖ్యాకవంశములను నిర్మూలించును. నేను సీతాలక్ష్మణులతో గూడి నివసింపదగిన స్థానమును తెల్పుడు. అచట చక్కనిపర్ణకుటీరమును నిర్మించుకొని, కొంతకాలము నివసింపగలము." సహజసరళములైన రఘువరునిపల్కులను విని, వాల్మీకి ఇట్లనెను. "బాగుబాగు ఓరఘుకులతిలకా! చక్కగా సెలవిచ్చితివి. సర్వదా వేదమర్యాదలను కాపాడు నీవు ఇట్లు పలుకుటయే తగును.
(చౌ॥ 1-4)

ఛం- శ్రుతి సేతు పాలక రామ తుమ్హ జగదీస మాయా జానకీ ।
జో సృజతి జగు పాలతి హరతి రుఖ పాఇ కృపానిధాన కీ ॥
జో సహససీసు అహీసు మహిధరు లఖను సచరాచర ధనీ ।
సుర కాజ ధరి నరరాజ తను చలే దలన ఖల నిసిచర అనీ ॥

రామచంద్రా! నీవు వేదమర్యాదలను సంరక్షించుజగదీశ్వరుడవు. ఆదిశక్తియు, కరుణామూర్తియునైన జానకీదేవి నీ కనుసన్నలలో ప్రేరణతో జగదుత్పత్తియు, పాలనసంహారములను కావించును. తనసహస్రఫణములపై భూభారమును మోయు సకలచరాచరములకు స్వామియైన శేషుడే ఈ లక్ష్మణుడు. దేవతల కార్యసిద్ధికై మీరు రాజకుమారులుగా అవతరించి, నిశాచరుల నాశనమునకై బయలు దేఱితిరి. (ఛం)

సో- రామ సరూప తుమ్హార, బచన అగోచర బుద్ధిపర ।
అబిగత అకథ అపార, నేతి నేతి నిత నిగమ కహ ॥ 126 ॥

రామా! నీ స్వరూపము వాక్కులకును, బుద్ధికిని అగోచరము. అది అవ్యక్తము, అవర్ణనీయము, అనంతము, వేదములుగూడ దానిని 'నేతి-నేతి' అని వర్ణించినవి. (సో॥ 126)

చౌ- జగు పేఖన తుమ్హ దేఖనిహారే । బిధి హరి సంభు నచావనిహారే ॥
తేఉ న జానహిఁ మరము తుమ్హారా । ఔరు తుమ్హహి కో జాననిహారా ॥ 1 ॥
సోఇ జానఇ జెహి దేహు జనాఈ । జానత తుమ్హహి తుమ్హఇ హోఇ జాఈ ॥
తుమ్హరిహి కృపాఁ తుమ్హహి రఘునందన । జానహిఁ భగత భగత ఉర చందన ॥ 2 ॥
చిదానందమయ దేహ తుమ్హారీ । బిగత బికార జాన అధికారీ ॥
నర తను ధరెహు సంత సుర కాజా । కహహు కరహు జస ప్రాకృత రాజా ॥ 3 ॥

రామ దేఖి సుని చరిత తుమ్హారే । జడ మోహహిఁ బుధ హోహిఁ సుఖారే ॥
తుమ్హ జో కహహు కరహు సబు సాఁచా । జస కాఛిఅ తస చాహిఅ నాచా ॥ 4 ॥

రామా! ఈ జగత్తు నీ లీలావిలాసము. నీవు దీనికి దర్శకుడవు. బ్రహ్మ విష్ణు మహేశ్వరులనే నీవు ఆడించుచున్నావు. వారే నీతత్త్వమును ఎఱుగనిచో మఱియెవ్వరెఱుగుదురు?(1) నీవు స్వయముగా ఎవ్వరికి ప్రకటితుడవగుదువో వారేనిన్ను తెలిసికొన గల్గుదురు. వారు నిన్ను తెలిసికొనినంతనే నీ రూపమును పొందుదురు. భక్తుల హృదయములను ఆహ్లాదపఱచు చందనరూపమైన ఓ స్వామీ! నీ అనుగ్రహము ప్రసరించినప్పుడే భక్తులు నిన్ను తెలిసికొనగలరు. నీ దేహము పాంచభౌతికముకాదు. అది చిదానందమయము, వికారరహితము-అని విజ్ఞులుమాత్రమే గ్రహింపగలరు. నీవు సత్పురుషుల, దేవతల కార్యములను నెఱవేర్చుటకై దివ్యమానవశరీరమును ధరించితివి. ప్రాకృతులైన రాజులవలె మాట్లాడెదవు, చరించెదవు, రామా! నీ చరితమును కని, విని, మూర్ఖులు మోహపరవశులగుదురు. కాని, జ్ఞానులు ఆనందించెదరు. నీవు చెప్పునదియు, చేయునదియు సత్యము. వేషమునకు తగినరీతిగా వ్యవహరింపుటయే యుక్తముగదా! (చౌ॥ 1-4)

దో- పూఁఛెహు మోహి కి రహౌఁ కహఁ, మైఁ పూఁఛత సకుచాఉఁ ।
జహఁ న హోహు తహఁ దేహు కహి, తుమ్హహి దెఖావౌఁ ఠాఉఁ ॥ 127 ॥

'నేనెక్కడ నివసింపవలెను?'అని నీవు నన్నడిగితివి. ముందు నీవు లేని చోటును చూపుము. అప్పుడు నీవు ఉండవలసిన స్థలమును నేను తెల్పెదను." (దో॥ 127)

చౌ- సుని ముని బచన ప్రేమ రస సానే । సకుచి రామ మన మహుఁ ముసుకానే ॥
బాలమీకి హఁసి కహహిఁ బహోరీ । బానీ మధుర అమిఅ రస బోరీ ॥ 1 ॥
సునహు రామ అబ కహఉఁ నికేతా । జహాఁ బసహు సియ లఖన సమేతా ॥
జిన్హ కే శ్రవన సముద్ర సమానా । కథా తుమ్హారి సుభగ సరి నానా ॥ 2 ॥
భరహిఁ నిరంతర హోహిఁ న పూరే । తిన్హకే హియ తుమ్హ కహుఁ గృహ రూరే ॥
లోచన చాతక జిన్హ కరి రాఖే । రహహిఁ దరస జలధర అభిలాషే ॥ 3 ॥
నిదరహిఁ సరిత సింధు సర భారీ । రూప బిందు జల హోహిఁ సుఖారీ ॥
తిన్హ కేఁ హృదయ సదన సుఖదాయక । బసహు బంధు సియ సహ రఘునాయక ॥ 4 ॥

1. ఏమయ్యా! రామా! బ్రహ్మేంద్రాదులకునైన నీమాయదెలియ వశమా!
కామారి వినుత గుణధామ! కువలయదళ
శ్యామా ననుగన్న తండ్రీ రామా! ॥ ఏమయ్యా ॥
సుతుడనుచు దశరథుడు హితుడనుచు సుగ్రీవుడు
అతి బలుండనుచు గపులు
క్షితి నాథుడనుచు భూపతులు గొలిచిరిగాని
పతిత పావనుడనుచు మతిదెలియలేరైరి ॥ ఏమయ్యా ॥ (రామదాసు)

ప్రేమామృతపూర్ణమైన మునివచనములకు శ్రీరామచంద్రుడు కొద్దిగా సిగ్గుపడి దరహాసమొనర్చెను. వాల్మీకి మహర్షియు నవ్వి, మఱల సుధాసిక్తములైన తియ్యని పలుకులతో ఇట్లనెను. "రామా! వినుము. నీవు సీతాలక్ష్మణులతోగూడి నివసింపదగిన స్థానములను తెల్పెదను. రాత్రింబవళ్లు నీ దివ్యకథలనెడినదులతో నిండుచున్నను ఎవరి చెవులు సముద్రములవలె తృప్తి చెందవో అట్టివారి హృదయములు నీకు సుందర సదనములు. ఎవరి నేత్రములు చాతకములవలె నీ శరీరమనెడి మేఘమును దర్శించుటకు ఇచ్చగించుచు నీ సౌందర్య మేఘము యొక్క ఒకే ఒక్క చినుకుతో తృప్తిచెంది నదులను, సముద్రములను గూడ తిరస్కరించునో అట్టివారి హృదయములు నీకు నివాసస్థానములు. అనగా-చాతక పక్షి మేఘజలబిందువునుమాత్రమే స్వీకరించి(త్రాగి) తన దాహమును తీర్చుకొనును. దానితో తృప్తి పడును. నదీజలములనుగాని, సముద్రజలములనుగాని అది కోరుకొనదు. అట్లే నీ సచ్చిదానందస్వరూపములోని ఒక్క అంశమునైనను దర్శించి, పరమానందమును పొందెడివారు భూలోకము మొదలుకొని బ్రహ్మలోకమువఱకుగల వివిధలోకసౌందర్యములనుసైతము చూచుటకు ఇష్టపడరు. అక్కడనే నీవు సీతాదేవితో, సౌమిత్రితో నివసింపుము. (చౌ॥ 1-4)

దో- జసు తుమ్హార మానస బిమల, హంసిని జీహా జాసు ।
ముకతాహల గున గన చునఇ, రామ బసహు హియఁ తాసు ॥ 128 ॥

నీ నిర్మలయశస్సు అనెడి మానససరోవరమునందలి నీ సద్గుణములనెడి ముత్యములను హంసవలె ఎవడు తననాలుకతో ఏరుకొనునో (లీనమై నీ గుణగానము చేయునో) అట్టి వారి హృదయములలో నీవు నివసింపుము. (దో॥ 128)

చౌ- ప్రభు ప్రసాద సుచి సుభగ సుబాసా । సాదర జాసు లహఇ నిత నాసా ॥
తుమ్హహి నిబేదిత భోజన కరహీఁ । ప్రబు ప్రసాద పట భూషన ధరహీఁ ॥ 1 ॥
సీస నవహిఁ సుర గురు ద్విజ దేఖీ । ప్రీతి సహిత కరి బినయ బిసేషీ ॥
కర నిత కరహిఁ రామ పద పూజా । రామ భరోస హృదయఁ నహిఁ దూజా ॥ 2 ॥
చరన రామ తీరథ చలి జాహీఁ । రామ బసహు తిన్హ కే మన మాహీఁ ॥
మంత్రరాజు నిత జపహిఁ తుమ్హారా । పూజహిఁ తుమ్హహి సహిత పరివారా ॥ 3 ॥
తరపన హోమ కరహిఁ బిధి నానా । బిప్ర జెవాఁఇ దేహిఁ బహు దానా ॥
తుమ్హ తేఁ అధిక గురహి జియఁ జానీ । సకల భాయఁ సేవహిఁ సనమానీ ॥ 4 ॥

రామా! ఎవరి నాసికలు నీ కర్పింపబడిన పవిత్రపుష్పసుగంధములను నిత్యము సాదరముగా ఆఘ్రాణించునో, ఎవరు నీకు నివేదింపబడిన పదార్థములను భుజించెదరో ఎవరు నీ పాదములకడ సమర్పింపబడిన వస్త్రాభరణములను ప్రసాదముగా ధరించెదరో అట్టి వారి హృదయములు నీ నివాసస్థానములు. ఎవరిమస్తకములు దేవతలకును, గురువులకును, బ్రాహ్మణులకును వినయముతో ప్రణమిల్లునో, ఎవరిచేతులు సర్వదా నీ పాదపద్మములను సేవించునో, ఎవరి హృదయములలో నీపై అనన్య భక్తివిశ్వాసములు గాఢముగా ఉండునో, ఎవరిపాదములు నీ పవిత్రక్షేత్రములవైపు నడుచునో, అట్టివారి హృదయములలో నివసింపుము. ఎవరైతే 'రామనామ'మనెడి 'మంత్రరాజము'ను సంతతము జపింతురో, సపరివారముగా నిన్ను పూజింతురో, వివిధ